# భారతీయం

(జ్యోతిష, యోగ, సంస్కృత సదస్సు)

## ప్రత్యేక సంచిక

# భారతీయ సంపాదకీయం

జ్ఞానం, వెలుగు, కాంతి తదితరాలన్నీ సమానార్థకాలే. ఎక్కడైతే వెలుతురు ఉంటుందో అక్కడే వస్తు పరిజ్ఞానం త్వరగా సాధ్యమౌతుంది. వెలుతురులో పెరిగినవాడు జ్ఞానిగానూ, వెలుతురులో లేని వాడు అజ్ఞానిగానూ మారుతున్నాడు. ఇక్కడ జ్ఞానమనేది సహజజ్ఞానం కావచ్చు, ప్రాకృతిక జ్ఞానం కావచ్చు. కనిపిస్తున్న విషయాన్ని అర్థం చేసుకోవడం వ్యక్తి స్థాయిని బట్టి, పెరిగిన వాతావరణాన్ని బట్టి, తన సంస్కారాలపై ఆధారపడి ఉంటుంది. అన్నీ అక్కడే ఉన్నా కొందరికి ఏమీ కనిపించక బాధపడుతుంటారు. వారికి మరొకరు మార్గదర్శకులు కావాలి. కొందరికి చూపించడం వల్ల, కొందరికి చెప్పడం వల్ల, కొందరికి దగ్గర ఉండి విస్తారమైన వివరణ ఇవ్వడం వల్ల వస్తు, విషయ జ్ఞానాదులు కలుగుతుంటాయి. జ్యోతిషం, వాస్తు, యోగ మొదలైన శాస్త్రాలన్నీ ఈ విధంగా ప్రకృతి విజ్ఞానాన్ని విప్పి చెప్పడానికి, విషయ వివరణ చేయడానికి సహకరిస్తుంటాయి. ఈ శాస్త్రాల మూలరూపాలన్నీ సూత్రాలలో రూపొందించబడినా వాటి వివరణ తెలుసుకుంటే ఆనందం కలుగుతుంది. అంతేగాక ఆ యా సూత్రాల ఆచరణవల్ల శారీరక, మానసిక ఆనందాలతో పాటు ప్రకృతిలో, సృష్టిలో తన స్థానం ఎటువంటిదో వ్యక్తికి తెలుస్తుంది. వ్యక్తి ఆనందాన్ని అనుభవించడానికి ఈ విజ్ఞానాల పరిచయం అత్యావశ్యకం.

తన చుట్టూ ఉన్న వెలుగును గమనించలేని వ్యక్తి అంధకారమగ్నుడౌతాడు. సహజంగా చూపులేని వారు మనస్సు ద్వారా వెలుగును దర్శిస్తారు. చూపు ఉన్నా వినియోగించుకోలేని వారు, చూసీ చూడనట్లుండి పట్టించుకోని వారు, అది వెలుగే కాదనేవారంతా జీవితానికి మార్గదర్శనాన్నిచ్చే విషయాలను అర్థం చేసుకోలేక కళ్ళున్న గుడ్డివారవుతారు. సమాజమన్న తర్వాత అన్నిరకాలవారూ ఉంటారు కాబట్టి సాధ్యమైనంతవరకు ప్రతి ఒక్కరూ మరొకరికి వెలుగునందించే ప్రయత్నం చేస్తూ ఉండాలి. అటువంటి ప్రయత్నంలో భాగమే ఇటువంటి సమ్మేళనాలు. సమున్నత సంస్కృతి కల్గిన సంస్కృత భాషలోని వైజ్ఞానికాంశాలతో కలబోసి, యోగ, జ్యోతిషాల సందేహాల నివృత్తులు చేయడానికి జ్యోతిర్వాస్తు విజ్ఞాన సంస్థ తృతీయ వార్షికోత్సవం సందర్భంగా, వికాస భారతి, జీవన తత్త్వయోగ సంస్థల సహకారంతో, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సాంస్కృతిక శాఖ పర్యవేక్షణలో నిర్వహిస్తున్న ప్రత్యేక సదస్సు ఇది.

ఈ సదస్సులో ప్రత్యక్షంగా పాల్గొనలేని వారికోసం .. ఇంకా ఉపన్యాసాల సారాన్ని అందరికీ అందజేసే సదుద్దేశంతో భారతీయ విజ్ఞానభాండాగారంగా ఈ భారతీయం అనే ప్రత్యేక సంచికను తీర్చి దిద్దడం జరిగింది. ఈ సదస్సు నిర్వహణకు, ఈ సంచికకు సహకారాన్ని అందించి వారి వారి ఉపన్యాస ప్రతులను, ఇతర వ్యాసాలను అందించిన ఆ యా వ్యాస కర్తలకు కృతజ్ఞతలు.

అత్యధికంగా సహకరించి, వెన్నంటి ప్రోత్సహించిన వేదవిజ్ఞాన ఛారిటబుల్ ట్రస్ట్, హైదరాబాద్ వారికి, శ్రీ చల్లా పోతుసుందరం గారికి, శ్రీ ఎస్. గోపాలకృష్ణన్ గారికి ప్రత్యేక కృతజ్ఞతలు.

రవీంద్రభారతిని అందించి సదస్సుకు అన్ని విధాలుగా తోడ్పడిన ఆంధ్రప్రదేశ్ సాంస్కృతిక శాఖ వారికి, ముఖ్య సంచాలకుల వారికి ప్రత్యేకంగా కృతజ్ఞతలను తెలియజేస్తున్నాం.

ముఖ్యంగా ఈ సంచిక వెలువడడానికి ప్రకటనలిచ్చిన ఆప్తులు, అభిమానులు, ప్రకటనకర్తలు, ప్రోత్సాహకులు, ముద్రాపకులు.... ప్రతి ఒక్కరికీ .... పేరు పేరునా .... ప్రత్యేక కృతజ్ఞతలు.

చిట్టచివరి నిమిషంలోనైనా ఆత్రతతో ముద్రించి ఇచ్చిన శ్రీసాయి ప్రాసెస్ అధినేత శ్రీ రాజశేఖర్ రెడ్డి గారికి, వారి ముద్రణా బృందానికి ప్రత్యేక కృతజ్ఞతలు.

శాస్త్ర విషయాదులను సరళం చేసి వాటిని సమాజానికి అందించే మా ప్రయత్నాలకు మీ సహకారం ఎల్లవేళలా ఇలాగే ఉండాలని, ఉంటుందని భావిస్తూ ....

- సంపాదక మండలి

**ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి**

**మాన్యశ్రీ డా॥ వై.ఎస్. రాజశేఖర రెడ్డి గారికి,**

భిన్న మానసిక పరిస్థితులు, విభిన్న కుటుంబ ఆర్థిక, సామాజిక పరిస్థితుల నేపథ్యంలో... కుల, మత, వర్గ, ప్రాంతీయ వైషమ్యాలలో నిత్యం ఉద్వేగాలకు లోనవుతున్న ఏడుకోట్ల ఆంధ్రుల యావన్మందినీ ఏకకాలంలో సంతృప్తులను చేయుట సాధ్యం కాకపోయినప్పటికీ ఉన్నంతలో మీరు ఉన్నతంగా వ్యవహరిస్తూ సమస్యలను చాలా వరకు పరిష్కరించుచున్నందుకు చాలా సంతోషం.

నక్సలిజం, టెర్రరిజం, అవినీతి, లంచగొండితనం లాంటి దీర్ఘకాలసమస్యలను శాశ్వతంగా పరిష్కరించడానికి సమయం పడుతుంది.

ఇదిలా ఉంచితే, ఈ లేఖలో నేను మీ దృష్టికి తీసుకురాదలచిన సమస్య వీటన్నింటి కంటే మించినది.

ఈ సమస్య నక్సలిజంకంటే తీవ్రతరమైంది. ఎయిడ్స్‌వ్యాధి కంటే భయంకరమైనది. అవినీతి కంటే ప్రమాదకరమైంది. లంచగొండితనం కంటే విషపూరితమైనది. ఇప్పటికే చాపక్రింద నీరులా పాకి జన జీవితాలను కకావికలం చేస్తూ చిరంజీవిలా ఆయురారోగ్యాలతో వర్థిల్లుచున్నది.

ఇంత ఉపోద్ఘాతానికి నిర్మాణాత్మకమైన కారణం ఉంది. ఈ సమస్య గురించి ప్రస్తావిస్తే 'ఇంతేనా' అనుకునే ప్రమాదం ఉంది. పైగా చూడటానికి భయంకరంగా కన్పించక సామాన్యంగా సాధువులా కన్పిస్తుంది. కనుక అందరూ దానిని దుప్పి ఆదరిస్తున్నారు. కానీ అది మేకవన్నెపులి. ఆ మేకవన్నె పులి పేరే 'రాస్తారోకో'. దీని తోబుట్టువు 'బంద్' ఈ రెండు సమస్యల వలన భారతావనిలో నిరంతరం నిప్పులకుంపటే. ఒకప్పుడు మహానగరాలకు మాత్రమే పరిమితమైన 'రాస్తారోకో' 'బంద్'లు గత రెండు దశాబ్దాలలో జిల్లాలకు, మండల కేంద్రాలకు, మారుమూల గ్రామాలకు సైతం ఎగబ్రాకాయి. ఈ రెండు సమస్యలూ జనం కనీళ్ళు తాగి బాగా పుంజుకున్నాయి. జనాభా పెరిగే కొలదీ వ్యక్తి స్వేచ్ఛకు నిర్వచనం రూపాంతరం చెందుతోంది. ఒకరి స్వేచ్ఛ మరొకరి స్వేచ్ఛకు ఆటంకం కలుగకూడదనే ఉద్దేశంతోనే మనం చట్టాలు ఏర్పాటు చేసుకున్నాము. భారత రాజ్యాంగంలో కూడ పలు సవరణలు చోటు చేసుకున్నాయి.

ఒకప్పుడు ప్రమాదంలేని సాధారణ అంశాలు సైతం కాలక్రమంలో ప్రాణాంతకమవటం మనం ప్రత్యక్షంగా చూస్తున్నాము. ఒక వ్యక్తి తన ప్రాథమిక హక్కుకు భంగం కలిగిందని భావించినపుడు ప్రజాస్వామ్యబద్ధంగా తన నిరసన తెలియజేయడంలో తప్పు లేదు. కానీ ఆ నిరసన మరికొందరి ప్రాథమిక హక్కులను కాలరాసే నిరంకుశ ఆటవిక పోకడలతో ఉన్నట్లయితే కచ్చితంగా అది నేరమవుతుంది.

రాస్తారోకో / రైల్ రోకో, బంద్... ఈ రెండూ నేరాలే...

ఒకప్పుడు జాతీయస్థాయిలో కోట్లమందికి సంబంధించిన అంశాల గురించిన హక్కుల పరిరక్షణ కొరకు మాత్రమే 'రాస్తారోకో' 'బంద్' వంటి కార్యక్రమాలు నిర్వహించే వారు. హిందీ పదాలైన వీటికి అర్థం రెండు దశాబ్దాల క్రితం వరకు ఉత్తరాది వారికి తప్ప దక్షిణాది వారికి తెలిసేది కాదు. కానీ, ఈనాడు మండ కేంద్రాలలో కూడా ప్రతి చిన్న సమస్యకూ రోడ్డెక్కడం, వాహనాల రాకపోకలను స్తంభింపజేయడం అనవాయితీగా మారింది.

ఇక ఆగిపోయిన ట్రాఫిక్‌లో హాస్పిటల్‌కు వెళ్ళాల్సిన అర్జంట్ కేసులూ, పరీక్షలు రాయాల్సిన విద్యార్థులూ, ఇంటర్వ్యూకు వెళ్ళాల్సిన నిరుద్యోగులు... ఇంకా ఎన్నెన్నో జీవన్మరణ సమస్యలతో ఉండేవారు అనేకులు. రాస్తారోకో ఎందరికో శాపంగా మారుతోంది.

'రాస్తారోకో' 'బంద్' జరిగిన అన్ని సమయాలలోనూ ఎంతమంది ఎన్నో విధాలుగా ఇబ్బందిపడుచున్నారనే విషయం అందరికీ తెలిసినదే అయినా వీటిని తీవ్ర సమస్యలుగా భావించకపోవడం వలనే సభ్యసమాజంలో ఆటవిక పోకడలు కలిగిన ఈ రెండు సమస్యలు సజీవంగా మనగలుగుచున్నాయి. ముందే మనవి చేసినట్లుగా కొన్ని సమస్యలు ఒక్క రోజులో పరిష్కరింపబడేవి కావు. పైగా ఆ కొన్ని సమస్యలతో మరికొన్ని ఉపసమస్యలు ముడిపడి ఉన్నాయి.

కానీ, 'రాస్తారోకో' 'బంద్' లాంటి సమస్యలను, శాశ్వతంగా తొలగించడం మీ చేతులలో ఉన్నది. ఇనాళ్ళా విపరీతంగా పెరిగిన ఈ పరిస్థితులలో 'రాస్తారోకో' 'బంద్' లాంటి వాటిని ఇంకా...ఇంకా... ఉపేక్షించడం వలన ముందుముందు ఎన్నెన్నో అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకునే అవకాశం ఉన్నది.

ఎవరైనా తమ అసంతృప్తిని నిరసనలను 'నల్లబ్యాడ్జీలు ధరించి మౌనంగా తమ విధులను నిర్వర్తించడం' ద్వారా ప్రకటించడం అత్యంత నాగరికమైన పద్ధతి.

తమ హక్కులకు భంగం కలిగిందని తమ ఆటవిక చర్య రాస్తారోకో పేరుతో వాహనాలను గంటల తరబడి ఆపి అరచి గగ్గోలు పెట్టే నిరసనకారులకు ఆ నిలిచిపోయిన వాహనాలలో ఉన్నవారికీ హక్కులుంటాయని విస్మరిస్తే ఎలా...?

భారతదేశం మొత్తం సంగతి అలా ఉంచితే...

మన రాష్ట్రం వరకు ఈ 'రాస్తారోకో' 'బంద్'లను అరికట్టేందుకు మీరు ప్రభుత్వపరంగా ఒక చట్టం తీసుకువస్తారని ఆశిస్తూ విన్నవించుకుంటున్నాను. పరిపాలనలో నవ్యత చూపిస్తున్న మీ ప్రభుత్వహయాంలో 'రాస్తారోకో' 'బంద్'లకు స్వస్తి చెప్పే చట్టం తీసుకువచ్చి తద్వారా చరిత్రలో మీ పేరు శాశ్వతంగా నిలిచిపోవాలని ఆకాంక్షిస్తున్నాను.

**బండారు సాంబశివరావు**

**ఫోన్ : 98497 23708**

**ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి**

**మాన్యశ్రీ డా॥ వై.ఎస్. రాజశేఖర రెడ్డి గారికి,**

మీరు తొలిసారిగా ముఖ్యమంత్రి పదవీ బాధ్యతలు స్వీకరించినప్పటినుండి ఇప్పటి వరకు విసుగు, విరామం లేకుండా రాష్ట్రాభివృద్ధికోసం పనిచేస్తూనే ఉన్నారు. ప్రజా శ్రేయస్సు కొరకు మీరు ప్రవేశపెట్టినన్ని పథకాలు గతంలో ఏ ముఖ్యమంత్రీ ప్రవేశపెట్ట లేదనే విషయం కూడా అందరికీ తెలిసిందే!

ఇతరుల అభిప్రాయాలను లోతుగా పరిశీలించే మీరు, అందులో ఆచరణకు ఇబ్బంది లేని అంశం ఉండి, అది పదిమందికీ ఉపయోగపడేదైతే తప్పకుండా అమలు చేస్తారని నమ్ముతూ ఈ లేఖ రాస్తున్నాను.

రాష్ట్రంలో నక్సలైట్లు సృష్టిస్తున్న విధ్వంసం, అలాగే ఎన్‌కౌంటర్లు. వీటి వలన జరిగే నష్టాలను లెక్కించడం, జన జీవన స్రవంతిలో కలవండని నక్సలైట్లకు పిలుపు ఇవ్వటం - ఈ తంతు మామూలుగా జరగటంతప్ప ఇంతకుమించి పురోగతి సాధించిందే ముంది? కొన్ని దశాబ్దాలుగా నలుగుతున్న ఈ సమస్య కేవలం రెండు రోజుల చర్చల వలన పరిష్కారమవుతుందా?

దీనికి పరిష్కారం ఆలోచించే ముందు, అసలు సమస్యను సునిశితంగా పరిశీలించి, విశ్లేషించుకోవలసిన అవసరం ఎంతైనా ఉంది.

నిజానికి మనుష్యులలో అనాదినుండి ఈ విధ్వంసకర ప్రవృత్తి ఉంటూనే ఉంది. ఆధునిక ఆయుధాలు, పరికరాలు వాడుకలోకి రావటంతో విధ్వంసస్థాయి మరింత మోతాదు పెరిగిందే గాని తగ్గలేదు. అసలు విధ్వంసకర చేష్టలు అనేవి క్రొత్త కావు. పల్లెటూర్లలో రాత్రివేళ వరికుప్పలు తగులబెట్టే వాడిలోనూ, మందుపాతర ఉపయోగించి పోలీస్‌స్టేషన్‌ను పేల్చేసే వాడిలోనూ కామన్‌గా ఉన్న విధ్వంసకర ప్రవృత్తి ఒక్కటే.

వ్యక్తి తన మనసులో కలిగిన సంకల్పాలకు అనుగుణంగా ప్రవర్తిస్తాడు. వ్యక్తిలో కలిగే దుష్ట సంకల్పాలను నియంత్రించగలిగే 'శక్తి'ని మనం అభివృద్ధి పరచుకోవాలి... భయపెట్టినా, బ్రతిమాలినా ఆ వ్యక్తి మారే అవకాశం ఎంతమాత్రం లేదు. ఒకసారి లోతుగా ఆలోచిస్తే ఇందులో వాస్తవం మీకే బోధపడుతుంది.

అలాంటి వ్యక్తుల మనస్సులలో ఉవ్వెత్తున ఎగసిపడే విధ్వంసకర ఆలోచనా తరంగాలు సంకల్పాలుగా రూపాంతరం చెందకముందే అంకురదశలో నిర్వీర్యం చేయటమొక్కటే దీనికి సరైన మరియు శాశ్వత పరిష్కారం. మనుషులు ఒకరివలన ఒకరు ప్రభావితమవటం అందరూ అంగీకరించగలిగే వాస్తవం. అలాగే చదివే పుస్తకాలు, చూసే దృశ్యాలు, పరిసరాలు మనుష్యుల మీద ప్రభావం చూపటం కూడా తెలిసిన విషయమే.

అంటే ఒక వ్యక్తి 'ఒకానొక' నైజగుణం కలిగి ఉండగా, దీనికి అతీతంగా మరొక భావ ప్రేరణకు లోనై తాత్కాలికంగానైనా కొత్తవ్యక్తిగా రూపాంతరం చెందుతున్నాడని అర్థం.

తామస జనులంతా కూడా సాత్వికంగా మారి జగమంతా వసుధైక కుటుంబంగా వర్ధిల్లాలనే సదుద్దేశంతోనే మన పూర్వీకులు గురుకుల వ్యవస్థను రూపొందించారు. తామస జనులంతా బాల్యం నుండి యౌవనకాలం వరకు విద్యాభ్యాస నిమిత్తం గురువుతో సన్నిహితంగా ఉండడం వలన గురువుయొక్క కాంతి ప్రసరింపబడి తామసునిలో కూడా సాత్వికాంశ (మంచి భావన) ప్రవేశపెట్టబడుతోంది. తద్వారా భవిష్యత్తులో తన నైజగుణాన్ని వదులుకోలేకపోయినా, గురువు నుంచి తీసుకోబడిన కాంతి అతడిని విపరీత పోకడలకు పోకుండా అదుపులో ఉంచుతుంది. అందుకే విద్యాబుద్ధులు అనే నానుడి ఏర్పడింది. సమతౌల్యంతో కూడిన ఆరోగ్యవంతమైన సమాజం విద్యావ్యవస్థ సవ్యంగా ఉన్నప్పుడే సాధ్యం.

సమస్త ప్రకృతిని వినయంతో మాత్రమే పరిపూర్ణంగా జయించగలమనే సత్యం మీకు తెలియని కాదు.

**తొలుత నక్సలైట్ల నిర్మూలనమీద గాక నక్సలైట్ల పెరుగుదలను నియంత్రించండి. అప్పుడు మీరు సగం విజయం సాధించినట్లే!**

ఇందుకు మనం ప్రచార మాధ్యమాలకు కొంత 'నిబద్ధత'ను నేర్పించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. దృశ్యమాధ్యమం ద్వారా నేరాలు ఘోరాలు ప్రసారం చేయటం, పత్రికల వారికి పోలీసులు నేరవార్తలను సరఫరాచేయటం నిలిపివేయాలి. ఈ వార్తలతోనూ. దృశ్యాలతోనూ. జనం మెదళ్ళను వినోదాన్ని నింపటం విజ్ఞానం కాదనే సత్యం తెలియనిదేమీ కాదు.

ఇక రెండో అంశం ఏమంటే.... మత ప్రవక్తలను, పీఠాధిపతులను, స్వచ్ఛంద సంస్థలవారినీ. విద్యావంతులను, అందరినీ పిలవండి. నక్సలైట్ల ప్రభావిత ప్రాంతాలలో వీరి కార్యక్రమాలు ప్రారంభించమని కోరండి. సద్భావనాతరంగాల విస్తృత వ్యాప్తి కొరకు విశేష కృషి చేయండి. వారి మానసిక ప్రవృత్తిలో మార్పుకోసం కృషిచేయటంతోపాటు భౌతిక అవసరాలు గుర్తించి, వారి నిజమైన సమస్యలేమిటో సావధానంగా వినండి. విన్నవెంటనే వేగిరపడి ఏదో ఒక ప్రకటన చేయకుండా...**"రాష్ట్ర ముఖ్యమంత్రి అయినంత మాత్రాన ఏ నిర్ణయం పడితే ఆ నిర్ణయం ఎప్పుడు పడితే అప్పుడు అమలు చేయటం సాధ్యం కాదనే వాస్తవం వారికి సానునయంగా చెప్పి వీలైనంత త్వరలో వారి సమస్యలను పరిష్కరిస్తామని నిజాయితీగా చెప్పండి."**

ఈ లేఖలో ఏమైనా పొరపాట్లు దొర్లి ఉంటే, నా వ్యక్తీకరణ లోపంగా భావించి, సారాంశం మాత్రం స్వీకరించవలసినదిగా మనవి.

**చంటిక సాంబశివరావు**

**ఫోన్ : 98487 23708**

## భారతీయ సూచిక


భారతీయాత్మ - శ్రీ సామవేదం షణ్ముఖశర్మ 1
అనుభవజ్ఞానం - ఏకాత్మ భావన - డా॥సి.వి.బి. సుబ్రహ్మణ్యం 3
ప్రత్యేక పరిశీలనలో నైధనతార - డా॥ వి.బి.ఎన్.శర్మ 5
యోగశాస్త్ర పరిచయం - శ్రీ సి.వి.బి.సుబ్రహ్మణ్య శాస్త్రి 7
జ్యోతిషం - అనుభవ సత్యాలు - శ్రీ పి.వి.కె.పున్నేశ్వరరావు 11
యోగ జ్యోతిషం - డా॥ సి.హెచ్.శివరామకృష్ణ శర్మ 16
జ్యోతిషం-ఆనందసాధకం - శ్రీమతి డి.వి.ఎస్. సుబ్బలక్ష్మి 19
దుస్థానాలు - బాధక స్థానాలు - శ్రీ భీమా సాంబశివరావు 23
జాతకచక్ర పరిశీలన - ఆయుర్దాయం - మారక దశానిర్ణయం - శ్రీ వి.వి.డి.ఎస్.వి. మోహనకృష్ణ 29
మధుమేహవ్యాధి - జ్యోతిషం - పరిహారక్రియలు - శ్రీ కె.విష్ణుశర్మ 35
జ్యోతిషశాస్త్రం - ప్రశ్నమార్గం - శ్రీ పి.వి.రఘునాథాచార్యులు 41
వాగ్భావ మకరందం - శ్రీ గుంటూరు అనంతశాయులు 43
శాంతిప్రక్రియలు - సహేతుకత - శ్రీ శ్రీనివాస ఫణీంద్ర జాదిరాజు 47
వాల్మీకి రామాయణంలో జ్యోతిషాంశాలు - శ్రీ భోగరాజు వాసుదేవమూర్తి 53
రాంబంటు ఆంజనేయుడు - శ్రీమతి గుడిపెల్లి అనితకృష్ణ 57
బంధనయోగం - ఒక పరామర్శ - శ్రీమతి సిద్ధవరం సంధ్యాలక్ష్మి 59
గోమహిమ - శ్రీమతి ఎ. పార్వతి 67
యోగములు - ఒక పరిశీలన - శ్రీ మాచవరపు గోపీకృష్ణ 71
నవగ్రహ ప్రీతి ముద్రలు - శ్రీ వఝల వెంకటసుబ్బయ్య 73
ఆయురారోగ్యానికి అందరికీ యోగ - డా॥ వి.ఈ.కృష్ణమూర్తి 77
వివాహం - కుజదోష విచారణ - ప్రొఫెసర్ టి.ఎల్.ఎన్.మూర్తి 81
విద్యారాజసుపూజ్యతే... శ్రీమతి ఎస్. సుమబాల 87
సత్సంతాన ఫలావాప్త్యర్థం ... శ్రీ చేలియ్యం క్రాంతి కిరణ్ శర్మ 89
నిర్దుష్ట పంచాంగ గణితం - లక్షరూపాయల బహుమతి - శ్రీ శ్రీనివాస గార్గేయ 91
అన్నం-ప్రాణాహుతుల ప్రాధాన్యం - శ్రీ వి.వై.వి.వి.రామాంజనేయ శర్మ 95
విజ్ఞానం- భగోళ విజ్ఞానం - విశ్వకళ్యాణి 99
ధర్మోరక్షతి రక్షితః - శ్రీ టి.సురేష్‌బాబు 105
వృక్షోరక్షతి రక్షితః - శ్రీ శ్రీనివాస శర్మ 107
వేదాలలో గణిత విజ్ఞానం - శ్రీ రేమెళ్ళ అవధానులు 113
కాలచక్రదశ - పరిశీలన - శ్రీ కొట్టువాడ సత్యరాజేశ్వర రావు 119
భారతీయ సంస్కృతి - సంస్కృతం - శ్రీమతి ధామర్తి కమలా ఉమామహేశ్వర రావు 125
జ్యోతిర్నాట్యం (అత్యుద్భుతమనే గొల్లకలాపం) - శ్రీ భాగవతుల లక్ష్మీనరసింహం 127
వేదే విజ్ఞానమ్ - ఆచార్య నరేంద్ర కాప్రే 135
సింహావలోకనమ్ - శ్రీ అంబాళం పార్థసారథి 137
**Eclipse of Luminary impact - Earth quakes(Tsunami) - A Case study - Sri V.V.Ravi 143**
**Hindu Philosophical approach to Astrology - Acharya Bhuwaan BRV Tatavarthy 147**
**The Vastu way to better Prosperity - Sri T. Narasimha Rao 151**
**Corporate and Financial Astrology - Sri Amaranatha Sastry 155**
జ్యోతిర్మయం వాఙ్మయం - డా॥ సాగి కమలాకర శర్మ 161

ఇక్కడ ఆగమ ప్రమాణమున్నదని కాని, అక్కడి ప్రమాణం జ్యోతిశ్శాస్త్రానికి నాంది అనికాని ఇతర దేశస్థులకు తెలియదు. ఇంతవరకును మనం జ్యోతిశ్శాస్త్రానికి యోగ శాస్త్రానికి ఉన్న సంబంధాన్ని స్థాలీపులాక న్యాయంగా (కొద్దిగా) తెలుసుకున్నాం.

పతంజలి యోగసూత్రాల్లో విభూతిపాదంలో అనేక సిద్ధశక్తుల గూర్చి వివరించబడింది. అణిమ, మహిమ, గరిమ, లఘిమ, ప్రాప్తి, ప్రాకామ్య, ఈశత్వం, వశిత్వం అనే అష్టసిద్ధులను ఏవిధంగా సాధించుకోగలమో చెప్పబడింది. ఇంకా ఆకాశగమనం, దూరశ్రవణం, దూర వస్తుదర్శనం, అతి సూక్ష్మవస్తుదర్శనం, పరేంగితజ్ఞానం. పరచిత్తజ్ఞానం. పరకాయ ప్రవేశం అనే శక్తులే కాక ఇతరమైన అనేక శక్తులు చెప్పబడినాయి. పంచభూతాలకు అతీతత్వం అంటే ఆకాశం, వాయువు, అగ్ని, నీరు. భూమి అనే పదార్థాలు మనను ఏవిధంగా బాధింపలేనివిగా ఉండడం అనే మహాశక్తిని పొందే పద్ధతి కూడా వివరింప బడింది. ఈ సందర్భంలో ముఖ్యంగా చెప్పేదేమిటంటే సూక్ష్మాన్ని కోరే మానవుడు ఈ శక్తులను తృణప్రాయంగా విసర్జించి, అన్నమయ, మనోమయ, ప్రాణమయ, విజ్ఞాన మయ కోశాలు దాటి బ్రహ్మానంద స్వరూపమైన ఆత్మ జ్ఞానాన్ని పొందడానికి లక్ష్యంగా తీసుకొని ముందుగా అంటే ఆత్మజ్ఞానసిద్ధికొరకు ప్రయత్నం చేయాలని స్పష్టంగా చెప్పారు. ఎందువలనంటే ఈ సిద్ధశక్తులన్నీ సమాధి యందు ఉపసర్గలు అనగా ఆత్మజ్ఞానానికి అడ్డంకు లవుతాయి. బాహ్యానికి వచ్చినపుడు ఇవి సిద్ధశక్తులు కావచ్చు. అందువల్లనే శ్రీ రామకృష్ణ పరమహంస సిద్ధులన్నియూ మోక్షమార్గంలో పరచబడిన వలలు అని చెప్పియున్నారు.

ఈ సిద్ధశక్తులన్నింటినీ ప్రక్కకు నెట్టి స్వాత్మానందం పొందడం ఈ యోగశాస్త్రానికి లక్ష్యం.

# జ్యోతిషం - అనుభవ సత్యాలు

పి.వి. సిద్ధాంత శిరోమణి

**పి.వి.వి. పున్నేశ్వరరావు**

నాకు ప్రప్రథమంగా 1948లో మా గురువుగారు శ్రీ మాచిరాజు వెంకటేశ్వర్లు గారి (నర్సాపురం, తూ.గో. జిల్లా) ద్వారా జ్యోతిషశాస్త్రంలో అక్షరాభ్యాసం జరిగింది. అప్పటినుంచి ఇప్పటివరకు ఏదోవిధంగా జ్యోతిషంలో కృషి చేస్తున్నాను. జ్యోతిషం అపారమైనశాస్త్రం. శాస్త్రీయ గ్రంథాలు అనేకం ఉన్నాయి. ఏ శాస్త్రమైనా అనుభవంలో పెట్టితేనే తప్ప శాస్త్రం శాస్త్రంగానే ఉండిపోతుంది. కనుక నా జీవితంలో సాధ్యమైనంతవరకు జ్యోతిషం వాస్తవికంగా ఉపయోగపడేటట్లుగా చూచేవాణ్ణి. అదేవిధంగా చాలావరకు జరిగింది.

నేను స్టేట్‌బ్యాంక్‌ఆఫ్ హైదరాబాద్‌లో 38 సంవత్సరాలు పనిచేసి 1984లో రిటైరైనాను. పదవీ బాధ్యతలవల్ల జ్యోతిషంలో ఎక్కువ కృషిచేయలేక పోయాను.జనవరి 1984 నుండి మా రెండవ గురువు గారు శ్రీ కలవతి హరిహరరావుగారి ద్వారా కృష్ణమూర్తి పద్ధతిని నేర్చుకొని దాని ప్రకారం ఫలితాలు చెప్పుతూ ఉంటే చాలావరకు నిజమౌతూ వచ్చాయి.

ఏ పద్ధతి అయినా ఆ పద్ధతిని చక్కగా అవలింపు చేసుకొని ఉపయోగంలో పెట్టితే చక్కగా రాణిస్తుంది.

1. ఏప్రిల్ 1984లో ఒక స్నేహితుడు నా దగ్గరకు వచ్చి తన కుమార్తెకు 34 సంవత్సరాలు. ఎన్ని సంబంధాలు చూచినా కుదరటంలేదు అని చెప్పాడు. ఎవరో జ్యోతిష్కుని కనుక్కుంటే ఆ అమ్మాయికి అసలు వివాహం కాదని చెప్పారట. నేను ఆ అమ్మాయి జాతక చక్రం వేసి పరిశీలించి వివాహం తప్పక నవంబరు 1987లో అవుతుందని చెప్పాను. ఫిబ్రవరి 1988లో ఆ అమ్మాయికి వివాహం జరిగింది. ఆలస్య వివాహం విషయంలో ఆ జాతకంలో శని ప్రమేయం ఉన్నపుడు శని దశలోగాని, శని భుక్తిలోగాని, శని అంతరదశలోగాని, వివాహానికి సంబంధించిన ఇతర గ్రహాల భుక్తి అంతర్దలలో గాని ఈ దశాభుక్తి అంతర్దల సంయుక్తకాలంలో ఈ గ్రహాలు వీటి నక్షత్రాలలోనే సంచరిస్తున్నప్పుడు వివాహం జరుగుతుంది. శనిగ్రహం ఇతర గ్రహాలను ఫలితం ఇవ్వనియ్యకుండా తన దశాభుక్తి, అంతర్దశలలో యిస్తాడు. అంతవరకు వేచి ఉండవలసినదే.

2. జూన్ 1985లో ఒకతను తన తల్లికి చాలా సుస్తీగా ఉన్నదనిన్నీ, హైద్రాబాదు నర్సింగ్‌హోమ్‌లో చేర్పించినారని ఆమె ఆరోగ్యం ఎట్లా ఉంటుందని అడిగాడు. అతని దగ్గర ఒక నెంబరు తీసుకొని ప్రశ్న చక్రం వేసి పరిశీలించి ఆమెకు చాల ప్రమాదస్థితిలో ఉన్నది. జీవించడం కష్టం అని చెప్పాను. ఆమెకు సెరిబ్రల్ హెమరేజ్ కావచ్చు అని చెప్పాను. ఆ ఆసుపత్రిలో ముగ్గురు డాక్టర్లు చూచి ఒకతను టి.బి. అనిన్నీ, ఇంకొకతను క్యాన్సర్ అనిన్నీ మరొకతను లివర్ ప్రాబ్లమ్ అనిన్నీ చెప్పి ఏవో చికిత్సలు చేసి చివరకు జూలై 1985లో ఆసుపత్రి నుంచి విడుదల చేసి ఇతరత్రా చికిత్స చేయించు కోమని చెప్పారు. ఆమె ఇంటికి వచ్చిన 2 లేక 3 రోజులలో మధ్యాహ్నం భోజనం చేసి కుర్చీలో కూర్చుని అకస్మాత్తుగా ముక్కులోనుంచి, నోటిలోనుంచి రక్తం కక్కుకొని ప్రాణం విడిచినది. ఈ విషయంలో తనూభావాధిపతియు మరియు మారక స్థానాధిపతుల సంబంధం ఉండి వారి దశా, భుక్తి, అంతర్ల గడచుచున్నట్లైతే మారకం జరుగుతుంది.

3. 1986లో నేను ఉత్తర హిందూస్థానంలో యు.పి. లో మీర్జాపూర్ జిల్లాలో శక్తినగర్‌లో మా రెండవ అమ్మాయిని, పిల్లలను చూడడానికి వెళ్ళాను. అక్కడ మా అల్లుని స్నేహితుడు నా దగ్గరకు వచ్చి తన ఆరోగ్యం బాగా లేదని ఎట్లా ఉంటుందో చెప్పమని అడిగాడు. అప్పుడు వినాయకచవితికి మూడు రోజుల ముందర పండుగ వెళ్ళాక చెప్పవచ్చు గదా అని అతన్ని 4 రోజుల తర్వాత రమ్మన్నాను. ఊరిగా తీరికగా ఉన్నానుగదా అని కె.పి.పద్ధతి ప్రకారం అతని దగ్గర తీసుకొన్న నెంబరు ప్రకారం ప్రశ్న సమయానికి ప్రశ్నచక్రం వేసి చూచాను. దానిలో అతనికి కొద్దిరోజులలో ప్రమాదం జరిగే సూచనలు కనబడుతున్నాయి. వెంటనే మా అల్లునితో అతను చాలా జాగ్రత్తగా స్కూటర్ నడపాలి. వారం రోజులలో అతనికి ఒక ప్రమాదం జరిగే సూచనలు కనబడుతున్నాయి అని కబురు పెట్టాను. ఆఫీసు 4 కిలోమీటర్ల దూరంలో ఉంది. నడక కష్టం కదా అని చెప్పాడు. తరువాత 5 రోజులకు అతను స్కూటర్లో పోతూ ఉంటే బ్రేకులు చెడిపోయి దారిలో ఒక నిలబడి ఉన్న లారీకి గుద్దాడు. స్కూటర్ క్రింద పడిపోయి చెడిపోయింది. తనకు కొద్దిపాటి దెబ్బలు మాత్రము తగిలాయి. అతను వెంటనే మా ఇంటికివచ్చి జరిగింది చెప్పి, ముందుగా చెప్పడంవల్ల ఎంత జాగ్రత్తగా నడిపినా బ్రేకులు ఫేయిల్ అయి ప్రమాదం జరిగింది. వంటికి మాత్రం చిన్నచిన్న గాయాలు మాత్రమే తగిలాయి, కాని బండి మాత్రం పూర్తిగా చెడిపోయింది అని చెప్పాడు. కృష్ణమూర్తి పద్ధతిలో 8వ భావంవల్ల ప్రమాదాలు, ఆకస్మిక మరణాలు, ఆకస్మికరోగాలు సూచిస్తాయి. 12వ భావం వల్ల ఆసుపత్రిలో చికిత్సను సూచిస్తాయి. కుజుడు ప్రమాదాలకు కారకుడు. కుజునకు 8వ భావంతో ఏవిధమైన సంబంధం ఉన్నా అదే సమయంలో 1వ భావం (తనూభావం)తో సంబంధం ఉంటేగాని ఆకస్మిక రోగంగాని వచ్చే అవకాశం ఉంది. 12వభావం ట్రీట్‌మెంట్. 5వ భావంగాని, 11వ భావంగాని రోగం చికిత్స వల్ల నయమవటం. 5 లేక 11 భావాలకు సంబంధం లేకుండా మారక స్థానాలైన 2,7 భావాలకు సంబంధం ఉండి, 8వ భావానికి కూడా సంబంధం ఉండి, వారి దశాభుక్తి, అంతర్దశలు జరుగుతున్నప్పుడైతే మరణం సంభవించవచ్చు.

4. తరువాత కొద్ది రోజులకు నేను ఢిల్లీలో మా పెద్దమ్మాయి దగ్గరకు వెళ్ళాను. అతను కూడా వేరే ఆఫీసు పనిమీద ఢిల్లీకి వచ్చి, ఒక నెంబరు యిచ్చి ఢిల్లీ డెవలప్‌మెంట్ అథారిటీ వారికి రూ 2 లక్షలు ఒక ఫ్లాట్ కొరకు కట్టాడని 2 సం॥రాలైనా ఫ్లాట్ స్వాధీనం చేయలేదని ఎప్పుడు వస్తుందో చెప్పమని అడిగినాడు నేను ఆ నెంబరు ప్రకారం ప్రశ్నచక్రం వేసి చూసాను. ఇంకా 18 నెలల్లో ఫ్లాట్ స్వాధీనం చేస్తారని చెప్పాను. నేను చెప్పినట్లుగానే 18లేక 20 నెలలకు స్వాధీనం చేసారని తెలిసింది.

5. జనవరి 1990లో మా బ్యాంకులో అసిస్టెంట్ జనరల్ మేనేజర్‌గా పని చేస్తున్న మిత్రుడు నా దగ్గరకు వచ్చి తనకు జనరల్ మేనేజర్‌గా ప్రమోషన్ వస్తుందా, లేదా? వస్తే ఎప్పుడు వస్తుంది అని అడిగాడు. ఆ జి.ఎమ్. పదవికి ముగ్గురు మాత్రమే అర్హులు. అందులో ఒకరినే తీసుకుంటారు. అతని జాతకచక్రం చూచి అతనికే తప్పకుండా ఏప్రిల్‌నెలలో వస్తుందని చెప్పాను. అదే విధంగా అతనికి మాత్రమే ప్రమోషన్ లభించింది. ఏప్రిల్‌లోనే లభించింది. ఈ విషయంలో 10వ భావంయొక్క సబ్‌లార్డ్ 11వ భావానికి సంబంధం ఉంటే తప్పకుండా లభిస్తుంది. 2వ భావం ధనానికి సంబంధం కనుక ప్రమోషన్‌వల్ల ధనము, 10వ భావంవల్ల పదవి, 11వ భావం వల్ల లాభం జరుగుతుంది. కనుక 2,6,11 భావకారకులు వారి దశాభుక్తి అంతర్దశలలో ఉన్నప్పుడుగా ప్రమోషన్ యిస్తారు.

6. ఆగస్టు 2004లో ఒకతను తన మూడవ కుమారుడు బొంబాయిలో చార్టర్డ్ అండ్ గ్రిండ్లే బ్యాంక్‌లో వైస్ ప్రెసిడెంట్‌గా పనిచేస్తున్నాడని, చార్టర్డ్‌బ్యాంక్ మరియు గ్రిండ్లే బ్యాంక్ ఈ రెండింటిని కలిపినప్పుడు అతను ఏదో తప్పు నిర్ణయం తీసుకున్నాడని పై అధికారులు అతనిపైన కఠిన చర్య తీసుకోవాలని చూస్తున్నారని, వివరకు ఏ విధంగా ఉంటుందని అడిగాడు. అతని జాతక చక్రంవేసి పరిశీలించిన తర్వాత అతని ఉద్యోగానికి ఏ ముప్పు కలగదని, ఏదో కొంచెం జరిమానాగాని, ఒక ఇంక్రిమెంటు తగ్గించడంగాని జరుగవచ్చు లేదా బదిలీ అయ్యే సూచనలున్నాయని అది అక్టోబరులో జరుగవచ్చునని చెప్పాను. నేను చెప్పినట్లుగానే జరిగిందట. అతనికి ఇదివరలో రికార్డు బాగుందని మొదటి తప్పిదంగా పరిగణించి వార్నింగ్ యిచ్చి, మద్రాసుకు వైస్ ప్రెసిడెంటుగానే బదిలీ చేసారు. జరిమానాగాని, ఇంక్రిమెంటు ఆపుదలగాని చేయలేదు. బదిలీ మాత్రం జరిగింది ఇప్పుడు మద్రాసులో పనిచేస్తున్నారు. అక్టోబరులోనే బదిలీ అయ్యింది. ఈ విషయంలో 3,9,12 భావాలు బదిలీకి, 1వ స్థానం ధననష్టం (1వ భావం 2వ భావానికి వ్యయం గనుక) 5వ భావం (శిక్ష) కూడా చూడాలి. 5వ భావం సబ్‌లార్డ్ 10వ భావానికి సంబంధం ఉండి 11వ భావానికి కూడా సంబంధం ఉంటే శిక్ష ఉండదు.

7 నేను యింకా ఇద్దరు కలిసి జూలై 1997లో మలేషియాకు వెళ్ళి 22 రోజులు అక్కడ ఉండి తిరిగి వచ్చాము. ఈ ముగ్గురి జాతకాలలో విదేశయానం ఉంది. అదే కాలంలో ముగ్గురి జాతకాలలో విదేశయాత్ర సూచనలు కనబడుతున్నవి. గ్రహాలు వేరైనా 3,9,12 భావాలు విదేశయానమునకు చూడాలి. ఏ గ్రహాలకైనా 3,9,12 భావాల సంబంధం ఉండి వారివారి దశాభుక్తి అంతర్దశలలో సంయుక్తంగా ఆ గ్రహాలు వారి నక్షత్రాలలో సంచరించుచున్నప్పుడే ఆ సంఘటన జరుగుతుంది.

పైన ఉన్నవి ఉదాహరణలు మాత్రమే. ఇట్లా చాలా ఉన్నాయి. కృష్ణమూర్తి పద్ధతిలో ఏ జాతకాలైనా, ప్రశ్న కుండలులైనా ఒకే పద్ధతిలో క్షుణ్ణంగా పరిశీలించి ఫలితాలు రూఢిగాను, ఫలించే కాలమును గుర్తించి చక్కగా చెప్పవచ్చును.

ఈ విధంగా జూలై 1997లో మలేషియాలో 21 రోజులపాటు కృష్ణమూర్తి పద్ధతిని 33 మందికి నేర్పించి వారిలో ఉత్సాహాన్ని కలిగించినాము. వారందరు ఇదివరకే కొద్దిగా జ్యోతిషంలో ప్రవేశం ఉన్నవారే. కృష్ణమూర్తి పద్ధతిని క్షుణ్ణంగా నేర్పించి అనుభవంలోకి పెట్టించినాము. 1999లో నేను, యింకా ఐదుగురు శిష్యులతో అహమ్మదాబాదు (గుజరాత్)లో 91 మందికి 4 రోజుల ప్రోగ్రామ్, సెప్టెంబర్ 2002లో జైపూర్ (రాజస్థాన్)లో 63 మందికి 8 రోజుల ప్రోగ్రామ్ పెట్టి కృష్ణమూర్తి పద్ధతిని నేర్పించి వారిని కూడా అనుభవంలోకి పెట్టాము. జ్యోతిషంలో అందరిలో పెట్టి అనుభవాన్ని పెంచుకొని కృతార్థులు కావచ్చును

1986నుండి ఇప్పటివరకు సుమారు 500కు పైగా విద్యార్థులకు జ్యోతిషంలో ప్రవేశం కల్పించి, శిక్షణ యిచ్చి వారిచే ఫలితాలు చెప్పించుచున్నాము. ఇది నాకు మానసికంగా తృప్తి కలుగుచున్నది. నాకు యిప్పుడు 81 సంవత్సరములు. నా శేష జీవితాన్ని యిట్లాగే గడపాలని భగవంతుడు నన్ను అనుగ్రహించాలని భగవంతుని ప్రార్థించుచున్నాను.

నాకు ఈ అవకాశాన్ని యిచ్చిన గురుతుల్యులు శ్రీ సి.వి.బి. సుబ్రహ్మణ్యంగారికి తదితర కార్యవర్గంవారికి నా కృతజ్ఞతాభివందనములు.

# యోగ జ్యోతిషం

డా॥ సిహెచ్. శివరామకృష్ణశర్మ

జ్యోతిశ్శాస్త్రంలో యోగాలున్నాయి. కాని ఈ వ్యాసంలో వాటిని గురించి ప్రస్తావించటం లేదు. మంత్ర శాస్త్రానికి మంత్రయోగమనే వ్యవహారం ఉంది. దానిలో జ్యోతిషాంశాల గూర్చి ఈ వ్యాసంలో ప్రస్తావనముంది. వేరు వేరు శాస్త్రాలలో సంబంధం గల అంశాలను పరస్పర సమన్వయం చేయడం వల్ల కొన్ని సంశయాలు తీరతాయి.

మంత్రశాస్త్రంలో శ్రీవిద్యకు చాలా ప్రాధాన్యముంది. శ్రీవిద్యకు న్యాసవిద్య అంగం. న్యాసాలలో గ్రహన్యాసం, నక్షత్రన్యాసం, రాశిన్యాసం ఉన్నాయి. న్యాసవిద్యలో ఆయా దేవతల మంత్రాలను స్మరిస్తూ శరీరంలో కొన్ని భాగాలను స్పృశించడం జరుగుతుంది. గ్రహన్యాసంలో గ్రహమంత్రాలను ఉచ్చరిస్తూ క్రింది ప్రదేశాలను స్పృశించాలి.

సూర్యుడు – హృదయానికి దిగువన
చంద్రుడు – కనుబొమల నడుమ
కుజుడు – నేత్రములందు
బుధుడు – చెవి రంధ్రముల క్రింద
బృహస్పతి – కంఠమందు
శుక్రుడు – హృదయమందు
శనైశ్చరుడు – నాభియందు
రాహువు – ముఖమందు
కేతువు – గుదమందు

నక్షత్రన్యాసంలో నక్షత్రమంత్రాలను స్మరిస్తూ క్రింది ప్రదేశాలను స్పృశిస్తారు.

అశ్విని – లలాటమందు
భరణి – కుడికంటియందు
కృత్తిక – ఎడమకంటియందు
రోహిణి – కుడిచెవియందు
మృగశిర – ఎడమచెవియందు
ఆర్ద్ర – కుడిముక్కుయందు
పునర్వసు – ఎడమముక్కునందు
పుష్యమి – కంఠమందు
ఆశ్లేష – కుడిమూపుయందు
మఖ – ఎడమ మూపుయందు
పూర్వఫల్గుని – పృష్ఠమందు
ఉత్తరఫల్గుని – కుడి మోచేతియందు
హస్త – ఎడమ మోచేతియందు
చిత్త – కుడి ముంజేతియందు
స్వాతి – ఎడమ ముంజేతియందు
విశాఖ – కుడి చేతియందు
అనూరాధ – ఎడమచేతియందు
జ్యేష్ఠ – నాభియందు
మూల – కటిబంధయందు
పూర్వాషాఢ – కుడితొడయందు
ఉత్తరాషాఢ – ఎడమతొడయందు
శ్రవణం – కుడి మోకాలియందు
ధనిష్ఠ – ఎడమ మోకాలియందు
శతభిషం – కుడి పిక్కలయందు
పూర్వాభాద్ర – ఎడమ పిక్కలయందు
ఉత్తరాభాద్ర – కుడిపాదమందు
రేవతి – ఎడమపాదమందు

రాశి న్యాసంలో రాశి మంత్రాలను స్మరిస్తూ క్రింది స్థానాలను స్పృశించాలి.

మేషం - కుడిపాదమందు

వృషభం - లింగదక్షభాగమందు

మిథునం - కుడిపొట్టయందు

కర్కాటకం - హృదయం కుడివైపున

సింహం - దక్షబాహుమూలంలో

కన్య - కుడిశిరోభాగంలో

తుల - ఎడమ శిరోభాగంలో

వృశ్చికం - ఎడమబాహువు మొదట

ధనుస్సు - హృదయం ఎడమభాగంలో

మకరం - ఎడమపొట్టలో

కుంభం - లింగం ఎడమభాగంలో

మీనం - ఎడమపాదమందు

**గణేశ గ్రహ నక్షత్ర యోగినీ రాశి రూపిణీం**

అని దేవీస్తోత్రంలో దేవి గ్రహాలు, నక్షత్రాలు, రాశుల రూపంలో ఉందని చెప్పబడింది.

దేవతలను ఆరాధించవచ్చుగాని జడగోళాలయిన గ్రహాలకు, నక్షత్రాలకు ఆరాధన ఏమిటనే సంశయం కలుగుతుంది. కాని గ్రహాలు రాశులు నక్షత్రాలు దేవీరూపాలే గనుక వాటి ఆరాధనము దేవీ ఆరాధనమే అనే సమాధానం మనకు ఇచట లభిస్తుంది.

మంత్రయోగంలో పిండాండానికి బ్రహ్మాండానికి ఐక్యానుసంధానం ఉంటుంది. పిండాండం అంటే శరీరం. పై న్యాసాలలో బ్రహ్మాండంలో ఉండే గ్రహ నక్షత్ర రాశులను శరీరంలోని భాగాల్లో ఉంచినట్లు భావన చేయడం జరగాలి. ఇలా బ్రహ్మాండానికి, శరీరానికి ఐక్యానుసంధానం జరుగుతుంది.

ఆకాశంలో గ్రహాలు, నక్షత్రాలు, రాశులు ఉన్నాయి. వాటి ప్రభావం మానవులపై ఎలా ఉంటుందో తెలిపే శాస్త్రం జ్యోతిషం. ఎందుకుంటుందని కొందరు ప్రశ్నిస్తుంటారు.

ఈ విశ్వమంతా భగవానుడి శరీరం. గ్రహ నక్షత్ర రాశులు ప్రకృతిలో భాగాలు అని పైన పేర్కొనడం జరిగింది. ప్రకృతి భగవానుడి శరీరం. ఈ విషయం వేదంలోను శ్రీమద్భాగవతంలోనూ చెప్పారు.

వేదంలో తైత్తిరీయ యజురారణ్యకంలో స్వాధ్యాయ బ్రాహ్మణంలో బ్రహ్మోపస్థానం ఉంది. యజ్ఞాల ఆరంభం లోనూ సాయంకాల సంధ్యావందనం తరువాత శింశుమార చక్రం (గ్రహ నక్షత్ర రాశిమండలం) ధ్యానిస్తూ బ్రహ్మోపస్థానాన్ని చేయాలని ఉంది.

దీనిలో నక్షత్రాలకు అధిష్ఠాన దేవతలు అని వేదం చెప్పిన బ్రహ్మ, విష్ణువు, అశ్వినుల, మిత్రావరుణులు, అగ్ని, ఇంద్రుడు, ప్రజాపతి ఉన్నారు.

ఇది మరింత విస్తృతిని పొంది శ్రీమద్భాగవతంలో ఉంది. దీనిలో అన్ని నక్షత్రాలు గ్రహాలు ఉన్నాయి. ఇది విష్ణుదేవుని సర్వ దేవతామయమైన శరీరమని తెల్పారు.

భగవానుని ఈ విశ్వరూపాన్ని ప్రతిరోజూ భావించి దర్శించేవారికి దగ్గర దేవాలయం లేకపోయినా దైవదర్శనం చేసినట్లు అవుతుంది. విశ్వం భగవంతుని శరీరంగా గుర్తించడం వల్ల మతపరంగానూ, సంఘం విషయంలో విశాలభావాలు ఏర్పడతాయి. దీనిని చిత్తశుద్ధితో ఆచరిస్తే భగవంతుడు సర్వత్రా ఉన్నాడనే భావం బలపడుతుంది. కాబట్టి రహస్యంలో కూడా పాపాలు చేయడానికి జంకు ఏర్పడుతుంది. దీనిద్వారా వ్యక్తుల ప్రవర్తన బాగుపడవచ్చు.

ఒక శరీరంలో ఒక భాగం ప్రభావం మరొక భాగంపై ప్రసరించడం సహజమే. అలాగే భగవానుడి శరీరం అయిన గ్రహనక్షత్ర రాశుల ప్రభావం ఆ శరీరంలో ఉండే జీవరాశిపై ప్రసరించడం సముచితమే. ఇలా గ్రహ నక్షత్రాల ప్రభావం మానవులపై పడడానికి హేతువు తెలుస్తోంది.

మనదేశంలో గ్రహస్థితి బాగుగా లేకపోతే శాంతులు చేస్తుంటారు. ధ్యానసాధన చేసేవారు ఏ గ్రహం బాగాలేదో ఆ గ్రహస్థానంపై ధారణ చేస్తే ఆ గ్రహస్థితి అనుకూల మయ్యే అవకాశం ఉంది. ఇది ప్రయోగించి చూడవలసిన విషయం.

మంత్రయోగంలో ధారణా పరిజ్ఞానోత్థ: అని ఉంది. వేదంలో బ్రహ్మోపస్థానం వల్ల అపమృత్యుదోషం పోతుంది. స్వర్గలోకం లభిస్తుంది. మార్గమధ్యంలోను, అగ్నివల్ల, నీటివల్ల మరణించడం. సంతతిలేకపోవడం అనే లోటులుండవు. ఈ ఉపాసకునికి ఆహారం సులభంగా లభిస్తుంది అని ప్రయోజనాలు చెప్పారు.

శ్రీమద్భాగవతంలో శింశుమార చక్రోపాసన మూడు పూటలా చేస్తే పాపం నశిస్తుందని చెప్పారు.

యోగశాస్త్రంలో ప్రకృతిలో అంశాలపై ధారణ చేస్తే ఏ ఫలితం వస్తుందో వెల్లడించారు.

పాతంజల యోగదర్శన వ్యాఖ్యానంలో ఉదహరించిన వాయుపురాణ శ్లోకపాదమిది-

**భౌతికాస్తు శతం పూర్ణం సహస్రం త్వాభిమానికా:** (పంచభూతాలను ఆత్మగా ధ్యానం చేసేవారు పంచ భూతాలలో లీనమై నూరు మన్వంతరాల కాలం ఉంటారు. అహంకారాన్ని భావించేవారు వేయి మన్వంతరాల కాలం వాటిలో లీనమై ఉంటారు.)

సూర్యునిపై సంయమం చేస్తే భువనజ్ఞానం కలుగుతుంది. చంద్రునిపై సంయమం చేస్తే తారావ్యూహ జ్ఞానం కలుగుతుంది. ధ్రువునిపై సంయమం చేస్తే తారకల గతి జ్ఞానం కలుగుతుంది అని యోగశాస్త్రం తెలుపుతోంది.

ఆధునిక భౌతికశాస్త్రంలో ఒక విషయాన్ని నిరూపణ చేయడానికి ప్రయోగం చేస్తుంటారు. సామాన్యుల ఇంద్రియాలకు గోచరించని అంశాలలో యోగుల అనుభవాలను ప్రయోగాలుగా స్వీకరించవచ్చు.

పరమహంస యోగానంద జీవితానుభవాన్ని ప్రమాణంగా భావించవచ్చు. వారు క్రియాయోగాన్ని గురించి తెల్పుతూ ఇలా అన్నారు.

క్రియాయోగి తన ప్రాణశక్తిని వెన్నుపాములోని ఆరు కేంద్రాలను (షట్చక్రాలను) చుట్టి క్రిందనుంచి పైకి పైనుంచి క్రిందికి పరిభ్రమించేటట్టు మానసికంగా నిర్దేశించుకుంటారు. ఈ ఆరు చక్రాలు విరాట్పురుషుడికి సంకేతమైన పన్నెండురాశుల చక్రంతో సమానం.

దేహంలో సర్వద్రష్ట, ఆధ్యాత్మిక నేత్రము అయిన సూర్యుడు ఉన్నాడు. ఆయన చుట్టూ పరిభ్రమించే ఆంతరిక నక్షత్రరాశులు మానవుడి సూక్ష్మశరీర వ్యవస్థలో ఉన్నాయి. వీటికి భౌతిక సూర్యుడితోను పన్నెండు నక్షత్రరాశులతోను సంబంధం ఉంది అని చెప్పారు

గ్రహదోషం కలవారు దోషశాంతి కోసం శాంతి ప్రక్రియలను చేయడం మనదేశంలో ప్రచారంలో ఉంది. వాటిని బలపరిచే విషయాలను జ్యోతిశ్శాస్త్ర అధ్యయనం చేసేవారు గమనించాలి.

పరమహంస యోగానంద గారి జన్మనామం ముకుందుడు. ఆయనకు జ్యోతిషంపై నమ్మకం లేదు. వారి గురువైన మహాయోగి యుక్తేశ్వరానందగిరి గ్రహదోష నివారణం కోసం కొన్ని లోహాలతో కూడిన కడియం ధరించమన్నారు ముకుందుడు తనకు నమ్మకం లేదన్నాడు. అప్పుడు ఆ గురువు జ్యోతిశ్శాస్త్రం గణితశాస్త్రీయంగానూ, తార్కికంగానూ గాఢమైన అవగాహన కలవాళ్ళు తప్ప తక్కినవాళ్ళు సరిగా గ్రహించలేనంత విశాలమైనది.

సృష్టిభాగాలన్నీ ఒకదానితో ఒకటి ముడిపడి ఉన్నాయి. వాటి ప్రభావాలను పరస్పరం మార్చుకుంటూ ఉంటాయి.

జ్యోతిషం గ్రహాల ఉద్దీపనకు మనిషిలో కలిగే ప్రతిస్పందనలను వివరించేశాస్త్రం. గ్రహాలకు నక్షత్రాలకు ఉద్దేశపూర్వకంగా మిత్రభావం శత్రుభావం ఉండవు. అవి కేవలం అనుకూల ప్రతికూల కిరణాలను ప్రసరిస్తాయి.

ఫలానారోజున ఫలానా సమయంలో ఒక పసివాడు పుట్టాడంటే గోళ కిరణాలు అతని వైయక్తిక కర్మకు కచ్చితంగా అనుగుణమై ఉన్న సమయంలో అతడు పుట్టాడన్నమాట.

మార్పుదానికి వీలులేని గతాన్ని రాసివల్ల భవిష్యత్తులో కలిగే ఫలితాలను అతని జాతకం వెల్లడిస్తుంది. దైవీసాధన వలన జ్ఞానం కలిగినవాళ్ళు జాతక చక్రాన్ని సరిగా అన్వయం చేసి చెప్పగలరు.

జాతకం వలన తెలిసే గ్రహసందేశం పూర్వకర్మల వలన కలిగే ఫలితాన్ని నొక్కి వక్కాణించడానికి కాదు. పూర్వ దుష్కర్మల ఫలాన్ని తొలగించుకోవాలనే కోరికను కలిగించడం కోసం

పూర్వం తాను చేసిన కర్మయొక్క ఫలితాన్ని ఈనాడు తాను మార్చుకోవచ్చు.

శుభాకాంక్షలతో ...
**జ్యోతిష విజ్ఞాన పీఠమ్**
ఆశీర్వచమ్
టి.ఎన్.జి.ఓస్ కాలనీ, వడ్డేపల్లి,
హన్మకొండ - 506 370, ఫోన్ : 570546
జ్యోతిష మహామహోపాధ్యాయ, జ్యోతిష కళాప్రపూర్ణ
**డా॥ వి.బి.ఎన్. శర్మ**
కులపతి

వివేకవంతుడు తన భక్తిప్రపత్తులను సృష్టినుంచి సృష్టికర్త మీదకు మళ్ళించి ...... తన గతాన్ని వమ్ము చేస్తాడు.

ప్రార్థనవలన, సంకల్పశక్తివల్ల, ధ్యానయోగం వల్ల, సాధుసత్పురుషుల సలహావల్ల, జ్యోతిష సంబంధమైన కటియాలు చేసుకోవడం వల్ల అనేక సాధనాల ద్వారా, వెనకటి తప్పుల వలన కలిగిన దుష్ఫలితాన్ని చాలావరకు తగ్గించుకోవచ్చు. తొలగించుకోవచ్చు.

ఇలా ఒక మహాయోగి జ్యోతిశ్శక్ర ప్రభావం వ్యక్తి పూర్వ కర్మ ఫలితాన్ని తెలుపుతుందని తాపుడు తెలిసిన దోష ఫలితాలను ధ్యానం మొదలైన శాంతి ప్రక్రియల ద్వారా తొలగించుకోవచ్చని తెలిపారు. కాబట్టి యోగ సాధకులు శరీరంలో గ్రహస్థానాలపై ధారణచేసి గ్రహ శాంతి చేసుకోవచ్చని చెప్పవచ్చు.

1. ఒరుగంటి నరసింహయోగి, నృసింహ హృదయం, శ్రీ సిద్ధయోగదర్శనం 5వ సూత్రం డా॥ ఒరుగంటి గురుప్రసాద శర్మ, వెంకటేశ్వర స్వామి గుడి దగ్గర, వెంకటనగర్, కాకినాడ - 1995

2. సర్వోత్తమ విబంధం, వెంకట్రామా అండ్ కో, విజయవాడ, 1949, 131, 132, 136 పుటలు.

3. తైత్తిరీయ యజురారణ్యకం, ప్రపాఠకం-2, 196 వ పుట.

4. శ్రీమద్భాగవతం 5వ స్కంధం 23వ అధ్యాయం.

5. పాతంజల యోగదర్శనం, 1వ పాదం, 19వ సూత్ర వ్యాఖ్య, వ్యాసాశ్రమం, 1946, 36వ పుట.

6. పాతంజల యోగదర్శనం, విభూతిపాదం, 26,27,28 సూత్రాలు.

7. పరమహంస యోగానంద, ఒక యోగి ఆత్మకథ, యోగద సత్సంగ సొసైటీ ఆఫ్ ఇండియా, యోగదా సత్సంగా మఠ్, 21, యు.ఎన్.ముఖర్జీ రోడ్, దక్షిణేశ్వర్ కోల్‌కతా, 700076, 308, 309 పుటలు.

8. పై గ్రంథం, 16 వ అధ్యాయం, 211, 212, 213, 214, 215 పుటలు.

# జ్యోతిషం - ఆనంద సాధకం

డి.వి.ఎస్. సుబ్బలక్ష్మి

**కాలయ కలయతామహం** అని గీతాకారుని వచనం. అటువంటి పుణ్యప్రదమైన కాలం అఖండస్వరూపం అయినా సౌకర్యార్థం కాలాన్ని భారతీయులు త్రుటి నుండి పత వరకు విభజించటం జరిగింది. చతుర్విధ పురుషార్థసాధనకు కాలానుగుణంగా సకల కార్యాచరణకు అవసరం ధనం. ధర్మబద్ధమైన జీవనంలో సంపాదించిన ఈ ధనాన్ని 4 భాగాలు చేసి 1. కుటుంబపోషణార్థం 2. ఇతరులకోసం 3. అవసరార్థం 4. ధార్మిక కార్యాలకు వాడుతూ మోక్షప్రద జీవనకాంక్షతో జీవించాలి అని మన ఋషులు వివరించారు. ప్రశాంత జీవనాన్ని పొందేవిధంగా నిత్యం ఆచరించే క్రియలు రూపొందించి పురుషార్థ ప్రయోజనాలను వృద్ధి చేసే సాధనాలుగా అందించారు వారు. ఇవన్నీ జ్యోతిష సంబంధాలే.

**జ్యోతిశ్శాస్త్రం మహాపుణ్యం ప్రత్యక్షమపి గోపితం**
**చంద్రార్కసాక్షితౌ యత్ర శ్రౌత స్మార్తాది సాధనం**

మహాపుణ్యప్రదమైన జ్యోతిశ్శాస్త్రం శ్రౌతస్మార్త క్రియా సాధనమైనది. ఆచరించే విధానాన్ని బోధించే శాస్త్రం ఇది. వాటినన్నింటిని ఆచరించి ఆనందరసాయనాన్ని అనుభవించి రాబోయే తరాలవారికి అందించి పూజనీయులైనారు మన ఋషులు.

అందరూ జన్మతో వచ్చినటువంటి దేవఋణం, ఋషి ఋణం, పితృఋణం తీర్చుకోవాలి అని ధర్మశాస్త్ర వచనం. దేవఋణం - యజ్ఞయాగాదులతో, ఋషి ఋణం - ఋషిప్రోక్త గ్రంథ అధ్యయనంతో, పితృ ఋణం - పితృకర్మలతో తీరుతాయనేది శాస్త్రవచనం.

ఆచరించే వ్రతాలు, చేసే క్రియలు, తిథివార నక్షత్రాది సంబంధం కలిగి వాటి ఆచరణతో శారీరక, మానసిక తుష్టి కలుగుతాయని ధార్మిక వచనం.

ఇటువంటి సూక్ష్మంలో మోక్షం వచ్చే అనేక ధర్మాచరణ ప్రక్రియలు అందించి పూజనీయులైనారు మన ఋషులు. భాద్రపద శుక్ల పంచమి తిథిన వారందరిని స్మరించి పూజించే ఋషిపంచమిగా రూపు దాల్చింది. ఈ విధంగా ఋషిఋణం కొంతైనా తీర్చుకునే వీలు లభించింది మనకు.

వేగం వేగం ఎటుచూసినా వేగవంతమైన జీవన విధానం. క్షణం తీరికలేకుండా జీవనం సాగిస్తూ, మనశ్శాంతి కరువై ఏదో తెలియని ఆవేదన అందరినీ పీడిస్తున్న సమయం ఇది. అమృతానంద సిద్ధికి మన ఋషులందించిన ఆ ఆనందరసాయన క్రియలను తెలుసుకొని మనం అనుభవిద్దాం. అందుకు ముందుగా ప్రత్యక్ష నారాయణునిగా ప్రసిద్ధి గాంచి అందరితో పూజలందుకొంటూ కాలస్వరూపుడైన సూర్యనారాయణుని, మనోస్వరూపుడైన చంద్రుని, శక్తిస్వరూపుడైన కుజుని, జ్ఞాన స్వరూపుడైన గురుని, బుద్ధిస్వరూపుడైన బుధుని, శాంతిస్వరూపుడైన శనీశ్వరుని స్మరించి వారందించే ఆరోగ్యానందాన్ని అనుభవిద్దాం.

**సంకల్పం:**

ప్రతిరోజూ మనం చేసే సంకల్పం ముందుగా చూద్దాం. మంచి సంకల్పానికి మంచి ఫలితం అని ధర్మశాస్త్రం చెపుతోంది.

అద్యబ్రహ్మణః ద్వితీయపరార్థే, శ్వేతవరాహ కల్పే, వైవస్వత మన్వంతరే, కలియుగే, ప్రథమపాదే, జంబూద్వీపే, భరతవర్షే భరతఖండే, మేరోః దక్షిణ దిగ్భాగే, శ్రీశైలస్య ఈశాన్యప్రదేశే, కృష్ణాగోదావర్యోర్మధ్యదేశే/

# భారతీయం

కృష్ణాకావేర్యోర్మధ్యదేశే, స్వగృహే/వాసగృహే – అంటూ ముందుగా మనవిలాసం (చిరునామా) చెప్తూ ... అస్మిన్ వర్తమాన వ్యావహారిక చాంద్రమానేన ... సంవత్సరే... అయనే ... ఋతౌ ... మాసే ... పక్షే ... తిథౌ ... వాసరే ... శుభనక్షత్ర శుభయోగ శుభకరణ ఏవంగుణ విశేషణ విశిష్టాయాం శుభతిథౌ.

శ్రీమాన్ శ్రీమతః గోత్రస్య ... నామధేయస్య ... మమ అస్మాకం సహ కుటుంబానాం క్షేమస్థైర్య విజయ అభయ ఆయురారోగ్య ఐశ్వర్యాభివృద్ధ్యర్థం, ధర్మార్థ కామమోక్ష చతుర్విధ ఫల పురుషార్థ సిద్ధ్యర్థం, మనో వాంఛా ఫలసిద్ధ్యర్థం, సమస్త మంగళావాప్త్యర్థం .. అని సంకల్పం చేసి ఇష్టదేవతా పూజచేయడం ఆరంభిస్తుంది.

ఇందులో తనను తాను ఎరుక చేసుకోవడం అనేది స్పష్టమవుతుంది. ఈశ్వర సంకల్పం వల్ల జీవనం సాగిస్తున్న తన చిరునామా, తన వంశక్రమం ముందుగా తాను తెలుసుకొని తెలుసుకున్నది పరమాత్మకు వెల్లడి చేయడం అనేది స్పష్టమవుతోంది. శిశుదశలో తను తెలుసుకున్నది తల్లికి చెప్పటం అనేది ఉంది. ఏ దశవారికైనా పరమాత్మ రక్షణ ఇచ్చే మాతృమూర్తికదా. ఫలానా గోత్రం, పేరు మొదలైన విషయాలు చెప్పటం అనే ఈ నివేదన రక్షణకోసమే. ఋషిపరంపర చెప్పటం - మన ఋషులను స్మరించి వారి ఆశీస్సులు పొందడం అనేది కనిపిస్తుంది. వారి పరంపరలోనివారిగా తగిన ప్రవర్తన కల్గి ఉండాలనే మనోసంకల్పం, ఉన్నత ఆశయాలు వృద్ధి చెందుతాయి.

ఈవిధంగా నిత్యం ఆచరించే అంగన్యాస కరన్యాసాలు కూడా దైవీభావనతో పాటుగా శారీరక, మానసిక ప్రశాంతి అందించే క్రియలు. జాగ్రత్తగా మనం ఆచరించే నిత్యకృత్యాలు - పక్ష మాస, సంవత్సర కృత్యాలు పరిశీలిస్తే అవన్నీ ఆధ్యాత్మిక బలంతో పాటు శారీరక, మానసిక అభివృద్ధిని పెంపొందింపజేసే ప్రక్రియలు.

పండితాశీర్వాదం :

స్వస్తి ప్రజాభ్యః పరిపాలయంతాం
న్యాయ్యేన మార్గేణ మహీం మహీశాః
గోబ్రాహ్మణేభ్యః శుభమస్తు నిత్యం
లోకాస్సమస్తాః సుఖినో భవన్తు
కాలేవర్షతు పర్జన్యః పృథివీ సస్యశాలినీ
దేశోయం క్షోభరహితః బ్రాహ్మణాః సంతు నిర్భయాః
అపుత్రాః పుత్రిణః సంతు పుత్రిణః సంతు పౌత్రిణః
అధనాః సధనాః సంతు జీవంతు శరదాం శతం।

అంటూ సాగే వేదపండితాశీర్వాదంలో కూడా అందరికీ మంచి జరగాలనే భావన కనిపిస్తుంది. స్వలాభాన్ని కాంక్షించని పక్షులు తమ స్వజాతి శ్రేయస్సు కొరకు ఆత్మార్పణ చేసుకొనే ప్రవృత్తి కల్గి ఉంటాయి. విజ్ఞానం పెరిగే కొద్దీ స్వార్థచింతన ఎక్కువై మనిషి మనిషిని దోచుకునే స్థాయికి చేరుకున్నారు. స్వార్థప్రయోజనాల కొరకు స్వజాతినే విధ్వంసం చేసే విధానాలను అభివృద్ధి చేసుకుంటున్నారు. తమతోపాటు సమస్త జీవరాసుల ఉనికికి కూడా ప్రమాదం కలిగించే మారణాయుధాలను తయారు చేస్తున్నారు. స్వజాతి రక్షణకొరకు ఆత్మార్పణ చేసుకొనే ప్రవృత్తి చీమలకు, తేనెటీగలకు కూడా ఉన్నదని పరిశోధకులు కనుగొన్నారు. ఈ విశ్వాత్మభావన అన్నింటిలో కనపడుతుంటుంది. ఈ సహజప్రవృత్తి ఆదిమ మానవునిలో ఎక్కువస్థాయిలో ఉండేది. స్వార్థచింతనతో కనుమరుగైన ఈ విశ్వాత్మభావన, విశ్వశ్రేయస్సు ప్రతిఫలిస్తుంది. ఇది మన భారతీయ దృక్పథం (ఆత్మదర్శిని – పుట సం. 46, ఆట్లూరి వెంకటేశ్వరరావు)

మన భారతీయ శాంతి కాముకత్వం ఒక్క మనదేశం, మనజాతికే పరిమితం కాదు, ప్రపంచమంతటా శాంతి సౌభాగ్యాలు ఉండాలనే విశ్వశాంతి భావనలు వ్యాపింప చేశాయి.

**పండుగలు - నక్షత్రప్రాధాన్యం :**

కృత్తికాదిగా రేవతివరకు గల 27 నక్షత్రాలతో (అభిజిత్తుతో 28) కూడిన ద్వాదశరాశిచక్రమైన భచక్రం. కృత్తికానక్షత్రం పున్నమి చంద్రునితో కూడి ఉన్నప్పుడు కార్తీకమాసమని, మృగశిర పున్నమి చంద్రునితో కూడి ఉన్నప్పుడు మార్గశిరమాసమని నక్షత్రాలను బట్టి భారతీయ మాసనామాలు వచ్చాయనేది తెలిసిన విషయమే. ఈ నక్షత్ర క్రమతను గుర్తిస్తే, సూర్యోదయానికి ముందు తూర్పున ఉదయించిన నక్షత్రం తిరిగి ఆరు నెలల తరువాత సూర్యాస్తమయం తరువాత అదే దిక్కున ఉదయించటం అనేది తెలుస్తోంది. నక్షత్రం కనిపించిన నాడు ఆ నక్షత్రాధిదేవతను పూజించటం పండుగగా అయి విశేష పుణ్యం లభిస్తుందని శాస్త్రవచనం. ప్రియః ప్రియాయా ఇవ దీర్ఘదర్శనః అని భాగవతం చెప్పినట్లు ప్రియవ్యక్తులకు ఎడబాటు తరువాత కలుసుకొనిన దినం పండుగంత ఆనందాన్నిస్తుంది.

ప్రాతర్యావాణా ప్రథమాయజధ్వమ్ (ఉషఃకాలాన దర్శనమైన నక్షత్ర అధిదేవతాపూజ చేయాలి)

**నోతనసాయమస్తి దేవాయా అజుష్టమ్** (సాయం కాలాన తొలి పొడుపు నక్షత్ర దేవతలను పూజించాలి)

ఈ రెండు ఋగ్వేద మంత్రాలననుసరించి మన భారతీయులు సంవత్సరమంతా చేసే దేవతా సంబంధ పూజలు, పండుగలు యేర్పడ్డాయి.

**అహోరాత్రే పార్శ్వే నక్షత్రాణిరూపమ్** అని శ్రుతివాక్యం. సూర్యోదయానికి ముందు ఉదయించే నక్షత్రాల ననుసరించి ఆ నక్షత్రాధిదేవతలకు పండుగలు పూజలు యేర్పడ్డాయి. పండుగలు, పూజలు ఒక వైశిష్ట్యాన్ని సంతరించుకున్నాయి. ఇవన్నీ మనకు తెలిసినవే. మననం చేసుకొనే కొద్దీ తప్పనిసరిగా ఆచరించే విధానం పెరుగుతుంది. ఆచరణ అందించేదీ ఆనంద రసాయనం. సూర్యోదయంతో చైతన్యవంతులమయ్యే మానవాళి ఆచరించే విధివిధానాలను కూడా సూర్య సంక్రాంతుల నుండి గమనించవచ్చు.

**సంక్రాంతి వైశిష్ట్యం :**

సమ్యక్క్రాంతి సంక్రాంతి అన్నారు. సూర్య సంక్రాంతులు విశేష పుణ్యాన్నందించేవిగా ఇటు ధర్మశాస్త్రాలు, అటు జ్యోతిశ్శాస్త్రం చెబుతోంది.

సమ్యక్ ప్రభువైన సూర్యుడు మేషాది పన్నెండు రాశుల్లో ప్రవేశించే కాలం (ముందువెనుకలు) సంక్రాంతి కాలం.

వృషభ, సింహ, వృశ్చిక, కుంభాలలో సంక్రమణం - విష్ణుపదం.

మిథున కన్యా ధనుర్మీనాలలో సంక్రమణం - షడశీతి.

మేష తులా సంక్రమణాలు - విషువం.

కర్కాటక మకర సంక్రమణాలు - అయనం.

ఇవి ఒకదానికంటే మరొకటి పుణ్యప్రదమైనవి.

ఈ సంక్రమణం పగటికాలంలో అయితే మాత్రమే స్నాన దానాదికాలు చేయాలనేది సర్వసమ్మతంగా కనిపిస్తుంది. జన్మనక్షత్రంలో సంక్రమణమైతే ధనహాని, పీడ. పద్మపత్రాలు వేసిన నీటితో స్నానం చేయాలని శాస్త్రవచనం. సంక్రమణ సమయంలో చేసే దానాలు విశేష ఫలితాలనిస్తాయి. ఆత్మశక్తి, ఆరోగ్యం వృద్ధి చెందుతాయి. సంక్రాంతి పుణ్యకాలంలో ఇయవలసిన దానాలు.

మేషం - మేక. వృషభం - గోవు. మిథునం - వస్త్రాలు, అన్నదానం. కర్కాటకం - ఘృతం, ధేనుదానం. సింహం - ఛత్రం, బంగారం, కన్య - గృహం, వస్త్రాలు. తుల - తిల, గవ్య, క్షీర, ఘృతాది దానాలు, వృశ్చికం - దీపదానం, ధనుస్సు - వస్త్రం, మకరం - కర్రలు, దీపం, కుంభం - గోవు, జలం, తృణధాన్యాలు, మీనం - భూమి, మాలికలు.

**సంవత్సరాత్మకమైన కాలచక్రవివరణ :**

**'ద్వాదశ ప్రధయః చక్రమేకం త్రీణి నాభ్యాని క ఉతచ్చికేత**

**తస్మిన్సాకం త్రిశతాన శంకవోర్పితాః షష్టిర్నచలా చలాసః'**

అండాకారంగా ఉన్న ఈ చక్రం పన్నెండు భాగాలు కలిగింది. పన్నెండు భాగాలు కదుల్తూ ఉన్న ఈ క్రాంతి చక్రం పన్నెండవభాగం ఒకరాశి. పన్నెండుభాగలు 12 రాశులు. ఈ చక్రపు రేకులు 360. ఒక్కొక్కభాగం ఒక దినాన్ని సూచిస్తుంది. సంవత్సరం కూడా ఇంచుమించు 360 దినాలు 12 మాసాలు కలది.

ఈ క్రాంతివృత్తాన్ని చంద్రుడు ఇంచుమించు ఒక నెల రోజులలో చుట్టిరావటం జరుగుతుంది. రవి ఒక్కొక్క రాశి దాటటానికి ఒక్కొక్క నెలకాలం పడుతుంది. గురుడు ఒక్కొక్క రాశిని దాటటానికి ఒకొక్క సంవత్సరం పడుతుంది. శీఘ్రగమనం గల చంద్రుడు రాత్రి ప్రియుడు. చాంద్రమానం ప్రకారం ఏర్పడినవి ప్రభవాదిగా మొదలైన అక్షయ నామ సంవత్సరాలు అరవై సం॥లు. ఈ 60 సంవత్సరాలు పూర్తికాగానే ప్రభవ నామ సం॥లో శ్రీమహావిష్ణు అవతారమైన శ్రీరామచంద్రునికి పట్టాభిషేక మహోత్సవం అతిఘనంగా వైష్ణవులు నిర్వర్తిస్తారు. మన పండుగలు ఈ విధంగా శ్రీరామనవమి (వసంతోత్సవాలు) తో ప్రారంభమై శ్రీరామపట్టాభిషేకంతో పూర్తవటం ఆనందప్రదం. తిరిగి ఆవృత్తం మొదలవటం పండుగలు మొదలవటం అనేవి మన సంస్కృతీ చిహ్నాలుగా భాసించాయి.

మన జీవనపథంలో కూడా 60 సం॥లకు షష్టిపూర్తి మహోత్సవం అనేది ఘనంగా చేసుకోవటం ఉంది. దీనితో తిరిగి మానసిక శక్తి పుంజుకొని నూతనోత్సాహం కలుగుతుంది. దోషపరిహారమవుతుంది.

మన సంస్కృతి ప్రతిబింబించే దశావతార జయంతులు - తిథివ్యాప్తికాలం.

**చైత్రశుక్ల తదియ - అపరాహ్ణకాలం - మత్స్యావతారం**

వైశాఖ పూర్ణిమ - సాయంకాలం - కూర్మావతారం

**భాద్రపద శుక్లతదియ - అపరాహ్ణం - వరాహావతారం**

**వైశాఖ శుక్ల చవితి - సాయంకాలం - నరసింహావతారం**

**భాద్రపద శుక్లతదియ- మధ్యాహ్నం - వామనావతారం**

**వైశాఖశుక్లతదియ - మధ్యాహ్నం - పరశురామావతారం**

**(కొందరు ప్రదోషకాలం అన్నారు)**

చైత్రశుక్ల నవమి - మధ్యాహ్నకాలం -శ్రీరామావతారం

**శ్రావణకృష్ణఅష్టమి - అర్ధరాత్రి - శ్రీకృష్ణావతారం**

**ఆశ్వయుజశుక్ల దశమి - సాయంకాలం - బుద్ధావతారం**

**శ్రావణ శుక్ల షష్ఠి - సాయంకాలం - కల్క్యవతారం**

ఆయా సమయాల్లో ఆయా దేవతలను పూజించటం శ్రేయస్కరం.

**పుట్టినరోజు వేడుకలు :**

ప్రతివారు జన్మించిన మాసంలో ఆ తిథిరోజు వేడుకలు చేసుకోవడం సర్వసాధారణమైనది. కొందరు ప్రతిమాసంలో వచ్చే తిథిరోజు, జన్మనక్షత్రకాలంలోను జపం, శాంతిప్రక్రియలు చేసుకుంటారు. జన్మదిన వేడుకలతో పాటు మృత్యుంజయ అనుగ్రహానికి మృత్యుంజయ జపం, హోమం చేయటం, పెద్దల ఆశీస్సులు పొందటం అనేవి మంచి ఫలితాలనిస్తాయి.

పిలుస్తుంటేని ఆనందంలో ఆచరిద్దాం, ఆనందసిద్ధిని పొందుదాం.

# దుస్థానాలు - బాధక స్థానాలు

జ్యోతిష రత్న జ్యోతిష శ్రీ
భమా పాండురంగారావు

**భావ విభజన :** మేషాదిగా 12 రాశులు విభిన్న లక్షణాలు కలిగి ఉంటాయి. లగ్నాదిగా ఉన్న 12 భావాలు కూడా తను, ధన, సోదర, మాతృ, పుత్ర, శత్రు, కళత్ర, ఆయుర్, భాగ్య, కర్మ, లాభ మరియు వ్యయ భావాల పేరుతో పిలువబడుతూ వ్యక్తి జీవితంలోని సర్వవిషయాలు, సంఘటనలు ఎప్పుడెప్పుడు ఏ విధంగా సంభవించేది తెలిసికొనడానికి వీలుగా విభజింపబడి ఉంటాయి. ఈ పన్నెండు భావాలను తిరిగి కేంద్ర, పణఫర, ఆపోక్లీమాలనే మూడు గ్రూపులుగా పునర్విభజన చేయుటం జరిగింది. ఈ 12 భావాలనే ఉపచయ. అనుపచయాలనే పేరుతో శుభ అశుభస్థానాలనే పేరుతో మరో రెండు విభజనలు చేయటం జరిగింది.

కేంద్రస్థానాలు (1,4,7,10), కోణస్థానాలు (1,5,9) శుభులు కాగా త్రికస్థానాలు (6,8,12) త్రిషడాయాలు (3,6,11) పాపస్థానాలు. 2,12 స్థానాలు తటస్థ స్థానాలుగా పిలువబడుతూ శుభ, పాప లక్షణాలు కలిగి ఉంటాయి.

**దుస్థానాలు :** దుస్థానాల గూర్చి వివిధ పూర్వ జ్యోతిష ఫల గ్రంథాల్లో వేరు వేరు విధాలుగా వివరించబడింది. దాదాపు అన్ని ప్రధాన గ్రంథాలలోనూ 6,8,12 స్థానాలు దుస్థానాలుగా చెప్పబడినాయి. పాశ్చాత్య భావన మాత్రం ఈ విషయంలో వేరుగా ఉంది. భారతీయులు దుస్థానాలుగా భావించే స్థానాలకు కూడా వారు శుభ ఫలాలను ఆపాదించటం జరిగింది. నిజానికి భారతీయ పద్ధతిలో దుస్థానాలు కూడా కొన్ని శుభఫలాలను ఇవ్వగలవని చెప్పటం జరిగింది. దుస్థానాలిచ్చే శుభ, అశుభ ఫలాలను కూలంకషంగా పరిశీలించిన తరువాత మాత్రమే ఫలిత నిర్ణయం చేయవలసి ఉంటుంది. పైగా ఈ స్థానాల పట్ల వేరు వేరు గ్రంథాల్లో చెప్పబడిన వైవిధ్యం కూడా తెలిసి ఉండాలి.

బృహత్ పరాశర హోర 27వ అధ్యాయంలో షష్టాష్ట వ్యయభావాలు దుస్థానాలుగా చెప్పబడినాయి. లగ్నం నుండి 6వ భావాన్ని శత్రుస్థానంగాను, 8వ భావాన్ని ఆయుర్భావంగానూ, 12వ భావాన్ని వ్యయభావంగానూ చెప్పటం జరిగింది. ఇవి వ్యతిరేక ఫలాలనిచ్చే స్థానాలు కాగా మిగిలిన 9 స్థానాలు శుభఫలప్రదాలు. అయితే ఏ స్థానం కూడా పూర్తి శుభఫలితాలను ఇవ్వజాలదనే విషయం ఈ వ్యాసంలో చర్చించటం జరుగుతోంది.

సర్వార్థచింతామణి మొదటి ప్రకరణంలో 6,8,12 స్థానాలలో నున్న గ్రహాలు తమ ప్రభావాన్ని కోల్పోతాయని అటువంటి గ్రహాల ఆధిపత్య భావాలు కూడా చెడిపోగల వని వివరించబడింది.

ఉత్తరకాలామృతంలోని ఆయుర్దాయభాగంలో అష్టమాధిపతి షష్ఠ వ్యయాలలో ఉన్నప్పుడు, షష్ఠాధిపతి అష్టమ వ్యయాలలో ఉన్నప్పుడు, వ్యయాధిపతి షష్ఠాష్టమాలలో ఉన్నప్పుడు, ఈ మూడు దుస్థానాధిపతులు ఏవిధంగానైనా సంబంధం కలిగి ఉన్నప్పుడు (పరివర్తన, పరస్పర దృష్టి కలయిక) ఇతర గ్రహ సంబంధం లేకుండా ఉంటే రాజయోగం కలుగుతుందని, అట్టి జాతకులు పేరు, ప్రఖ్యాతులు, సంపదలు కలవారుగా ఉండగలరని చెప్పబడింది.

సత్యజాతకంలోని వివరణను కూడా పరిగణనలోకి తీసుకోవలసి ఉంటుంది. శుభులు దాసున్న భావాన్ని వృద్ధి చేస్తారు. పాపులున్న భావం క్షీణిస్తుంది. 6,8,12

స్థానాధిపతుల విషయంలో ఫలితాలు తారుమారుగా ఉంటాయి. అంటే షష్ఠభావంలోని శుభులు వ్యాధులను తగ్గించగా పాపులు తీవ్రవ్యాధులను కల్గిస్తాయి. అట్లాగే 12వ భావంలోని శుభులు వ్యయాన్ని తగ్గించగా పాపులు వ్యయాన్ని పెంపు చేస్తాయి.

జాతకతత్వంలో ఏ భావంనుండైనా 6,8,12 స్థానాల్లో పాపులుంటే ఆ భావం బలహీనపడుతుందని, అలాగే ఏ భావాధిపతైనా 6,8,12 స్థానాల్లో ఉన్నప్పుడు లేదా ఏ భావమైనా 6,8,12 స్థానాధిపతులు (ఆ భావం నుండి లెక్కించినపుడు) స్థితిని పొందినపుడు ఆ భావం నశిస్తుందని చెప్పబడింది.

పై గ్రంథాలలోని విషయాలనుబట్టి 6,8,12 స్థానాలు దుస్థానాలుగాను, ఆ స్థానాల్లో చేరిన గ్రహాలు, ఆ స్థానాధిపతులతో సంబంధం పొందిన గ్రహాలు మరియు ఆయా భావాలు బలహీనపడి దుష్ఫలితాలనిస్తాయని తెలుస్తుంది.

అంతేగాక ఆయా భావాలనుండి లెక్కించినపుడు ఆ స్థానాలనుండి 6,8,12 స్థానాధిపతులు ఆ భావాన్ని క్షీణింప చేయగలరని, ఈ మూడు స్థానాల్లోని పాపగ్రహాలు కూడా ఆ భావానికి చెరుపు చేయగలవని గమనించాలి. అంటే ప్రతిగ్రహం ఏదో భావానికి చెరుపు చేసేదిగా ఉంటుంది. అయితే సహజశుభులు, సహజపాపులు, ఆధిపత్యంవల్ల వారికి కలిగే శుభాశుభత్వం వివేచనచేసి ఫలిత నిర్ణయం చేయాలి.

ఫలితనిర్ణయంలో మరో ప్రధానవిషయాన్ని కూడా గమనించాలి. గ్రహాలు పరస్పరం ద్విర్ద్వాదశ, షష్ఠాష్టక స్థితులను పొందినపుడు వాటి దశాంతర్దశ కాలమందు దుష్ఫలితాలను ఇస్తుంటాయి. అటువంటి గ్రహాలు పరస్పరం తృతీయ లాభస్థానాల్లో స్థితినిపొంది ఉంటే శుభఫలితాలను ఇవ్వగలవు. దుస్థానాధిపతుల్లో అష్టమాధిపతిని ఎక్కువ పాపిగాను, షష్ఠాధిపతిని అంతకంటే కొంత తక్కువ పాపిగాను, వ్యయాధిపతిని ఈ ముగ్గురిలో మరింత తక్కువ దోషకారిగా భావించవచ్చు.

ఈ దుస్థానాధిపతులు అనుకూల స్థానాల్లో ఉన్నప్పటికీ, ఇతరత్రా శుభత్వం పొందినప్పటికీ కొంత దోషఫలాల నివృత్తి మానటం లేదు.

ఆరవస్థానం : లగ్నం నుండి ఆరవస్థానం వ్యాధి, విరోధం, ఋణం, బాధ, గాయాలు, తగువులు, దురదృష్టం, చెడ్డపేరు, దొంగతనం, అగౌరవం వంటి చెడుఫలితాలతో పాటు జయం, నాణాలు, దుస్తులు వంటి కొన్ని మంచిఫలాలను కూడా సూచిస్తుంది. అయితే ఈ భావ కారకత్వాల ద్వారా లభించే శుభఫలితాలు కూడా మరోవిధంగా కొంతబాధను కలిగించడం గమనించాలి. విజయం పొందడం ఆనందదాయకమే అయినా, ఆ విజయాన్ని పొందటానికి ఎంతో శ్రమించాలి. పైగా సాధించిన విజయాన్ని నిలబెట్టుకోవటానికి నిరంతరం కృషి చేయాలి. అంటే ఆరోస్థానం తెచ్చిపెట్టే ఈ విజయం ఎంతో శ్రమకరమైనదిగా గమనించాలి. సత్యాచార్యుల వారు లగ్నాధి షష్ఠాధిపతి లగ్నంలో ఉంటే వ్యక్తి అధికార సంపన్నుడౌతాడని చెప్పియున్నారు. అయితే ఆ వ్యక్తి రోగగ్రస్తుడు కూడా కావటం గమనించాలి.

ఆరవస్థానాధిపతి ఎనిమిది, పన్నెండు స్థానాల్లో ఉండి విపరీత రాజయోగాన్ని కల్పించినా దురలవాట్లు, అనారోగ్యం కల్పించటం గమనించగలం. షష్ఠాధిపతి ఏ గ్రహంతో కలిస్తే ఆ గ్రహసంబంధమైన వ్యాధులు కలగటం, ఆ గ్రహసంబంధ కారకత్వాలు తగ్గిపోవటం, గురువు వంటి శుభగ్రహాలు ఆరవస్థానంలో చేరినా ఆ స్థానానికి అనుగుణంగా వీటి గ్రహకారకత్వాలు ప్రభావితం కావటం జరుగుతుంది. ఆరవస్థానం శుభగ్రహస్థానమై అందులో శుభగ్రహాలుంటే జాతకునికి దాయాదుల సహాయం లభించినప్పటికీ శత్రుబాధ ఉంటాయని కొన్ని నాడీ గ్రంథాలు తెలుపుతున్నాయి.

# భారతీయం

**అష్టమభావం :** ఆయుష్షు, అవమానం క్షీణం, ఆపద, వ్యాధి, దుఃఖం, బద్ధకం, ధననష్టం, భయం, రాజదండన, దుష్టులతో స్నేహం, పాపం, జీవహింస, శిరచ్ఛేదనం, అవయవలోపం వంటి చెడుకారకత్వాలతో పాటు ఆకస్మిక ధనలాభం, బంధుమరణం వల్ల కలిసి వచ్చే ఆస్తివంటి కొన్ని ఇహపర సౌఖ్యాన్నిచ్చే విషయాలు అష్టమభావ కారకత్వాలుగా చెప్పబడినాయి. ఈ భావం బలహీనంగా ఉంటే తక్కువ ఆయుష్షు కలగటం, బలంగా ఉంటే ఎక్కువ ఆయుష్షు పొందటం జరుగుతుంది. మితిమీరిన ఆయుర్దాయం కూడా బాధాకరమైంది. అల్పాయుష్షు గలవానికి జాతకంలో ఎన్ని రాజయోగాలున్నా ప్రయోజనం ఉండదు. బంధుమరణం వల్ల సంక్రమించిన ధనంతో బాధకూడా మిళితమై ఉంటుంది. ఆకస్మిక ధనలాభం వ్యక్తిని బాధ్యతారహితునిగా మార్చటం సామాన్యంగా గమనిస్తుంటాం.

అష్టమభావంలో చేరిన గ్రహం పాపఫలాలనిస్తుంది. శుభగ్రహాలు కొంత మంచి ఫలాలనిచ్చినా ఎంతో కొంత చెడుఫలం తప్పదు. అష్టమ బుధుడు మంచి బంధువులను, స్నేహితులను ఇచ్చిన విద్యాభంగం కల్గిస్తుంది. గురుడు మంచి ఆయుష్షు వినయ విధేయతలు కల్గించినా సంతాన దోషం కలిగిస్తుంది. నీచకర్మాచరణం కలవా రవుతారు.

సామాన్యంగా అష్టమాధిపతి వ్యక్తిని అత్యాశకు లోబడేట్లు చేస్తాడు. అష్టమాధిపతి బలంగా ఉండే వ్యక్తి ఋణవిముక్తుడౌతాడు. అష్టమాధిపతికి పాపగ్రహస్థాన సంబంధం గలిగితే దారిద్ర్యం, అపకీర్తి, రోగం, మరణం కలుగుతుంది.

వ్యయభావం : నష్టం, ఖర్చు, దీనత్వం, దయ, దైవజ్ఞానం, దైవారాధనం, మోక్షం, మరణానంతరం జీవుని స్థితి, దుబారా, నిద్రలేమి, మానసిక ఆందోళన, శత్రు భయం, బంధనం, ప్రజాద్వేషం, అంగవైకల్యం, లైంగిక వైపరీత్యం, వివాహభంగం, అధికార నష్టం, అపకారం, కోపం, వివాదం, అనారోగ్యం, మరణం, స్థానచలనం, భార్య లేదా భర్త నుండి ఎడబాటు - ఇవి వ్యయభావ కారకత్వాలు. దైవభక్తి, మోక్షహేతు అన్వేషణ, యోగ, ధ్యానం వంటి కొన్ని శుభఫలాలు వ్యయ సూచకమైనప్పటికీ ఎన్నో అపయోగాలకు, కష్టనష్టాలకు కూడా ఇదే నిలయం.

వ్యయభావంలోని శుభగ్రహాలు ఈ భావంలోని పాప ఫలాలను తొలగించి అనుకూల ఫలాలను వృద్ధిచేస్తే, పాపగ్రహాలు వ్యతిరేకఫలాలను పెంపుచేస్తాయి. వ్యయ బుధుడు మంచి పరిశోధనాశక్తిని, రచనాశక్తిని కల్గించినా వాక్శుద్ధిని తగ్గించి ఆందోళనను పెంపు చేయును. శుక్రుడు శయ్యాసౌఖ్యాన్ని పెంచి నిధి, నిక్షేపాదుల మరియు బహుమతుల లబ్ధికి దోహదపడినా ప్రేమ వ్యవహారాల్లో ప్రతికూలతకు అధిక వ్యయానికి కారణ భూతమవుతుంది. వ్యయగురువు యోగ, ధ్యానాదులకు కారణభూతుడైనా గురుద్వేషం, సంతాన నష్టం, అధిక ధనవ్యయం కలిగిస్తుంది. వ్యయసూచకమైన విదేశీయానం నేడు ధనార్జనకు ఉపయోగపడుతున్నా సౌఖ్యలోపం, బంధువులనుండి ఆప్తులనుండి దూరంగా ఉండవలసి రావటం వంటి అసంతృప్తి అసౌకర్యాన్ని కల్గిస్తోంది. మితిమీరిన వైరాగ్యం, మోక్షభావన వ్యక్తిని లౌకిక కార్యాచరణకు దూరం చేస్తుంది. మితిమీరిన వ్యయం అనేక ఇబ్బందులకు దారితీస్తుంది.

మొత్తంమీద దుస్థానాల ద్వారా లభించే కొద్ది శుభ ఫలాలు కూడా అసంపూర్ణానందాన్ని మాత్రమే ఇవ్వగలవని తెలుస్తుంది.

**త్రికాలు, త్రిషడాయాలు :** త్రిక స్థానాలుగా చెప్పబడే 6,8,12 స్థానాలతో పాటు త్రిషడాయాలుగా చెప్పబడే 3,6,11 స్థానాలు కూడా దోషఫలితాలనిస్తాయి. మాతృ, వాహన, సంపదలకు, మనశ్శాంతికి కారకమైన చతుర్థ

స్థానానికి వ్యయస్థానంగా తృతీయస్థానాన్ని మరియు సుఖ సౌఖ్యాలకు, ఆనందానికి భంగం కలిగించే బాధస్థానాన్ని దుస్థానాలుగా భావించినప్పటికీ ఈ స్థానాలకున్న ఇతర శుభకారకత్వాల కారణంగా ఇవి పూర్తి దుస్థానాలు కావు.

అయితే స్థిరరాశులకు బాధక స్థానాలను నిర్ణయించే విషయంలో మాత్రం నవమస్థానానికి బదులుగా తృతీయ స్థానాన్ని, బాధక స్థానాధిపతిగా నిర్ణయించే ఆధునిక భావనలు సహేతుకంగా కనిపిస్తున్నాయి. అనాదిగా వస్తున్న ఈ క్రింది విభజనను త్రోసి రాజనటం క్రొత్త సూత్రాన్ని ప్రతిపాదించటం తేలికైన విషయంకాదు. లోతైన పరిశీలన జరగవలసి ఉంటుంది. ఈ విషయం ఈ వ్యాసంలోని ఉదాహరణ జాతకంతో పాటు చర్చించబడింది.

**2. బాధక స్థానాలు :**

చరరాశులకు (ఆ రాశి నుండి) పదకొండవ స్థానం, స్థిరరాశులకు తొమ్మిదవ స్థానం, ద్విస్వభావ రాశులకు ఏడవస్థానం బాధక స్థానాలు. వివిధ రాశులకు బాధక స్థానాలు ఈ క్రిందివిధంగా ఉంటాయి.

ఈ పట్టికను పరిశీలిస్తే చరరాశులకు, ద్విస్వభావ రాశులకు రాశ్యధిపతులు, వాటి బాధక స్థానాధిపతులు పరస్పర శత్రువులు కావటం ఈ రాశుల్లో జన్మించిన వారికి బాధక రాశ్యధిపతుల దశలు, అంతర్దశలు యోగించక పోవటం గమనించవచ్చు. బాధక గ్రహాలు తీవ్ర వ్యతిరేక ఫలాలను కల్పించటంతో పాటు మారక నిర్ణయంలో కూడా ప్రధానపాత్ర వహిస్తున్నాయి.

1. ఉదాహరణ జాతకంలో ప్రారంభదశ బాధక గ్రహదశ (బుధ) కావటంతో జాతకునికి విద్యాయోగం కలగలేదు. జ్యేష్ఠసోదరి నష్టం, మరో జ్యేష్ఠసోదరికి వాహన ప్రమాదం, అనారోగ్యం తండ్రికి శ్రమయుక్తమైన జీవనం, తల్లికి నరాలకు సంబంధించిన వ్యాధులు కలిగాయి. శుక్రదశలో కోర్టువివాదాలు, శత్రుబాధ, ఆస్తినష్టం, అప్పులు, గోసంపద నాశనం, మాతృపితృవియోగం.

| రాశి | రాశ్యధిపతి | బాధకస్థానం | అధిపతి |
|---|---|---|---|
| 1. మేషం (చరం) | కుజ | కుంభం | శని |
| 2. వృషభం (స్థిరం) | శుక్ర | మకరం | శని |
| 3. మిథునం (ద్విస్వభావం) | బుధ | ధనుస్సు | గురువు |
| 4. కర్కాటకం (చరం) | చంద్ర | వృషభం | శుక్ర |
| 5. సింహం (స్థిరం) | రవి | మేషం | కుజ |
| 6. కన్య (ద్విస్వభావం) | బుధ | మీనం | గురు |
| 7. తుల (చరం) | శుక్ర | సింహం | రవి |
| 8. వృశ్చికం (స్థిరం) | కుజ | కర్కాటకం | చంద్ర |
| 9. ధనుస్సు (ద్విస్వభావం) | గురు | మిథునం | బుధ |
| 10. మకరం (చరం) | శని | వృశ్చికం | కుజ |
| 11. కుంభం (స్థిరం) | శని | తుల | శుక్ర |
| 12. మీనం(ద్విస్వభావం) | గురు | కన్య | బుధ |

బంధువిరోధం, స్థానచలనం, వ్యాపారనష్టం, వ్యాధి, మనో వ్యాకులత, స్త్రీద్వేషం వంటి సర్వబాధలు కలిగినాయి. లగ్నాధిపతి గురునికి శత్రువులైన బుధ (బాధక) శుక్ర దశలు ఎన్నో అవయోగాలను కల్పించినాయి. నిర్భాగ్యునిగా మిగిల్చినాయి. బుధ శుక్రులకు పాపగ్రహ సంబంధం పూర్తిగా కలిగి ఉండడం గమనించాలి. చంద్ర రాశి నుండి కూడా బుధ (3,12) శుక్ర (బాధక) పాప స్థానాధిపతులై ఉన్నారు.

2. స్థిరరాశులైన వృషభ, సింహ, వృశ్చికాల్లో జన్మించినవారికి 9వ స్థానం బాధకస్థానంగా చెప్పబడింది. ఇక్కడ రాశ్యధిపతులు, బాధక స్థానాధిపతులు పరస్పరం మిత్రులవడమే కాక బాధక స్థానాధిపతులకు ప్రబల శుభస్థానంగా చెప్పబడే భాగ్య స్థానాధిపత్యం లభించటం విశేషం. వృషభలగ్నానికి శని, సింహలగ్నానికి కుజుడు కేంద్ర, కోణాధిపత్యం పొంది రాజయోగ కారకులవుతున్నారు.

ఇటువంటి యోగకారక గ్రహాలకు బాధక స్థానాధిపత్యం ఆపాదించటం సహేతుకంగా ఉన్నదీ లేనిదీ అనుభవపూర్వకంగా తెలుసుకోవలసి ఉంది. 1981 జూన్ 11వ తేదీ మధ్యాహ్నం 12.15 గం.లకు జన్మించిన ఈ బాలకుని జాతకం :

ఈ జాతకునికి కుజదశ ఏప్రిల్ 1986 నుండి ఏప్రిల్ 1993 వరకు జరిగింది. బాధకస్థానాధిపతిగా చెప్పబడే కుజుడు లగ్నాధిపతికి అధిమిత్రుడునగు సూర్యునితో కలిసి యోగకారకుడు మరియు మిత్రుడు అయిన గురువుతో చూడబడుతూ అత్యంత యోగప్రదుడైనాడు. బాల్యదశలోనే కుజదశ జరగడం వల్ల మంచి విద్యాయోగం, ఆరోగ్యం, కుటుంబ అభివృద్ధి కలిగినాయి. ఆ దశ ఆనందోత్సాహాలతో సాగిపోయి తండ్రికి మంచి రాజయోగాన్ని కల్పించింది. తండ్రికి వృత్తిలో అభివృద్ధి, ధనలాభం, వాహనలాభాదులు కలిగాయి. స్థిరరాశులకు భాగ్యాధిపతి (బాధక స్థానాధిపతి) అవయోగానికి బదులు మంచి సద్యోగం కల్పించుననడం సమంజసంగా కనిపిస్తుంది.

అయినప్పటికీ రవికుజులు తృతీయ భావం నుండి అష్టమస్థానంలో ఉండడం వల్ల తృతీయభావఫలాలు తీవ్ర వ్యతిరేకంగా ఉండడం గమనించవచ్చు. కనిష్ఠ సోదరుడు పుట్టుకలోనే తీవ్ర నేత్రవ్యాధితో జన్మించటం, తద్వారా యావత్కుటుంబం మనఃక్షోభకు గురికావటం, భ్రాతృ కారకుడైన కుజదశ ప్రారంభంలోనే జరగటం గమనించవలసిన విషయం.

వృషభ లగ్నానికి తృతీయాధిపతి మరియు లగ్నాధిపతికి శత్రువు చంద్రుడు. సింహలగ్నానికి శుక్రుడు (3,10 స్థానాధిపతి) పైగా లగ్నాధిపతి, రవికి తుల నీచ స్థానం. కుంభ లగ్నానికి తృతీయాధిపతి మరియు లగ్నాధిపతి శనికి శత్రువు (మేషం నీచస్థానం) కుజుడు బాధక స్థానాధిపతులుగా చెప్పటం సమంజసంగా భావించబడుతుంది. క్రింది ఉదాహరణ జాతకాలు ఈ విషయాన్ని ధ్రువపరుస్తున్నాయి

3. రేవతీ నక్షత్రం జననకాల బుధదశాశేషం 1సం. 2 నెలలు. నవంబరు 2000 నుండి కుజదశ జరుగుతుంది. కుజదశలో జాతకుడు తీవ్ర అనారోగ్యం, శత్రుబాధ, స్థానచలనం, ఉద్యోగరీత్యా అసంతృప్తి, సంతాన సంబంధమైన, సోదర, ధన సంబంధమైన వ్యతిరేక ఫలితాలను అనుభవించి ఉన్నారు.

బాధక స్థానాధిపతుల దశాంతర్దశలు జరుగుతున్నప్పుడు దోషపూరితమైన గోచారం జరుగుతుంటే తీవ్ర ప్రతికూల ఫలాలు అనుభవించక తప్పదు. అష్టకవర్గు బలం, ఇతరత్రా శుభగ్రహ సంబంధం కలిగినప్పుడు మాత్రం బాధక స్థానాధిపతులు కొంత తక్కువ స్థాయిలో దోషఫలాలను ఇవ్వటం జరుగుతోంది. బాధక గ్రహాలు వివిధ లగ్నాలకు యోగకారక గ్రహాలకు సంబంధించిన నక్షత్రాలలో ఉన్నప్పుడు కొంత యోగాన్నిస్తున్నప్పటికీ

దుస్థానాధిపత్యం పొందిన గ్రహాల నక్షత్రాలలో ఉన్నప్పుడు మాత్రం తీవ్ర వ్యతిరేక ఫలాల నిస్తున్నాయి. ఉదాహరణకు మేషరాశికి బాధకస్థానాధిపతి అయిన శనిగ్రహం యోగకారకుడైన గురు గ్రహ నక్షత్రంలో ఉన్నప్పుడు వృత్తిపరమైన ధనసంబంధమైన విషయంలో మంచి అనుకూల ఫలాలను ఇవ్వగలడు. కుజ, బుధ గ్రహ నక్షత్రాల్లో ఉన్నప్పుడు అనారోగ్యాన్ని, అస్థిరత్వాన్ని కల్గిస్తాడు. శుక్రగ్రహ నక్షత్రంలో ఉన్నప్పుడు వైవాహిక విషయంలో అనేక ఒడిదుడుకులు ఇబ్బందులు కలుగుతుంటాయి.

ఈవిధంగా ప్రతి లగ్నానికి యోగకారక, అవయోగ కారక గ్రహాలను పరిగణనలోనికి తీసుకొని, ఆ లగ్నానికి నిర్ణయించిన బాధక గ్రహం ఏ గ్రహానికి సంబంధించిన నక్షత్రంలో ఉందో తెలుసుకొని జాతకునికి కలుగబోయే ఫలితాలను అంచనా వేయవలసి ఉంటుంది.

బాధకస్థానాధిపతులు బలమైన యోగాలలో ఉన్నప్పుడు (రాజయోగం, పంచమహాపురుషయోగం తదితరాలు) ఆ యోగఫలాలను బలహీన పరచటం. దుర్యోగాల్లో భాగస్వాములుగా ఉన్నప్పుడు దుష్ఫలితాలను మరింత అభివృద్ధి చేయటం జరుగుతుంది.

ఫలిత నిర్ణయంలో దుస్థానాలు, బాధక స్థానాలు, వాటి అధిపతి గ్రహాలు, బాధకస్థానాలలోని గ్రహాలు కీలకమైనవిగా ఉన్నందున వీని సమగ్రపరిశీలన తరువాత మాత్రమే సరైన ఫలాలను నిర్ణయించవలసి ఉంటుంది.

# జాతకచక్రపరిశీలన - ఆయుర్దాయం - మారకదశానిర్ణయం

డి.వి.బి.ఎస్.వి. మోహనకృష్ణ

"పూర్వ మాయు: పరీక్షేత, పశ్చాల్లక్షణ ముచ్యతే
ఆయుర్హీనా నరాణాంతు లక్షణై: కిం ప్రయోజనం"

జాతకంలో ముందు ఆయుర్దాయాన్ని పరీక్షించి తరువాత తక్కిన లక్షణాలను పరిశీలించాలి. ఆయుర్దాయమే లేనప్పుడు మిగిలిన లక్షణాలతో ప్రయోజనం లేదు అని చెప్పడం వలన ఆయుర్విషయ పరిజ్ఞానం జ్యోతిష్యునికి తప్పనిసరి. నేటి ఆధునిక సమాజంలో జ్యోతిష శాస్త్రం పలు విమర్శలకు గురికావడానికి ముఖ్య కారణాలలో ఒకటి జాతక ఫల నిర్ణయంలో ఆయుర్దాయ గణన సరిగా చేయలేక పోవుట, మారకదశానిర్ణయం, మారక హేతువులు కారణాలను గుర్తించలేక పోవడం.

అందువలననే మా అమ్మాయి జాతకం చూపించే పెళ్ళిచేసాం కాని ఏడాది తిరగకుండానే అమ్మాయి జీవితం బుగ్గిపాలయింది. మా అబ్బాయి మంచి ఇంజనీరు అవుతాడని అన్నారు. కాని చదువులో అర్ధాంతరంగానే జీవితం ముగిసిందనే వ్యాఖ్యలు వినిపిస్తున్నాయి.

ఈ విషయంలో పూర్తిగా జ్యోతిషులనే తప్పుపట్టడానికి వీలులేదు. నేటి కంప్యూటర్ యుగంలో కంప్యూటర్ జాతకంపై ఫలితాలను ఇటీ... వారికి కావలసిన ఒక అంశం పైనే చెప్పించుకోవడం వలన పూర్తి అంశాలను పరిశీలించే అవకాశం, వ్యవధి వారికి లభించకపోవడం మరొక కారణం.

ఏది ఏమైనా యుర్దాయం - మారక దశా నిర్ణయం జాతక పరిశీలనలో తప్పనిసరిగా జ్యోతిష్కులు పరిశీలించాలి. అయితే ఆయుర్విషయంలో దోషాలను గుర్తించినపుడు దానికి తగిన రీతిలో శాంత్యాదికాన్ని చూపాలే తప్ప, జాతకునికి చెప్పి భయపెట్టరాదు. తీసుకోవలసిన కొన్ని జాగ్రత్తలు చెప్పడం ద్వారా అపమృత్యువు వంటి మారక విషయాలను అధిగమించవచ్చు అయితే కాలమృత్యువును తప్పించడం ఎవరి తరమూ కాదు.

జ్యోతిషం వ్యక్తిని ప్రోత్సహించేదిగా, జాగ్రత్తలు చెప్పేదిగా ఉండాలే తప్ప నిరుత్సాహ పరిచేదిగా ఉండకూడదు. ఆయుర్దాయ పరీక్ష చేసే జ్యోతిష్కుడు ఈ అంశాన్ని తప్పక దృష్టిలో ఉంచుకోవాలి. ఏమైనా దోషాలు గోచరించినపుడు దైవ స్మరణ, జపాలు, రత్న ధారణ, దానాలు మొ॥ వాటి ద్వారా నివారణలు చెప్పాలే తప్ప ఆయుర్విషయం జాతకునికి ఎట్టి పరిస్థితులలోను చెప్పరాదు.

అంతేకాదు నిర్యాణ హేతువు, కారణాలను పరిశీలించడం ద్వారా కొన్ని సందర్భాలలో అపమృత్యువు నుండి కాపాడగలం. నా అనుభవంలోని ఒక విషయాన్ని ఇక్కడ ప్రస్తావిస్తాను. ఒక గ్రామంలోని ప్రముఖుని కుమార్తె జాతకం వివాహ విషయమై నా పరిశీలనలోనికి వచ్చింది. నేను ఆయుర్దాయ గణనలో నిష్ణాతుడను కాను అపమృత్యు లక్షణాలు కనిపిస్తున్నాయి. నక్షత్రరీత్యా అల్పాయువు రాశిచే దీర్ఘాయువు కనిపిస్తోంది. అల్పాయువు అయితే మారకదశ, అంతర్దశలను నిర్ధారించుకుని ఆమెకు నిర్యాణ హేతువు ఏదో కనుగున్నాను. అది టైఫాయిడ్ జ్వరం. ఆ దశా అంతర్దశ కాలంలో జ్వరం వస్తే వెంటనే నిర్లక్ష్యం చేయకుండా వారిది పల్లెటూరు కావడం వలన పట్టణంలోని మంచి డాక్టరుకు చూపించుకోమని సలహా ఇవ్వడం జరిగింది

నేను చెప్పిన అంతర్దశా కాలంలో ఆమెకు టైఫాయిడ్ రావడం, ఈ విషయం తండ్రికి తెలిసి నేను చెప్పిన విషయం జ్ఞాపకానికి వచ్చి అత్తవారింటి నుండి అమ్మాయిని పెద్ద ఆసుపత్రిలో చేర్పించడం జరిగింది. అమ్మాయికి సకాలంలో సరియైన వైద్య సహాయం అందటం వలన ప్రాణాపాయం నుండి తప్పించుకో గల్గినది. ఆ విధంగా అపమృత్యువుని అంటే అల్పాయువు ని దాటి దీర్ఘాయువు పొందగలిగింది. అటువంటి వారికి కొందరికైనా రక్షించగల్గితే ఈ వ్యాసం ఉద్దేశం నెరవేరినట్లే.

ఒక జాతకునికి మారకం నిర్ణయించు సందర్భంలో ఆ జాతకం బాలరిష్టస్థితిలో ఉన్నదా? అల్పాయువు, మధ్యమాయు, దీర్ఘాయు, పూర్ణాయు స్థితులలో దేనిలో ఉన్నదీ పరిశోధించి నిర్ణయించాలి. ఆ స్థితికి తగిన దశలో మారకం నిర్ణయించాలి. నిర్యాణ కారణాలు, హేతువులను పరిశీలించి కనుగొనాలి. మారక నిర్ణయ విషయంలో ఉన్న లగ్నాలనుబట్టి క్రూర, సామాన్య మారకులను తెలుసుకోవాలి.

సామాన్యంగా షష్ఠ, అష్టమ, వ్యయాధిపతుల దశాభుక్తి అంతరాలలోగాని, అష్టమాధిపతి దశలోగాని, అష్టమ స్థానంలో ఉన్న గ్రహదశలోగాని, షష్ఠాధిపతి దశాభుక్తులలోగాని మారకం కలుగుతుంది. లగ్నంలో ధనాధిపతి, కర్మాధిపతి, అష్టమాధిపతి, వీరి వీరిలో ఎవరు దుర్బలులో వారి దశలో మారకం కలుగుతుంది.

లగ్నాధిపతి ఉన్న స్థానానికి అష్టమాధిపతి ఎవరో వాని యొక్క దశలోగాని లగ్నాధిపతి ఉండే స్థానానికి మూడవ ఇంటివాని దశలోగాని, ఆ స్థానంలో ఉండేవాని దశలోగాని మారకం కలుగుతుంది.

జాతక పారిజాతం, బృహత్పరాశర హోరా శాస్త్రం, జాతక చంద్రికలలో పేర్కొన్న అంశాలనుబట్టి, అనుభవజ్ఞుల పరిశోధనలను బట్టి ఈ క్రింది విషయాలు

## లగ్న మారకులు

| లగ్నం | క్రూర మారకులు | సామాన్య మారకులు |
|---|---|---|
| మేషం | బు-శు | శ-రా |
| వృషభం | - | ర-గు-శు |
| మిథునం | బు-శు-రా | ర-శ |
| కర్కాటకం | - | బు-గు-శ-రా-కే |
| సింహం | బు-శ | గు-శు-రా-కే |
| కన్య | బు-రా | చ-గు-శు-కే |
| తుల | - | ర-గు-రా |
| వృశ్చికం | ర-బు-శు-శ-రా | గు |
| ధనుస్సు | బు-శు-రా | చ-గు-శ |
| మకరం | - | ర-చ-బు-గు-శు-రా |
| కుంభం | బు-గు | చ-శు-శ-రా |
| మీనం | రా | ర-బు-శు-శ |

మారక నిర్ణయాలలో గమనించవలసిన ముఖ్య సూత్రాలుగా మనం గమనించవచ్చు.

**మారక నిర్ణయం - ముఖ్యాంశాలు**

1. ఎ. లగ్నాత్తు 3,6,8,12 రాశుల అధిపతులు మారకులు. వారిలో ఎవరైనా ఒకరు క్రూరుడై దశ, భుక్తి, అంతరాలలో ఏదైనా ఒకదానిలో చేరక మారకం కలుగదు.

బి. మారకాధిపతులు (3,6,8,12 స్థానాధిపతులు) మారక లక్షణాలను పొందక, శుభ లక్షణాలను పొందిన రాహువు లేక శని మారకము కలుగజేయును.

2. 3,6,8,11,12 అధిపతులతో ఏ క్రూర గ్రహం చేరి ఉంటుందో వాటి దశాభుక్తి అంతరాలలో కూడా మారకం జరుగుతుంది

3. చంద్ర లగ్నాత్తు కేంద్రాధిపతులు ఎవరో వారి దశ, భుక్తి అంతరాలలో కూడా మారకం కలుగుతుంది. అయితే ఈ కేంద్రాధిపతులు జన్మలగ్నానికి మారకులుగా ఉన్న సందర్భంలోనే ఈ ఫలితం సంభవిస్తుంది.

4. రవితో ఏ గ్రహం చేరి ఉంటుందో ఆ గ్రహం దశ, భుక్తి అంతరాలలో వేనిలోనైనా కొన్ని సందర్భాలలో మారకం కలుగుతుంది.

5. రవి ఉన్న రాశినాథునియొక్క దశా, భుక్తులలో కొన్ని సందర్భాలలో మారకం కలుగుతుంది.

6. లగ్నాధిపతి అస్తంగతుడై ఉన్నప్పుడు జాతకంలో దుర్బలుడై ఉన్నప్పుడు లగ్నాధిపతి దశలోనే కొన్ని జాతకాలలో మారకం కలుగుతుంది. అట్లా కాకపోతే రవిదశలో మాత్రం అవశ్యంగా మారకం కలుగుతుంది. అయితే రవిదశలో మారకవిషయం అశ్విని, మఖ, మూల నక్షత్రాలలో జన్మించినవారికి వర్తించదు.

7. అష్టమ స్థానంలో రవి ఉంటే, రవిదశ వచ్చినపుడు వాని దశలో మారకం నిశ్చయం. అయితే ఈ సూత్రం అశ్విని, మఖ, మూల నక్షత్రాలకు వర్తించదు.

8. అష్టమ స్థానంలో గురువు ఉంటే చంద్రుడు కూడ మిథున - కన్య - మకర రాసులలో ఒకచోట ఉంటే గురుదశ మారకం కలుగుతుంది. గురువు ఎంతటి బలమైన మారకుడైనా చంద్రుడు మిథున, కన్య, మకర రాసులలో లేకపోతే గురుదశలో మారకం ఎంతమాత్రం లేదు.

9. దశానాథుడు, భుక్తినాథుడు, అంతర నాథుడు వీరి ముగ్గురు అస్తంగతులైతే ఆ దశ, ఆ భుక్తి, ఆ అంతరాలలో మారకం కలుగుతుంది.

10. ఎ. కేతు దశలో జన్మించిన వారికి బాలారిష్టం లేకపోతే శుక్రదశ - కుజ దశ - రాహుదశ - శనిదశ - ఈ దశలలో మాత్రమే మారకం కల్గుతుంది. ఇతర దశలలో మారకం లేదు.

బి. కేతు దశలో జన్మించిన వారికి అల్పాయుష్య యోగం ఉండిన శుక్రదశలో మారకం కలుగుతుంది.

సి. మధ్యమాయుష్య యోగ జాతకునికి రాహు దశారంభంలో రా-రా-రా లేదా రా-శ-శలో మారకం కలుగుతుంది.

డి. దీర్ఘాయు యోగం కలిగిన రా-బు-రా, రా-బు-శ, రా-శ-బు, రా-కు-శ లలో వేనిలోనైనా మారకం కలుగవచ్చు.

ఇ. జాతకంలో ప్రబల దీర్ఘాయు, పూర్ణాయు యోగాలు ఉంటే శ-బు-శలో గాని శ-శు-బులోగాని మారకం నిశ్చయం.

11. ఎవరి దశలో గట్టి మారకం వేయవలెనో ఆ దశానాథుడు శుభగ్రహయుతుడై ఉంటే వాని దశలో మారకం లేదు. మారకం వేయగల్గినంత తీవ్ర అనారోగ్యం మాత్రం కలుగుతుంది.

**మారక స్థానాధిపతి ఉండేచోటు కనుగొనడం ఎట్లా?**

12. మారక స్థానాధిపతి (ఎ) లగ్నాధిపతికి 11,3,8 స్థానాలలో ఒకచోటగాని, (బి) లగ్నానికి 5వ

ఇంటిలోగాని, 5వ ఇంటిలో ఉన్నవాడుగాని, (సి) లగ్నానికి 5వ ఇంటివాని భుక్తిలోగాని, 5వ ఇంటిలో ఉన్నవాని భుక్తిలోగాని, (డి) వృశ్చిక, సింహ, మేష రాసులలో దేనిలోనైనాగాని (ఇ) రవితో చేరిగాని, కేతువుతో చేరిగాని సాధారణంగా పైన చెప్పిన స్థలాలలోగాని మారక దశానాథుడు ఉంటాడు.

### రవి – మారకం

13. అ. రవి తన దశలో సాధారణ మారకుడుగా వచ్చును (ర–శు–బు)

ఆ. రవి రాహుదశలో మాత్రమే భుక్తిలో మారకుడిగా వచ్చును. (రా–ర–బు). ఇతర ఏ దశలలోను భుక్తిలో మారకుడిగా రాడు. కనుక రాహుదశలో తప్ప ఇతర ఏ దశలలోను మారకం లేదు.

రాహుదశలో రవిభుక్తిలో మారకమైనపుడు బుధ అంతరంలోనే మారకం కలుగుతుంది. ఇతర ఏ అంతరములలోను మారకం లేదు. (రా–ర–బు)

ఇ. రవి దశలో మారకమైనపుడు ఎవరి భుక్తిలో మారకమైననూ శుక్రుని యొక్క అంతరంలోనే మారకం కలుగును. (ర–చ–శు), (ర–శ–శు), (ర–రా–శు)

ఈ. రవిదశలో శుక్రభుక్తిలో మారకమైనపుడు బుధాంతరములోనే మారకం కలుగుతుంది. (ర–శు–బు)

ఉ. రవి దశలో మారకమైనపుడు శుక్ర భుక్తిలోగాని, అంతరంలోగాని మారకం కానేరదు.

ఊ. రవికి అష్టమ స్థానంలో శని ఉన్నప్పుడు రవిదశలో గాని, శని దశలోగాని మారకం కలుగుతుంది. రవితో గురువు చేరి ఉన్నా శనితో గురువు చేరి ఉన్నా కర్కాటకరాశిలో చంద్రుడు ఉన్నా కేతుదశలో జన్మించిన వారికి ఇది వర్తించదు.

ఎ. రవి శుక్రదశలో మాత్రం కొన్ని భుక్తులకు అంతరంలో మారకుడుగా వస్తాడు. (శు–చ–ర), (శు–రా–ర). ఇతర ఏ దశలలోను అంతరాలలో రవి మారకుడిగా రాడు.

ఏ. రవి సింహరాశిలో ఉండగా చంద్రుడు మిథున, కన్య, మకర రాసులలో ఒకచోట ఉండిన యెడల గురుదశ – బుధభుక్తిలో మారకం కలుగుతుంది.

ఐ. వృశ్చిక లగ్నంలో జన్మించిన వారికి రవిదశ వచ్చిన యెడల రవి దశలో మారకం నిశ్చయం. అతే కేతు దశలో జన్మించినవారికి ఇది వర్తించదు. మిగిలిన వారిలో ప్రబలమైన దీర్ఘాయుష్షు యోగం ఉన్నా రవి దశలో మారకం లేదు.

ఒ. రవి మేషరాశిలో ఉన్నపుడు మారక సమయంలో శుక్రాంతరంలోనే మారకం కలుగుతుంది. (చ–శు–శు), (చ–గు–శు), (ర–రా–శు), (బు–గు–శు)

ఓ. రవి కర్కాటకరాశిలో ఉన్నప్పుడు మారకసమయంలో బుధాంతరంలోనే మారకం కలుగుతుంది. (బు–శు–బు), (బు–శ–బు), (ర–శు–బు)

### చంద్రుడు – మారకం

14. ఎ. చంద్రుడు మిథున, కన్య, మకర రాసులలో దేనిలోనైనా ఉంటే రాహుదశ, గురుదశ, బుధదశలలో మాత్రమే మారకం సంభవిస్తుంది. ఇతర దశలలో మారకం లేదు.

బి. జాతకునికి తులారాశిలో కుజుడుగాని, రాహువుగాని ఉండి చంద్రుడు బలహీనుడైన కొన్ని సందర్భాలలో రాహుదశలో మారకం కల్గుతుంది.

### కుజుడు – మారకం

15. ఎ. కుజదశలో మారకం కలిగినపుడు కుజదశ – బుధ భుక్తిలో (కు–బు)గాని, కుజదశ – శుక్రభుక్తిలో (కు–శు) గాని మారకం కలుగుతుంది.

బి. కుజుడు రాహుదశలో మాత్రమే భుక్తిలో మారకుడుగా వస్తాడు (రా–కు–ర). ఇతర ఏ దశలలోను భుక్తిలో మారకుడుగా రాడు. రాహుదశలో కుజ భుక్తిలో

మారకమైనపుడు రవియొక్క అంతరంలోనే మారకం కలుగుతుంది గాని ఇతర ఏ అంతరాలలో మారకం లేదు.

సి. కుజదశలో జన్మించిన వారికి చాలా వరకు గురు – బుధ దశలలోగాని, గురు – బుధ భుక్తులలోగాని మారకం కలుగును. మధ్యమాయు జాతకులకు మాత్రం శనిదశ – బుధ భుక్తిలోగాని, శనిదశ – శుక్ర భుక్తిలోగాని మారకం కలుగును (శ–బు–శ), (శ–శు–బు).

డి. కుజుడు తులారాశిలో ఉన్నపుడు రాహుదశ, బుధ దశలలో చాలావరకు మారకం కలుగుతుంది.

బుధుడు – మారకం

16. బుధ దశలో మారకం సంభవించే సందర్భంలో బుధ, గురు, శుక్ర, శని, రాహువు భుక్తులలోనే సంభవిస్తుంది.

గురుడు – మారకం

17. ఎ. గురువుతో రవిచేరిఉన్నపుడు, గురువును రవి చూసిన, గురువు అష్టమ స్థానంలో ఉన్నా అటువంటి జాతకంలో చంద్రుడు మిథున, కన్య, మకర రాసులలో ఒకచోట ఉన్నప్పుడు గురుదశలో మారకం నిశ్చయం.

బి. గురు, శుక్రులు ఒకరికొకరు సమసప్తక స్థానాలలో ఉన్నప్పుడు కొందరికి గురుదశలోగాని, శుక్రదశలోగాని మారకం కలుగుతుంది. గురు – బుధులు సమ సప్తకంలో ఉండిన గురు, బుధ దశలలో మారకం కలుగుతుంది.

సి. గురువు ఎంతటి క్రూర మారకుడైనా చంద్రుడు మిథున, కన్య, మకర రాసులలో ఏదో ఒకచోట ఉన్నపుడే గురుదశలో మారకం కలుగును. లేని సందర్భాలలో మారకం లేదు.

శుక్రుడు – మారకం

18. ఎ. మేషలగ్నంలో జన్మించిన వారికి శుక్రుడు విశేషంగా శని భుక్తులలో మారకం చేస్తాడు.

బి. శుక్రుడు కన్యారాశిలో ఉన్నపుడు విశేషంగా రాహువు భుక్తిలో మారకం కలుగుతుంది. కనుక రాహువు దశ, భుక్తి అంతరాలలో వేనిలో ఒకదానిలోనైనా లేకపోతే మారకం కాదు.

శని – మారకం

19. ఎ. శని దశలో మారకం సంభవించినపుడు శనిదశ – బుధభుక్తి – శని అంతరాలలో (శ–బు–శ) గాని, (శ–శు–బు)లలో గాని మారకం కలుగుతుంది మిగిలిన ఏ భుక్తి అంతరాలలోను మారకం లేదు.

బి. శనికి అష్టమస్థానంలో రవిఉన్నా రాహుదశలో మారకం కలుగుతుంది. దీనిని దీర్ఘ, మధ్యమ, అల్పాయువులను బట్టి నిర్ణయించాలి. అదే గురువు, రవి, శనులలో ఒకరితో చేరి ఉన్నా, కర్కాటకరాశిలో చంద్రుడు ఉన్నా, రాహుదశలో మారకం లేదు.

రాహువు – మారకం

20. ఎ. అష్టమస్థానంలో రాహువు ఉంటే వానియొక్క భుక్తిలో మారకం చేస్తారు.

బి. సింహరాశిలో రాహువు ఉంటే కొందరికి రాహుదశ చివరగాని, గురుదశ ప్రారంభంలో గాని మారకం కల్గుతుంది. దీనిని దీర్ఘాయు, మధ్యాయు, అల్పాయువులను కనిపెట్టి చెప్పాలి.

సి. కుంభరాశిలో రాహువు ఉంటే బుధదశ, గురుదశ, శుక్రదశలలో వేటిలోనైనా మారకం చేస్తారు.

డి. కుంభరాశిలో రాహువు ఉంటే విశేషంగా గురుభక్తి, శుక్రభుక్తులలో మారకం కల్గుతుంది.

కేతువు – మారకం

21. ఎ. కేతుదశలో జన్మించిన బాలారిష్టం ఉంటే కేతుదశలోనే మారకం జరుగుతుంది.

బి. విశాఖనక్షత్రంలో పుట్టి మధ్యమాయువు కల్గినవారికి కే-రా-గులో మారకం కల్గుతుంది..

సి. మిగిలిన నక్షత్రాలలోను విశాఖనక్షత్రంలో పుట్టిన దీర్ఘాయువు జాతకులకు కేతు దశలో మారకం లేదు.

డి. కేతుదశలో జన్మించి బాలారిష్టం లేకపోతే రాహుదశలో విశేషంగా మారకం కల్గుతుంది. పూర్ణాయువు జాతకులకు శనిదశలో మారకం. మరి యే ఇతరదశలలోను మారకం లేదు.

ఇ. కేతువుతో ఏ గ్రహం చేరి ఉంటుందో ఆ గ్రహంయొక్కదశలో కొందరికి మారకం జరుగుతుంది.

ఎఫ్. సింహరాశిలో కేతువు ఉంటే కేతుదశ చివరగాని, శుక్రదశ ప్రారంభంలోగాని మారకం కల్గుతుంది. దీనిని అల్ప, మధ్య, దీర్ఘాయువులనుబట్టి నిర్ణయించాలి.

పైన పేర్కొన్న అంశాలను రెండు ఉదాహరణ జాతకాలకు వర్తింపజేసి చూద్దాం !

ఉదా : 1

జన్మనక్షత్రం మృగశిర – 3

| | | | |
|---|---|---|---|
| | | | చ కే |
| శ | రాశిచక్రం | | |
| | | | |
| ల కు రా | గు | ర బు | శు |

పురుషుడు : వయస్సు 60 సం॥ల 6 నెలలు

బుధదశ - శుక్రభుక్తి – రాహు అంతరాలలో జాతకునికి మారకం కలిగింది.

వర్తించిన సూత్రాలు : 1,3,5,18 (బి)

ఉదా : 2

జన్మ నక్షత్రం పూర్వాషాఢ - 1

| | | | |
|---|---|---|---|
| | | | |
| | రాశిచక్రం | | రా |
| కే | | | ల శు |
| చ | కు | బు | ర గు శ |

పురుషుడు

వయస్సు 22 సం॥ల 9 నెలల 11 రోజులు

రవి దశ – శనిభుక్తి – కుజ అంతరంలో జాతకునికి మారకం కలిగింది.

వర్తించిన సూత్రాలు : 1,2,4 మరియు లగ్న అష్టమాధిపతులు ఇరువురు చేరి ఏక రాశిలో ఉండిన అల్పాయువు అనే సూత్రం.

ముగింపు :

పై ఉదాహరణ జాతకాలలో మొదటివ్యక్తి బుధ దశ - బుధ భుక్తిలో మారక లక్షణాలు కనపడినా తగిన జాగ్రత్తలు తీసుకోవడం వలన తీవ్ర అనారోగ్యంతో ప్రాణాపాయం నుండి బయటపడ్డారు. అయితే బుధ దశ - శుక్రభుక్తిలో మారకం తప్పలేదు.

రెండవ వ్యక్తికి ఏ జ్యోతిష్కుడు ఆయుర్దాయ గణన చేయకపోవడం, కనీసం ప్రమాద సూచనలను తెలుపక పోవడం వలన అల్పాయువు వాత పడ్డాడు.

జ్యోతిష మిత్రులకు చేసే విజ్ఞప్తి ఏమిటంటే జాతక పరిశీలనలో తప్పనిసరిగా ఆయుర్దాయ గణన చేయండి. మారక దశ భుక్తులలో వారు తీసుకోవలసిన జాగ్రత్తలు చెప్పండి. కాని వారిని భయాందోళనలకు గురి చేయవద్దు. జాగ్రత్తలు తీసుకోవడంద్వారా భగవంతుడు నిర్దేశించిన ఆయుస్సు వరకు జీవించవచ్చుని తెలియజేయండి. జాతకుని సంతృప్తి పరచండి.

# మధుమేహ వ్యాధి - వైద్యజ్యోతిషం - పరిహారక్రియలు

ఆయుర్వేద రత్న

**కె. విష్ణుశర్మ**

ఆయుర్వేదంలో మధుమేహం అనేది ప్రమేహ వ్యాధులలో ఒకటి. 'ప్రకర్షేణ మేహత్యస్మిన ఇతి ప్రమేహః' అనేదానివలన ప్రమేహంయొక్క ఉత్పత్తి తెలుస్తుంది. ప్రమేహం అనగా మూత్రం ఎక్కువగా వెళ్లే వ్యాధి. ఈ మధుమేహవ్యాధిని ఆంగ్లంలో 'డయాబిటీస్ మెల్లిటస్' అని అంటారు. ఈ వ్యాధి మనదేశంలో ఎక్కువగా వ్యాపించిన వ్యాధి. డయాబిటీస్ అనగా అతి మూత్ర విసర్జన అని, మెల్లిటస్ అనగా తీయని పదార్థం అని అర్థం. ఇది రక్తంలో చక్కెర శాతం 80 నుంచి 120 మిల్లీ గ్రాములకు మించి ఉంటే 'హైపర్ గ్లైసీమియా' అని అంటారు. ఈ శాతం 160 మిల్లీగ్రాములకు మించరాదు. సంక్షిప్తంగా చెప్పాలంటే జీర్ణంకాని గ్లూకోజు మూత్రంలోను, రక్తంలోను కనబడటమే 'డయాబిటీస్' అంటారు. ఈ గ్లూకోజును జీర్ణంచేసే హార్మోన్ ఒకటుంది. దీనిని ఇన్సులిన్ అంటారు. దీనిని ఉత్పత్తిచేసే అవయవం ప్యాంక్రియాస్. కావలసినంత ఇన్సులిన్ ఉత్పత్తి కాకపోవడమే ఈ వ్యాధికి కారణం. ఈ మధుమేహవ్యాధి అంకురార్పణ ఒకసారి జరిగితే జీవితాంతం దానితో పోరాటాన్ని జరుపవలసిందే. (మధుమేహం డా॥పాటిల్ నారాయణరెడ్డి పే.1) ఈ రోగాన్ని వైద్యశాస్త్రపరంగా మరియు వైద్య జ్యోతిష పరంగా కొన్ని నియమ, నిబంధనలు అనుసరిస్తూ, పథ్యం వహిస్తూ అదుపులో ఉంచుకొని సుఖవంతమైన జీవనం గడపవచ్చు. ఆయుష్షును గూర్చి తెలిపేశాస్త్రం ఆయుర్వేదం మరియు జ్యోతిషం ప్రకాశానికి చెందిన శాస్త్రం. దీపకాంతి మనం ఉన్న గదికి వెలుగునిస్తుంది. దానివలన మనం మన వస్తువులను సక్రమంగా తీర్చి దిద్దుకోవడానికి అవకాశం ఉంటుంది. అలాంటి తేజోకాంతిగల వెలుగులో మన శరీరతత్వాన్ని గమనిస్తే మనలోని వెలుగులెన్నో మనకు కనిపిస్తాయి. ఇవి శరీర నిర్మాణ శాస్త్ర ప్రయోగాలలో కనబడేవి కావు.

ఆకాశంలో స్వయంగా ప్రకాశించే సూర్య - చంద్రులు, నక్షత్రాలు మొదలైన గ్రహాలన్నింటికి జ్యోతులని పేరు. ఆ జ్యోతుల రూప, స్వభావాలను, జీవుల సుఖదుఃఖాలను, స్థితిగతులను, పూర్వాపరాలను, నాశమును, అభివృద్ధిని, వ్యాధులు మొదలైనవాటిని జ్యోతిశ్శాస్త్రంద్వారా తెలుసుకోవచ్చు. రోగాలన్నీ రాశులు, గ్రహాలయొక్క ప్రభావం వలన కలుగుతాయి. రోగ నిర్ధారణ గురించి ఆయుర్వేద వైద్యులు నాడీపరీక్షలు జరిపి నిర్ధారిస్తారు. జ్యోతిర్వేత్తలు జాతక కుండలిని గ్రహించి, రాశులు, అందులోని గ్రహాలు, ఆయా గ్రహాలపై గల వివిధ గ్రహదృష్టులు మొదలైనవి పరిశీలించి జాతకునికి రాబోయే అరిష్టాలను సూచిస్తారు. ఈ విధంగా వైద్యశాస్త్రం, జ్యోతిషశాస్త్రంలో ముడిపడి ఉంది.

మన శరీరంలోని ఒక్కొక్క భాగానికి రాశిచక్రంలోని ఒక్కొక్క రాశి ఆధిపత్యం వహిస్తుంది. కాలపురుషుని తల, ముఖం, ఉరస్సు, హృదయం, క్రోడం, నడుము, పొత్తి కడుపు, రహస్యావయవాలు, తొడలు, మోకాళ్ళు, పిక్కలు, పాదాలు వరుసగా మేషాదినుంచి మీనరాశివరకు 12 రాశులలో విభజించబడినాయి. మానవ శరీరంపై రాశితత్వం, గ్రహకారకత్వం ద్వారా రోగనిర్ధారణ చేయడానికి సహకరించేది వైద్య జ్యోతిషం. పూర్వకాలంలో చాలామంది వైద్యులు జ్యోతిషాన్ని తెలుసుకొని

ఉండేవారు. ఇప్పుడు పాశ్చాత్యదేశాలలో వైద్యులు విధిగా జ్యోతిశ్శాస్త్ర అధ్యయనం చేసి వారి వృత్తిలో ఆ శాస్త్రజ్ఞానంతో రోగనివారణ చేస్తున్నారు.

మానవ శరీరం వాత, పిత్త, కఫాలనే మూడు దోషాలతో, రసం, రక్తం, మాంసం, మేధస్సు, ఎముకలు, మజ్జ, శుక్రం లేదా రేతస్సు అనే ఏడు ధాతువులతో, మల, మూత్ర, స్వేదాలనే మూడు మలాలతో ఏర్పడింది. ఈ దోషాలు, ధాతువులు, మలాలు ఉండవలసిన పాళ్ళలో ఉన్నప్పుడు శరీరం ఆరోగ్యంతో ఉంటుంది. వీటిలో ఏ ఒక్కదానికి ఉన్న పాళ్ళకంటే ఎక్కువ తక్కువలు ఏర్పడినప్పుడు శరీర ఆరోగ్యం దెబ్బతింటుంది. కూడని ఆహార పదార్థాలు, చేయరాని పనులు, వాతావరణ పరిస్థితులలో ఏర్పడే మార్పులు, వారువారు చేసుకున్న పాపకర్మలు శరీరారోగ్యం పాడవటానికి హేతువులవుతాయి.

ఈ లోకంలోని వస్తువులన్నీ భూమి, జలం, అగ్ని, వాయువు, ఆకాశం అనబడే పంచభూతాల కలయికవల్ల ఏర్పడ్డవే. మన శరీరం కూడా అలా ఏర్పడిందే. మనుష్యులలో ఆ పంచభూతాలు వేరువేరు పాళ్ళలో కలిసి ఉండడంవల్లనే వ్యక్తులలో గుణభేదాలు, రూపభేదాలు, శక్తి, సామర్థ్యాలలో వ్యత్యాసాలు ఏర్పడ్డాయి. వాయువుచే వాతం, అగ్నిచే పిత్తం, జలంచే కఫం ఏర్పడతాయి. మనం తినే ఆహార పదార్థాలు కూడా పంచభూతాల కలయిక ద్వారా ఏర్పడినవే. (సూరేంద్ర జీవితం – సాధనోపాయాలు, విద్వాన్ యస్. విజయరాఘవాచార్యులు – పేజి 2)

**మధుమేహవ్యాధి – కారణాలు :**

మధుమేహ వ్యాధి రావడానికి కారణాలను రెండు విధాలుగా విభజించవచ్చు. 1. వైద్యపరమైన కారణాలు. 2. జాతకపరమైన కారణాలు.

**1. వైద్యపరమైన కారణాలు :** పనులు చేయక ఎప్పుడూ సుఖంగా కూర్చోవడం, పగలు – రాత్రి అనక అతిగా నిద్రించటం, ఎక్కువగా పెరుగు తినడం, అందులో రాత్రిపూట పెరుగు తినడం. జలప్రాంతాలలో లభించే చేపలు వగైరా వాటిని ఎక్కువగా తినడం, ఎక్కువగా పాలు త్రాగడం, కొత్తబియ్యం అన్నం తినడం, బెల్లం, చక్కెర మొదలైనవి తీసుకోవడం లేక వీటివలన తయారయ్యే పదార్థాలు ఎక్కువగా తినడం అనేవి ప్రమేహ వ్యాధులు రావడానికి ముఖ్యకారణాలౌతున్నాయి. మరియు వారసత్వం, అధిక స్థౌల్యం, అన్నవి మధుమేహ వ్యాధికి రెండు ప్రధాన కారణాలు. వీటితోడు మానసిక ఉద్రేకం, ఉద్రిక్తత ఈ వ్యాధిని మరింత ఎక్కువ చేస్తాయి. కాబట్టి దీనిని నివారించడానికి ఆ జన్మాంతం క్రమశిక్షణతో కూడిన ఒక జీవన విధానం అత్యంత ఆవశ్యకం.

ఎక్కువగా మానసికక్షోభ (మెంటల్ టెన్షన్)తో ఎక్కువకాలం ఉన్నవారికి గుండె జబ్బులు, క్యాన్సర్, మధుమేహం (డయాబిటీస్), బి.పి., ఎక్జిమా, సోరియాసిస్, బ్రాంకైటిస్ మొదలైన ఘోర వ్యాధులు సంప్రాప్తమౌతాయి అనేది నిజం.

వైద్యపరంగా ప్రమేహాలు 20 రకాలు. కఫజనిత ప్రమేహాలు 10 రకాలు. పిత్తజ ప్రమేహాలు 6 రకాలు. వాతజ ప్రమేహాలు 4 రకాలు.

పై వాటిలో కఫజ ప్రమేహాలు చికిత్సకు సులభంగా లొంగుతాయి. పిత్తజ ప్రమేహాలు చికిత్సకు కష్టసాధ్యమైనవి. వాతజ ప్రమేహాలు చికిత్సకు లొంగనివని చెప్పబడింది.

**2. జాతకపరమైన కారణాలు :**

శరీరంలోని శారీరకమైన మార్పులకు గ్రహాలు ముఖ్య కారణాలన్న నిజం ఈనాడు నిరూపించబడింది. జ్యోతిషంద్వారా ఏ పరీక్షలు చేయకుండానే రోగ నిర్ణయం చేయవచ్చు. పూర్వకాలంలో చాలామంది వైద్యులు జ్యోతిషాన్ని తెలుసుకొని ఉండేవారు. రోగం కనబడిన

రోజు, నక్షత్రాన్నిబట్టి అనారోగ్యం ఎన్నిరోజులకు తగ్గుతుందనే లెక్కలు ఆయుర్వేద గ్రంథాలలో కనిపిస్తాయి.

గ్లూకోజు, పంచదార వంటి పదార్థాలన్నింటిని శుక్రుడు సూచిస్తే, రవి రక్తాని, శని - శుక్రులు కలిసి మూత్రాన్ని, చంద్రుడు కడుపును, జీర్ణక్రియను, లింఫ వ్యవస్థను సూచిస్తారు. రక్తంలోని కొవ్వును గురుడు సూచిస్తారు. ఇలా వీరందరూ మధుమేహవ్యాధికి కారకులే. అయితే రాశులలో మూత్రపిండాలను, మూత్రాన్ని, రక్తంలోని అధిక పదార్థాలను వడబోసి మూత్రం ద్వారా విసర్జింపచేయడం, వీటన్నిటిని తులారాశి సూచిస్తుంది. అలే ఈ రాశిలో స్వాతి, విశాఖ నక్షత్రాలలో విశాఖ నక్షత్రం ఐహాంశ బాగా ప్రోత్సహిస్తుంది. విశాఖతోపాటు పూర్వాషాఢ, పూర్వాభాద్ర, ఉత్తరాభాద్ర నక్షత్రాలు కూడా ఈ వ్యాధిని ప్రోత్సహిస్తున్నాయి. తులలో 23 డిగ్రీలు, ధనస్సులో 23 -15 డిగ్రీలు, కుంభంలో 27-10 డిగ్రీలు, మీనంలో 8 - 40 డిగ్రీలు, ఈ వ్యాధిని కలిగించడంలో ముందుంటాయి. (సైంటిఫిక్ వైద్యజ్యోతిషం - శివల సుబ్రహ్మణ్యం -పేజీ 178)

ఉత్తర 2,3,4 పాదాలు కడుపులోని ప్రేగుల బలహీనం, చిన్నప్రేగుల వ్యాధి, క్లోమం, ప్యాంక్రియాస్ మొదలైన వాటికి రక్తప్రసారం బాగా జరుగకపోవటాన్ని సూచిస్తుంది. గురుడు కాలేయం, గాల్‌బ్లాడర్‌కు సంబంధించిన అన్ని వ్యాధులు, మధుమేహవ్యాధిని సూచిస్తాడు. గురుడు, శుక్రునితో కలిస్తే మధుమేహవ్యాధి (డయాబెటీస్) వస్తుంది.

శుక్రుడు మూత్రపిండాలు, శరీరంలోని గ్లూకోజు, ప్యాంక్రియాస్, శరీరంలోని నీటికి కారకుడు. శుక్రుడు, గురు - చంద్రులతో విడివిడిగా కలిస్తే డయాబెటీస్ ఏర్పడుతుంది. డయాబెటీస్‌వల్ల వచ్చే గుండెజబ్బుకు కూడా ఇతడే కారకుడు.

జాతకంలో ముందుగా లగ్నభావానికి, ఆరవ భావానికి గల సంబంధాన్ని పరీక్షించాలి. దీనికిగాను లగ్నభావాధిపతి లేదా లగ్న భావంలోని నక్షత్రాధిపతి ఉన్న నవాంశాధిపతిని ఉపయోగించి అతడు 6వ భావానికి కారకుడయ్యాడా చూడడం, అలా సంబంధం ఉంటే జాతకుని ఆరోగ్యం అంతంతమాత్రంగా ఉంటుంది. జాతకంలో రోగాలను తెలుసుకోవడానికి జన్మలగ్నాత్తు 3,6 స్థానాలను బట్టి, ఆ స్థానాధిపతులనుబట్టి తెలుసుకోవచ్చు. కాని వరాహమిహిరాదులు అష్టమస్థానాన్నిబట్టి కూడా రోగాన్ని నిర్ణయించాలని చెప్పారు. 3,6,8 స్థానాధిపతులనుబట్టి అందులోని గ్రహాలనుబట్టి గాక ఆయా గ్రహాలకు చెప్పిన రోగాలు వారివారి దశలలో కూడా రావడానికి అవకాశం ఉంటుంది. ఒక్కొక్కప్పుడు రెండు, మూడు గ్రహాల కలయికవల్ల రోగంలో మార్పు కలుగుతూ ఉంటుంది.

“ఫలదీపికలో” రోగాన్ని నిర్ణయించడానికి షష్ఠాధిపతి, అష్టమాధిపతి, వ్యయాధిపతులను, షష్ఠాధిపతి ఉన్న స్థానాన్నిబట్టి చూడాలని ఉంది.

**మధుమేహాన్ని సూచించే కొన్ని యోగాలు**

**మందార్క శుక్రాః పంచమస్థాః ప్రమేహః (జాతక వివేక - చా. 6 శ్లో. 105)**

శని, రవి మరియు శుక్రులు 5వ స్థానంలో కలిసి ఉంటే అలాంటి జాతకుడు మధుమేహంతో బాధపడతాడు.

**ఖే భౌమే శనియుత దృష్టే ప్రమేహః (జాతక వివేక - చా. 6 శ్లో. 106)**

కుజుడు 10వ స్థానంలో ఉండి శనితో కూడిన లేక చూడబడిన అలాంటి జాతకుడు మధుమేహంతో బాధపడుతాడు.

**లగ్నేర్కః మధ్యే భౌమే ప్రమేహః (జాతక వివేక -చా. 6 శ్లో. 107)**

సూర్యుడు మరియు కుజుడు, లగ్నంలో మరియు 6వ స్థానంలో విడివిడిగా ఉంటే అలాంటి జాతకుడు మధుమేహవ్యాధితో బాధపడతాడు

కర్కాటకరాశి శనితో చూడబడిన (వేధింపబడిన) జాతకుడు మధుమేహవ్యాధితో బాధపడతాడు.

పరిహార క్రియలు :

**పూర్వజన్మ కృతం పాపం వ్యాధిరూపేణ జాయతే**

**తచ్ఛాంతిరౌషధైర్దానైర్జప హోమ క్రియాదిభిః ॥**

పూర్వజన్మలో చేసిన పాపం వలన వ్యాధులు, కష్టాలు వస్తాయి. అవి తగ్గాలంటే మందులు వాడాలి. ఇంకా తగ్గకపోతే దానాలు, జపాలు, హోమాలు చెయ్యాలి. శాంతి చెయించాలి. కొంత ప్రారబ్ధం అనుభవించక తప్పదు.

గ్రంథాలలో పరిహారక క్రియలు అనేక రకాలు ఉంటాయి. అందులో కొన్ని సులభ సాధ్యాలు, మరికొన్ని కష్టతరాలు. ఒక పరిహారక క్రియను ఎంపిక చేసేటప్పుడు అది తొందరగా, తప్పక పనిచేసేదై ఉండాలి మరియు అందుబాటులో ఉండాలి.

వైద్య పరమైన పరిహార క్రియలు :

1. తీపికి వ్యతిరేకం చేదు. కాబట్టి ఆహారంలో చేదుగా ఉండే పదార్థాలు ఎక్కువగా తినాలి. మెంతికూర, మెంతులు, కాకర, వేపపువ్వు ఇలాంటివాటిని రకరకాలుగా రుచిగా వండుకొని తినాలి.

2. త్రిఫలాచూర్ణం (అనగా కరక్కాయ, తానికాయ, ఉసిరిక) మందుల షాపులో దొరుకుతాయి. వీటిని రోజూ వాడుతూ ఉంటే మధుమేహాన్ని అదుపులో ఉంచుకోవచ్చు.

3. ముల్లంగి ఆకురసం ఈ వ్యాధిలో చాలా మేలు చేస్తుంది.

4. నేలతంగేడును వేళ్ళతోసహా తెచ్చి, ఎండించి, దంచి రోజూ ఒక చెంచాపొడిని రెండుపూటలా నీళ్ళతో కలిపిగాని, మజ్జిగలో కలిపిగాని తీసుకుంటే మధుమేహం అదుపులో ఉంటుంది.

5. పాదపత్రి ఆకు, మారేడు (బిల్వం) ఆకు, నేరేడు గింజలోని పప్పు వీటిని సమభాగాలుగా తీసుకొని ఎండించి మెత్తగా దంచి, ఆ పొడిని ఒక చెంచా మోతాదులో నీళ్ళలోగాని, పాలలోగాని, మజ్జిగలోగాని కలుపుకొని త్రాగాలి. అవసరాన్నిబట్టి రెండు, మూడు పూటలు తీసుకుంటే మధుమేహం ఎల్లకాలం అదుపులో ఉంటుంది. నీరసం తగ్గుతుంది.

6. లేత వేపాకులు, లేత మారేడు ఆకులు ఈ రెంటిని మెత్తగా నూరి, ఓ గుడ్డలోవేసి రసం పిండి, దానిని ఒక పళ్ళెంలో వేసి నీడన ఉంచితే నిదానంగా ఆరి, నీరంతా ఇగిరిపోయి చిక్కటి ముద్దగా మిగుల్తుంది. దానిని బాగా ఎండించి మెత్తగా దంచి కేవలం ఒక చెంచా పొడిని రెండుపూటలా వేసుకుంటే మధుమేహం అదుపులో ఉండటమే కాక నీరసం, నిస్సత్తువల్ని తగ్గించి ఉత్సాహాన్ని ఇస్తుంది.

7. గోధుమలను ఎన్ని రకాలుగా వీలయితే అన్ని రకాలుగా చేసుకొని తినవచ్చును. ఇవి కూడ పాతవి అయిన మరీమంచిది. గోధుమలు షుగర్ వ్యాధిలో ఎక్కువసార్లు మూత్రానికి వెళ్ళడాన్ని తగ్గిస్తాయి. ఎక్కువ పుష్టినిస్తాయి.

8. కందిపప్పు, మినపప్పు, పెసరపప్పు తింటే షుగర్ వ్యాధివారికి మేలు చేస్తుంది.

9. నీళ్ళలో పెరిగే జంతువుల మాంసం షుగర్ వ్యాధి వచ్చిన తర్వాత ఎలాంటి పరిస్థితుల్లోను తినకూడదు. ముఖ్యంగా చేపలు, రొయ్యలు.

10. నిమ్మ, ఉసిరిక, నేరేడు, అరటి, వెలగ, అత్తి నిరభ్యంతరముగా వాడవచ్చు.

11. కాచి చల్లార్చిన నీరు త్రాగవచ్చును. ఏ మాత్రం వీలున్నా అందులోకి నాలుగు తులసి దళాలు వేసి త్రాగితే మంచిది.

12. పగటినిద్ర అసలు పనికిరాదు. మధుమేహం రావటానికి పగటినిద్ర కారణమౌతుంది. ఇలాంటి అలవాటు మానేయాలి. భోజనం చేసిన వెంటనే పూర్తైనా

రాత్రయినా పడుకోకూడదు. కనీసం ఒక గంట, రెండు గంటల విరామం తర్వాత నిద్ర పోవాలి.

పై పరిహార క్రియలు కొన్ని మాత్రమే తెలుపబడింది. (మధుమేహము - డా॥ పాటీలు నారాయణరెడ్డి)

**జాతకరీత్యా పరిహార క్రియలు :**

జ్యోతిషశాస్త్రం ప్రకారం 6వస్థానం రోగకారకత్వం కలిగిఉంది. 6వ భావానికి వ్యయం 5వభావం రోగాన్ని వ్యయపరచి రోగం నుండి విముక్తిని ప్రసాదిస్తుంది. అలాగే 12వ భావం ఆస్పత్రులను సూచిస్తుంది. కాబట్టి దానికి వ్యయస్థానం 11వ భావం కావున రోగవిముక్తి (క్యూర్) మరియు ఆస్పత్రినుంచి విడుదల (డిస్చార్జ్)ను సూచిస్తుంది. ఏ భావంనుండైనా 6,8,12 స్థానాలు ఆ భావం యొక్క కారకత్వాన్ని నాశనం చేస్తాయి. కాబట్టి 1,5,11 భావాలు రోగనాశకత్వాన్ని ధర్మంగా కలిగియున్నాయి.

జ్యోతిషం మార్గనిర్దేశక శాస్త్రం (ఇన్డికేటివ్ సైన్స్) గ్రహాల ప్రభావాలు బాగా లేనప్పుడు జ్యోతిష్యులు హోమ, దాన, జపాదులు చేసుకోవాలని సలహాఇస్తారు. జ్యోతిశ్శాస్త్రం ఒక్కో గ్రహానికి ఒక్కో వృక్షాన్ని సూచించింది ఏ గ్రహం యొక్క కిరణ ప్రసారం బాగా లేదో ఆ గ్రహానికి చెందిన మూలికలను సమిధలుగా ఆ గ్రహం యొక్క మంత్రం ద్వారా ధ్యానం చేసి హోమం చేస్తే ఆ మూలికల నుండి వెలువడే హోమ ధూమం కాలుష్య నివారణను, ఆరోగ్యాన్ని కలుగజేస్తుంది. మధుమేహ వ్యాధికి చక్కెర పదార్థం పరోక్షంగా కారణమవుతుంది. ఇది గురువు యొక్క వ్యతిరేక కిరణాల వల్ల జనించింది. దీనికి గురువు యొక్క అనుకూల కిరణాలను గ్రహించి పెరిగే పసుపు ద్వారా నివారణ చేయవచ్చు. గురు గ్రహానికి అశ్వత్థ (రావి) వృక్షాన్ని జ్యోతిశ్శాస్త్రం సూచిస్తుంది. ఈ వృక్ష సమిధల ద్వారా హోమం చేస్తే ఆరోగ్యం కల్గుతుంది. హోమాలలో మంత్రోచ్చారణకు ప్రాధాన్యం ఉంది. శరీరంలో శక్తి కేంద్రాలున్నాయి. వాటినుండి వెలువడే రసాయనాలు (హార్మోనులు) ఆయా భాగాలను శుద్ధిచేసి ఉత్తేజపరుస్తాయి. శరీరంలో హార్మోనులు సరిగా లేకపోతే ఆయా భాగాలలో రోగాలు వస్తాయని ఆ బాధను నివారించడానికి మందుల రూపంలో రసాయనాలను వాడాలని చెప్తారు. ఈ శక్తి కేంద్రాల స్థానాలనే పూర్వులు చక్రాలుగా గుర్తించారు. శబ్దాలు ఉచ్చరించడంద్వారా ఒక్కోభాగం (చక్రం)లో స్పందన కలుగుతుంది. రోగి జపం చేసేటప్పుడు అక్షరాల ఉచ్చారణనుండి ఆయా అక్షరాలకు సంబంధించిన నరాల ద్వారా ఆయా అంగాలకు తరంగాల మూలకంగా ఉత్తేజం కలుగుతుంది. దీనివల్ల ఆయా గ్రహాలకు చెప్పబడిన అంగాలపై తరంగాల ప్రభావంవల్ల (సౌండ్ వైబ్రేషన్స్) దోషాలు, రోగాలు నివారింపబడతాయి.

మానవ శరీరంలోని రోగాలకు ఒక్కొక్క గ్రహం ఆధిపత్యం వహిస్తుంది. వింశోత్తరి దశావిధానంలో ఆ గ్రహ సంబంధ కాలం జరుగకున్నా, ఆ రోగానికి సంబంధించిన గ్రహ బాధ ఎప్పుడైనా ఉంటుంది. కావున ఆయా గ్రహాలకు ఈ క్రింద చూపిన మంత్రాలను చదవాలి.

రవి :వేద స్తోత్రం, సూర్యగ్రహ మంత్రం, సూర్య నమస్కార మంత్రం, ఆదిత్య హృదయ స్తోత్రం, మహా మృత్యుంజయ మంత్రం, శివపూజ

| | |
|---|---|
| చంద్రుడు : | తెల్లని గోవుకు ఆహారం పెట్టాలి. |
| కుజుడు : | గాయత్రిమంత్రం, వేద పఠనం. |
| రాహువు : | దుర్గాసప్తశతి పారాయణం. |
| గురువు : | బంగారు చైను ధరించుట, ఇష్టదేవతాపూజ. |
| శని : | మహామృత్యుంజయ మంత్రం, శనిదేవతా విగ్రహంపై తైలాభిషేకం చేయాలి. |

బుధుడు : విష్ణు సహస్రనామ స్తోత్ర పారాయణం - పేదవారికి అన్నదానం చేయడం.

కేతువు : మృత్యుంజయ మంత్రం మరియు దుర్గాసప్తశతి పారాయణం.

శుక్రుడు : మహామృత్యుంజయ మంత్రం మరియు రుద్రాధ్యాయ పఠనం.

(ఎస్.కె. దుగ్గల్ వ్రాసిన రివిలేషన్స్ ఆఫ్ మెడికల్ ఆస్ట్రాలజీ పే. 198)

మానవ శరీరంలోని ధాతువులు ఏడు. ఒక్కో ధాతువు పాడైపోవడం లేదా సరిగా ఎదగకపోవడం వల్ల వ్యక్తి ఒక్కోవిధంగా కనిపిస్తాడు. వివిధ రకాల శారీరక మానసిక అంగవైకల్యాలకు లోనవుతున్నారు. మరియు వ్యాధులబారిన పడుతున్నారు. ఒక జాతకంలో ఒక గ్రహంయొక్క ప్రభావం బాగా లేదు అన్నప్పుడు ఆ గ్రహ సంబంధకాంతి శరీరంపై సరిగాలేదని, ఆ ధాతువు సరిగా పనిచేయడం లేదని వైద్యజ్యోతిషం చెప్తుంది. దీనిని పూరించడంకోసం ఆ ధాతువుయొక్క క్రియాక్రమం సక్రమం చేయడంకోసం లౌకికమైన వైద్యం లేదా ఆయా గ్రహాల ప్రభావం అధికంగా ఉన్న ఆహార పదార్థాలు అధికంగా ఇవ్వడం, ఇంకా ఆ గ్రహసంబంధమైన కాంతి ఎక్కువగా మనిషిపై ప్రసరింపజేయడం, రత్నాలను ధరించడం, మంత్రోచ్చారణ మొదలైన ప్రక్రియలద్వారా ఆరోగ్యవంతులను చేయవచ్చు.

జాతకంలో గ్రహసంబంధ దోషాలకు రత్నాలను ధరించవచ్చు అని జ్యోతిష్కులు చెపుతున్నారు. మధుమేహానికి రెడ్ కోరల్ (ఎరుపు కెంపు లేక రూబీ) అనే రత్నాన్ని ఉంగరపు వ్రేలుకు మరియు ఎల్లోస్యాఫైర్ (పుష్యరాగం) అనే రత్నాన్ని చూపుడు వేలుకు ధరించవచ్చు అని చెపుతున్నారు. (రివలేషన్స్ ఆఫ్ మెడికల్ ఆస్ట్రాలజీ - ఎస్.కె. దుగ్గల్ పే.216) మధుమేహానికి తెల్లపగడం, పచ్చ మరియు ప్యాంక్రియాస్ వ్యాధికి పుష్యరాగం ధరించవచ్చని జ్యోతిష్కులు చెపుతున్నారు. (సైంటిఫిక్ వైద్య - జ్యోతిషం సివల సుబ్రహ్మణ్యం పే.210,212) మధుమేహ వ్యాధికి వరుణ మంత్రోపాసన, గోదానం, అన్నదానం ముఖ్యం. రత్నధారణ ఎప్పుడు పడితే అప్పుడు చేయకూడదు. సాధారణంగా బుధ, గురు, శుక్ర హోరలలో చేస్తే మంచిది. ఏదైనా రత్నం ధరించాల్సి వస్తే ముందుగా ఎంతవరకు ఉండాలి, జాతకప్రకారం అది నప్పుతుందా లేదా అని లెక్కవేయించుకొని ధరించాలి. ధరించిన రత్నాన్ని సుమారు వారం లేక 10రోజులలోనే దాని ప్రభావాన్ని చూపిస్తుంది. అంటే దాని ఫలితాలు కన్పిస్తాయి ఒకవేళ ఏదైనా చెడు ఫలితాలు, బాధలు కన్పిస్తే ఆ రత్నం వెంటనే తీసివేయాలి. లేకపోతే చాలా కష్టం కలుగుతుంది. పై విధంగా మధుమేహ వ్యాధిని వైద్యపరంగా మరియు జ్యోతిర్వైద్యం ద్వారా కూడా రోగ నివారణ చేసుకోవచ్చు.

అనారోగ్యం తగ్గించుకొని ఆరోగ్యం పొందడం అందరికి అవసరమే. ఈ ఆరోగ్యసంపాదనలో మనకు ఉపకరించే ఉపాయాలలో ఎంతో వైవిధ్యం ఏర్పడింది. మానవుడు ఆధునిక వైద్యరంగంలో గణనీయమైన జ్ఞానాన్ని ఆర్జించినా, పూర్వకాలంలో వరాహమిహిరాదులచే చెప్పబడిన జ్యోతిషశాస్త్రాన్ని అతిక్రమించి ఏదీ లేదు. ఆధునిక వైద్యులు యంత్రసాధనాలతో తెల్పిన రోగలక్షణం, జ్యోతిషశాస్త్రరీత్యా సూచించిన రోగలక్షణాలతో సరిపోల్చిన వైద్యుని పని సులభతరం అవుతుంది. ఎలాగంటే ప్రాచీన వైద్య గ్రంథాలలో జ్యోతిశ్శాస్త్ర ప్రసక్తి కనిపిస్తోంది. డా॥ సి.వి.బి. సుబ్రహ్మణ్యంగారు తెలిపినట్లు వైద్యానికి సంబంధించిన అన్ని కోర్సులలో ఆస్ట్రాలజీ భాగంగా ఉంచడమనేది ఎంతో ముదావహం. దీనివలన మన ప్రాచీన వైద్యయోగాలను, నేటి అధ్యయనంతో జోడించి అధ్యయనం చేసిన వైద్య విద్యార్థులు, నవ సమాజ నిర్మాణానికి ఎంతో తోడ్పడినవారవుతారు.

# జ్యోతిషశాస్త్రం - ప్రశ్నమార్గం

పి.వి.రమణాచార్యులు

భారతీయ విజ్ఞాన మేధాసంపత్తిలో జ్యోతిశ్శాస్త్ర విజ్ఞానం, జ్యోతిశ్శాస్త్ర ఉపయోగం, ఆవశ్యకత కాలక్రమేణ అనేక మార్పులకు, చేర్పులకు లోనై అభివృద్ధి చెందుతున్నది. మానవ మేధస్సును పదునుపెట్టే శాస్త్రాలలో జ్యోతిశ్శాస్త్రం ప్రాచీనమైంది. ప్రాముఖ్యమైంది. జ్యోతిష (శాస్త్రము) విజ్ఞానం ద్వారా జ్యోతిష్కులు సమాజంలో అనేకమందికి వారి వారి జీవన సమస్యలను విడమరచి పరిహారాలను, పరిష్కారాలను సూచిస్తున్నారు.

జనన సమయం చాలామందికి ప్రధాన సమస్య. తమ జన్మదినవివరాలు తెలియనివారు నిరాశకు లోనవకుండా వారి సమస్యలకు ప్రశ్నమార్గంద్వారా జ్యోతిష సలహాలు పొందవచ్చు. ఆధునిక కాలంలో కృష్ణమూర్తి పద్ధతిలో వివరించిన పాలక గ్రహాల (రూలింగ్ ప్లానెట్స్) ఆధారంగా చేసుకొని జ్యోతిష్కులు, పృచ్ఛకుల ప్రశ్నలకు సమాధానం తెలుపవచ్చు.

ప్రశ్నసమయ లగ్న పాలించే లగ్నాధిపతి, లగ్న నక్షత్రాధిపతి, చంద్రుని రాశ్యధిపతి, దినాధిపతి – వర్గాల లగ్నం నుండి ఆయా అధిపతుల (పాలకగ్రహాల) స్థితి గతులననుసరించి సమాధానం వివరించే పద్ధతే ప్రశ్న పద్ధతి. గ్రహస్థితి, కారకత్వం, రాశిస్వభావం, భావం, యోగం మొదలైన సాంకేతికాంశాలను పరిగణించి ఫలితాలను గ్రహచారం ద్వారా ఫలిత కాలాన్ని సూచించవచ్చును

ఉదాహరణకు ఒక ప్రశ్నగ్రహస్థితి :

తేది. 14.1.2005, సమయం. 10.47 ని॥లు. ఆంధ్రభూమి పంచాగాన్ని అనుసరించి మీనలగ్నం 19 ని॥లు గడిచింది. అంటే 4 డిగ్రీల పైన.

లగ్నాధిపతి గురుడు, లగ్ననక్షత్రాధిపతి శని, చంద్రుని

| | | | |
|---|---|---|---|
| ల | రా | | శ |
| చ | రాశిచక్రం | | |
| ర | | | |
| శు బు | కు | కే | గు |

రాశ్యధిపతి శని (కుంభరాశి), చంద్ర నక్షత్రాధిపతి (పూర్వాభాద్ర-1), వారాధిపతి శుక్రుడు.

ఈ ప్రశ్నకుండలి పరిశీలన

చంద్రుడు పంచమాధిపతిగా జన్మను, వ్యయస్థితి వల్ల జన్మసమయం సమస్యగాను సూచిస్తున్నట్లు అర్థం చేసుకోవచ్చు. చంద్ర నక్షత్రాధిపతి గురుని లగ్నాధిపత్యం సప్తమభావస్థితి (1)జ్యోతిష్కుని (7) పృచ్ఛకుని సూచిస్తున్నాయి. జ్యోతిష్కారకుడైన బుధుడు దినాధిపతి అయిన శుక్రునితో కూడ దశమస్థానంలో స్థితి, బుధ గురుల పరివర్తన (10) జ్యోతిశ్శాస్త్రం ద్వారా జనావళి (7)కి సమాధానం వివరించే ప్రయత్నాల గురుని ప్రత్యేక దృష్టి తృతీయభావంపై పడటం వల్ల తెలుస్తున్నది. అట్లే గురుని పంచమదృష్టి లాభస్థానంపై ఉండటం వల్ల ఆ ప్రయత్నం సఫలం అవుతుందని తెలియవచ్చు.

మరో ముఖ్యమైన పాలకగ్రహం శని, శనికి లాభ వ్యయాధిపత్యం, చతుర్థ కేంద్రస్థితి. దశమకేంద్రంపై దృష్టి దశమస్థానంలో ఉన్న బుధ శుక్రులపై దృష్టి. ప్రత్యేక దృష్టితో 6-10-1 భావాలను ప్రభావితం చేయడం వల్ల ఈ విద్యలో గల సాధక బాధకాలను, వ్యయ ప్రయాసలను తప్పక సూచిస్తున్నట్లు గ్రహించవచ్చు

# వాగ్భావ మకరందం

గుంటూరు అనంతనారాయణ

"మాటల చేత దేవతలు మన్నన చేసి
వరంబులిత్తురున్,
మాటల చేత భూసురులు మన్నన చేసి
ధనంబులిత్తురున్ ॥
మాటల చేత కామినులు మన్నన చేసి
సుఖంబు లిత్తురున్
మాటలు నేర్వకున్న అవమానము
న్యూనము మానభంగమున్" ॥

అని ఒక కవీశ్వరుడన్నట్లుగా మానవజీవితం ఆనందప్రదంగా గడపాలంటే మంచి వాక్కు అవసరం. మాట మంచిదైనా పూరు మంచిదే అనే వాక్కు అందరికీ తెలిసిందే. ఈ సమాజంలో సమర్థవంతంగా విశ్వ కార్యక్రమాలు నిర్వహించాలంటే మాటలు సక్రమంగా పలికే చాతుర్యాన్ని అలవర్చుకోవలసి ఉంటుంది. ఎంతటి కఠినాత్ములనైనా ఇట్టే వశపర్చుకోగల మాటనేర్పరితనం అందరికీ అబ్బదు. నైపుణ్యంతో మాటాడి కార్యసాధన చేయటానికి అవసరమైన లక్షణాలను సూచించటానికి జాతకచక్రంలో ద్వితీయభావం ప్రాధాన్యత వహిస్తుంది.

వాక్స్థానాధిపతి - శుక్రునితో లేక బుధునితో కలిసినా, స్వోచ్ఛ, స్వక్షేత్రాలలో ఉన్నా జాతకుడు న్యాయస్థానాలలో అపరిమితమైన వాగ్ధాటి కలిగి ఉండి న్యాయవృత్తిలో అత్యంత ప్రతిభ, పేరు ప్రతిష్ఠలు కలిగి ఉంటారు. కొందరు జాతకులు యుక్తియుక్తంగా ప్రజా రంజకంగా మాట్లాడగలిగి సమాజంలో ఉన్నతులుగా పరిగణింపబడుతుంటారు. అట్టి వారి జాతకంలో వాక్స్థానాధిపతి శుభులతో కూడి కేంద్ర కోణాలలోనైనా, ఉచ్ఛలో నైనా ఉండి శుభులచే చూడబడుతూ ఉంటుంది. కొందరికి గురువు బలవంతుడై కేంద్ర కోణాలలో, శుభ రాశులలోనూ వర్గోత్తమాంశలో ఉండటం సంభవిస్తుంది.

వాక్స్థానాధిపతి ఉన్నటువంటి నవాంశాధిపతి బుధుడు ఉచ్ఛలోనైనా, గోపురాంశలో నైనా ఉండి శుభులచే చూడబడిన జాతకుడు తన వాగ్ధాటితో ప్రజలలో హృదయముద్ర వేసుకోగలరు.

ఈ వాక్స్థానాధిపతి పాపులతో కలిస్తే జాతకునికి నత్తిపలికితనం ఉంటుంది. అదే విధంగా వాక్స్థానాధిపతి గురువుతో కలిసి 6.8,12లో ఉన్నా లేక ఒకరికొకరు 6,8లలో ఉన్నా జాతకుడు మూగవాడవుతాడు. ఈ 6,8,12 స్థానాలు గురువుకుగాని వాక్ స్థానాధిపతికి గాని, స్వ ఉచ్ఛలలో ఉంటే కొంతకాలం తర్వాత ఆయా గ్రహాల దశాంతర్దశల కాలాలలో వాగ్బంధ సడలింపుకు లోనై మాటలు కొంత స్ఫుటత్వాన్ని పొందడానికి అవకాశం ఉంది.

వాక్స్థానాధిపతి (2వ అధిపతి) బుధ, గురు, శుక్రులను కూడి ఉచ్ఛలోగాని, కేంద్ర కోణాలలోగాని ఉంటే ప్రస్ఫుటమైన వాక్పటుత్వం కలిగి సభలలో నిర్భయంగా ఉపన్యసించగల నైపుణ్యాన్ని కలిగి ఉంటారు. కేంద్ర, కోణాలలో గురువుతో యుతి కలిగిఉన్నా సంపూర్ణ విద్యను కలిగి సభా పూజ్యుడవుతాడు.

బుధుడు వాక్స్థానంలోగాని, స్వ అంశలోగాని, కేంద్రంలోనైనా చంద్ర, శుక్రులతో కలిసినా, చూడబడినా షట్ శాస్త్రాలలో గొప్ప పాండిత్యాన్ని కలిగి ఉంటారు.

వాక్స్థానంలో కుజుడు చంద్రుడితో కలిసి ఉన్నా, లేక బుధ వీక్షణ ఉన్నా, కేంద్రాలలో బుధుడు ఉన్నా ఆ జాతకుడు గణితశాస్త్ర పారంగతుడై విఖ్యాతి పొందుతాడు. అంతేకాక బుధుడు వాక్స్థానాధిపతిగా ఉండి జన్మ లగ్నంలో గురువు ఉండి అష్టమరాశిలో శని సంబంధం ఉంటే జాతకుడు గణితశాస్త్ర పండితుడు అవుతాడు. వాక్ స్థానంలో బుధుడు ఉండి శుక్రుడు ఉచ్ఛరాశిలో (మీనంలో) ఉన్నా గురువు కేంద్ర, త్రికోణ రాశులలో ఎక్కడైనా ఉన్నా జాతకుడు గణితశాస్త్రంలో మంచి అభినివేశాన్ని కల్గి ఉంటారు. కొందరు ఎటువంటి నిగూఢమైన సమస్యాపూర్వక వ్యవహారంలోనైనా ప్రతిభావంతంగా తర్కించి శేభాష్ అనిపించుకుంటారు. అలాంటివారి జాతకంలో గురు, శుక్రులు వాక్ స్థానాధిపత్యాన్ని కలిగి రవి, కుజులతచేత చూడబడుతూ మూలత్రికోణ ఉచ్ఛరాశులలో ఉంటే వారికి తర్కం ఆమోదంగాను ఆమోదయోగ్యంగానూ ఉంటుంది. సమాజంలో కొందరు వ్యాకరణ శాస్త్రవేత్తలను క్రమాంత వేదాధ్యయన పరులను చూస్తుంటాం. వారి జాతకంలో గురువు సంపూర్ణబలం కలిగి ఉండి వాక్స్థానానికి అధిపతియై ఉండి, ఆ స్థానం గురువుకు స్వక్షేత్రం అయివుండి, శుక్రునితో చూడబడితే జాతకుడు వ్యాకరణ శాస్త్రవేత్త అవుతాడు. కేంద్ర త్రికోణాలను శుభగ్రహాలు చూస్తే సంపూర్ణ బలసంపన్నుడైన గురువు వాక్స్థాన సంబంధం కల్గి నవమ అంశాధిపతి తన వాక్స్థాన రాశియొక్క నవాంశతో చేరినా లేక తన నవాంశలో చేరినా అలాంటి జాతకుడు క్రమాంత వేదాధ్యయనం చేసి మంచి వాగ్ధాటితో వేదపఠనం చేస్తూ గొప్ప పండితుడై తర్క వ్యాకరణ శాస్త్రవేత్త అయి ప్రఖ్యాతి పొందుతాడు.

కొందరు మామూలుగా మాట్లాడేటప్పుడు చక్కగా మాట్లాడతారు. కాని సభలో స్టేజీమీదికి ఎక్కగానే మాట పెగలదు వణుకు పుడుతుంది చెమట పడుతుంది. దీనిని సభా పిరికితనం అంటారు. వాక్భావాధిపతి పాపగ్రహంతో కలిసి నీచ అస్తంగతాలకు లోనైనా, రవితో పదవయింట ఉన్నా సభలో మాట్లాడలేని బెరుకుతనం వస్తుంది. ఎన్నిసార్లు ఎంత వివరంగా చెప్పినా కొంతమందికి బుర్రకెక్కదు. నేను ఇప్పుడేమి చెప్పినానని అడిగితే నోరు వెళ్ళబెడతారు. వాక్భావాధిపతి రవితో కలిసి ఉంటే ఈ విధంగా మందమతి అవుతారు.

గురువు – వాక్ స్థానాధిపతి తృతీయాధిపతితో కలిసి 6,8.12 స్థానాలలో ఉంటే జాతకుల సోదరుడు మూగవాడవుతాడు. గురువు వాక్స్థానాధిపతి, చతుర్థాధిపతితో కలిసి 3,8,12లలో ఉంటే ఆ జాతకునితల్లి మూకత్వం కలిగి ఉండటంగాని, జాతకుడు పుట్టిన తర్వాత గొంతు లోపల నాడులు దెబ్బతిని స్వరం మూగబోవడం గాని జరుగుతుంది

గురువు - వాక్ స్థానాధిపతి ఇద్దరూ పంచమాధిపతితో కలిసి 3,8,12 స్థానాలలో ఉంటే సంతానానికి మూకత్వం కలుగుతుంది.

గురువు – వాక్స్థానాధిపతి కళత్రస్థానాధిపతితో కలిసి 3,8,12 స్థానాలలో ఉంటే ఆ జాతకుని భార్యకు మూగతనం ఉండగలదు. గురువు, వాక్ స్థానాధిపతి పితృస్థానాధిపతితో కలిసి 3,8,12లలో ఉంటే తండ్రి మూగత్వాన్ని కలిగి ఉండటం గాని, జాతకుడు పుట్టిన తర్వాత గొంతువద్ద స్వరపేటిక దెబ్బతిని మాట రాక పోవటంగాని జరుగుతుంది.

పైన వివరించిన మూకత్వం కలిగించే గ్రహ యోగాలు ఉన్న జాతకాలలో 3,8,12 స్థానాలు ఆయా గ్రహాలకు ఉచ్ఛ అయితే కొంతకాలం మూకత్వం పోయి, వాక్కులు స్ఫుటంగా గాని సత్తిగాగాని వచ్చే అవకాశం ఉంటుంది.

సత్యాసత్యాలు పలుకడం అనే లక్షణం కూడా జాతకుని గ్రహస్థితి, యుతి యొక్క ప్రభావం వలననే జరుగుతుందని తెలుసుకోవాలి. జాతకంలో తృతీయాధిపతి ఉచ్ఛలో శుభులతోగాని, మిత్రులతోగాని, కలిసి లాభస్థానంలోగాని, కేంద్ర కోణాలలోగాని స్థితి పొంది ఉంటే ఆ జాతకుడు సత్యాన్నే పలుకుతాడని తెలుసుకోవాలి.

వాక్‌స్థానాధిపతి పాపగ్రహాలతో కూడిఉన్నా, వాక్‌స్థానం పాపగ్రహాలతో చేరిఉన్నా జాతకుడు అసత్యాన్ని పలికే స్వభావాన్ని కలిగి ఉంటాడు.

వాక్‌స్థానాధిపతి ఎక్కడున్నా ఆ రాశ్యాధిపతి, నవాంశ రాశ్యాధిపతి, శని కుజులలో ఒకరితో కలిసి ఉన్నా, కేంద్ర కోణాలలో స్థితిపొందిఉన్నా ఆ జాతకుడు అబద్ధాలు చెబుతూ జీవనం సాగిస్తుంటాడు. శుభగ్రహ దృష్టి ఉంటే అసత్యవాదన వలన కలిగే దుష్ఫలితాలనుండి తప్పించుకుంటాడు. అదే పాపగ్రహ దృష్టి ఉంటే అక్కడికక్కడే అసత్యవాదన దుష్ఫలితాల ప్రభావం స్వయంగా అనుభవంలోకి వస్తుంది.

కొందరు మహానుభావులు తాము నవ్వుతూ చుట్టూ ఉన్నవారిని నవ్విస్తూ జీవనం గడిపేస్తుంటారు. ఈ విధమైన హాస్యరస ప్రధానమైన వాక్చాతుర్యానికి చంద్ర, గురులు కారకులు. చంద్రుడు లగ్నంలో గురువు 4వ ఇంటిలో ఉంటే జాతకుడు నిత్యం మనకు పరిచయమై తన హాస్యరస ప్రధానమైన మాటలద్వారా ఆనందాన్నం దిస్తూ ఉంటారు.

ఈ చంద్రగురులకు శుక్రుని దృష్టి, యుతి ఉంటే కళాపోషకులుగా చిత్రకళ (సినిమా) కళాకారులుగా రాణించగలుగుతారు. ఈ చంద్ర గురులకు పైన సూచించిన స్థితితోపాటు పాపగ్రహదృష్టి ఉంటే వారి హాస్యప్రలాపన అపహాస్యం పాలౌతుంది.

కొంతమంది హడావిడిగా తొందరగా ఒక మాటలో మరోమాట కలిపేసి మాట్లాడు తుంటారు. వారు మాట్లాడేదేమిటో రెండోసారో, మూడోసారో వింటేగాని అర్థం కాదు. ఈ తొందరపాటుకు కారణం చంద్రుడు వాక్‌స్థానంలో ఉండటమే. శుభగ్రహదృష్టి ఉంటే ఈ లోపానికి కూడా ప్రశంసలు పొందుతారు. పాపగ్రహదృష్టి ఉంటే అందరిచేత అవమానాలు పొందుతారు. మరి కొందరు ఏ కారణం లేకపోయినా ఏ తప్పు చేయక పోయినా కఠినాతి కఠినంగా మాట్లాడుతుంటారు. జాతకుని వాక్‌స్థానంలో కుజుడు ఒక్కడే ఉంటే ఇదే పరిస్థితి. గురు, శుక్రవంటి శుభగ్రహాల దృష్టి, యుతి ఈ కఠినత్వం ఎదుటివారికి సహించే విగా క్షమించేవిగా ఉంటుంది. పాపగ్రహదృష్టి యుతి ఉంటే ఇక చెప్పనక్కర లేదు. అన్నీ తిట్లు శాపనార్థాలు ఆపై ముష్టి యుద్ధాలు.

సమాజంలో కొందరిని చూస్తూ ఉంటాం. వారు నిందాపూర్వకంగాను, విషపూరిత వాక్కులను పలుకు తుంటారు. వారికి బుధుడు బలహీనుడై వాక్‌స్థానంలో ఉండి పాపగ్రహాలతో చూడబడుతుంటారు. వాక్‌స్థానాధిపతి రాహువుతోనైనా, రాహువు ఉన్న స్థానాధిపతితోనైనా కలిసి దుస్థానాలలో ఉంటే అతని యొక్క దశ, అంతర్దశలలో దంత వ్యాధులు, బుధుని దశ అంతర్దశలలో నాలుకకు రోగాలు కలుగడం ఖచ్చితం. ఇక రాహువు, వాక్‌స్థానాధిపతి తృతీయాధిపతితో కూడుకొని ఉంటే బాధాకరమైన గళ (గొంతు) రోగాలు కలుగుతాయి.

ఇక వాక్‌స్థానంలో శని ఒక్కడే ఉన్నప్పుడు పిరికితనం మాటపై ఉంటుంది. భయం భయంగా నిదానంగా మాట్లాడుతుంటారు. ఒకవేళ శని ఏ గ్రహసంబంధం లేకుండా, ద్వితీయస్థానం తుల అయి. అందులో శని

ఉంటే ఆ ఉచ్ఛస్థితివలన పాపఫలితం మరింత బలవంతమై మూగతనం వస్తుంది.

వాక్స్థానంలో రవి, కుజులుంటే నోరు తెరిస్తే పరుషవాక్కులు రాహువు తోడుగా రాహువు కూడా ఉంటే ఇక చెప్పనక్కరలేదు. బూతులూ బూతులు. కాని వాక్స్థానానికి శుభగ్రహదృష్టి ఉంటే ఈ పరిస్థితి అదుపులో ఉంటుంది. పాపగ్రహదృష్టి ఉంటే కర్ణకఠోర పదజాలం వినలేక సంస్కారవంతులూ అక్కడనుంచి పరుగులు తీస్తారు.

వాక్స్థానం దోషభూయిష్ఠులైనవారు దుష్ఫలితాలను జీవితాంతం అనుభవించాలని భయపడనక్కరలేదు. జాతకచక్రంలోని అనేకానేక గ్రహదోషాలను అవి ఎంతటి బలవత్తరమైనవి అయినప్పటికీ శాంతి ప్రక్రియలద్వారా శ్రద్ధాభక్తులతో నిర్వర్తించుకొని సత్ఫలితాలను పొందవచ్చు.

"మూకం కరోతి వాచాలం" అన్న వాక్యాన్ననుసరించి భగవత్శక్తితో సాధించలేనిది లేదు. మహాకాళి, మహాలక్ష్మి, మహాసరస్వతి, ఐక్య స్వరూపిణి శ్రీ మూకాంబికా అమ్మ వారు వాక్‌దోషాలను తొలగించి మూగవారిని వాక్చతురులుగా చేయగల సమర్థురాలైన పరదేవత. కర్నాటక రాష్ట్రంలో ఉడిపి సమీపంలో వెలసి ఉన్న ఈ పరాశక్తి దేవతను ఆశ్రయించి వాక్ శక్తినే గాక అనేక వాంఛితాలు తీర్చుకున్నవారు కష్టాలనుండి విముక్తి పొందినవారు కోకొల్లలుగా ఉన్నారు.

# శాంతిప్రక్రియలు - సహేతుకత

శ్రీనివాస ఫణీంద్ర ఆచార్య

**యదుపచిత మన్య జన్మని శుభాశుభం తస్య కర్మణః పంక్తిం**
**వ్యంజయతి శాస్త్రమేతత్ తమసి ద్రవ్యాణి దీప ఇవ**

**(లఘుజాతకం)**

ప్రతిక్రియకు ప్రతిక్రియ ఉన్నరీతిలో ప్రతికర్మకు ఫలితం ఉంటుంది. పూర్వం చేసిన కర్మకు ఫలితాన్ని అనుభవించవలసి ఉండగా ఏ ఫలితాన్ని ఏ సమయంలో అనుభవించవలసి ఉంటుందో, జరుగబోయే మంచి చెడ్డలను గుర్తించి అనుకూల వ్యతిరేక ప్రక్రియల ద్వారా జీవితాన్ని సుఖవంతం చేసుకోవడానికి జ్యోతిషశాస్త్రం సహకరిస్తుంది.

**బుద్ధిః కర్మానుసారిణీ** అనే వచనాన్ని అనుసరించి మానవుని నిశ్చయం కర్మకు అనుగుణంగా ఉన్నా ఫలసాధనకు అనుగుణంగా కృషిచేయాలి. చెడ్డ సమయాల్లో కల్గిన నిశ్చయానికి అనుగుణంగా కృషి చేస్తే చెడ్డఫలితాన్ని, మంచి సమయంలో కల్గిన నిశ్చయానికి అనుగుణంగా కృషి చేస్తే మంచి ఫలితాన్ని పొందడం సహజం. జాతకం ద్వారా చెడ్డ సమయాన్ని గుర్తించి ఆ సమయంలో నిశ్చయాలను తీసుకొనేటప్పుడు పునరాలోచన చేసి సత్కర్మల ద్వారా, నివారణ చర్యల ద్వారా దోషాన్ని పరిహరించుకొని గుణాలను పెంపొందించుకోవడంకోసం ఏర్పడినవే శాంతి ప్రక్రియలు.

**పూర్వజన్మార్జితం పాపం వ్యాధిరూపేణ బాధతే**
**తచ్ఛాంతి రౌషధైర్దానైః జపహోమ క్రియాదిభిః**

పూర్వజన్మలో చేసిన పాపాలకు ప్రతిఫలంగా వచ్చిన వ్యాధులకు ఔషధులు దానాలు జపాలు మొదలైనవాటి ద్వారా శాంతింపచేసుకోవచ్చు. ఇందులో మందులు లౌకిక ప్రయత్నం. దాన జపాదులు ఆధ్యాత్మికం.

**అపష్టం మానుషం ప్రోక్తం సప్తమాం ద్రైవచింతనం**

**పూర్వకర్మకు** పదింట నాలుగువంతులు బలం ఉంటే ఈ జన్మలో చేసే ప్రయత్నానికి ఆరువంతులు బలం ఉంటుంది. ఈ ఆరువంతులలో మూడువంతులు లౌకిక ప్రయత్నానికి మూడువంతులు ఆధ్యాత్మిక ప్రయత్నానికి బలం ఉంటుంది. లౌకికప్రయత్నం ఒకటే చేస్తే దాని బలం మూడువంతులే కాబట్టి, నాల్గువంతులు బలం ఉన్న పూర్వ దుష్కర్మను జయించటం కష్టం. కానీ పూర్వకర్మని జయించాలంటే ఆధ్యాత్మిక ప్రయత్నం, లౌకిక ప్రయత్నం రెండూ చేయాలి. దోషాన్ని శాంతింప చేసేవి శాంతికర్మలు, గుణాన్ని పుష్టం చేసేవి పౌష్టిక కర్మలు.

జాతకుని గ్రహస్థితి సుకృత దుష్కృత ఫలితాలను సూచిస్తుంది. బాధాకరమైన దుష్కర్మానుభవాన్ని తగ్గించుకోవడానికి సాధ్యమైనంత వరకు పోగొట్టుకోవడానికి చేసే ప్రయత్నమే ఈ శాంతిప్రక్రియలు. ప్రారబ్ధం, సంచితం మరియు ఆగామి అని చెప్పబడే ఈ త్రివిధ కర్మలలో మన సత్ప్రవర్తన ద్వారా పుణ్యఫలాన్ని పెంచుకుంటూ రాబోయే కాలానికి సంబంధించిన ఆగామిని మంచిగా మలచుకోవడం అనేది ఎంతో అవసరం. శాంతిక్రియల ద్వారా దుష్టమైన సంచిత కర్మను తొలగించుకోవచ్చు. పూర్వం చేసిన కర్మఫలాన్ని నివారించుకోవడానికి ప్రస్తుతం చేసే కర్మ ప్రయోజనకారి అవుతుంది. జాతకంద్వారా రాబోయే దోషఫలితాన్ని ముందుగా గుర్తించి దోష పరిహారానికి లౌకిక, ఆధ్యాత్మిక ప్రతిక్రియల ద్వారా కృషి చేసి దోషపరిహారాన్ని చేసుకోవచ్చు.

దోషపరిహారాలకు శాంతులుగా ఎన్నో రకాల మంత్రాలను, క్రతువులను, దాన జపాదులను, రత్న ధారణను, యంత్రాలను ఇంకా ఎన్నో ప్రక్రియలను మనకు పూర్వ గ్రంథాలు, ఆర్షసాహిత్యం తెలియజేస్తున్నాయి. ఇవి సత్ఫలితాలు ఇవ్వడం అనేది జాతకుని శ్రద్ధ విశ్వాసాల మీద ఆధారపడి ఉంటాయి. మత్స్య, స్కాంద, అగ్ని, నారసింహ, విష్ణుధర్మోత్తర పురాణాలలో, మేరు తంత్రాది గ్రంథాల్లో, వివిధ ధర్మ, జ్యోతిషాది గ్రంథాల్లో విపులంగా శాంతిప్రక్రియల వివరాలు తెలియజేయబడినాయి. నక్షత్ర శాంతులు, తిథ్యాది దోషశాంతులు, దుస్స్వప్న శాంతులు, ఆయుష్యహోమ ప్రయోగవిధులు, అపమృత్యు నివారక శాంతి విధానాలు ఇంకా ఎన్నో శాంతి విధానాలు సంకలన గ్రంథాలయిన శాంతి కమలాకరం వంటి గ్రంథాల్లో వివరించబడినాయి.

గ్రహదోషపరిహారం కోసం చేసే శాంతిక్రియల్లో జాతకునికి జాతక చక్ర పరిశీలన చేయడమనేది చాలా ముఖ్యం. ఏ యే గ్రహాలు దోష స్థానాల్లో ఉన్నాయో నిర్ణయించుకోవాలి. గ్రహాల యొక్క పరస్పర ప్రభావాలు గ్రహాల యొక్క కారకత్వాలు, జాతకుని లగ్నం (తనుభావం) గోచార ప్రభావం పూర్తిగా తెలుసుకుంటే కాని ఏ గ్రహానికి లేదా ఏ యే గ్రహాలకు శాంతి ప్రక్రియలు చేయాలో నిర్ణయించడం కష్టం. ఏ ఒక్క గ్రహం అశుభ గ్రహమని లేదా శుభగ్రహమని నిర్ణయించకూడదు. జాతకుని యొక్క జాతకచక్రంలో ఆ గ్రహం ఏ స్థానంలో ఉండి, ఆ రాశ్యధిపతి లేదా భావాధిపతి నిర్ణయం, ఆ గ్రహం యొక్క ఆధిపత్యం, దాని మిత్ర శత్రు గ్రహాలస్థితి ఏ నక్షత్రంలో ఉన్నది ... ఇలా పరిశీలించి కాని ఆ గ్రహానికి శాంతి ప్రక్రియ నిర్ణయించకూడదు. అందరికీ, అన్ని జాతకాలకు ఒకేరకమైన శాంతిప్రక్రియ పనికి రాకపోవచ్చు. చాలా పరిహార క్రియలు ఉన్నందున ఏ పరిహార శాంతిక్రియ ఉపయోగపడుతుందో నిర్ణయించి దాన్ని ఉపయోగించాలి. పూజాదికం, స్తోత్రాదులు అవసరమైనపుడు ఎవరికి వారే చేసుకోవడం మంచిది. అది కుదరనప్పుడు ఎవరైనా సమర్థులు, యోగ్యుల చేత చేయించుకోవడం వల్ల చాలా ఫలితాన్ని పొందవచ్చు.

గ్రహాలకు అవతారాలకు సంబంధం ఉన్నదని బృహత్పరాశర హోరాశాస్త్రంలోని అవతార కథనాధ్యాయంలో చెప్పబడింది.

**రామోవతార స్సూర్యస్య చంద్రస్య యదునాయకః**
**నృసింహో భూమిపుత్రస్య బుద్ధస్సోమసుతస్యచ**
**వామనో విబుధేజ్యస్య భార్గవో భార్గవస్య చ**
**కూర్మో భాస్కర పుత్రస్య సైంహికేయస్య సూకరః**
**కేతోర్మీనావతారశ్చ యేచాన్యేతేపి ఖేటజాః**
**పరాత్మాంశోధికా యేషు తేసర్వే ఖేచరాభిదాః**

ఏ గ్రహం వల్ల అరిష్టం సంభవిస్తే ఆ గ్రహపూజ చేయాలి. నవగ్రహారాధనలో గ్రహాలకు సంబంధించిన మంత్రాలు అన్నీ కూడా వేదోక్తాలు, శ్రుతులు. ఈ గ్రహ దోష పరిహార శాంతిక్రియలు కూడా చాలాకాలంగా పాటిస్తున్నటువంటివే.

వేరు వేరు గ్రహాలకు సంబంధించిన పూజలు, ధ్యానాలు చేస్తే ఆ యా గ్రహాలకు సంబంధించిన ఇబ్బందులు తొలగుతాయని తెలుస్తుంది. ఆత్మపీడకు సూర్యధ్యానం, మనఃపీడకు చంద్రధ్యానం, రోగపీడకు కుజధ్యానం, బుద్ధిపీడకు బుధధ్యానం, పుత్రపీడకు గురు ధ్యానం, పత్నీపీడకు శుక్రధ్యానం, ప్రాణపీడకు శని ధ్యానం, చక్షుపీడకు రాహుధ్యానం, జ్ఞానపీడకు కేతుధ్యానాదులు ప్రత్యేకంగా చెప్పబడినాయి.

రామాయణ, భారత, భాగవతాది గ్రంథాలనుండి నిర్ణీతమైన భాగాలు లలిత, విష్ణు, శివసహస్రనామాలు, శివానందలహరి, సౌందర్యలహరి మొదలైన స్తోత్ర గ్రంథాల నుండి, స్మృతుల నుండి, వేదాల నుండి పెద్దలు

అనుభవంతో నిర్ణయించి చెప్పిన భాగాలను గ్రహశాంతి ప్రక్రియలకు గాను పారాయణ చేయాలి. ఈ పారాయణకు నిర్ణీతమైన సంఖ్య, కాలవ్యవధి, దాన హోమాది ప్రక్రియలు స్పష్టంగా నిర్దేశించబడినాయి. అదేవిధంగా ప్రతిగ్రహానికి చేసే పూజకై పనికి వచ్చే పూలు, హోమానికి అర్హమైన సమిధలు, మంత్రాలు, దానాలు, యంత్రాలు నిర్ణయించబడినాయి. గ్రహశాంతి కోసం చేసే మంత్రజపసంఖ్య, ఆ గ్రహాల దశాకాలాలను బట్టి నిర్ణయించబడింది. రవికి అధిదేవతా ప్రత్యధిదేవతా పూర్వకంగా 6 వేల జపం, చంద్రునికి 10 వేలు, కుజునికి 7 వేలు, బుధునికి 17 వేలు, గురునికి 16 వేలు, శుక్రునికి 20 వేలు, శనికి 19 వేలు, రాహువుకి 18 వేలు, కేతువుకు 7 వేలు జపం చేయాల్సి ఉంటుందని, పీడ అధికంగా ఉన్నప్పుడు దీనికి నాలుగింతలు చేయాల్సి ఉంటుంది.

జపానికి దశాంశం తర్పణం, తర్పణానికి దశాంశ హోమం, దానికి దశాంశం అన్నదానాదులు నిర్వహించాలని తెలియజేస్తుంటారు.

అదేవిధంగా నక్షత్రాలలో శుభాశుభ నక్షత్రాలను ఆధిపత్య రీత్యా, గండాంత నక్షత్రాల రీత్యా నిర్ణయించబడినాయి. శిశువు జన్మకాల నక్షత్రాన్ని బట్టి అశుభ నక్షత్రాలకు శాంతి జరిపించాలి. ఏయేనక్షత్రాలలో ఏయే పనులు చేయాలో, వాటి సక్రమ నిర్వహణకు నిర్ణీతాలై ఉన్నాయి. ప్రతి నక్షత్రానికి త్యాజ్యకాలం, అమృత ఘడియలు, స్త్రీపురుషాది భేదాలు, జాతులు, సవ్యాలు, అపసవ్యాలు, అధోముఖాది భేదాలున్నాయి వీటిన్నింటిని సరిగా గుర్తించి కార్యనిర్వహణ చేస్తే దోష పరిహారం కావడమే కాకుండా సర్వత్ర విజయం లభిస్తుంది. తిథి, వార, యోగ, కరణాలకు కూడా శుభాశుభ నిర్దేశాలు మన పూర్వీకులు మనకోసంచేశారు.

బుద్ధిః కర్మానుసారిణీ అని ఉన్న మన కర్మలకు మనమే కర్తలం అనే దృఢవిశ్వాసం మన పూర్వీకులకు ఉన్నట్లే మనం కూడా వ్యవహరించాలి. శ్రద్ధాభక్తులతో వీటిని పాటించి లాభం పొందడమే మన ధ్యేయంగా వ్యవహరించాలి. కానీ ఉపేక్షించి నష్టపోకుండా ఉండడం మన బాధ్యత.

లోకంలోని ప్రతి వస్తువు ఉపయోగించే వ్యక్తిని బట్టి వినియోగంలోకి వస్తుంది. ఆహార స్వీకరణలోను, మందుల వాడకంలోను ప్రకృతికి దగ్గరగా వ్యవహరించడం అవసరం. ప్రకృతి శక్తికి దూరమైన కొద్దీ శరీరం మనస్సు అనారోగ్యం పొందుతుంటాయి.

**యుక్తాహార విహారస్య యుక్తచేష్టస్య కర్మసు**
**యుక్త స్వప్నావబోధస్య....**

అన్న భగవద్గీతా వచనం ప్రకృతిని అనుసరించి సహజమైన ఆహార విహార చేష్టాదులను శాసిస్తోంది. శరీరంలోని అన్నమయ ప్రాణమయ మనోమయ విజ్ఞానమయ ఆనందమయాలనే పంచకోశాలను వాటికి అనుగుణంగా సంతృప్తిపరచడం అవసరం. అన్నమయ కోశానికి ఓషధీకృతమైన అన్నం, ఉపయోగపదార్థాలతో కూడుకున్న భోజనం, ప్రాణమయ కోశానికి ప్రాణాయామం, మనోమయ కోశానికి ధ్యానం, విజ్ఞానమయ కోశానికి మంచి పుస్తకాల పఠనాదులు చేయడం ద్వారా సమాధి స్థితి ఏర్పరచుకొని అందరినీ సమత్వ దృష్టితో చూస్తూ, సంతోష హృదయులై ఆనందమయ కోశాన్ని సంతృప్తిపరచాల్సిన అవసరం ఉంది. దానివల్ల శరీరం, మనస్సు సమతుల్య స్థితిలో ఉంటుంది.

పాపఫలంగా వచ్చిన వ్యాధులను ఓషధులు, దానాలు, జపం, హోమం మొదలైన వాటిద్వారా నయం చేసుకోవచ్చు. యోగసాధన ద్వారా ఆత్మవిశ్వాసాన్ని పెంచుకుంటున్న మనిషి తనయొక్క మనశ్శక్తిద్వారా తన రోగాలను నియంత్రించుకోవడమే కాక ఇతరుల రోగాలు కూడా నయం చేసే స్థాయికి ఎదుగుతాడు.

ఆరోగ్యం భాస్కరాదిచ్ఛేత్ అనే వచనం ప్రకారం సూర్య నమస్కారాల ద్వారా శరీర శక్తిని, ఏకాగ్రత, ప్రాణాయామం మొదలైనవి చేసి మనశ్శక్తిని కేంద్రీకరించడం వల్ల అనారోగ్యాలను నయం చేసుకోవచ్చు.

ఓషధులు : నవగ్రహాల్లో ఏ గ్రహం వల్ల ఏ రోగం వస్తుందో జ్యోతిశ్శాస్త్రం తెలుపుతుంది. కాబట్టి ఆ రోగ నివారణకు ఆ గ్రహ శుభకిరణాల ద్వార జనియించిన మూలికలను, చెట్లను గుర్తించి ఆ అనారోగ్యాన్ని నివారించాలి. ఆ మూలికలను ఔషధం రూపంలో తీసుకోవటం, మూలికాస్నానం వంటివి దీనిలో భాగాలు.

దానం : సకల పదార్థ స్వరూపమైన కాంతితో అతి సూక్ష్మరూపమైన మనస్సును పరిశుద్ధం చేయాలి. అన్ని మనస్సుల్లోని చైతన్యం, కాంతి ఒకటే కావడం వల్ల మన మనసుకు కలిగించుకున్న ఆనందం కన్నా ఎదుటివారి మనస్సుల్లో కలిగించే ఆనందం వల్ల మనలో కూడా ద్విగుణీకృతమైన ఆనందం సిద్ధిస్తుంది. కాబట్టి ఏదైనా మనం అనుభవించి పొందే ఆనందం కంటే ఆదేవస్తువు ఇతరులకు దానం చేసి (అర్హులైనవారికి) వారనుభవించే ఆనందం మనకు ఎంతో ఆనందదాయకం. ఈ ఆనందానికి పరిమితులుండవు.

జపం : ఏదైనా అనారోగ్యం ముందుగా ఆరంభం అయ్యేది మనస్సులో కాబట్టి వైద్యం కూడా మనస్సునుండి ఆరంభమైతే అనారోగ్యాన్ని నివారించవచ్చు. జపం ద్వారా మనస్సు ఏకాగ్రతను పొందుతుంది. జపం ఏ జాతకుడు అనారోగ్యానికి గురి అయ్యాడో తాను చేస్తే అనారోగ్యం నివారణ అవుతుంది. ఒకవేళ తనకాశక్తి లేనపుడు అర్హులైనవారు జాతకుని అనారోగ్య నివారణ కోసం జపం చేస్తే కూడా అనారోగ్యం నివారణ అవుతుంది. అలాంటి వ్యక్తి చేసిన జపం, ప్రార్థన, స్తోత్రపారాయణ ..., వీని వల్ల కలిగిన ఏకాగ్ర శక్తివల్ల అనారోగ్య నివారణ చేయవచ్చు.

హోమం : ఏ గ్రహం అనారోగ్యానికి కారణమవుతుందో నిర్ణయించి ఆ గ్రహానికి చెందిన మూలికలను ఆ గ్రహం యొక్క మంత్రం ద్వారా ధ్యానించి హోమం చేస్తే ఆ మూలికలు సూక్ష్మరూపంలో (పొగద్వారా) వాతావరణంలో ప్రవేశించి అనారోగ్యాలను నివారించగలవు.

ఈ విధంగా గ్రహాలకు మరియు నక్షత్రాలకు ఎన్నో విధాలైన శాంతి క్రియలు మనకు మన పూర్వీకులు తెలిపారు. ఇవేకాకుండా రత్నధారణ వల్ల కూడా గ్రహాల యొక్క శుభలక్షణాలతో కూడిన రత్నాలు ధరించిన వ్యక్తులు శుభఫలితాలను, దోష లక్షణాలతో కూడిన రత్నాలు ధరించిన వ్యక్తులు దోష ఫలితాలను పొందుతారని బృహత్సంహితలో వరాహమిహిరునిచే చెప్పబడింది.

రత్నేన శుభేన శుభం భవతి నృపాణా మనిష్ట మశుభేన
యస్మాదతః పరీక్ష్యం దైవం రత్నాశ్రితం తం జ్ఞైః

గ్రహాలు మానవకోటిపై, ప్రాణులపై ఇచ్చే ఫలితాలు కాంతి రూపంలో ప్రసరింపజేస్తుంటాయి. శారీరక, మానసిక తరంగాలైన వేడి, కాంతి మొదలైన వాటికి చెందిన ప్రకంపనలు సౌరకిరణాల ప్రభావం వల్ల బలం పొందుతుంటాయి. గ్రహకిరణాల యొక్క కోణాలు ప్రతి క్షణం మారుతూ ఉంటాయి. దానికనుగుణంగా వాటి ఫలితాలు భౌగోళికంగా మనకు తెలిసేవిధంగా మార్పులు కలుగజేస్తున్నాయి. ఈ మార్పులు మనకు సరిపడకపోతే శారీరకంగా, మానసికంగా అనే విషయాలలో బాధలు, ఆటంకాలు ఏర్పడుతున్నాయి. వీటిని నివారించడానికి చెప్పిన పద్ధతిలో ముఖ్యమైనది రత్నధారణ.

ఈ రత్నధారణ ఒక్కో గ్రహానికి ఒక్కోరకంగా చెప్పబడింది.

రవి – కెంపు, చంద్రుడు – ముత్యం, కుజుడు – పగడం, రాహువు – గోమేధికం, గురుడు – పుష్యరాగం, శని – నీలం, బుధుడు – పచ్చ, కేతువు – వైడూర్యం, శుక్రుడు – వజ్రం.

ఈ రత్నాలు ధరించడం వల్ల వీటినుండి గ్రహించ బడే కాంతికిరణ తరంగాలు గ్రహాలు వెలువరించే కాంతి తరంగాలను తటస్థీకరించే కవచంలాగా ఏర్పడి చెడు ఫలితాలను తగ్గిస్తుంటాయి.

ఈ విధంగా శాంతి ప్రక్రియలు అనేకంగా ఉన్నప్పటికీ అన్ని ప్రక్రియలలోనూ వేరు వేరు అంశాలు సహేతుక ధోరణిలో కనిపిస్తున్నాయి. ఈ ప్రక్రియల అనుసరణ ప్రాంత, కాల, ధర్మానుసారంగా వేరు వేరు రకాలుగా ఉన్నాయి. అయితే అన్నింటి పరమార్థం వ్యక్తి క్షేమంల, సమాజక్షేమమే. గ్రహాలు, నక్షత్రాలు ఇచ్చే శుభా శుభాలను జ్యోతిష సూత్రాల ద్వారా గుర్తించి పరిహార క్రియలను శాంతులరూపంలో చేసుకుంటూ కాలాన్ని సద్వినియోగం చేసుకుంటూ ఆత్మవిశ్వాసాన్ని అందరూ పెంచుకొని ఆనందస్వరూపులను చేయడమే ఈ శాంతి ప్రక్రియల పరమలక్ష్యం.

# వాల్మీకి రామాయణంలో జ్యోతిషాంశాలు (స్వప్నాలు, అంగస్ఫురణాలు)

పోగూరా వాసుదేవమూర్తి

జ్యోతిషం పంచస్కంధాత్మకం. సిద్ధాంత, సంహిత, హోర, ప్రశ్న, శకునాలనే పంచ స్కంధాలతో కూడినది. సంహితాభాగం వివిధాంశాల సమన్వితం. సంహితలో గల అంశాల్లో శకునం ఒకటి. ఈ శకునాలు శుభాశుభ సూచకాలై ప్రతి కార్యానికి ముందుగా గమనించ తగినవిగా పంచాంగాల్లో కూడా వివరించబడ్డాయి. అయితే సంహితల్లో విపులంగా శకునాల గూర్చి వివరించబడింది.

ఆదికావ్యమైన వాల్మీకి రామాయణాన్ని పరిశీలిస్తే అందులో త్రిజట స్వప్నవృత్తాంతం, స్వప్నాల వాస్తవికతకు ఒక మచ్చుతునక. త్రిజట తోటి రాక్షస స్త్రీలతో పలికిన స్వప్నాలు ఈ విధంగా ఉన్నాయి.

"గజదంతమయీం దివ్యాం శిబికా మంతరిక్షగామ్
యుక్తాం హంస సహస్రేణ స్వయ మాస్థాయ
రాఘవః
శుక్ల మాల్యాంబరధర లక్ష్మణేన సహాగతః"
(సప్తవింశ: సర్గ 9.10 శ్లోకాలు)

లక్ష్మణ సహితుడైన రాముడు తెల్లటి మాలలు వస్త్రాలు ధరించి వెయ్యి హంసలు మోయగా ఆకాశంలో సంచరిస్తున్న ఏనుగు దంతాలతో నిర్మించిన పల్లకీని ఎక్కి వచ్చినాడు. ఇక్కడ తెల్లని మాలలు వస్త్రాలు ధరించుట ఆకాశయానం ఏనుగు దంతాలతో నిర్మించిన పల్లకీని ఎక్కి రావడం శుభ సూచకం. రామలక్ష్మణులకు వచ్చే జయానికి శుభ సంకేత స్పష్టంగా ఆదికవి వాల్మీకి రామాయణంలో సూచిస్తున్నారు. అట్లే సీత కూడ

"స్వప్నేచాద్య మయాదృష్టా సీతా శుక్లాంబరావృతా
సాగరేణ పరిక్షిప్తం శ్వేతం పర్వతమాస్థితా" (11వ శ్లోకం)

తెల్లని వస్త్రాలను ధరించి చుట్టూ సముద్రం ఉన్న తెల్లని పర్వతాలమీద ఉన్నట్లుగా నాకిప్పుడు స్వప్నంలో కనబడిందని త్రిజట తోటి రాక్షస స్త్రీలతో చెప్పింది. తెల్లని వస్త్రధారణం పర్వతంపై ఉన్నట్లు కనబడటం శుభసూచకాలు. ఆమెకు రావణుని చెరనుండి విముక్తి సూచకాలు.

"రావణశ్చ మయాదృష్టః క్షితౌ తైల సముక్షితః
రక్తవాసాః పిబన్మత్తః కరవీర కృత స్రజః"
(సప్తవింశ: సర్గ 22 శ్లోకం)

రావణుడు ఎర్రని వస్త్రాలు, ఎర్రని కరవీర పుష్పమాలలు ధరించి శరీరానికి తైలం పూసుకొని తైలం త్రాగుతూ మత్తుడై నేలపై పడి ఉన్నట్లు, నాకు కనబడినాడని త్రిజట పలికింది. ఇవి అశుభ స్వప్నాలు రావణునికి రామునివలన రాబోవు మరణానికి సంకేతాలు.

"విమానాత్పుష్పకా దద్య రావణః పతితో భువి
కృష్యమాణః స్త్రియాదృష్టో ముణ్డః కృష్ణాంబరః పునః"

ముండితమైన (క్షౌరంతో వెంట్రుకలు లేని) శిరస్సుతో నల్లని వస్త్రాలు ధరించిన రావణుడు పుష్పకవిమానంనుండి నేలపై పడిపోయినట్లు అతనిని ఒక స్త్రీ ఈడుస్తున్నట్లు నాకు మళ్ళీ కనబడిందని త్రిజట తోటి రాక్షస స్త్రీలతో చెప్పింది.

శిరోముండనం చేసి నల్లని వస్త్రాలు ధరించిన రావణుడు పుష్పక విమానంనుండి నేలపై పడటం అతనిని ఒక స్త్రీ ఈడ్చుచుండుట రావణునికి మరణం ఆసన్నమైందని సూచక సంకేతాలు. ఇవి అశుభ స్వప్నాలు. స్త్రీ రావణుని ఈడ్వటం మృత్యుదేవత రావణుని తీసుక పోవడానికి సంకేతం.

"రథేవ ఖరయుక్తేన రక్తమాల్యాను లేపనః
పిబంస్తైలం హసన్నృత్యన్ భ్రాంత
చిత్తా కులేంద్రియః"

రావణుడు ఎఱ్ఱని మాలలను ధరించి ఎఱ్ఱని మైపూత పూసుకొని తైలం త్రాగుతూ భ్రాంతి చెందిన చిత్తంతో వ్యాకులాలైన ఇంద్రియాలతో నవ్వుతూ, నృత్యం చేస్తూ గాడిదలు కట్టిన రథాన్ని ఎక్కి వెళ్ళాడు. ఇవి అన్నీ కూడా రావణునికి మరణం ఆసన్నమైందని చెప్పే అశుభ సూచకాలు.

"గర్దభేన యయౌ శీఘ్రం దక్షిణాం దిశ మాస్థితః
పునరేవ మయా దృష్టో రావణో రాక్షసేశ్వరః
పతితో వాక్శిరా భూమౌ గర్దభాద్భయ మోహితః"

రావణుడు గాడిదను ఎక్కి దక్షిణదిశవైపు వెళ్ళి పోయాడు. రాక్షస రాజైన రావణుడు భయంతో దిక్కుతోచక ఆ గాడిదమీదనుంచి తలక్రిందుగా నేలపై పడినట్లు మళ్ళీ నాకు కనిపించాడని త్రిజట చెప్పింది. ఇవికూడా అశుభ శకునాలు. వీటినుంచి మరణం ఆసన్నమైందని చెప్పడానికి నిదర్శనాలు.

"సహసోత్థాయ సంభ్రాన్తో భయార్తో మదవిహ్వలః
ఉన్మత్త ఇవ దిగ్వాసా దుర్వాక్యం ప్రలపన్ బహు
దుర్గన్ధం దుస్సహం ఘోరం తిమిరం నరకోపమమ్
మలపఙ్కం ప్రవిశ్యాశు మగ్నస్తత్ర సరావణః"
(26, 27 శ్లోకాలు)

ఆ రావణుడు వెంటనే లేచి కంగారు పడుతూ భయపీడితుడై మదవ్యాకులుడై దిగంబరుడై, ఉన్మత్తునిలాగా ఏమేమో చాలా చెడ్డమాటలు పలుకుతూ సహింపరాని దుర్గంధంతో భయంకరమైన అంధకార బంధురమైన నరకంవంటి మల పంకమును (బురదను) ప్రవేశించి దానిలో మునిగిపోయాడు. పై లక్షణాలు మరణం ఆసన్నమైనవానికి సంప్రాప్తించే అశుభ సూచకాలు కావటం వలన ఇక్కడ రావణునకు రాముని చేతిలో మరణం అనివార్యమని ఆదికవి ఈ సర్గలో సంకేతంగా చెప్పాడు.

"కణ్ఠే బద్ధ్వా దశగ్రీవం ప్రమదారక్తవాసినీ
కాళీకర్దమలిప్తాఙ్గీ దిశం యామ్యాం ప్రకర్షతి:"
(28వ శ్లోకం)

ఎఱ్ఱని వస్త్రాలు ధరించి శరీరమంతా బురద పూసుకొని ఉన్న ఒక నల్లని స్త్రీ రావణుని మెడకు త్రాడు కట్టి దక్షిణంవైపు ఈడ్చుకెళుతుంది. దక్షిణదిశాధిపతి యముడు. పై విషయాలను బట్టి మృత్యుదేవత యమ పాశాలతో రావణుణ్ని బంధిస్తుందనటానికి నిదర్శనం. ఇవి అన్నీ అశుభశకునాలే.

"ఏవం తత్ర మయా దృష్టః కుమ్భకర్ణో నిశాచరః
రావణస్య సుతాః సర్వే దృష్టాస్తైల సముక్షితాః"
(29వ శ్లోకం)

నిశాచరుడు (రాక్షసుడగు) కుంభకర్ణుడుకూడా నాకు స్వప్నంలో ఇలాగే కనబడ్డాడని, రావణ కుమారులందరూ నూనె పూసుకొని ఉన్నారని త్రిజట తోటి రాక్షస స్త్రీలతో చెప్పింది. కనుక కుంభకర్ణుడికి రావణపుత్రులకు కూడా మరణం ఆసన్నమైందని ఈ స్వప్న సంకేతం.

"వరాహేణ దశగ్రీవః శింశుమారేణ చేన్ద్రజిత్
ఉష్ట్రేణ కుమ్భకర్ణశ్చ ప్రయాతా దక్షిణాం దిశమ్"
(30వ శ్లోకం)

రావణుడు వరాహం (పంది)ను ఎక్కి ఇంద్రజిత్తు మొసలినెక్కి, కుంభకర్ణుడు ఒంటె నెక్కి, దక్షిణదిక్కుకు వెళ్ళినారని త్రిజట చెప్పింది. వరాహమెక్కుట, మొసలి నెక్కుట, ఒంటె నెక్కుట అశుభ స్వప్నాలు, రావణుడు ఇంద్రజిత్తుకు, కుంభకర్ణునికి మరణసూచకాలు.

"ఏకస్తత్ర మయా దృష్టః శ్వేతచ్ఛత్రో విభీషణః

# భారతీయం

"శుక్లమాల్యాంబర ధరః శుక్లగంధాను లేపనః"
(31వ శ్లోకం)

వారిలో ఒక్క విభీషణుడు మాత్రం తెల్లటి మాలను వస్త్రాలను ధరించి, తెల్లటి మంచి గంధాన్ని పూసుకొని శ్వేతచ్ఛత్రాన్ని ధరించి నాకు కనిపించారని త్రిజట చెప్పింది. ఇవి అన్నీ శుభ సంకేతాలు. విభీషణునికి రామునివలన రాబోయే పట్టాభిషేక మహోత్సవ సూచకాలని ఆదికవి వాల్మీకి సూచనగా భావించవచ్చు. పైన చెప్పిన లక్షణాలన్నీ పట్టాభిషేకానికి ముందు జరుగబోయే కార్యక్రమాలు.

"సమంతాత్ మయాదృష్టా గీతవాది త్రనిః స్వనః
పిబతాం రక్తమాల్యానాం రక్షసాం రక్తవాససామ్"
(34వశ్లోకం)

రాక్షసులందరూ గుమిగూడి నూనెత్రాగుతూ, ఎఱ్ఱని మాలలు, వస్త్రాలు ధరించి, వాద్యాలు వాయిస్తూ పాటలు పాడుతూ ఉన్నట్లు నేను చూసానని త్రిజట చెప్పింది.

"లంకా చేయంపురీ రమ్యా సవాజిరథ కుంజరా
సాగరే పతితా దృష్టా భగ్నగోపుర తోరణా"
(35వ శ్లోకం)

రమ్యమైన ఈ లంకా పట్టణంలోని గోపురాలు, ముఖద్వారాలు భగ్నమైపోయినట్లు, అశ్వాలతో, గజాలతో సహా ఈ లంక సముద్రంలో మునిగిపోయినట్లు నాకు కనబడింది. అని త్రిజట తోటి స్త్రీలతో చెప్పింది. ఈ స్వప్నాలన్నీ రాక్షసుల వినాశం, లంకానగర వినాశనాన్ని సూచిస్తున్నాయి. ఇవి అన్నీ అశుభాలే.

"లంకాదృష్టా మయాస్వప్నే రావణేనాభిరక్షితా
దగ్ధా రామస్యదూతేన వానరేణ తరస్వినా"
(36వ శ్లోకం)

రావణునిద్వారా రక్షింపబడుతున్న ఈ లంకా పట్టణం రామునిదూతమహా వేగవంతుడైన ఒక వానరుడొకడు కాల్చివేసినట్లు నేను స్వప్నంలో చూసానని త్రిజట చెప్పింది. అచిర కాలంలోనే హనుమంతునిద్వారా లంకా దహనం జరిగింది గనుక ఈ స్వప్నం వాస్తవికతను గుర్తించవచ్చు.

"పీత్వా తైలం ప్రనృత్తాశ్చ ప్రహసంత్యో మహాస్వనాః
లంకాయాం భస్మరూక్షాయాం సర్వారాక్షస
యోషితః" (వత్త వర్గ 37)

లంక అంతా బూడిదతో నిండి ఉండింది. దానిలోని స్త్రీలంతా తైలం త్రాగుతూ మహా ధ్వనితో అట్టహాసాలు చేస్తూ వెర్రిగా గంతులు వేస్తున్నారు. ఇవి రాక్షస స్త్రీల వినాశ కారక స్వప్నాలు.

"కుంభకర్ణా దయశ్చేమే సర్వే రాక్షస పుంగవాః
రక్తం నివసనం గృహ్య ప్రవిష్టా గోమయహ్రదే"

కుంభకర్ణాది రాక్షస శ్రేష్ఠులందరూ ఎఱ్ఱని వస్త్రాలు ధరించి పేడతో నిండిన గోతులలో మునిగిపోయారు. ఇవి అన్నీ అశుభసూచకాలు. ఇది కుంభకర్ణాది రాక్షస శ్రేష్ఠుల మరణాన్ని శీఘ్రంగా సూచిస్తుంది.

"నిమిత్తభూతమేతత్తు శ్రోతుమస్యా
మహత్ప్రియమ్
దృశ్యతే చ స్ఫురచ్చక్షుః పద్మపత్ర
మివాయతమ్" (46వ శ్లోకం)

ఈమె గొప్ప ప్రియ వార్తను వింటది. అనే విషయాన్ని సూచకంగా పద్మాలవలె ఆయతమైన ఈ నేత్రం (సీత ఎడమకన్ను) అదురుతుంది. స్త్రీలకు వామనేత్రం అదరడం శుభశకునం. తత్ఫలితంగా సీత రాముని బంటైన ఆంజనేయునిద్వారా రామలక్ష్మణుల కుశల వార్తను వింటది.

"ఈషచ్చ హృషితో వాస్యా దక్షిణాయా హ్యదక్షిణః
అకస్మాదేవ వైదేహ్యా బాహురేకః ప్రకంపతే"
(49 వ శ్లోకం)

సాధు స్వభావంగల సీత ఎడమ భుజం హఠాత్తుగా పొంగినదై కొంచె అదురుతుంది.

"కరేణుహస్త ప్రతిమః సవ్యశ్చోరు రనుత్తమః

వేపమానః సూచయతి రాఘవం పురతః స్థితమ్"

(50వ శ్లోకం)

ఏనుగు తొండంతో సమానం, శ్రేష్ఠమైన ఈ సీత ఎడమ తొడ అదురుతుంది. రాముడు దగ్గరలోనే ఉన్నాడని అది సూచిస్తుంది. ఇది సీతకు శుభసూచకం అవుతుంది.

"పక్షీ చ శాఖా నిలయం ప్రవిష్టః

పునః పునశ్చోత్తమ సాంత్వవాదీ

సుస్వాగతాం వాచముదీరయానః

పునః పునశ్చోదయతీవ హృష్టః"

ఒక పక్షి కొమ్మపై గూటిలో ఉండి మాటిమాటికి ఊరడింపు మాటలు పలుకుతూ చాలా ఉత్సాహంతో ఉన్నదై స్వాగత వచనాలు పలుకుతూ 'రాముడు రానున్నాడు' అని సీతకు చెప్తున్నట్లుంది. ఇది పక్షి సంకేతం. ఫలశ్రుతిగా వాల్మీకి రామాయణంలో వివరింపబడింది.

"భుజశ్చ చార్వంచిత పీనవృత్తః

పరార్ధ్య కాలా గురు చందనార్హః

అనుత్తమేనాధ్యుషితః ప్రియేణ

చిరేణ వామః సమవేపతాశు"

సీతాదేవి ఎడమభుజం చక్కగా చూడడానికి ముచ్చటగొలుపుతూ బలిసి వృత్తంగా (గుండ్రంగా) ఉన్నది. అది శ్రేష్ఠమైన అగురువు చందనం పూసికోవటానికి తగింది. చాలా కాలం ఆభుజాన్ని తలగడగా చేసుకొని రాముడు పడుకునేవాడు. అలాంటి భుజం కూడా వెంటనే అదిరింది. సీతకు ఎడమభుజం అదురుట శుభసూచకం.

"గజేంద్రహస్త ప్రతిమశ్చ పీన

స్తయోర్ద్వయోః సంహతయోః సుజాత

ప్రస్పందమానః పునరూరురస్యా

రామం పురస్తాత్ స్థిత మాచచక్షే"

దగ్గరగా కలిసి ఉన్న ఆమె రెండు తొడలలో ఒక ఎడమతొడ అదురుతూ రాముడు ఎదురుగానే ఉన్నాడని ఆమెకు చెప్పాడు. సుందరమైన ఆ తొడ ఏనుగు తొండంవలె బలిసి ఉంటుంది. ఎడమతొడ సీతకు అదరటం శుభసూచకం.

"శుభం పునర్హేమ సమానవర్ణ

మీషద్రజో ధ్వస్త మివా మలాక్ష్యాః

వాసః స్థితాయాః శిఖరాగ్ర దంత్యాః

కించిత్పరిస్రంసత చారు గాత్ర్యాః"

నిర్మలమైన నేత్రాలు కొనలు తేరిన దంతాలు అందమైన శరీరం గల ఆ సీత ఉండగా మంగళప్రదమూ బంగారంతో సమానమైన రంగు కలదీ పరాగం కప్పివేయుటం కొంచెం కాంతివిహీనంగా ఉన్నదీ అయిన వస్త్రం కొంచెం జారింది. ఇది సీతకు శుభసూచకం.

"భ్రువౌ నాసాపుటే నేత్రే కర్ణావోష్ఠౌ చ చూచుకే

కూర్పరౌ మణి బంధౌ చ జానునీ వృషణౌ కటీ

కరౌ పాదౌ స్ఫిచావ్యస్య సమౌ జ్ఞేయః స భూపతిః"

అని చెప్పినవిధంగా ఇవి రాజలక్షణాలు.

"విధిర్నూనమసంహార్యః ప్రాణినాం ప్లవగోత్తమ

సౌమిత్రిం మాంచ రామంచ వ్యసనైః పశ్య

మోహితాన్"

ఓ హనుమంతుడా ! ప్రాణులెవ్వరూ దైవాన్ని దాటలేరు. ఇది నిశ్చయం. లక్ష్మణుడు రాముడు నేనూ కష్టాలలో చిక్కుకొని ఎంత బాధపడుతున్నామో చూడు.

"ఐశ్వర్యే వా సువిస్తీర్ణే వ్యసనే వా సుదారుణే

రజ్జ్వేవ పురుషం బధ్వా కృతాంతః పరికర్షతి"

దైవం అత్యధికమైన ఐశ్వర్యంలోకి గాని, అతి భయంకరమైన దుఃఖంలోనికి గాని పురుషుని త్రాడుకట్టి ఈడ్చుకొని పోయినట్లు ఈడ్చుకొని పోవునని సీత హనుమంతునితో చెప్పింది.

# రామబంటు ఆంజనేయుడు

గుడిపల్లి అనిత కృష్ణ

భారతీయ సంస్కృతికి ప్రతీకలు రామాయణ, మహాభారతాలు. మన సంస్కృతి, సంప్రదాయాలు పుట్టింది వీటినుండే. మహాభారతం ఒక భారతీయ సమిష్టి కుటుంబగాధ అయితే రామాయణం ఒక మానవుని సత్ప్రవర్తన, నడవడి ఎలా ఉండాలో సూచిస్తుంది. అటువంటి రామాయణంలోని అతిముఖ్యమైనది ప్రత్యేకమైనది హనుమంతుని పాత్ర.

రామాయణంలోని హనుమంతుడు శ్రీరామభక్తుడు, రామునిబంటు, భక్తవత్సలుడు, పౌరుషంలో, బలంలో, ధైర్యంలో గొప్పతనం కలవాడు. చిరంజీవి అయిన హనుమంతుని బుద్ధి, బాల్య, ధైర్య, పరాక్రమ మహాత్మ్యాలను వాల్మీకి రామాయణంలో కిష్కింధా, సుందర, యుద్ధోత్తర కాండాలలో వివరంగా, బాలకాండలో సూచనప్రాయంగా వివరించబడ్డది. వాల్మీకి తరువాత రామాయణాన్ని ఎందరో కవులు రచించారు. శ్రీ గోనబుద్ధారెడ్డి రచించిన రంగనాథరామాయణం ఒకటి. "ఆంధ్రవాఙ్మయమున తొలి రామాయణము రంగనాథ రామాయణము. అది ద్విపదలో రచింపబడుట అంధ్రులదృష్టము" (డా॥ కోలవెన్ను మలయ వాసిని)

ఈ రంగనాథ రామాయణంలో అనేక కొత్త విషయాలు ఉన్నాయి. రంగనాథకర్త తన రామాయణంలో ఎన్నో పురాణ గ్రంథాలనుండి సేకరించిన విషయాలను కొన్నింటిని ఆంజనేయునిపాత్రలో వివరించాడు.

రామాయణంలో హనుమంతునిపాత్ర లేకపోతే సీతజాడ తెలిసేదికాదు. రావణ సంహారమే అయి ఉండేదికాదు. అయితే మరి హనుమంతుడు ఎందుకు ఎందుకు రామునికి దాసుడై బంటై ఉన్నాడు? నిజానికి సీతజాడ కనుక్కొని రావణుని చెరనుండి సీతను విడిపించినందుకు రాముడే హనుమంతునికి సేవకుడై ఉండాలి కదా! అనే ప్రశ్న చాలామందికి వస్తుంది. దానికి జవాబుగా రంగనాథకర్త హనుమంతుని మోక్షసాధన, తపస్సు, శ్రీరామునికి ఎందుకు సేవకుడై ఉన్నాడో ఈ విధంగా తెలియజేశాడు.

రామ లక్ష్మణులు సీతను వెతుకుతూ ఋష్యమూక పర్వతం వద్దకు వస్తారు. వారి తేజస్సును చూసి సుగ్రీవుడు భయపడుతూ వచ్చినవారెవరో తెలుసుకొని రమ్మని హనుమంతుని వారి వద్దకు పంపుతాడు. హనుమంతుడు వటురూపంలో రామలక్ష్మణుల వద్దకు వెళతాడు.

"వటువేషధారియై వాయునందనుడు
అటు వంపకడకు రావచ్చితో లేమె"
(రంగ.రా.కిష్కిం ద్వి.1218-1220)

వటు రూపంలో రామలక్ష్మణులవద్దకు వచ్చిన హనుమంతుణ్ణి చూసి రాముడు లక్ష్మణునితో

"కనకపు వన్నెలుగల మొల్వములంత
మునిదర్శి కుండల కలిత కర్ణములు
మరుతర ఫలకాలు కస్తురము
కరమొప్పు గోచి యుంగరకంకణములు
మనమెంత వరుదైన యొప్పులపొప్పు
గవిరూప మనుజాడు సైకొవ హా"
(రంగ.రా.కిష్కిం. ద్వి. 80 - 91)

అని అన్నాడు. అది విని పవనకుమారుడు ఆశ్చర్యపోతాడు. ఎందుకంటే తను మారువేషంలో ఒక సన్యాసి రూపంతో వస్తాడు. ఎవరికీ కనిపించని తన ఆభరణాలు రామునికి కనిపిస్తున్నాయి. వెంటనే హనుమంతునికి తాను బ్రహ్మగురించి చేసిన తపస్సు వరం గుర్తుకు వస్తాయి.

హనుమంతుడు బ్రహ్మగురించి తపస్సు చేస్తాడు. బ్రహ్మ తపస్సుకు మెచ్చి ఏమి వరకం కావాలో కోరుకొమ్మనగా ఆంజనేయుడు

"వేవేల విధముల వినుతులు చేసి
యో విమలాత్మ యీ యుర్విపై నాకు
గతి మోక్ష కామ్యార్థ కారణంబులకు
పతి యెవ్వడతనినే ప్రార్థించి కొలుతు"

(రంగ.రా.కిష్కిం.ద్వి-121 -130)

ఓ విమలాత్మ ఈ భూమిపైన నాకు గతిని, మోక్షాన్ని ప్రసాదించే పతి ఎవరు. నేను ఎవరిని పూజిస్తే నాకు మోక్షం సిద్ధిస్తుంది. నేను ఎవరిని ప్రార్థించి పూజించి, సేవించుకోవాలని అడగగా అందుకు బ్రహ్మ

"వెల్ల పతిభవుడు, తన మహోవిధిని దంపోసి చూచి
యొనరంగ నీ యేవియుదు భూషణములు
కనుగొన్న యాతడే గతియును పతియు
దాతయు మన కిష్టదైవంబు సకల
భూత జాలములకు భవిశెల్ల కర్త"

(రం.రా.కిష్కిం.ద్వి.130 - 133)

అని బ్రహ్మ వరమిచ్చారు. అనగా ఎవరికీ కనిపించని నీ శరీరం పైన ఉన్న ఆభరణాలు (భుజకీర్తులు, రత్నకుండలాలు, హారాలు, అంగద్యం) ఎవరికైతే కనిపిస్తాయో అతనే నీకు మోక్షాన్ని ప్రసాదిస్తాడు. అతన్నే పూజించు, ప్రార్థించు. అతనికి సేవకుడై నీ జన్మ ధన్యం చేసుకో. ఎందుకంటే అతనే సకల ప్రాణికోటికి కర్త (శ్రీమన్నారాయణుడు) అని బ్రహ్మ అన్నారు.

బ్రహ్మ వరం గుర్తుకు రాగానే హనుమంతుడు తన ముందున్నది సాక్షాత్తు బ్రహ్మవరంలోని గతి పతి అయిన కర్త అని తెలుసుకొని సంతోషించి రామలక్ష్మణులతో

"వివశలయ్యె మీ దృష్టినక్ తెగె,
వైనవి నా భూషణావళులింక
నేను కృతార్థుండ నేను ధన్యుండ
నేను మీ భృత్యుండ వెలమితోడుతను"

(రంగ.రా.కిష్కిం ద్వి. 80-90)

నా భూషణాలు మీ దృష్టికి సోకినవి. నేను కృతార్థుండనయితిని. ధన్యుండనైతిని. ఈ క్షణం నుండే నేను మీకు సేవకుణ్ణి, భృత్యుణ్ణి అని అన్నాడు.

ఈ విధంగా హనుమంతుడు రామునికి సేవకుడై, దాసుడై, మంత్రి, ముఖ్యంగా భక్తుడై ముక్తిని పొందాడు. కొంతమంది కొన్ని విషయాలలో అనగా సీతను, నిండు గర్భిణిని అడవులకు పంపడంవలన రాముణ్ణి నిందిస్తారు. కాని ఆంజనేయ దూషకులు ఎవరూ లేరు. పైగా స్వామి కార్యాన్ని సాధించిన అతని భక్తిని అందరూ ఆచరిస్తారు.

గుప్తాభరణాల గుర్తింపు వలన శ్రీరాముడే శ్రీవిష్ణువని, బ్రహ్మ వచనం ఆంజనేయుడు గుర్తించి దానికి పతిని ఆతడు సేవించినాడనుట గతి మోక్ష కామ్యార్థాలకు పతియు, గతియు విష్ణువేనని ప్రకటించుట తద్వారా విష్ణు మహాత్మ్యాన్ని తెలియజేయడం రంగనాథ రామాయణంలో కనిపిస్తుంది

# బంధన యోగం - ఒక పరామర్శ

సిద్ధవరం సంధ్యాలక్ష్మి

"పశ్చాల్లగ్నా ద్వాదశా ద్వాయుదా వా పిత్రద్వారతో
పంచమే నవమే వాపి తథా షష్ఠే అపి ద్వాదశే
తృతీయైకాదశే విప్ర । చతుర్థే దశమేఽపి వా ।
గ్రహసామ్యే తథా విప్ర ఏకమేకం ద్వయంద్వయమ్॥
తథా త్రయం త్రయం విస్తే రిపరీత్యా పళాశ్వరా
పత్రే ద్వే ద్వారతో ద్వేత తథాప్యేవ్యత్రయం త్రయమ్
ఇతి క్రమేణ సామ్యేన బంధకారక ఉచ్యతే
శృంఖలా బంధయోగోపి జాయతే ద్విజసత్తమ" ॥ (బృ.ప.హో)

లగ్నంనుండి కాని, కారకునినుండికాని 2-12 రాశులలోగాని, 5-9లో కాని, 6-12 లోకాని, 3-11లోకాని, 4-10ల్లో కాని, వీనిలో ఏ రెండు రాశులందైనా గ్రహ సామ్యం అనగా ఒక గ్రహం ఒకరాశిలో ఉంటే రెండవ రాశిలో ఒక గ్రహం ఉండాలి. లేదా ఒక రాశిలో రెండు గ్రహాలు, లేక మూడు గ్రహాలు ఉంటే రెండవరాశిలో అంతే సమానంగా ఉంటే బంధనం కలుగుతుంది. శృంఖలాబంధనం కలుగుతుంది. పాపగ్రహ సామ్యం ఉన్నప్పుడు మాత్రమే శృంఖలా బంధనాలు దోషాలను చెప్పాలి.

లగ్నానికి 2-12, 3-11, 4-10, 5-9, 6-12 రాశుల్లో పాపగ్రహ సంబంధమున్నపుడు ఈ యోగం పట్టినట్లు కనిపించదు.

లగ్నాధిపతికిగాని, కారకునికిగాని ఇటువంటి పాపగ్రహ సామ్యాలున్నప్పుడు కారాగారవాసం, శృంఖలాది బంధనాదులు కలుగుతాయి.

రాశులు, రాశ్యధిపతులకు శుభగ్రహ సంబంధం కలిగినప్పుడు శృంఖలాది బంధన దోషాలు లేకుండా శరీరపీడ కలిగిస్తాయి

శుభగ్రహాల సంబంధం లేని, పాపగ్రహాల స్థితి ఉన్నప్పుడు ఆయా దశాసమయాల్లో శృంఖలాబంధాలు, దెబ్బలు తినటంవంటి దోషఫలితాలు కలుగుతాయి.

శుభగ్రహసంబంధం ఉన్నప్పుడు పాపగ్రహ సంబంధాలున్నప్పుడు తక్కువ దోషాన్ని చెప్పాలి.

జన్మకాల గ్రహస్థితిని బట్టి ముందు యోగాన్ని నిర్ణయించిన తర్వాత దశలకు వర్తింపజేయాలి.

జన్మకాలంలో లగ్నకారకులను బట్టి ఈ యోగం స్ఫుటంగా లేనప్పుడు దశాసమయాలకే యోగాలు పట్టినా, జన్మకాలంలో ఈ యోగాలు స్ఫుటంగా ఉండి దశలకు అటువంటి లక్షణాలు పూర్తిగా పట్టినప్పుడు ఈ బంధన యోగాలు చెప్పడం తగదు. శుభసంబంధం వల్ల నిరోధం మాత్రమే జరుగునని తెలుపబడింది

**జాతకుని కారాగారవాస లక్షణాలు (గ్రహసంహిత) :**

ఒక గ్రహం 2లో, మరోగ్రహం 12లో ఉన్నా లేక రెండుగ్రహాలు 5 న, మరో రెండుగ్రహాలు 9న ఉన్న జాతకునికి కారాగారవాసం ప్రాప్తిస్తుంది. కర్కాటకం, తుల, మేషం, కన్యారాశులు లగ్నమై, పాపగ్రహాలు 2,12 – 9,5 స్థానాల్లో ఉన్న జాతకుడు సంకెళ్ళలో బంధింప బడతాడు. మీనం, కర్కాటకం, మకరరాశుల్లో ఏదైనా ఒకరాశి లగ్నమై పాపగ్రహం 2,12–9,5 స్థానాల్లో ఉంటే జాతకుడు సముద్రమధ్యంలో ఉన్నా కారాగారంలో బంధింపబడతాడు. షష్ఠస్థానం, లగ్నం, షష్ఠాధిపతి శనితో కలిసి పంచమస్థానం లేక నవమస్థానంలో ఉన్న జాతకునికి కారాగారవాసం తప్పదు. ఈ యోగాలలో ఉన్న గ్రహాలు ఏవి శక్తివంతమై ఉంటాయో వాని దశాకాల, భుక్తులలో వాని ఫలాలను ఇస్తుంటాయి.

ప్రపంచంలోని కొంతమంది ప్రముఖుల జాతకాలు పరిశీలించినపుడు బంధనయోగాలు ఈ విధంగా ఉన్నాయి.

**1. నెల్సన్ మండేలా :** పుట్టినతేదీ 18.7.1918, పుట్టిన స్థలం – దక్షిణాఫ్రికా, సమయం ?

ఈ వ్యక్తి జాతకాన్ని ఎంతోమంది ఎన్నో కోణాల్లో విశ్లేషించారు. అందరూ చంద్రలగ్నాన్ని ఆధారంగా తీసుకున్నారు.

| | | | |
|---|---|---|---|
| | | కే | శు గు |
| | రాశిచక్రం | | ర బు శ |
| | | | |
| | రా | చ | కు |

| | | | |
|---|---|---|---|
| రా | | | |
| బు శ | నవాంశ | | కు ర |
| చ | | | |
| గు | | శు | కే |

1. చంద్రలగ్నాధిపతి శుక్రునికి షష్ఠాధిపతి గురునితో చంద్రలగ్నానికి నవమంలో యుతి.

2. శుక్రునికి ద్వితీయంలో రవి, బుధ, శని – వ్యయంలో కేతువు.

3. చతుర్థ పంచమాధిపతి శనికి, ద్వాదశ, నవమాధిపతి బుధునితో యుతి, ద్వాదశంపైన శనిదృష్టి. ఈ కారణాలన్నీ బంధనయోగాన్ని సూచిస్తున్నాయి. 1962లో ఇతను జైలు పాలయినపుడు గోచారశని, గురు, కేతువులు మకరంలో ఉన్నారు.

**2. నవాజ్ షరీఫ్ (పాకిస్థాన్ మాజీ అధ్యక్షుడు)** పుట్టినతేదీ – 25.12.1949, పుట్టినసమయం–16.10, పుట్టిన స్థలం – లాహోర్. ఈ జాతకంలో

1. లగ్న షష్ఠాధిపతి శుక్రునికి అష్టమాధిపతి గురునితో యుతి వల్ల,

2. శుక్రునికి 12లో రవి బుధులు కుజదృష్టి వలన,

3. నవాంశలో చంద్రునిపై శనిదృష్టి

4. నవాంశలో పంచమ నవమాధిపతులైన శని, బుధులకు రాహువులతో యుతి బంధనయోగాన్ని సూచిస్తోంది.

| | | | |
|---|---|---|---|
| రా | | ల | |
| చ | రాశిచక్రం | | |
| గు శు | | | శ |
| ర బు | | | కే కు |

| | | | |
|---|---|---|---|
| చ | గు | ల శు | కే ర |
| కు | నవాంశ | | |
| | | | |
| బు శ రా | | | |

ఈ వ్యక్తి తాను అరెస్ట్ అయ్యేనాటికి ద్వాదశాధిపతి కుజనివారం, మంగళవారం. ద్వితీయాధిపతి బుధ మహార్దశ, గురుభుక్తి నడుస్తున్నది. ఆ రోజు గోచారకుజుడు అష్టమంలో, గోచార గురువు ద్వాదశంలో, గోచార శని(వ)లో ఉన్నారు.

3. సద్దామ్ హుస్సేన్ : (ఇరాక్ మాజీ అధ్యక్షుడు) జన్మతేది : 28.4.1937, సమయం-?,జన్మస్థలం - ఇరాక్.

| | | | |
|---|---|---|---|
| శ | ర శు(వ) | కే బు | |
| | రాశిచక్రం | | |
| గు | | ల | |
| | కు(వ) రా చ | | |

| | | | |
|---|---|---|---|
| | శు | | |
| రా గు | నవాంశ | | |
| బు | | | కే ర |
| | చ | కు | శ |

1. ద్వితీయాధిపతికి నీచ, చంద్రునికి నీచలో లగ్న షష్ఠాధిపతి కుజ, రాహువులతో యుతివల్ల
2. ద్వితీయంపై శనిదృష్టి, ద్వాదశం మీద రవిదృష్టివల్ల
3. ద్వాదశాధిపతి శుక్రునికి ద్వితీయంలో కేతు, ద్వాదశాన శని ఉండడం వల్ల
4. శుక్రునికి ద్వాదశంలో శని, సప్తమంలో కుజ, రాహువులు ఉండడం బంధన యోగాన్ని సూచిస్తుంది.

ఈ వ్యక్తి చంద్రలగ్న షష్ఠాధిపతి కుజమహార్దశలో అమెరికన్లకు పట్టుబడినాడు.

4. వినాయక్ దామోదర్ సావర్కర్ : జన్మతేది 28.5.1893, సమయం 21.25, స్థలం – మహారాష్ట్ర

ఈ జాతకంలో గ్రంథాలలో సూచించినట్లు గ్రహసామ్యం లేనప్పటికీ

1. లగ్నాధిపతికి ద్వాదశాన రవిశనుల స్థితి, ద్వితీయంలో శని కుజుల దృష్టివలన,
2. లగ్న ద్వాదశానికి రవి, శని, కుజుల దృష్టి బంధన యోగాన్ని సూచిస్తున్నది.







6. మొరార్జీదేశాయ్ : జన్మతేదీ - 29.2.1896, సమయం- 13 గం॥, స్థలం - భదేలి (గుజరాత్)







ఈ జాతకంలో బంధన యోగానికి గ్రహసామ్యం లేదు.

1. ద్వాదశాధిపతి శుక్రునికి, లగ్నాధిపతి బుధునికి షష్ఠాధిపతి కుజునితో యుతివలన.

2. లగ్న, ద్వాదశాధిపతులు బుధ, శనులకు ద్వితీయంలో రవి, రాహువుల స్థితి ద్వాదశం మీద శని దృష్టి బంధన యోగాన్ని సూచిస్తున్నది.

6. జవహర్‌లాల్ నెహ్రూ : (ప్రథమ భారత ప్రధాని) · ఈ జాతకంలో







1 లగ్నాధిపతికి 2లో శని, 12లో రాహు స్థితి వల్ల

2. ద్వాదశాధిపతి బుధునికి పాపార్గళం వల్ల బంధనయోగాన్ని సూచిస్తున్నది.

7. శ్రీమతి ఇందిరాగాంధి (మాజీ భారత ప్రధాని)

| | | | |
|---|---|---|---|
| | | గు | కే |
| | రాశిచక్రం | | ల శ |
| చ | | | కు |
| శు రా | ర బు | | |

| | | | |
|---|---|---|---|
| ల చ | | గు | |
| | నవాంశ | | రా |
| శ కే | | | ర |
| | బు | శు | కు |

1. లగ్నానికి పాపార్గళం, లగ్నాధిపతికి 12న రాహువు, ద్వితీయంపై కుజదృష్టి

2. లగ్నసప్తమాధిపతుల పరివర్తన, షష్ఠ లాభాధిపతుల పరివర్తన వల్ల బంధన యోగం సూచిస్తున్నది.

8. జయలలిత (తమిళనాడు ముఖ్యమంత్రి) : జన్మతేది-24. 2. 1948, సమయం-14. 34, స్థలం-చెన్నై.

| | | | |
|---|---|---|---|
| శు | రా | | ల |
| ర బు(వ) | రాశిచక్రం | | శ (వ) |
| | | | చ కు (వ) |
| గు | | కే | |

| | | | |
|---|---|---|---|
| | ల | కు కే గు | చ |
| శ | నవాంశ | | |
| ర శు | | | |
| | బు రా | | |

ఈ జాతకంలో 1. లగ్నాధిపతి బుధునికి ద్వాదశంపై శని దృష్టి, ద్వితీయంపై కుజదృష్టివల్ల

2. ద్వాదశాధిపతి శుక్రునికి ద్వితీయాన రాహువు, ద్వాదశంలో రవి స్థితివల్ల బంధన యోగ సూచన.

ద్వాదశాధిపతి ఉచ్చలో ఉండడంవల్ల, లగ్నాధిపతి వక్రి కావడం, నవమాన రవితో యుతివల్ల, లగ్నంపై గురు దృష్టివల్ల. ప్రస్తుతం లాభంలో ఉన్న రాహు మహార్దశ వల్ల ఈ జాతకురాలు అరెస్ట్ అయినప్పటికీ నేరనిరూపణ జరుగక విడుదల అయ్యారు.

9. శ్రీ జయేంద్ర సరస్వతి : (కంచి పీఠాధిపతులు) : జన్మతేది - 18.7.1935, సమయం-19గం॥ స్థలం-తంజావూరు.

లగ్నాధిపతి శనికి పంచమాన కేతువు, నవమాన కుజస్థితివల్ల లగ్నానికి పాపార్గళం వల్ల బంధన యోగాన్ని సూచిస్తున్నది.




10. పి.వి.నరసింహారావు : (భారత మాజీ ప్రధాని) : జన్మతేది : 28.6.1921, స్థలం – వరంగల్.




లగ్నాధిపతికి తృతీయాన శని, ఏకాదశాన కేతుస్థితివల్ల, లగ్నానికి పాపార్గళం వల్ల బంధనయోగం ఏర్పడింది. ఈ జాతకుడు రజాకార్ల సమయంలో, స్వాతంత్ర్య పోరాట సమయంలో ఈ బంధన యోగాన్ని అనుభవించాడు.

11. మరో ప్రముఖ వ్యక్తి : పుట్టిన తేది : 26.3.1956, సమయం –13–14 గం॥, విజయవాడ.




ఈ జాతకంలో లగ్నాధిపతికి చతుర్థంలో శని, రాహువులు, దశమాన కేతువులు ఉండడం వల్ల బంధన యోగం సూచిస్తున్నది.

ఈ వ్యక్తి రాహు మహాదశలో, శని అంతర్దశలో నేరారోపణతో అరెస్ట్ అయినాడు.

గతంలో జరిగిన సంఘటనలకు గ్రంథాలలోని సూత్రాలను అన్వయించి చెప్పవచ్చు. పైన చెప్పిన 11 జాతకాల అన్నింటిలోనూ గ్రంథాలలో చెప్పినట్లు సూత్రాల అన్వయం సంపూర్ణంగా జరుగలేదు. ఒక వ్యక్తికి బంధనం ఏర్పడినప్పుడు అతని మానసిక స్థితి బాగుండదు.(రాజకీయాల్లో తప్ప) అందువల్ల చంద్రుని స్థితి చూడాలి. దేహానికి బంధనం కల్గుతుంది కాబట్టి లగ్నానికి, ద్వాదశానికి స్థితి యుతులను చూడాలి.

కొసమెరుపు :

గతంలో జరిగిన సంఘటనల్లో సూత్రాలు అన్వయించి చెప్పినట్లు, భవిష్యత్తులో జరుగబోయే సంఘటనలను కేవలం రాశిచక్రంలో ఒక సూత్రాన్ని అన్వయించి చెప్పటం, ఎదుటివారిని భయభ్రాంతులకు గురి చేయుటమే అవుతుంది. సూత్రాలనే కాకుండా అరిష్టభంగాలను, షష్ట్యంశ వరకు సూక్ష్మ పరిశీలన చేసి మాత్రమే ఫలితం చెప్పటం సమంజసం అనిపిస్తుంది. అందుకు ఒక ఉదాహరణ.

12 పుట్టినతేది : 23.4.1962, సమయం : 22.30 - 23 గం॥ అనంతపూర్.

| | | | |
|---|---|---|---|
| కు | ర బు శు | | |
| గు | రాశిచక్రం | | రా |
| కే శ | | | |
| ల | చ | | |

| | | | |
|---|---|---|---|
| | | | శ ర |
| | నవాంశ | | రా బు |
| గు కే | | | |
| కు శు | | | చ |

ఈ జాతకంలో 1. లగ్నాధిపతికి ద్వాదశాన శని, కేతుల స్థితి, ద్వితీయాన కుజుని స్థితి బంధన యోగం సూచిస్తున్నది.

2. లగ్నాధిపతికి ద్వాదశాన శని కేతులు, షష్ఠాన రాహుస్థితి బంధనయోగాన్ని సూచిస్తుండగా లగ్నాధిపతికి నవాంశలో నీచ అయినప్పటికీ నేటివరకు ఎలాంటి బంధనం జరుగలేదు. శని కేతువుల మహాదశలు వెళ్ళిపోయి ప్రస్తుతం శుక్రమహాదశలో గురుభుక్తి నడుస్తున్నది. అందువల్ల సూక్ష్మపరిశీలన అవసరం అవుతుంది..

# గోమహిమ

ఎ. పార్వతి

భారతీయ సంస్కృతిలో గోమాతకి ఆరాధిమానలతో కూడిన విశిష్టస్థానం ఉంది. భారతీయ సంస్కృతికి వేదాలు, పురాణాలు, రామాయణాది మహాకావ్యాలు, భారతాది ఇతిహాసాలు మూలాధారాలు.

**సర్వతీర్థ మయీం దేవీం వేద వేదాత్మికాం శివాం**

**సురభిం యజ్ఞజననీం మాతరం త్వాం నమామ్యహమ్**

సర్వ తీర్థమయి అయిన దేవి గోమాతలోనే వేదాలు, దేవతలు ఉన్నారు. శుభస్వరూపురాలు సురభి అయిన గోమాత యజ్ఞానికి తల్లివంటిది. ఆ తల్లికి నమస్కారం అని మహాభారతంలో అనుశాసనిక పర్వంలో ఉంది.

గోవు అమ్మవారి అవతారూపంగా చెప్తారు. లలితా సహస్రనామాల్లో గోమాతా అనే నామం ఉంది. పరాశక్తి సురభి అనే పేరుతో గోకులంలో కామధేనువుగా ఆవిర్భవించిందని భాగవతం చెపుతుంది.

శ్రద్ధాం విభూతిం సురభిం అని లక్ష్మీదేవి నామాల్లో ఉంది. గోక్షీరమున్న పాత్రలో సురభి దేవిని ఆవాహించి, ఉపాసించి, అర్చిస్తే సకల సంపదలు కలుగుతాయని దేవీభాగవతంలో చెప్పబడింది.

గోసూక్తంలో గోశాల దేవతానిలయమని వేదాలు స్పష్టంగా చెపుతున్నాయి.

సముద్రమథనం జరిగిన సందర్భంలో కామధేనువు అవతరించిందని భాగవతపురాణంలో ఉంది.

ఆవు సకలసంపదలకు పుట్టినిల్లని అథర్వణవేదం వర్ణించింది. గోపాలకుడైన శ్రీకృష్ణపరమాత్మ గోలోకం లోనే ఉంటాడని దేవీభాగవతం చెప్తోంది. శ్రీమహావిష్ణువు పరమపదం గోలోకమని ఋగ్వేదంలో ఉంది.

గోమాతలో ఏకాదశరుద్రులు, ద్వాదశాదిత్యులు, అష్టవసువులు, విశ్వేదేవతలు, మరుత్తులు, నవగ్రహాలు, సప్తబ్రహ్మలు, పంచభూతాలు, సూర్యచంద్రులు, ఆదిశేషువు, వాసుకి మొదలైన నాగులు, యక్షులు, కిన్నెరలు, కింపురుషులు, అశ్వినీదేవతలు, సప్తర్షులు, సనక సనందన సనత్కుమార సనత్సుజాతాది మహాయోగులు, సప్తసముద్రాలు, సప్తకులపర్వతాలు మొదలుగాగల సర్వమూ గోవులో సన్నిహితులై ఉన్నారని వేదం చెప్తోంది.

బ్రహ్మావిష్ణుమహేశ్వరులు ముక్కోటిదేవతలు గోమాతలో కొలువుతీరి ఉంటారు. గోమాత నుదుట కొమ్ముల నడుమ పార్వతీపరమేశ్వరులే వెలసిల్లుతుంటారు.

ధర్మార్థకామమోక్షాల ఫలాలు గోవు నాలుగుపాదాల స్థానంలో ఉంటాయి. గోక్షీరం గంగాసమానమనీ, గోమూత్రం నర్మద, గోమయం యమున అని పురాణాలు చెపుతున్నాయి.

సరస్వతీప్రదమైన గోవు హుంకారం వింటే విన్నవారికి మనోవికారం నశిస్తుంది. అవిద్యనశించి, సువిద్య ప్రాప్తిస్తుంది.

గోవు కాలిడెక్కల్లో సమస్త తీర్థాలుంటాయి. గోవు నడచిన ప్రదేశం పుణ్యప్రదమైన సుక్షేత్రమని స్కాంద పురాణంలో ఉంది.

సర్వదేవతామయమైన గోమాతకు ప్రదక్షిణ నమస్కారాలు చేస్తే సర్వదేవతలకూ ప్రదక్షిణ నమస్కారం చేసిన ఫలితాన్నిస్తుందని శాస్త్రవచనం.

గౌతముడు గోమాతకు ప్రదక్షిణ నమస్కారం చేసి భూప్రదక్షిణ ఫలితాన్ని పొందడం వల్ల అహల్యను భార్యగా పొందగలిగాడు.

సంతానం లేకుండునట్లు సురభిచేత శాపం పొందిన దిలీప మహారాజు తన గురువైన వశిష్ఠుని సలహా పొందింది భార్యయైన సుదక్షిణాదేవితో గోసేవావ్రతం చేసి నిష్ఠతో గోమాతను పూజించి రఘుమహారాజుని పుత్రునిగా పొందాడు.

గోవుని విఘున్యా అంటూ గోవుతో సమానమైంది ఏదీ లేదని ఋగ్వేదం వ్యాఖ్యానించింది.

మన ప్రాచీనులు గోధనమునే సంపదగా భావించేవారు. గోవు మా లక్ష్మి గోమాత అని భారతీయులు గోవుకు పూజ్యమైన తల్లిస్థానమిచ్చి పూజించారు. తులసి, బిల్వము, అశ్వత్థ మొదలైన పవిత్ర వృక్షజాతులలాగే గోమాతని దైవీశక్తికి ప్రతిరూపంగా భావించేవారు.

అటువంటి గోమాతను దానమిస్తే అంతకు సరితూగే దానం లేదనడంలో అతిశయోక్తి కాదు.

వేదశాస్త్రపాండిత్యం ఉన్న వృద్ధుడికీ, దరిద్రుడైనా, పౌరాణికుడైన దరిద్రునికీ, బహుకుటుంబీకుడైన విప్రునికి గోదానం చేయాలి.

మాతాపితృ మృతదినాల్లోనూ, సంక్రాంతినాడు, జన్మ నక్షత్ర దినాలలోనూ, అయనాలలోనూ, మహాలయ పుణ్యకాలంలోనూ గోదానం చేసినవారికి స్వర్గప్రాప్తి కలుగుతుందని శాస్త్రాలే చెప్తున్నాయి.

మాఘ ఫాల్గుణ మాసాల్లో ప్రతిఫలాపేక్షలేకుండా కడుపునిండా ఇతరుల గోవులకు గడ్డిపెట్టి, నీరు, ఔషధాలు సమకూర్చేవారూ, గోవుకి వరుసగా ఆరుమాసాలు ప్రతిరోజూ తాము భుజించడానికి ముందు ఆవుకు కుడితినీ, గడ్డివేసిన తరువాతనే భోజనం చేయడానికి ఉపక్రమించేవారు, ఆపదలో చిక్కుకున్న గోవుల్ని రక్షించిన వారు పాపవిముక్తులై, వంశవృద్ధి కలవారౌతారు.

గోమతీవిద్య జపించేవారికి గోలోకం ప్రాప్తిస్తుంది. ఆషాఢశుద్ధ తొలి ఏకాదశి మొదలు కార్తీక శుద్ధ ఏకాదశి వరకు గోపూజ చేసినవారికీ, కార్తీక బహుళ ద్వాదశి అంటే గోవత్సద్వాదశినాడు, కార్తీక బహుళ త్రయోదశి మొదలు అమావాస్య వరకు గల మూడురోజుల్లో చేసిన గోపూజకి విశేషమహిమ ఉంటుంది. సంక్రాంతి పండుగకు రైతులు కృతజ్ఞతా పూర్వకంగా పశువులకు స్నానాలు చేయించి, గోమాతలకు కుంకుమ పసుపులు అద్ది అలంకారం చేసి గుడికి, అక్కడనుండి పొలాలకీ తీసుకుని వెళ్తారు.

పితృదినాల్లో, శ్రాద్ధాదుల్లో విధివిధానంగా చేసే ?నకాశం లేనివారు గోమాతకు ఆకుకూరలు, పళ్ళు పెట్టి దేవతల్ని స్మరిస్తే వారికి ఉత్తమగతి కలుగుతుందనీ, పితృఋణం తీర్చుకున్న పుణ్యం లభిస్తుందని శాస్త్రవచనం.

గోశాల దేవాలయమంత పుణ్యప్రదమైంది. గోవు సమీపంలో ఉండి దేవతాస్తోత్రాలు, పారాయణాలు, జపాలు చేయటం పుణ్యప్రదం. ఆవునేతితో దీపం వెలిగించిన యింటిలో మహాలక్ష్మి కొలువుంటుంది. గోసేవ చేసేవారికి గ్రహబాధలుండవు. నవగ్రహాల బాధలు అధికంగా ఉన్నవారు ఆ యా గ్రహాలకు చెందిన ధాన్యాదులను గోవుకు ఉపకరించే రీతిలో ఆహారంగా పెడ్తూ నమస్కారం చేసుకోవడం వల్ల నవగ్రహాలకు సంబంధించిన దోషాలు త్వరితగతిన నివారించ బడతాయి.

గృహస్థులు గోమాతను పూజించి, దూడ త్రాగిన తర్వాత మిగిలిన పాలను మాత్రమే తమ అవసరాలకి, యజ్ఞానికి వాడుకునేవారు. ఆవుపాలు, పెరుగు, నెయ్యి, యజ్ఞయాగాల్లో వినియోగించేవారు. అందువల్ల భారతీయ సంస్కృతిలో యజ్ఞం చేసేవాళ్ళకే గోదానం చేయటం పుణ్యప్రదం అన్నభావన ఉండేది.

ఆవుపాలు బలవర్ధకం, పథ్యం, హృదయానికి హితం కలిగించి, ఆయుర్వృద్ధినీ, పుంస్త్వాన్ని కలిగిస్తుంది. వాత, పిత్త, కఫాలను రూపుమాపే గుణం ఉంది. తల్లిలేని

పిల్లలకు, తల్లిపాలు చాలని పిల్లలకు ఆవుపాలు ఆ లోటును తీరుస్తాయి.

ఆవుపాలు, పెరుగు, నెయ్యికి ఏ యితర జంతువుల క్షీరపదార్థాలలోనూ లేని రోగనిరోధకశక్తి ఉందని శాస్త్రజ్ఞులు వెల్లడించారు. అనేక ఔషధగుణాలున్న ఆవునెయ్యిని ఆయుర్వేద ఔషధాల్లో, చికిత్సా విధానంలో విశేషంగా ఉపయోగిస్తారు.

పవిత్రమైన మన దేవాలయాల్లో సైతం అఖండ దీపానికి గోఘృతాన్నే వాడుతారు. అతిశ్వాసవ్యాధుల్లో, అతిసారంలోనూ మజ్జిగ ఉత్తమ ఔషధం వంటిది.

నిత్యపుష్టాం కరీషిణీమ్ అని శ్రీసూక్తంలోని వాక్యం కరీషిణి అని ఆవుపేడ, పిడకల్ని లక్ష్మీరూపంగా భావిస్తారు. ఆవుపేడ, పిడకలు ఔషధ తయారీ విధానంలోనూ, గోబర్ గ్యాస్ అను వంట చెరుకుకు మారుగా వాడటం మనకు తెలిసిందే. ఆవుపేడని కళ్లాపిగా చల్లడం మన సంప్రదాయం. గోమయంతో అలికిన ఇంట్లో రోగక్రిములు నశించి దుష్టశక్తులు దరిచేరవు. ఆవునెయ్యి, ఆవుపిడకలు అగ్నిలో వేయటం వల్ల వచ్చినపొగలో అణుశక్తి వంటి రక్షకశక్తి ఉందనీ, అందుకే భోపాల్‌లో సంభవించిన విషవాయువులు పీల్చిన బాధితులలో నిత్యం యజ్ఞం నిర్వహించిన కొన్ని కుటుంబాలవారు రక్షింపబడినారు.

పంచగవ్యప్రాశనం మహాపాతక నాశనం అని స్మృతి వచనం. ఆయుర్వేదంలో ఆవుపాలు, పెరుగు నెయ్యి, గోమూత్రం, గోమయం కలిసిన పంచగవ్యానికి ఎంతో ఔషధవిలువలున్నాయని దీనికి అధిక ప్రాముఖ్యత నిస్తారు.

భారతీయ ఆధ్యాత్మికతకీ, ఆధ్యాత్మిక ఔన్నత్యానికీ, ఆర్థిక ప్రగతికీ తోడ్పడుతూ భారతీయుల జీవన విధానంతో పెనవేసుకొని ప్రభావితం చేస్తుండేది.

కాని నేడు మన ప్రాచీనుల ఆయుర్వేద విజ్ఞానం మీద మనకి ఆ నమ్మకం తగ్గిపోయింది. మనవన్నీ మూఢ నమ్మకాలనీ, ఛాందసభావాలనీ, ఆధునికత పేరుతో మన విజ్ఞానాన్ని నిర్లక్ష్యం చేసి పాశ్చాత్య ప్రలోభాలకి లొంగిపోతున్నాం. అమెరికా శాస్త్రజ్ఞులు యీనాడు గోమూత్రం ఆయుష్షు పెంచే పరిశుద్ధ ద్రవం అని పరిశోధనలు చేసి నిర్ధారించి, గోమూత్రాన్ని పేటెంట్ చేశారు. అది భారతీయ సంస్కృతికే పెద్ద గొడ్డలిపెట్టు వంటిది. భారతీయులు అందుకు తగువిధంగా స్పందించలేకపోవటం చాల దురదృష్టకరమైన విషయం. ప్రభుత్వం కూడా మన సంస్కృతికి మతం రంగు పులిమి మౌనం వహించింది.

మన ఆర్థిక ప్రగతికి అవరోధం కలిగిస్తూ అమెరికన్లు ఇలా పేటెంట్లు చేసుకుంటూపోతే మనకేం మిగలకుండా మన సంస్కృతినే వారు పేటెంట్ చేసుకునే రోజు దగ్గర్లోనే ఉంది. ఇప్పటికైనా మించి పోకుండా భారతజాతి మేల్కొని గోరక్షణకు ఉద్యమించాలి.

దేవస్థానాల్లో, గోశాలల్లో సైతం భగవంతుని కల్పించిన గోసంతతిపై జరుగుతున్న అత్యాచారాల్ని నిలదీసేవారు లేకపోవటంతో ప్రభుత్వాలు, అధికారులు ఉపేక్షాభావంతో ప్రవర్తిస్తున్నారు. దీన్ని అరికట్టాలి. బానిసత్వం నుండి బైటపడి ఏభై ఏళ్ళయినా ఇంతవరకూ సంపూర్ణ గోవధ నిషేధాన్ని సాధించలేకపోయాం.

పూర్వం గోవుల్ని పెంచి, పోషించి, దైవంలా పూజించి, ఇంట్లో సభ్యుల్లా ప్రేమగా చూసుకునేవారు. ఇరుకుటిళ్లలో నివసిస్తున్న నేటి ప్రజలకు గోసేవా భాగ్యం లేదు. పెద్ద భవంతుల్లో నివసించేవారైనా గోశాల ఏర్పాటు చేయటానికి నడుం కట్టాల్సి ఉంది.

గోవులు క్షేమంగా ఉండాలి. గోవులు నశించరాదు. తస్కరులు వాటిని దోచుకోరాదు. శత్రువులు వాటిని బాధించరాదని వేదంలో చెప్పబడింది.

భారతదేశరాజ్యాంగంలో 48వ అధికరణం గోవును గోవంశాన్ని విధిగా రక్షించాలని పేర్కొన్నది. గోశాలల్ని శుచిగా ఉంచి, స్వచ్ఛమైన జలం, ఆహారం సమకూర్చాలని అథర్వణవేదంలో గోష్ఠ సూక్తం ప్రబోధిస్తుంది. జైనుల ఆగమాల్లో గోవులను సంహరించరాదని పేర్కొన్నారు.

గోవు క్షీరదాయిని అయినా కాకున్నా సంరక్షించి తీరాలని శాస్త్రవచనం.

భగవద్విభూతి ప్రస్ఫుటమయ్యే వృక్షాలను, జంతువులనూ ఆపత్సమయంలో సైతం వధింప చేయకూడదని గీతలో శ్రీకృష్ణభగవానులు వచించారు.

సాత్వికమైన గోవులకి కేవలం శాకాహారం ఇవ్వాలని అంటోంది మన శాస్త్రం. నేడు దురాశాపరులైన పాశ్చాత్య వ్యాపారుల మాయమాటలకు ప్రభావితులై చాలామంది హైందవులు మాంసాహారులుగా, మాంస వ్యాపారులుగా మారుతున్నారు. ఇది క్షంతవ్యం కాదు. గోవుని హింసిస్తే మాతృహింసాపాపం, దైవహింసాపాపం చుట్టుకుంటుంది. గోరక్తం, సాధురక్తం చిందితే దేశం అరిష్టాలపాలౌతుందని శాస్త్రాలు చెపుతున్నాయి.

గోహత్యమహాపాతకమైనదిగా భావించి, గోరక్షణకు కృషిచేయాలి. గోరక్ష స్వరాజ్యప్రాప్తికంటే ప్రముఖమైందిగా గాంధీగారు పేర్కొన్నారు. భారతీయ ధర్మానికి ప్రతిరూపమైన గోమాతను రక్షించడానికి ఏ సంస్థో, ప్రభుత్వమో కాపాడాలని వేచి చూడకుండా ప్రతి హైందవుడూ చిత్తశుద్ధితో తనవంతు కృషి చేయాలి. సంపత్తి, స్థలం ఉన్నవారు గోశాలలేర్పాటు చేసి, వాటిపోషణకై ఒక వ్యక్తిని వినియోగించాలి. గో పరిరక్షణం కొంతమంది వ్యక్తులు కలిసి, సంఘాలు ఏర్పాటు చేసి, నిధులు సమకూర్చటం, గోసేవాపోషణలో సహకరించటం, గోవధ నిషేధచట్టం కఠినంగా అమలు జరిగేలా ఉద్యమించడం చేయాలి. దేవాలయాలు కూడా గోరక్షణ కార్యక్రమానికి మరింత ప్రాముఖ్యత నివ్వాలి. గోవుల్ని పశువధశాలలకు తరలిపోకుండా నిరోధించి వాటి మాంసం ఎగుమతి కాకుండా చూడాలి. ఆవుపట్ల కృతజ్ఞత మనందరి కర్తవ్యం కావాలి. గోరక్షణ ఆర్థిక సమస్యగా భావించక, సాంస్కృతిక బాధ్యతగా స్వీకరించడానికి కృషి చేయాలి.

**గో రక్షతి రక్షితః**

# యోగములు - ఒక పరిశీలన

మాచవరపు గోపీకృష్ణ

జ్యోతిష శాస్త్రంలో యోగాలకు చాలా ప్రాముఖ్యం ఉంది. జాతకంలో అదృష్టం కలిగించడానికి యోగాలు ఉపయోగపడతాయి. ఒక యోగం అంటే అది ఏ యోగం అయినా అష్టైశ్వర్యాలు, విద్య, భోగభాగ్యాలు, పదవి, అధికారం, కీర్తిప్రతిష్ఠలు అన్నీ ఉంటాయని అనుకుంటారు.

యోగమంటే కలయిక అని అర్థం. యుజిర్‌యోగే అనే ధాతువునుండి యోగమనే శబ్దం ఏర్పడింది. జ్యోతిష పరిభాషలో యోగం అంటే గ్రహాల కలయిక అని అర్థం. మానవుని జన్మకాలీన సూర్యచంద్రాది గ్రహగతుల ననుసరించి ఆయుర్దాయంతో సహా భవిష్యజీవనంలో సుఖదుఃఖాలు అనేక రకాలు యోగాలుగా జ్యోతిష విద్వాంసులచే నిర్దేశించబడినాయి. వివిధ గ్రహాలు వివిధ రాశుల్లో, భావాల్లో కలవడం, దృష్టి వాని ప్రభావం వేర్వేరు గ్రహాలపై పడడం వల్ల కలిగే మార్పు ఈ యోగాల ద్వారానే విశదమౌతాయి.

జ్యోతిషపండితులు జాతకఫలవిశ్లేషణ చేసేటప్పుడు ముఖ్యంగా పరిశీలించేది ఆయుర్ధనభాగ్యాలు. ఆయుష్షు విషయంలో సంతృప్తి చెందిన తరువాత వెనువెంటనే చూసేది జాతకుడు యోగజాతకుడా? కాదా? అని.

యోగం మంచి ఫలితాలు ప్రసాదించేది అయినప్పుడు శుభయోగమనీ, చెడు ఫలితాలిస్తే అశుభయోగమనీ ప్రస్తావించారు. కాని సాధారణంగా యోగం అంటే శుభయోగం అని గ్రహించడమే వాడుక అయింది.

పంచమహాపురుషయోగాలు, మహదైశ్వర్య యోగాలు, మహాభాగ్యయోగం, విపరీత రాజయోగాలు, నీచభంగరాజయోగాలు, రాజయోగాలు, గజకేసరీ యోగం, చంద్రమంగళయోగం, శ్రీనాథయోగం, లగ్న చంద్రాధియోగాలు, హరిహరబ్రహ్మయోగాలు ... వంటి కొన్ని ముఖ్యయోగాలు జన్మని కారణజన్మునిగా కీర్తి ఉచ్చస్థితికి తీసుకువెళ్ళి వారి యశస్సులను విశ్వవ్యాప్తం చేస్తాయి.

అవయోగాల్లో ధనసంబంధ విషయాల్లో ముఖ్యంగా రేఖాయోగాలు. ఇవి దారిద్ర్యాన్ని కలిగిస్తాయి. ప్రేష్య యోగాలు - ఇవి ఇతరుల మీద ఆధారపడటం మరియు సేవాభావప్రియత్వం కలుగజేస్తాయి. వాటితో పాటుగా కేమద్రుమ మరియు శకటయోగాలు అవయోగాలు ముఖ్యమైనవి.

అందరు ఋషులు మరియు శాస్త్రకారులు యోగాలు తెలియజేసేటప్పుడు ఉదాహరణలుగా పేర్కొనబడిన కేంద్ర కోణాలైన 1,4,5,7,9,10 స్థానాధిపతులు వారి యోగాలను మాత్రమే ప్రస్తావించారు. ధన, లాభ స్థానాలను, స్థానాధిపతులను యోగ పరిగణనలో పేర్కొనలేదు. ఇవి మిశ్రమఫలదాయకమైనవిగా నిర్ణయించ బడి ఉండడమే ఇందుకు కారణం. అష్టమ తృతీయ స్థానాలు ఆయుర్విషయ పరిశీలనకై చెప్పబడినవి కాబట్టి అవి కూడా వదిలి పెట్టబడినాయి.

షష్ఠాధిపతి 6వ స్థానంలో ఉంటే హర్షయోగమనీ, అష్టమాధిపతి అష్టమంలోనే ఉంటే సరల యోగమనీ, వ్యయాధిపతి వ్యయంలోనే ఉంటే విమలయోగమనీ కొందరు ప్రస్తావిస్తారు. కాని పరాశరాదులు ఈ యోగాలు అంగీకరించినట్లు లేదు. కాలామృతం, ఉత్తరకాలామృతం రచించిన కాళిదాసులవారు ఉత్తర కాలామృతంలో

విపరీతరాజయోగం గూర్చి తెలియజేశారు. 6,8,12 స్థానాధిపతులు తమ స్థానాలను వదిలి ఇంకొక దుస్థానమైన రాశుల్లో 6,8,12 ఉంటే విపరీత రాజయోగం ఏర్పడుతుంది.

జ్యోతిష్యగ్రంథాలు పరిశీలిస్తే యోగాలు అనేకం కనిపిస్తాయి. చాలా సామాన్యమైన జాతకాల్లో బ్రహ్మాండమైన రాజయోగాలు, ప్రధానమంత్రి, ముఖ్యమంత్రి వంటి వారి జాతకాలలో అసలు రాజయోగాలు కనిపించకపోవటం ... ఇలా యోగాలు పనిచేయని సందర్భాలు ఎక్కువని కొందరి అనుమానం. యోగాలు ఎందుకు పనిచేయటం లేదంటే వాటిని అన్వయించుకోవటంలో సరైన అవగాహన లేదు. కాబట్టి వాటిపై సరైన అవగాహన పెంపొందించుకోవాలి. ఎంత శాస్త్రపరిజ్ఞానమున్నా, శబ్దాధికారం ఉన్నా మేధాసంపత్తి ఉన్నా కూడా ఫలితవిషయంలో పూర్వాచార్యులచే చెప్పబడిన సూక్ష్మతర విషయాలను గ్రహించకుండా ఫలితాన్ని నిర్ధారిస్తే భంగపాటు తప్పదని వరాహమిహిరుని వచనం.

జాతకంలో యోగం ఉండగానే సరిపోదు. ఆ యోగం ఫలవంతం అవడానికి ఫలితాన్ని అందించడానికి అనుకూల దశ, గోచారం కీలక పాత్ర వహిస్తాయి. జరుగుతున్న దశ, గోచారం అనుకూల గతులై ఉండాలి. దశాఫల నిర్ణయం కూడా ఏకరీతిగా ఉండదు. శుభగ్రహ దశలు, పాపగ్రహదశలు అనే విచక్షణ చూపే జ్యోతిష్కులున్నారు. కానీ ఇది యదార్థం కాదు. సహజ శుభత్వం, పాపత్వంతో పాటు ఆధిపత్య శుభత్వ పాపత్వ విశేషాలను విస్మరించరాదు. నవగ్రహాల ప్రాతినిధ్యం అన్ని జాతకాల మీద ఏకరీతిగా ఉండదు. ఆయా అధిపత్యాల స్థితి యుతుల దృష్ట్యా ఒక్కోవిధంగా ప్రభావితమవుతూ ఉంటాయి. అందువల్ల ఏకరీతి సూత్రీకరణ సాధ్యం కాదు.

భావాలు భావాధిపతులు భావస్థిత గ్రహాలు కారక గ్రహాల స్థితి యుతులు విచారించి ఫలితనిర్ధారణ గావించాలి. యోగాన్ని పట్టించే గ్రహాలు దుస్థానాలకు అధిపతులు కారాదు. ఆ యోగం ఏ భావానికి సంబంధించిందో ఆ భావం లేక భావాల నుండి వ్యయ స్థానాలకు గాని, ఆ భావం నుండి దుస్థానాలకు గాని కారకులు కారాదు

జాతకాలలో యోగాలు మంచివైనా, చెడ్డవైనా ఉంటూనే ఉంటాయి. అయితే ఈ యోగాలను ప్రభావితం చేసే పరిస్థితులు లేకపోతే యోగాలు నిర్వీర్యమై పోతాయి. ఈ విశేషం శుభయోగానికి ఉన్నట్టే, దుర్యోగానికీ ఉంది. కాగితమీద కనిపించే ఎన్నో (అవ)యోగాలు అనుభవానికి రాకుండా జీవితానికి విరామం ఏర్పడుతుంది. అటువంటప్పుడు వాటిని ప్రస్తావించడం అనవసరం. అందుకే జ్యోతిషమనేది ఒక జటిలమైన శాస్త్రం. ఇందులో ఫలితాంశాలకు కావలసిన విషయాలెన్నో ఉన్నాయి. వాటిని సమన్వయం చేసుకుంటూ యోగాలను, అవయోగాలను, యోగభంగాలను బేరీజు వేసుకుంటూ ఫలితాన్ని నిర్ధారించాలి. ఇందులో ఏ విషయాన్ని పరిశీలించక పోయినా ఫలితం తారుమారు అవుతుంది.

యోగనిర్ధారణ సమయంలో ఒక విషయాన్ని గుర్తుంచుకోవాలి. శుభయోగమైనా, దుర్యోగమైనా ఆ గ్రహానికి ఇతర గ్రహాలతో గల చతుర్విధ సంబంధాలను పరిశీలించాకే ఫలితాలు తెలుసుకోవాలి. ఈ విషయాన్ని మంత్రేశ్వరుడు ఫలదీపికలో ప్రస్తావించారు. (15వ అధ్యాయం, 30వ శ్లోకం). ఒక యోగఫల నిర్ణయంలో ఆ ఫలదాత అయిన గ్రహం ఇంకా ఇతర ఫలసంబంధ కారకత్వ విషయాన్ని పరిగణనలోకి తీసుకొని ఫలితాన్ని నిర్ధారించాలి. లేదా ఫలితాలు తారుమారు అయి ఫలిత నిర్ధారణ వాస్తవ దూరంగా ఉంటుంది. ఏ యోగాన్ని అయినా నిర్ణయించడానికి ముందు జాతక పరిధిలో యోగ తీవ్రతని, జాతకుని ఆయు పరిమాణాలను దృష్టిలో ఉంచుకొని ఫలితాంశాన్ని నిర్ణయించాలి.

# నవగ్రహ ప్రీతి ముద్రలు

చిల్లాల వెంకట సుబ్బయ్య

శ్లో॥ అష్టోత్తర శతం ముద్రా బ్రహ్మణా యా ప్రకీర్తితా:
తాసాం తు పంచపంచాశదేవా గ్రాహ్యాస్తు పూజనే॥

బ్రహ్మదేవుడు చెప్పిన 108 ముద్రలలో 55 ముద్రలు మాత్రమే పూజలలో వినియోగించబడుతాయి.

శ్లో॥ ముద్రాం వినాతు యజ్జప్యం ప్రాణాయామః సురార్చనమ్
యోగో ధ్యానాసనే చాపి నిష్ఫలాని చ భైరవ॥



జపం, ప్రాణాయామం, ధ్యానం, ఆసనాలు అన్నీ ముద్రలు లేకుండా చేస్తే చేసిన పూజ నిష్ఫలమంటారు.

అ. శిఖరిణీ ముద్ర (సూర్యునికి)

శ్లో॥ ముష్టిర్దక్షిణ హస్తస్య యదోర్ధ్వాంగుష్ఠికా భవేత్
సాస్యాచ్ఛిఖరిణీ ముద్రా, బ్రాహ్మీ సూర్య ప్రియావహా॥

కుడిచేతిని పిడికిలిగా బిగించి, బొటన వ్రేలిని మాత్రం నిటారుగా ఉంచితే, శిఖరిణీ ముద్ర అవుతుంది ఇది సూర్యునికి ప్రీతికరమైంది.



ఆ. అర్ధధేనుముద్ర (చంద్రునికి)

అనామికే కనిష్ఠేచ సంయోజ్య వాయునా పునః
మధ్యమా తర్జనీనాంతు ధేనుముద్రేన బంధనమ్
సార్ధధేనురితిఖ్యాతా చంద్రప్రీతి వివర్ధినీ

ఎడమ, కుడి చేతుల అనామిక కనిష్ఠ వ్రేళ్ళు నిటారుగా కలిపి. తర్జనీ మధ్యమాంగుళులను ధేనుముద్రగా వస్తే (అంటే వామ తర్జనీ మధ్యమాంగుళులు దక్షిణ మధ్యమ తర్జనీలను కలపడం) అర్ధధేనుముద్ర అవుతుంది. ఇది చంద్రునికి ప్రీతికరం.



ఇ. సమ్ముఖిని ముద్ర (కుజునకు) :

కరయోరంగుళీనాంతు, సర్వాగ్రాణ్యేకతః స్థితా
నియోజ్య శ్వేతశ్చైవ, తదధోఽపి నియోజ్య చ
అగ్రైరగ్రైర్ యోజయేత్తు, ముద్రా సమ్ముఖినీతు సా
భౌమ భూమి మునీశానాం, ఇయం ప్రీతి వివర్ధనీ

రెండుచేతుల వ్రేళ్ళ కొనలను విడివిడిగా ఉంచి, అరచేతులను, అరచేయి మూలాన్ని (ముణికట్టు దగ్గర భాగం) ఒకటిగా కలిపితే సమ్మేళనీ ముద్ర అవుతుంది. ఇది కుజునికి చాలా ప్రీతికరమైంది.



**ఈ. కుండముద్ర (బుధునికి)**

**సర్వాంగుళీస్తు సంయోజ్య, దక్షస్య కరస్య చ**
**తియగ్భాగం తథానమ్యతలం కుర్యాత్ తు, కుండవత్**
**సమాఖ్యాతా కుండముద్రా, బుధ నాథ శివప్రియా**

కుడిచేతియొక్క అన్ని వ్రేళ్ళను ఒకటిగా కలిపి కొంచెం లోపలివైపుకు వంచి, రెండు అరచేతులను కలిపితే (కుండ ఆకారంలో) కుండముద్ర అవుతుంది. కుండముద్ర, బుధునకు, శివునకు, సర్వులకి ప్రీతికరం



ఉ. చక్రముద్ర (గురునకు) :

**సర్వాంగుళీనాం మధ్యంచ, వామహస్తస్య చాంగుళీః**
**ప్రసార్యాంగుష్ఠ యుగళం, సంయోజ్యాగ్రేణ భైరవ**
**తదంగుష్ఠ ద్వయం కార్య సమ్ముఖం ఏతదేవతః**
**చక్రముద్రా సమాఖ్యాతా గురువిష్ణుశ్శివప్రియా:**

ఎడమచేతియొక్క నాలుగువ్రేళ్ళు (బొటనవ్రేలు కాకుండా) కుడిచేతి యొక్క నాలుగు వ్రేళ్ళ మధ్యగా పోనిచ్చి, రెండు చేతుల బొటన వ్రేళ్ళ చివరలు ఒకటిగా కలిపి. రెండు బొటన వ్రేళ్ళను సాధకుని వైపు వ్యాపించినచో, అది చక్రముద్ర అవుతుంది చక్రముద్ర గురునికి. విష్ణువుకు, శివునకి ప్రీతికరం.



**ఊ. శూలముద్ర : (శుక్రునికి)**

**అంగుష్ఠం మధ్యమాంచైవ నామయుగ్మా కరస్యతు**
**దక్షిణస్య పరాస్త్రిస్రో యోజయేద్వగ్రతః పునః**
**శూలముద్రా సమాఖ్యాతా మమ శుక్ర గ్రహప్రియా**

కుడిచేతి యొక్క బొటనవ్రేలు, మధ్యవ్రేలు, కొంచెం లోపలివైపుకు వంచి, మిగతా మూడు వ్రేళ్ళ చివరలు ఒకటిగా కలిపితే శూలముద్ర అవుతుంది ఇది శుక్రునికి, శివునికి ప్రీతికరం.

ఌ. సింహముఖీ ముద్ర (శనైశ్చరునికి) :

విముష్టీకృత్యతు తతౌ వామాంగుళి గణస్య తు
అగ్రాణీయా అయోన్యర్థే, తలస్యా సవ్య హస్తతః
అథః కృత్వా వామహస్తం ముద్రా సింహముఖీ స్మృతా
ఇయం ప్రత్యేతు దుర్గాయాః సూర్యపుత్రస్య చ ప్రియా:



రెండు అరచేతులు ఒకటిగా కలిపి (కొంచెం క్రిందికి దించి) ఎడమ చేతి 5 వేళ్ళ కొనలు కుడి అరచేతిలో ఉంచి, ఎడమచేతిని కొంచెం క్రిందికి వాల్చినచో సింహముఖి ముద్ర అవుతుంది. దుర్గాదేవికి, విష్ణువుకు, శనీశ్వరునికి ఈ ముద్ర ప్రీతికరం.

ౡ. భగముద్రా (రాహువుకు) :

భగముద్రా ఋద్రమూలే గోముఖాఖ్యం ప్రకీర్తితా
మమ విష్ణో స్తథా రాహుః సర్వదా ప్రీతిదాయినీ



రెండు చేతుల వ్రేళ్ళను గోముఖాకారంలో చేసి చెవుల్లో ఉంచితే, భగముద్ర అవుతుంది. ఇది శివునికి, విష్ణువుకు, రాహువుకు ప్రీతికరం.

ఎ. త్రిముఖ ముద్ర (కేతువుకు)

అంగుష్ఠ తర్జనీ మధ్యా అగ్రభాగం నియోజ్య చ
మధ్యమాంచ కనిష్ఠాంచ ఆకుంచ్య దక్షిణేతరే
త్రిముఖాఖ్యా సమాఖ్యాతా విశ్వదేవ ప్రియాసదా
కేతోశ్చ ప్రియేయం సతతం మాతృణామపి తుష్టిదా



కుడిచేతి బొటనవ్రేలు, చూపుడువ్రేలు, మధ్యవ్రేళ్ళ యొక్క చివరలు ఒకటిగా కలిపి, అనామిక కనిష్ఠాంగుళులను లోపలకు ముడిస్తే త్రిముఖ ముద్ర అవుతుంది. ఇది కేతువుకు, విశ్వదేవతలకు, మాతృగణాలకు మిక్కిలి ప్రీతికరం.

పైన ఉదహరించిన నవగ్రహముద్రలు చాలా సులభమైనవి. కొంచెం సాధనతో సరిగా వేయవచ్చు.

సాధకులు పై ముద్రలను దైనందిన పూజా కార్యక్రమాల్లో వినియోగించుకొని, నవగ్రహాల అనుగ్రహానికి పాత్రులు నగుదురు గాక.

# ఆయురారోగ్యానికి అందరికీ యోగ

డా॥ పి.జి.కృష్ణమూర్తి

అందరికీ ఆనందంగా ఆరోగ్యంగా పదికాలాల పాటు హాయిగా ఉండాలని ఉండడం సహజం. కాని అసహజ జీవనానికి అలవాటు పడ్డ మనుష్యులు అనారోగ్య జీవనం సాగిస్తూ బ్రతుకులను ఈడుస్తూ బ్రతుకులను ఈడుస్తూ జీవితం సాగుతున్నారు. ప్రకృతిలో చెట్లు, చేమలు, పశుపక్ష్యాదులు సహజ జీవనశైలిలో మానవుల కన్నా ఆదర్శవంతంగా మనగలుగుతున్నాయి. మేధస్సులో అన్నిటిపైనా ఆధిక్యం సాధిస్తున్న మనిషి తనపై ఎలాంటి నియంత్రణ లేక తనకు కావలసినదేదో తెలుసుకోక, కోరికలనే జాలంలో చిక్కుకొని సతమతమౌతున్నారు. మనకు వేదాలు, వాని ఉపాంగాలుగా చెప్పబడిన ఉపనిషత్తులు ప్రమాణమనుకుంటే అనేక యుజ్యతే ఇతి యోగః అనే ఉపనిషద్ వాక్యం ఒక మార్గదర్శనం చేస్తుంది. దీని అర్థం యోగ మనకు అవసరమైనవాటిలో అవసరమైన మేరకు మన మనోబుద్ధ్యాత్మలను అనుసంధానం చేసేదిగా తెలుస్తుంది. దీన్ని ఇంకా వివరంగా చెప్పాలంటే మనస్సు గతులను శరీరాంగాల కదలికలతోనూ, బాహ్య జీవనాన్ని అంతర్జీవనంతోనూ, భౌతికతను ఆధ్యాత్మికతతోనూ, లౌకికాన్ని పారలౌకికంతోనూ, ఆత్మను పరమాత్మతోనూ కలిపేది కలపగల్గింది యోగ ఒక్కటే!

మనస్సు విశుద్ధ, సత్వ సమస్థితిలో ఉన్నప్పుడు మానవజీవనం అమృతతుల్యమౌతుంది. లేకుంటే మృత ప్రాయంగా ఉంటుంది. ఈవిధంగా విశ్లేషించుకున్నప్పుడు యోగ మన శరీరారోగ్యానికి, ఆయుర్వృద్ధికి, మానసిక ప్రశాంతతకు, తద్వారా కలిగే ఆనందానికి, దానివల్ల సాధించే ఆత్మిక ఔన్నత్యానికి చక్కని రాచబాటను పరిచే పరమౌషధం వంటిది.

అసలు యోగ అంటే ఏమిటనేది కొందరిలోనైనా కలిగే జిజ్ఞాస. దీనికి సరైన సమాధానం యోగ నిత్య జీవనవిధానం అంటే సరిపోతుంది. ఇందులో మనిషి ఒక క్రమశిక్షణకు లోబడి తన జీవనమార్గాన్ని మలచుకోవడం ఇమిడి ఉంది. పతంజలి మహర్షి సూత్రీకరించినట్లు చిత్తవృత్తుల నిరోధమే నిజమైన యోగం. అంటే మనస్సును ఇష్టం వచ్చినట్లు అదుపు లేకుండా అస్థిరకాలైన ఆలోచనలవైపు పరుగెత్తనివ్వడం మనోరోగానికి హేతువౌతుంది. ప్రార్థనకు, పూజకు మనం కొంత సమయం వినియోగిస్తున్నప్పుడు అందులో కొంతలో కొంత మనమనస్సు దైవం యందు లగ్నమయ్యే ఆస్కారం కలిగినట్లు, యోగసాధనా సమయంలో చిత్త వృత్తులు అరికట్టబడడం సాధకులందరికీ అనుభవైక వేద్యమే! నిర్విషయంలో మనస్సును ఉంచినప్పుడు లభించే ప్రశాంతత స్వానుభవంలో తెలుసుకోవలసిందే! ఆధునిక వైద్యశాస్త్రం ప్రకారం శరీర సంబంధిత వ్యాధులు అధిక శాతం మనస్సు సంబంధితాలే. అవే సైకోసొమాటిక్ డిజీజ్ అంటారు.

పతంజలి మహర్షి మనకు అందించిన అష్టాంగ యోగమార్గం వరప్రసాదం వంటిది. అందులో మూడవది ముఖ్యమైనది ఆసనం. అది స్థిరంగానూ, సుఖంగానూ సాగితే అందులో లభించే మానసిక ఆనందం శరీర సుఖం అనిర్వచనీయమే! మచ్చుకు ఆసన ప్రస్తావనలో మానసిక శారీరక విశ్రాంతికి ఆచరించే శాంత్యాసనం విషయానికొస్తాం. కదలకుండా ఉండే స్థితి దీనిలో ఉండిగాన దీన్ని శవాసన్ అని కూడా అంటారు. దీనివల్ల నాడీమండలానికి రక్తసరఫరా సక్రమంగా జరిగి,

ఉత్సాహం, ఉత్తేజం కలుగుతాయి. నరాలలోని బంధాలు విడివడి నూతనశక్తి పొందుతాం. ఆసనాల వల్ల కలిగే అనేక ప్రయోజనాలను ఈ శవాసనం ఇనుమడింప చేస్తుంది. మన ధ్యాసను దీనిలో శ్వాసపై ఉంచాలి. ఏకాగ్రత ఈ విధంగా పెంచుకొనే అవకాశం కలుగుతుంది. శ్వాసలను ఈ ఆసనంలో దీర్ఘం చేయడం వల్ల శరీరం లోపలి భాగాలకు ప్రాణవాయువు అధికంగా సరఫరా అయి దాని అవసరం పూర్తిగా తీరుతుంది. ఇది ఒక యోగనిద్రాసనంగా చెప్పొచ్చు. మరోవిధంగా చెప్పాల్సి వస్తే ఇదొక ధ్యాన నిద్ర అనొచ్చు. దీని తర్వాత గీతలో చెప్పిన యోగః కర్మసుకౌశలమ్ సాధించడం సులభం. అంటే మనం చేసే అన్ని కార్యక్రమాలు నైపుణ్యంతో చేస్తే ఫలసిద్ధి నందిస్తాయి.

వైద్యవిధానంలో ఒక మందు ఒక్క రోగనివారణకే ఉపయోగపడటం లేక అనేక ప్రక్క రోగాలకు (సైడ్ ఎఫెక్ట్స్) దారితీయడం అనేక సందర్భాలలో జరుగుతుంటే, యోగ అనేక రోగాలకు ఒకే ఒక మందుకాని మందుగా ప్రయోజనాన్ని అందిస్తుందని అనేకమందికి తెలిసిందే. అందుకే అమెరికాలాంటి అభివృద్ధి చెందిన దేశంలో సైతం అనేక రాష్ట్రాలలోని ప్రజలు యోగాపై చైతన్యం పెంపొందించుకొని అభ్యాసం చేస్తున్నారు.

వైద్యవిధానంలో ఒకమందు ఒక్క రోగనివారణకే ఉపయోగపడటం లేక అనేక ప్రక్క రోగాలకు (సైడ్ఎఫెక్ట్స్) దారితీయడం అనేక సందర్భాలలో జరుగుతుంటే, యోగ అనేక రోగాలకు ఒకే ఒక మందు కాని మందుగా ప్రయోజనాన్ని అందిస్తుందని అనేకమందికి తెలిసిందే. అందుకే అమెరికాలాంటి అభివృద్ధి చెందిన దేశంలో సహితం అనేక రాష్ట్రాలలోని ప్రజలు యోగాపై చైతన్యం పెంపొందించుకొని అభ్యాసం చేస్తున్నారు. యోగశాస్త్రం పుట్టింది భారతదేశంలోనైనా, అది ఖండాంతర వ్యాప్తిని పొందడం, ప్రత్యామ్నాయ రోగచికిత్సా విధానంగా ఆమోదించబడటం ఎంతో సంతోషకరం.

యోగ విధానాలు పలువిధాలుగా ఉన్నాయి. అందులో ప్రధానంగా యోగం ధ్యానానికి, హఠయోగం ఆసన ప్రాణాయామాలకు నెలవైనవి. ప్రాణాయామ ఫలాలు ఏమిటో తెలుసుకుందాం. ప్రాణ ఆయామం అంటే శ్వాసపరంగా లభించే ప్రాణశక్తిని దీర్ఘం చేసి పెంచటం.

యావద్వాయుః స్థితో దేహే తావజ్జీవనముచ్యతే
మరణం తస్య నిష్క్రాన్తి స్తతో వాయుం నిరోధయేత్

అంటుంది యోగశాస్త్రం. అంటే ప్రాణవాయువు శరీరంలో ఉన్నంతవరకే ప్రాణం నిలిచి ఉంటుంది. లేకుంటే మరణమే. అందుకని ప్రాణ జీవితమనే జీవన వృక్షానికి అమృతసేచనం వంటిది. అయితే దానంతటది కొనసాగితే అది ప్రాణసాధన కానేరదు. ప్రకృతినిండా పుష్కలంగా నిండియున్న గాలిని మనం స్థిరాసనంలో కూర్చొని ప్రయత్నపూర్వకంగా పీల్చి, కుంభించి, వదలడం ప్రాణాయామం అనబడుతుంది. ఈ క్రియవల్ల శ్వాస క్రమబద్ధం అవుతుంది. ఒక వాయిద్యంలోని తీగలో గాలికి కదిలితే రాగప్రస్తారం జరుగదు. వాటిని క్రమ పద్ధతిలో మీటితేనే జరుగుతుంది. అలాగే ప్రాణ ప్రస్తారం కూడా.

మనం శ్వాసించే ఊపిరి ఐదు భాగాలుగా తెలుస్తుంది. అవి 1. గుండె పనిచేయడానికి లోనికి తీసుకునే శ్వాస లేక ప్రాణ. 2. మలమూత్ర విసర్జనకు సంబంధించింది అపాన. 3. నాభిస్థానం కేంద్రంగా తిన్న ఆహారంలో సాగే జీర్ణక్రియ పరమైన సమాన. 4. కంఠకూపం వద్ద నోటిలో వేసుకున్న ఆహారంలోనికి వెళ్ళేందుకు ఉపకరించే ఉదాన. 5. శరీరమంతటా రక్త ప్రసరణ కీల్కకు సంబంధించిన వ్యాన. ఇందులో ఉదాన శక్తి మరణకాలంలో స్థూలశరీరాన్ని వదిలి సూక్ష్మశరీరాన్ని చేర్చవలసిన చోటికి చేర్చేదిగా తెలియబడుతుంది.

# భారతీయం

విశ్వం అంతటా నిండియున్న వాయుశక్తి సూక్ష్మస్థితి పొందితే అది ప్రాణశక్తిగా సంపన్నం అవుతుంది. ప్రాణాయామ ప్రక్రియలు శరీరంలో బాహ్యాంతర భాగాలకు పుష్టినందించే అద్భుతవిధానాలు. ప్రాణవాహికలు నాడులయందు స్థిరమై దేహశక్తిని సౌందర్యాన్ని పెంపొందిస్తున్నాయి. ఈ ప్రాణవాహికలు ముందు చెప్పిన ప్రాణాయామ కౌశలాలు. దీనినే బయో ఎనర్జీ ప్రసార కేంద్రమంటారు. శరీరం స్థిరంగా, సుఖంగా, శాంతంగా ఉండాలంటే మనస్సు పరిశుభ్రంగా ఉండాలి. అలా ఉంచే శక్తి కేంద్రమే ఈ ప్రాణాయామకోశం. సాధకుడు కుంభక ప్రాణాయామ సాధన కొనసాగిస్తున్న కొద్దీ ప్రాణశక్తి పరిపూర్ణమవుతుంది. శ్వాసక్రమబద్ధమవుతుంది. మనో నిగ్రహం సిద్ధిస్తుంది. అలాంటి స్థితి పొందినవారికి మానసిక వికారాలు కలుగవు. మత్తుపానీయాలు అవసరం అనిపించదు.

మెదడు కణాలకు పరిపూర్ణమైన ప్రాణవాయువు (ఆక్సిజన్) సరఫరా అయినప్పుడు జ్ఞాపకశక్తి అధికమౌతుంది. అంటే సాధన తీవ్రమైన కొద్దీ జ్ఞాపకశక్తి పెరుగుతుంది. దీనికి వయసుతో పనే లేదు. ఈ ప్రాణవాయువు ఈ విధంగా నింపుకొని నిలుపుకున్న వారికి ఎప్పుడూ నరాల బలహీనత గాని, పక్షవాతంలాంటి ప్రమాదకరవ్యాధులు గాని సంక్రమించవు.

ఇక మానవ ఆయుఃప్రమాణం శ్వాసించే విధానం మీద ఆధారపడి ఉంది. త్వరత్వరగా శ్వాసలు కొనసాగితే ఆయుర్దాయం తగ్గుతుంది. శ్వాసదీర్ఘంగా, నిదానంగా లోతుగా నడిపితే పెరుగుతుంది. సనాతన కాలంలో యోగులు జీవితకాలాన్ని సంవత్సరాలలో కాక శ్వాసలలో లెక్కకట్టారు. శ్వాసను దీర్ఘం చేసి నిమిషంలో కేవలం నాలుగుసార్లకు పరిమితం చేసే తాబేలు దీర్ఘకాలం జీవిస్తుంటే, వేగంగా శ్వాసించే కుక్క తక్కువకాలమే జీవిస్తుంది. మానవులు ఈ ప్రామాణికాన్ని దృష్టిలో ఉంచుకోవలసిన అవసరముందు. ఇది శాస్త్రవిజ్ఞాన పరిశోధనలో నిర్ధారించబడిన సత్యమే.

పతంజలి మహర్షి సూచించిన ఏడవ అష్టాంగ యోగ అంశం ధ్యానానికి పర్యాయం. దీన్ని విశ్లేషించుకుంటే ఆరవ అంశమైన ధారణ లేక ఏకాగ్రత ఇంద్రియ నిగ్రహం వల్ల సిద్ధించే ప్రత్యాహారంతో ముడిపడి ఉంది. ప్రత్యాహార ధారణలు ఫలించినప్పుడు లభించే ధ్యానానికి పరాకాష్ఠ సమాధి. ఈ సమాధి స్థితి తురీయాతి తురీయ అవస్థ. అయితే ఆరోగ్యం కుదుట పడడానికి యోగ ఆచరిద్దామనుకునేవారికి సమాధిదాకా వెళ్ళే అవస్థ పడనవసరం లేదు. అష్టాంగయోగమార్గంలో మొదటి నాలుగు శరీరగతాలు. రెండవ నాలుగు అంశాలు మనోబుద్ధ్యాత్మగతాలు.

యోగసాధనవల్ల సంపూర్ణ ప్రయోజనం పొందడానికి ఆసన ప్రాణాయామ ధ్యానాలు అత్యవసరం. ఇవి ఏ క్రమంలో చేయాలనే సందేహం చాలామందికి కలుగుతుంది. మొట్టమొదట నిశ్చయంతో కూర్చోడానికి నాడీశుద్ధి తోడ్పడుతుంది. నాడీశుద్ధికి ప్రాణాయామము తప్పనిసరి. నిర్విషయస్థితిని ధ్యానంగా చెప్పవచ్చు. అందువల్ల తొలుత ప్రాణాయామ సాధన చేసి తదుపరి ధ్యానసాధన స్థితిలో మానసికంగా విశ్రాంతినొంది ఆపై ఆసన సాధన చేయడం ఉత్తమోత్తమం.

ధ్యానం అంటే ఏమిటి? ధ్యాత ధ్యేయవస్తువు యందు చిరకాలం ధ్యాస నిలిపి ఉంచి మనస్సుగతిని తెలుసుకొని తరువాత మనస్సును లయం చేసి ఉన్నతస్థితిని పొందడం. మనందరికీ తెలిసిన విషయం మనస్సును అదుపు చేయాలంటే శ్వాసలను నియంత్రించాలి. అలాగే మనస్సును శబ్దంతో, రాగంతో అంటే సంగీతంతో స్థిరపరచవచ్చు. ఆవిధంగా వచ్చిందే నాదచికిత్స. సంగీతంలో భాగమైన అనేకరాగాల ద్వారా అనేకానేక రోగాలను అరికట్టవచ్చని సంగీతజ్ఞులు నిర్ధారించారు. అయితే

సామాన్య సాధకుడు స్వయంగా చేసే సాధనలో ఇది భాగం అయ్యే అవకాశం లేదు గాన ప్రణవనాదం లేక ఆరోహణ అవరోహణలు, రిథమ్‌తో కూడిన ఓంకారం పలుమార్లు ధ్వనిస్తే, ఉచ్చరిస్తే ధ్యానస్థితికి మొదటి మెట్టు అధిరోహించినట్లే. బహిరంగ ఉచ్చారణతో ప్రారంభించి అంతరంగ ఉచ్చారణకు వెళ్ళాలి. ఎలాగయితే జపం నుండి అజపంలోనికి, అజపం నుండి తపంలోనికి వెళ్తామో అలాగే ఈ మార్గం కొనసాగాలి. ఈ ఓంకారం బిందు రూపాంతర్గతమైంది. అందుకే ఓంకారం బిందుసంయుక్తం నిత్యం ధ్యాయంతి యోగినః, కామదం మోక్షదం చైవ ఓంకారాయ నమోనమః అని అన్నారు. యోగులు నిత్యం జపించే ఓంకారం కామ (కోర్కెలకు) మోక్షానికి సోపానం వంటిది. ఈ ఓంకారనాదమే మన అనుదిన, అనుక్షణ జపమైతే లోకంలో ఎవరికీ మానసిక ఒత్తిడి అనేది రానే రాదు. మనుష్యులలో తిష్ఠ వేసుకున్న క్రోధం, లోభం, మోహం మొదలైన దుష్ట ప్రవృత్తులు మటుమాయం కావడం సులభం. అక్కడ అప్పుడు ప్రతిష్ఠించబడే ప్రేమ విశ్వజనీయమై కక్షలు, కార్పణ్యాలు, ఈర్ష్యా ద్వేషాలకు తావులేని దివిగా ఈ భువి మారగలదని నిస్సందేహంగా చెప్పవచ్చు. ప్రపంచంలోని మానవాళి అప్పుడు నిర్ద్వంద్వ స్థితిలో అపూర్వమైన ప్రగతి సాధించగలరు.

ధ్యానం వలన కాలగతిలో కలిగే ప్రయోజనాలు అనేకం. అందులో మొదట సిద్ధించే ఏకాగ్రత బుద్ధి కుశలతకు, స్థిరచిత్తానికి, ఆ పై స్థిర ఆలోచనకు దోహదం చేస్తుంది. మనస్సుపై కలిగే ఒత్తిడులు తొలగినప్పుడు శరీరాన్ని కుంగదీసే వ్యాధుల సమస్యే రాదు. ధ్యానం వలన వచ్చే ఉన్నత ఫలితాలు చెప్పాల్సి వస్తే కుండలినీ శక్తి మూలాధారమందు నిక్షిప్తమై సాధకుని సాధన తీవ్రతరమైనప్పుడు ఊర్ధ్వముఖంగా ప్రస్తారం సాగిస్తుంది. ఆ దశలో కొన్ని శక్తి కేంద్రాలు లేక చక్రాలు ఆయా స్థానాలలో ఉద్బుద్ధం అయి శక్తి సంచారం పరిపూర్ణంగా జరుగుతుంది. ఇది అంతరంగ శక్తి. బహిరంగ అవయవాలపై కూడా అది ప్రతిఫలిస్తుంది. అందువల్ల అంతర్గత, బహిర్గత శరీరావయవాలు, నాడీమండలం, కండరాలు, ఎముకలు, గ్రంథులు, ఆ శక్తి ప్రవాహాన్ని స్పృశించి పరిపుష్టమౌతాయి. ఇది ఒక హోలిస్టిక్ లేక సమగ్ర ఆరోగ్య ప్రణాళికగా. అన్ని విభాగాలకు అన్ని సంకేతాలు ఆదేశాలు అదనులో అందడం ఫలితాలు వెనువెంటనే ప్రకటితమవడం పర్యవసానం. అందుకే ప్రతి ఒక్కరూ స్త్రీ పురుష బాలబాలికలు, కులమత, వర్ణ, వర్గ విచక్షణకు తావులేని ఈ యోగ ధ్యానాన్ని నిత్యం సాధన ద్వారా సేవించి అమృత తత్వ ఆస్వాదన చేసి ఉన్నస్థితి నుండి ఉన్నతస్థితి పొందుతారని ఆశిద్దాం!

# వివాహం - కుజదోష విచారణ

ప్రొఫెసర్ వి.ఎల్.ఎస్.మూర్తి

కాలం ఆవిర్భవించినప్పటినుంచి మానవుడు ఖగోళ భౌగోళిక వాతావరణ మార్పులతో జీవయాత్రలో భాగమైన అనుబంధం వివాహం.

"మాంగల్యం తంతునానేన మమజీవన హేతునా
కంఠే బధ్నామి సుభగే త్వం జీవ శరదశ్శతం"

అంటూ నేటి మానవుడు మాంగల్య సూత్ర ధారణచే వైవాహిక (వివాహ) జీవితం ఆరంభమౌతుంది. మానవుడు ఆచరించే షోడశసంస్కారాలలో వివాహ సంస్కారం అత్యంత ముఖ్యమైంది. మానవుడు ధర్మ, అర్థ, కామ, మోక్షాలనే చతుర్విధ పురుషార్థాలను సాధించాలంటే ధర్మపత్ని (భార్య లేక కళత్రం) అవసరం మనదేశ సాంప్రదాయంలో ధర్మపత్ని లేకుండా చేసే ఏ కార్యమైనా సిద్ధించదు. మానవ జీవనంలో గల నాల్గు ఆశ్రమాలలో గృహస్థాశ్రమం చాలా ముఖ్యమైంది. మానవుడు (స్త్రీ, పురుషులలో ఎవరైనాగాని) జరిపే గృహస్థాశ్రమంలో గృహిణి (భార్య లేక అర్థాంగి) చాలా విశిష్టతను పొందుతుంది. మానవుడు పుట్టుకతోనే ఋణపడి ఉన్న ఋణాలలో వివాహ సంస్కారం (వివాహం, పెండ్లి) చేసుకోవడం వలన ధర్మ, అర్థ, కామ, మోక్షాలనే పురుషార్థాలు సిద్ధించడంతోపాటు పితృ ఋణం నుండి కూడా విముక్తిని పొందుతారు.

ఇదే విషయాన్ని జాతక (భ) చక్రంలో సప్తమ భావంనుంచి తెలుసుకుంటాం.

"యువతి పదాదు ద్యూనం భార్యాపతి సంపదర్థి గుదక్షేత్రం
ఆగమపరిర్గవాస్తిం బ్రూయాన్మూత్రాశయంచ నష్ట ధనం"

సప్తమస్థానంవలన వివాహం, భార్య లేక భర్త, సంపత్తులు పెరుగు, బెల్లం, పాలు, బగనం, నది, గోవులు, మూత్రస్థానం, నష్టధనం, ఇత్యాది విషయాలను తెలుసుకోవచ్చు. మరొక జ్యోతిష వేత్త ఈ క్రింది విధంగా వివరించాడు.

"జాయామధ్వ ప్రయాణం చ వాణిజ్యం నష్ట వీక్షణమ్
మరణం చ దేహస్య జాయా భావాన్నిరీక్ష యేత్"

జాయా (సప్తమ) భావం వలన భార్య (కళత్రం, లేక వైవాహిక జీవనం) మార్గ ప్రయాణం, వాణిజ్యం, నష్ట వస్తువిషయాలు, ఆత్మ, మరణాలను వివరించాలి.

"యాత్రా పుత్ర కళత్ర సౌఖ్యమఖిలం సంచింతయే త్సప్తమా
ద్యుక్తం పుత్ర సుభాగమాగమఫలం సర్వంచ యత్తద్వదేత్
దార: కాముకతాపి తౌ మదనపే పాపా ద్వదేవా తథా
కామే జీవయుగేక్షితే శుభ గృహేజాతో స జారో భవేత్"

యాత్ర, పుత్రులు, (సంతానం) కళత్రం, సౌఖ్యం, పుత్ర సుఖాదులు (సంతాన సౌఖ్యం) ఇత్యాది విషయాలు జాతకంలో సప్తమ భావంనుంచి తెలుసుకోగలరు. శుక్రుడు, సప్తమ స్థానంలో ఉంటే కాముకుడవుతాడు. సప్తమాధిపతో రాహువు సంబంధం కల్గి ఉంటే (మిక్కిలి కాముకుడు) అవుతాడు. సప్తమం శుభరాశియై అందులో గురువు లేక శుభగ్రహస్థితి గాని వీక్షణగాని ఉంటే జాతకుడు కళత్ర సౌఖ్యాన్ని అనుభవిస్తాడు.

"కళత్రేవా కుటుంబేవా పాపదృగ్యోగ సంభవే
తదీశే బలహీనేతు కళత్రాంతరభాగ్భవేత్"

సప్తమాధిపతిగాని, ద్వితీయాధిపతి గాని ఎన్ని గ్రహములతో కలియునో కళత్ర సంఖ్య అంతయని కేరళమతము. (కేరళ జ్యోతిష శాస్త్రజ్ఞుల వచనము)

"హి రాశేఽపి ధనారంధ్రే జామిత్రే చాష్టమే కుజో
స్థితః కుజః పతిం హంతి పతేచ్ఛుభయుతేక్షితః
ఇందోరప్యత్ర గేహేషు స్థితః భౌమోఽథవా శనిః
పతిహంతా స్త్రియాశ్చైవం పరస్య యది స్త్రీమృతిః"
(బృహత్ పరాశర)

అస్థలగ్నం నుంచిగాని, చంద్రలగ్నం నుంచి గాని, శుక్రస్థిత రాశినుంచి గాని కుజుడు 2,4,7,8,12 రాశుల యందుయున్న యెడల కుజదోషము. ఈ కుజదోషము యిరువురి (స్త్రీ పురుషాది జాతకములకి ఉన్ననూ లేదా యిరువురికి లేకున్ననూ వివాహం చేయవచ్చును. ఈ దోషం ఒకరికి ఉండి మరొకరికి లేకున్న ఎడల వైవాహిక జీవితం కలహ ప్రదంగానూ దుర్భరంగానుంటుంది.

యీలాగుననే శని ఆయుఃకారకుడగుట వలన, యిరువురి జాతకములలోనూ శని దోషం లేకుండగా చూడవలెను. ఎలననగా "నచేచ్ఛుభయుతేక్షితః" అని చెప్పబడినది కావున కుజునికి శుభగ్రహముల కలయిక గాని లేదా శుభగ్రహ వీక్షణ కల్గి ఉన్నచో కుజదోషం ఉండదు. కేవలం స్త్రీ జాతకంలో ఈ దోషం ఉండి పురుషజాతకంలో లేనప్పుడు స్త్రీ జాతకురాలుకు వైవాహిక జీవితంలో యిక్కట్లు ఏర్పడరాయి. అదేవిధంగా పురుష జాతకంలో కుజదోషం ఉండి స్త్రీ జాతకంలో లేనప్పుడు పురుష జాతకులకు వైవాహిక జీవితంలో లోపాలు కల్గుతాయి.

"అర్కేందు క్షేత్ర జాతానాం కుజదోష న విద్యతే"
అని దైవజ్ఞులు చెప్పినట్లు కుజుడు కర్కాటక, సింహరాశులందుగాని, లేదా లగ్నాలు గాని అయినపుడు కుజ దోషము లేదు. (యీ విషయము స్త్రీ, పురుష జాతకములలో ఏ లగ్నమైననూ పైన చెప్పిన 2,4,7,8,12 స్థానములందున్ననూ కుజదోషముండదు)

"స్వోచ్చమిత్రేత జాతానాం దోషో న భవేత్కుజః"
అనే జ్యోతిష వచనం ప్రకారం కుజునికి స్వక్షేత్రములైన మేష వృశ్చిక రాశులందునూ, ఉచ్ఛరాశియైన మకర రాశియందుగాని మిత్రులైన రవి (సింహరాశి) గురు (ధనుర్ మీనరాశులందు) క్షేత్రములందు (లగ్నముగాని రాశిగాని) పుట్టినవారికి కుజదోషము లేదు.

"ద్వితీయే భౌమదోషస్తు యుగ్మ కన్యకయోర్వినా"
అని దేవకీరళమందు చెప్పినట్లుగా కుజుడు మిథున, కన్యారాశులందు (లగ్నము కాని, రాశికాని) పుట్టిన జాతకములందు ద్వితీయ (అనగా రెండవ స్థానము)ందు యున్నప్పుడు కుజదోషము లేదు.

"ద్వాదశే భౌమదోషస్తు యుగ్మ కన్యకయోర్వినా"
అనగా మిథున కన్యారాశుల (లగ్నముల) యందు పుట్టిన జాతకులకు లగ్నాత్ పన్నెండవ (12) యింట కుజుడున్న దోషము లేదు.

"చతుర్థే భౌమ దోషస్తు మేషవృశ్చికయోర్వినా"
అనగా మేష, వృశ్చిక రాశులలో (లేదా లగ్నాలలో) పుట్టిన జాతకులకు చతుర్థ (నాల్గవయింట) స్థానమందు కుజుడున్నచో కుజదోషము లేదు.

"సప్తమే భౌమదోషస్తు నక్ర కర్కటయోర్వినా"
అనగా మకర కర్కాటరాశులందు (లగ్నములందు) పుట్టిన జాతకులకు ఏడవ సప్తమ భావం) యింటనున్న కుజునికి కుజదోషము లేదు.

"అష్టమే భౌమదోషస్తు ధనుర్మీన ద్వయోర్వినా"
అనగా ధనుస్సు, మీనరాశులందు (లేక లగ్నములందు) పుట్టిన జాతకులకు కుజుడు ఎనిమిదవ (8వ

లేక అష్టమస్థానం) యింట ఉన్నచో కుజదోషము లేదు.

"కుంభే సింహే న దోషస్యాత్ ప్రత్యక్షం దేవకేరళే"

ఏ జాతకుడు (లేక జాతకురాలు) సింహ కుంభ రాశులందు (లేక లగ్నములందు) పుట్టినవార్కి కుజ దోషము లేదని దేవకేరళ శాస్త్రమందు చెప్పబడినది.

"గురుమంగళ సంయోగే భౌమదోష న విద్యతే"

ఏ జాతకమునందైన కుజగురులు కలసినను లేదా పరస్పర వీక్షణ (దృష్టి లేక చూపు) కల్గియున్ననూ. లేదా కుజునికి గురు విశేషదృష్టి (5,9) కల్గిననూ కుజదోషము లేదు.

పూర్వకాలములో బాల్య వివాహములు జర్గుట వలన వైవాహిక జీవయాత్ర చాలాకాలము జరుగు చుండెడిది. నేటి నవనాగరిక సమాజంలో వివాహం (పెండ్లి) ఆలస్యంగా జరగడానికి విద్యా వైజ్ఞానిక వాతావరణంతో పాటు సమాజంలో గల పాలనా వ్యవస్థ స్త్రీ, పురుషుల వయో పరిమితిని నిర్దేశించటంతో పాటు. నేటి నాగరిక యువతీ యువకులు స్వతంత్ర స్థితి (ఉన్నతవిద్యా, ఉద్యోగాలు ఏర్పడిన తరువాత) కల్గినప్పుడు వివాహం చేసుకొనటం పరిపాటయినది. కొన్నిచోట్ల స్త్రీలు, పురుషులు స్వతంత్ర నిర్ణయానుసారము సాంప్రదాయ విరుద్ధంగా జర్గటం వలన కొన్ని సందర్భాలలో వైవాహిక జీవితంలో అసంతృప్తి. ఆందోళనలు పొందుచున్నారు.

వివాహం ఆలస్యముగా జరగటానికి గల కారణం జాతకభాగంలో సప్తమభావ విచారణలో ఈ క్రింది విధంగా తెలిపినారు.

"మాపేనపాపేయు దిశాకుటుంబే భాగ్యేథవా పాపయుతే కళత్రే ।

క్రూరాంశగే క్రూరవీక్షితేవా దూరే వివాహం కథయంతి ప్రాజ్ఞాః ॥

అనగా జాతకములో రాజ్యమందుగాని, ద్వితీయ మందుగాని, భాగ్యమందుగాని, సప్తమమందు గాని, పాపగ్రహములున్నను ద్వితీయ. సప్తమ భాగ్య రాజ్యాధి పతులు క్రూరాంశను పొందిననూ. పాపులచే చూడబడినా వివాహము ఆలస్యమగును.

"కళత్రగే రాహుధరాసుతే చ స్వజాతి భ్రష్టాన్యకుల ప్రవేశం"

సప్తమస్థానమందు శని రాహు స్థితి కల్గియున్నచో జాతిభ్రష్టత కల్గి యితర కుల లేక మతములందు ప్రవేశించును. లేదా అన్యకుల లేక అన్యమత స్త్రీ లేక పురుషునితో వివాహ సంబంధము పొందుదురు. వీరితో కుజ సంబంధము కల్గినచో ఆచార వ్యవహారములు విడుచును. (పురుష జాతకమైన విదేశ వనితలతో, అంతర మతస్థునితో గాని. స్త్రీజాతకమైనచో విదేశియునితో వివాహము చేసుకొందురు)

కళత్ర స్థానాధిపతి (అనగా స్త్రీ, పురుష జాతకాలలో 7వ స్థానాధిపతి) నీచ స్థితిని పొంది పాపులైన కుజ, శని సంబంధము కల్గినచో దాంపత్య సౌఖ్యము తక్కువగా నుండును లేదా వైవాహిక జీవితములో అసంతృప్తిని పొందుదురు.

చంద్రశుక్రులు కలసి శనికుజుల (పాపులైన) పరస్పర దృష్టిగాని. విశేష దృష్టి గాని కల్గియున్నచో దాంపత్య జీవితములో భంగము కల్గును లేదా విడిపోవుదురు.

భచక్రంలో (అనగా జాతక చక్రంలో సప్తమ స్థాన మందు రాహువు స్థితికల్గి కేతు మధ్యస్థమై (లగ్నమందున్న కేతు) గ్రహములు అన్నియు విలోమ మార్గమున్నచో (అనగా రాహు, కేతువులకు వక్రగమన స్థితి కల్గి యుండుటచే, వీరిద్దరి మధ్య) దాంపత్య జీవితమున చాలా తక్కువగా లేదా విడిగా జీవించెదరు. ఒకప్పుడు సంతానము కల్గియున్నప్పటికిని కారణాంతరాల వలన

విడివిడిగా జీవనము చేయుదురు. కొన్నిచోట్ల ఆధ్యాత్మిక జీవన విధానములో గాని, విరాగత్వముతో సర్వసంగ పరిత్యాగము చేయుట సంభవించును. కళత్ర కారకుడైన శుక్రుడు గాని, కళత్ర స్థానాధిపతి గాని పాప సంబంధము కల్గి యున్ననూ. లేదా రవి, చంద్రులు కలిసి కుజ శనులు పరస్పర వీక్షణ కలిగియున్నచో దాంపత్య జీవితమునకు భంగము కల్గును. లేదా విడిపోవుదురు. యిదే విషయాన్ని అనగా రాహు కేతువుల మధ్య లగ్నము, యితర గ్రహము లన్నియు మధ్యస్థమైనచో కాలసర్ప యోగమందురు. యిది లగ్నమునకు ముందుగాని, వెనుక గాని ఉండి పైన చెప్పినట్లుగా యితర గ్రహముల స్థితి కల్గియున్నప్పుడు జాతకుని జీవితారంభములో సుఖంతో ప్రారంభమై నప్పటికి కష్టాలను కొనితెచ్చుకొనటం గాని త్యాగం చేయుటం వలనను సుఖం తగ్గి మరల జీవిత అంత్య భాగములో సర్వసౌఖ్యములు పొందుదురు. కాలసర్ప యోగము వలన జీవితంలో దాంపత్య సౌఖ్యము తక్కువ గాని లేదా దాంపత్య జీవితము తక్కువగా ఉండటం జరుగుతుంది.

"జామిత్రే ధనరిష్ఫ రంధ్ర హిబుకే భౌమే వరేభార్గవే,
క్రూరైర్వీక్షిత సంయుతే యది భవేద్భార్యాద్వయం నిశ్చయః
శుక్రే జీవసమన్వితే ద్వయమిదం దారేశ లగ్నస్థితం
పూర్ణేక్ష్యామల స్థూల దీర్ఘయువతిః సౌందర్య కుల్లోత్తరే" (హోరారత్నమాల)

కుజుడు సప్తమ, ద్వితీయ, ద్వాదశ, అష్టమ, చతుర్థ స్థానములందున్నప్పుడు శుక్ర సంబంధము కల్గి యున్నప్పుడు యిద్దరు భార్యలు ఉందురు. చరరాశి యందుండి (కుజ, శుక్రులు) పాపగ్రహ సంబంధమైనా, వీక్షణ కల్గియున్నచో ద్వికళత్ర (రెండు వివాహాలు) యోగము కల్గును. శుక్ర గురు సంబంధముండి కుజ వీక్షణ కల్గియున్నచో రెండు వివాహాలు జర్గును. సప్తమాధిపతి లగ్నమందుండి శుక్ర, గురు, కుజ సంబంధం గాని, వీక్షణ కల్గి యున్నచో మొదటి భార్య (కళత్రము) సుందరంగా ఉండి పొడగరై స్థూలదేహము కల్గియుండును. రెండో భార్య అందమైనదై పొట్టిదియగును.

"దాంపత్యం దీర్ఘకాలం సుత ధన బహుళం పుత్ర లాభంచ సౌఖ్యం
దద్యాత్ తత్ర హీనో మృతి రతిల భయం పుత్రనాశం కరోతి"

పైన చెప్పిన విధముగా కుజదోష పరిహారమై ఏ యితర దోషములు లేకుండగా ఉన్న జాతకం గల దంపతులకు దీర్ఘకాల దాంపత్య సౌఖ్యం, సంతానం, బహుధన సంపదలతో పాటు సౌఖ్యాలు (సుఖ భోగాలు) పొందుదురు. లేని పక్షంలో (అనగా స్త్రీ, పురుష జాతకాలలో ఏ ఒకరి జాతకంలోనైనా) కుజదోషముతో పాటు ఏ యితర దోషములు కల్గి ఉన్నప్పటికిని దాంపత్య జీవితం భయాందోళనలతో గడుపుదురు లేదా సంతాన నష్టము కొన్నిచోట్ల మారకము (స్త్రీ పురుషులలో ఎవరో ఒకరు తొందరగా మరణించుట) జరుగునని విజ్ఞులు (జ్యోతిష పండితులు) తెలుసుకొనగలరు.

వైవాహిక జీవితాన్ని (స్త్రీ పురుషులిరువురు) సుఖ సంతోషాలతో జీవితయాత్ర సాగించే విషయంలో శంకరుడు (పరమేశ్వరుడు) భిన్నత్వంలో ఏకత్వం చూపిన విధానాన్ని పరిశీలిందాం!

"కుట్రోముండధరో భుజంగ సహితో గౌరీ యు పర్యాపరో
వ్యాంధః శంభువనత: షడావనయుతవత్తండ్ జలంధరః
సింహాక్రోశమహాశకంత వృషభోక్షోహం విలవాహన
మిత్థం శంభు గృహేవిభిన్నమపిదం ఐక్యం పదావర్తతే"

శంకరుడు (పరమేశ్వరుడు) కపాలమాలను, సర్పమును ధరించుటయే గాక, అతని సహధర్మచారిణి (అర్థాంగి)న పార్వతీదేవి విలువైన అందమైన ఆభరణాలను ధరించి (అర్ధనారీశ్వరత్వము) యున్నది, శంకరు (శివుని సంతానమైన)ని పుత్రులైన గణేశుడు (తొండము కలిగిన లంబోదరుడు), సుబ్రహ్మణ్యేశ్వరుడు (షణ్ముఖుడు లేదా కార్తికేయుడు) వీరి వాహనాలు శివుని వాహనమైన వృషభం, పార్వతి వాహనమైన సింహం, గణపతి వాహనమైన (అనింద్యుడు) ఎలుక, సుబ్రహ్మణ్యేశ్వరుడి వాహనం నెమలి, శివ (శంకర) పరివారంలో గల పరస్పర విరోధ స్వభావం కల్గి ఉన్నప్పటికి వీరందరు కలిసి ఉన్నట్లుగా "శివపురాణం"లో చెప్పబడింది.

అలాగా కుటుంబంలో వేరు వేరు స్వభావాలున్నవారు కలసి తమ అభిమానం, సుఖ, భోగాలు త్యాగం చేసుకొనటం లేదా ఒకరినొకరు ఇష్టాయిష్టాలను అర్థం చేసుకొని ప్రేమానురాగాలతో జీవయాత్ర చేసుకొనటంతో సుఖభోగాలు త్యాగాలు చేసి అన్యుల (ఇతరుల) హితమూ, సుఖము కాపాడుకొంటు పరస్పరం, ప్రేమానురాగాలతో భిన్నత్వంలో ఏకత్వాన్ని శివకుటుంబంలో చూపిన విధానాన్ని గమనించి మానవ జీవయాత్రలో పై విధానాన్ని ఆచరణీయ మార్గముగా చూపడం జరిగింది. ఈ విషయాలన్నీ జాతకంలో కళత్రస్థాన (లేదా భచక్రంలో సప్తమభావం) నుంచి గ్రహింపగలరు.

# విద్యా రాజసుపూజ్యతే ....

ఎమ్. సుమబాల

జ్యోతిషం తొమ్మిది గ్రహాలు, పన్నెండురాశులు, 27 నక్షత్రాల సమ్మేళనంతోనూ, వాటి ప్రతీకలతోనూ భవిష్య సూచనలను అందజేసే ఒక ప్రత్యేకశాస్త్రం. ఇది మానవ జీవితాన్ని, జీవనశైలిని మార్పు చేసుకోవడానికి, ఉత్తమ మార్గాలలో ప్రయాణం చేయడానికి ఉపయోగ పడుతుంది. జ్యోతిషాంతర్గతమైన అనేక పద్ధతుల్లో పరాశర పద్ధతిలో గురుశుక్రులు పూర్ణచంద్రుడు, శుభులతో కూడిన బుధుడు శుభులుగాను, కుజ, రవి, శనులు పాపులుగాను పరిగణిస్తారు. కె.పి. పద్ధతి ప్రకారం అన్ని గ్రహాలు మంచివి, అన్ని గ్రహాలు చెడ్డవిగాను పరిగణిస్తారు. సాధారణంగా కె.పి.పద్ధతిలో 6,8,12 స్థానాల్లో ఉన్న సిగ్నిఫికేటర్స్, వారి దశాంతర్దశల్లో ప్రతికూల ఫలితాలు ఇచ్చేవిగా పరిగణిస్తారు.

ఇక విద్య అనే అంశానికి వస్తే ముఖ్యంగా చతుర్థ భావం, నవమభావం, ద్వాదశభావాలు పరిగణనలోకి తీసుకోవాలి. చతుర్థభావం ప్రాథమికవిద్యను గూర్చి, నవమ భావం ఉన్నతవిద్యను గూర్చి, ద్వాదశభావం ఆ విద్యలో పరిశోధనా ప్రావీణ్యాన్ని గూర్చి తెలుపుతాయి.

వివిధ గ్రహాల ద్వారా సంప్రాప్తించే విద్యలు ఈ విధంగా ఉంటాయి

వైద్యవిద్యకు ముఖ్యకారకుడు రవి. రవిని ధన్వంతరి అని కూడా అంటారు.

రవి గురువుల వల్ల - ఫిజిషియన్స్‌గా

రవి బుధుల వల్ల - కన్సల్టింగ్ ఫిజిషియన్స్‌గా

రవి కుజుల వల్ల - సర్జన్స్‌గా

రవి శనుల వల్ల - డెంటిస్ట్స్‌గా

కుజ గురు రవుల వల్ల - ఆయుర్వేదం

గురు రవి శనుల వల్ల - హోమియోవైద్యం ప్రాప్తిస్తాయి.

ఇంజనీరింగ్ విద్యకు సంబంధిత గ్రహాలు.

కుజ బుధుల వల్ల - ఇంజనీరింగ్ విద్య వస్తుంది.

బుధ, చంద్ర, కుజుల వల్ల - మెరైన్ ఇంజనీరింగ్

బుధ, రవి, చంద్రుల వల్ల - మైనింగ్ ఇంజనీరింగ్

బుధ, కుజ, గురుల వల్ల - మెకానికల్ ఇంజనీర్స్ గాను అవుతారు.

గురువు వల్ల న్యాయశాస్త్రం, కుజునివల్ల విమర్శన శక్తి, చతురత, బుధుని వల్ల వాగ్ధాటి, వాక్చాతుర్యము కలుగుతాయి.

కుజ బుధులవల్ల క్రిమినల్ లాయర్స్‌గా రాణిస్తారు.

శుక్రునివల్ల సంగీతం, కళలు ప్రాప్తిస్తాయి

చంద్ర శుక్రుల వల్ల మధుర గీతాలాపన.

కుజ, శని, శుక్రుల వల్ల తబల, మృదంగం (తోలు సంబంధ వాద్యాలు)

నెప్ట్యూన్, శుక్రుల వల్ల వీణ, వయొలిన్ (తంత్రీ సంబంధ వాద్యాలు)

గురు బుధుల వల్ల ఆర్టిస్టులుగాను,

బుధ చంద్రుల వల్ల గణితం, అకౌంట్స్, ఆడిటింగ్.

కాంపిటీటివ్ పరీక్షల కోసం కుజ, బుధ గురువులు చతుర్థ నవమ, ఏకాదశ స్థానాలకు సంబంధం వస్తే సఫలీ కృతులవుతారు.

ఈ విధంగా భావాలలోని సిగ్నిఫికేటర్స్‌ను బట్టి ఏవిద్యలో ప్రావీణ్యులవుతారో ముందుగా తెలుసుకొని ఆ వైపే కృషి చేస్తే బాగా రాణించే అవకాశాలుంటాయి. లేకపోతే చదివిన చదువుకు చేసేవృత్తికి సంబంధం లేకుండా అసంతృప్తి మిగులుతుంది.

# సత్సంతాన ఫలావాప్త్యర్థం....

వెలయ్యం క్రాంతి కిరణ్ శర్మ

కాలా సృజతి భూతాని కాలస్సంహరతే ప్రజాః
కాలస్సు పిత జాగర్తి కాలోహి దురతిక్రమః

కాలం సర్వాధారమైంది. దృశ్యాదృశ్య ప్రపంచం సృష్టి, స్థితి, లయ, గ్రహ, నక్షత్రాలన్నీ కాలానుగుణంగానే ప్రవర్తిస్తున్నాయి. ఈ కాలాన్ని మనం దైవంగా భావిస్తున్నాం. ఈ కాలానికి సంబంధించిన శాస్త్రం జ్యోతిశ్శాస్త్రం వల్లనే సాధ్యమౌతుంది.

జ్యోతిషంలోని అన్ని భావాలలో ప్రత్యేకంగా పరిగణించే వాటిలో ముందుగా వివాహ భావం ఆ తర్వాత సంతానభావాలు. సమాజంలో అపుత్రస్య గతిర్నాస్తి స్వర్గో నైవచ నైవచ అనే మాటలు వినిపిస్తుంటాయి. వివాహంలోనూ ధర్మప్రజా సంపత్యర్థం స్త్రియముద్వహే అనే ప్రమాణవాక్యాలుంటాయి.

వివాహ జీవనంలో ఇరువురి జాతకాలను గమనిస్తున్న నేపథ్యంలో పంచమభావ విచారం అత్యావశ్యకం. పంచమభావంలోని లోపాల వల్ల సంతానం సరియైన సమయానికి కలుగక ఇబ్బందులు ఏర్పడతాయి. అసలు సంతానం లేనివారు ఆడ, మగ ఎవరైనా సంతానం కావాలని ఆరాటం ఆడ సంతానం అయినవారికి మగసంతానం కావాలని ఆరాటం. ఇటువంటి వ్యక్తులు జ్యోతిష సలహాలు లేకుండా కేవలం వైద్యులను సంప్రదించి మందులు, తదితర పద్ధతుల ద్వారా ఇబ్బందులకు గురి కావడం కన్నా జ్యోతిర్వైద్యం ద్వారా జాగ్రత్తలు తీసుకోవడం మంచిది.

జ్యోతిషం కాలసూచక శాస్త్రం కావడం వల్ల సంతానం కలగడానికి కూడా అనువైన, శుభమైన కాలాదులను సూచన చేసుకోవడం, జ్యోతిష సూత్రాలకు అనుగుణమైన జీవనాన్ని రూపొందించుకోవడం ద్వారా ఉత్తమ సంతానాన్ని మంచి సమయంలో పొందే అవకాశం ఉంది.

జ్యోతిషం ద్వారా వ్యక్తియొక్క జాతకంలో పంచమ భావ పరిశీలన చేసి జాతకులకు ఎటువంటి సంతతి పొందవచ్చో తెలియజేయవచ్చు. లగ్నం నుండి పంచమ స్థానం, పంచమభావం, పంచమాధిపతి ఉన్న స్థానం ఇవన్నీ గ్రహించి సంతాన విషయాలు తెలుసుకోవచ్చు. సంతానదోషకారకాలను ఆధ్యాత్మికంగా నాగదోషాలనే సంప్రదాయం కూడా జ్యోతిషంలో కనిపిస్తుంది.

సంతాన దోషాలకు ఈ క్రింది అంశాల పరిశీలన చేయాల్సి ఉంటుంది.

1. పంచమంలో రాహువు ఉండి రాహువుపై కుజ వీక్షణ
2. పంచమాధిపతి రాహువుతో యుతి
3. గురు కుజులు కలిసినా (గురువు పుత్ర కారకుడు)
4. లగ్నంలో రాహువు, పంచమాధిపతి ఉన్స్థానంలో
5. కుజాంశలో కుజుడుండి పంచమాధిపతి బుధుడైతే ... సంతాన హీనత కలిగే అవకాశం ఉంటుంది.

జ్యోతిషం ద్వారా జాతక కుండలిని క్షుణ్ణంగా పరిశీలించి దంపతుల జాతకాలలో ఎవరికి పంచమభావబలం ఎంత ఉందో, పంచమాధిపతి ఏ స్థానంలో ఉన్నాడు ... అతని దృష్టి స్థితి యుతులను పరిశీలించి అష్టకవర్గు ద్వారా ఏయే గ్రహాలు అధిక బిందువులను ఇస్తున్నాయో గమనించాలి. అదేవిధంగా లగ్నాధిపతి, పంచమాధిపతి, భాగ్య(నవమ) అధిపతి ఈ మూడు గ్రహాలు ఏ సమయాల్లో గోచారరీత్యా కూడా అధికబిందువులను

ఉన్నాయో చూడాలి. ఆ సమయాల్లో జాతకుల ఇరువురి జన్మనక్షత్రం నుండి ఆ రోజు నక్షత్ర బలం సంపత్తార, క్షేమతార, సాధన, మిత్ర, పరమమిత్రలలో నక్షత్రబలాన్ని ఇరువురికి బాగున్నది .. లేనిచో తెలుసుకొని గురు, శుక్ర, బుధ, చంద్ర హోరలలో ప్రతినిత్యం గర్భాధాన ముహూర్తాన్ని నిర్ణయిస్తే తప్పక సంతానం కలుగుతుంది.

ముందుగా ఇద్దరి దశానుకూలత, ఆ తర్వాత ఇద్దరి కలయికలకు అనువైన వైజ్ఞానిక సమయంలో జ్యోతిష రీత్యా శుభసముహూర్తాలను తెలియచేయడం వల్ల సత్సంతానం కలగడమే కాక ఆ సంతానం యోగ్యమైనదై రోగాదులనుండి దూరమై తాము ఆనందంగా ఉండి తమ తల్లిదండ్రులకు ఆనందాన్ని పంచి ఇస్తుంది.

ఇంతా విశేషంగా ఫలం కావాలంటే పంచమాధిపతి ఉన్న నక్షత్రం, ఆ నక్షత్రాధిపతి ఏ గ్రహమో, ఆ గ్రహానికి సంబంధించిన వారం నాడు తప్పక ముహూర్తాన్ని నిర్ణయిస్తే కూడా మంచి ఫలితం పొందవచ్చు. ఇందుకు లగ్నాలు కూడా ప్రధానమై ఉండాలి. జాతకుల అంతర్దశలు, విదశలు తప్పక అనుకూలించాల్సిన అవసరం అందుకు తగినట్లుగా అష్టకవర్గు రీత్యా బలం చూడాల్సిన అవసరం ఉంది.

ఉదా:: ఒక జంటలో భర్తది చిత్త నక్షత్రం అనుకుంటే, భార్యది అనూరాధ నక్షత్రం. వీరికి గర్భాధాన ముహూర్తం నిర్ణయించవలసిన పద్ధం ఈరకంగా ఉంటుంది. ముహూర్తం నిశ్చయించే రోజు స్వాతి నక్షత్రం ఉన్న రోజు రాత్రి గురు, శుక్ర, చంద్ర, బుధ హోరలు.. వృషభ సింహ, కన్య, తులా, ధనుస్సు, కుంభ లగ్నాలలో ... వీరికి గర్భాధాన నిర్ణయిస్తే తప్పక సత్సంతానం పొందవచ్చు. ఈ విధంగా వీరికి కనీసం రెండు మండలాలు ముహూర్తాలు నిశ్చయిస్తే తప్పక సంతానవంతులు అవుతారు.

విష్ణుసహస్రనామ పారాయణం, విష్ణుపూజలు, సంతాన గోపాల పూజలు, వేణుగోపాలస్వామి పూజలు, గర్భపాతం కాకుండా దుర్గాపూజలు చేస్తూ ఉండడం కూడా సత్సంతాన ప్రదం అవుతుంది.

జ్యోతిష సూచనలు ప్రయోజనకారులే తప్ప ప్రమాదకారులు కావు. ఈ సూచనల ప్రకారం తమ జీవితాలలో తక్కువ ఖర్చుతో, తక్కువ శ్రమతో ఎక్కువ ఆనందాన్ని తెల్సుకో గలిగేవారు ఆనందప్రదులు అవుతుంటారు అట్లా కాని వారిలో దానివల్ల కలిగే ఇబ్బందులకు సిద్ధం కావలసి ఉంటుంది. అందుకే

**శాస్త్రోక్త మార్గేణ సాధుజ్యా ప్రాగ్జన్మ సంచితా పాప సంఘా**

**వినష్ట కామస్య సులభ్యమేతత్ఫలం లభేత్తస్య సుపుత్ర సంతతిః**

తస్మాత్ బుద్ధి చేత శాస్త్రోక్త మార్గంలో పూర్వ జన్మార్జిత పాప సంఘాలను నాశనం చేయు నిశ్చయించే నరునికి, సత్ఫలప్రాప్తి సత్సంతాన లాభం సులభంగా కలుగుతుంది. అందుకే ప్రతివ్యక్తి సదా సత్కర్మలు ఆచరించవలసిన అవసరం ఉంది.

# విస్పష్ట పంచాంగ గణితం - లక్షరూపాయలు బహుమతి

దైవజ్ఞ శ్రీనివాస గార్గేయ (కుర్తాళం సిద్ధేశ్వరి పీఠం)

ప్రపంచంలో మహోత్కృష్టమైంది హైందవ సంస్కృతి. హిందూ సంస్కృతికి కర్మ ప్రధానమైంది కాబట్టి ఆ కర్మను సరియైన సమయానికి ఆచరించాల్సి ఉంది. ఆ సమయాన్ని నిర్ణయించేది జ్యోతిషం. అంటే ధర్మబద్ధంగా కర్మను ఆచరించాలంటే జ్యోతిషం నిర్ణయించిన పంచాంగ తిథ్యాదుల నిర్ణయం ఎంత విస్పష్టంగా ఉంటే మనం ఆచరించే కర్మలు కూడా అంత చక్కని ఫలితాలనిస్తాయి.

అయితే ప్రస్తుతం ప్రాచీన సూర్యసిద్ధాంతం, గ్రహలాఘవ సిద్ధాంతం, లల్ల సిద్ధాంతం, విష్ణుధర్మోత్తర పురాణాంతర్గత నిర్దిష్ట పితామహ సిద్ధాంతం, యల్లయార్య టీకా సిద్ధాంతం, రవి సిద్ధాంతమంజరి, జ్యోతిష సంగ్రహ సిద్ధాంతం, జ్యోతిర్గణిత సిద్ధాంతం, వేదాంగ జ్యోతిష ధనిష్ఠా నిరూపిత మేషాది సిద్ధాంతం, నావికా పంచాంగానన్న సాయన గ్రహ సిద్ధాంతం, దక్షిణాదిన కొన్ని వాక్య పంచాంగ సిద్ధాంతాలనీ ఉన్నాయి. వీటిలో కొన్ని పూర్వపంచాంగాలనీ, మరికొన్ని దృక్సిద్ధాంత పంచాంగాలనీ ప్రచారం జరుగుతూ, మొత్తంమీద అన్నీ శాస్త్రీయ పంచాంగాలనీ పెద్దపెద్ద శీర్షికలతో వెలువడుతున్నాయి.

అయితే ఒక పంచాంగంలోని సమయాలకు మరో పంచాంగంలోని సమయాలకు విపరీతమైన వ్యత్యాసం కనపడుతున్నపుడు పాఠకులు తికమకపడి ఏది సరైన పంచాంగమో తెలియక ఇబ్బంది పడుతున్నారు. ఇటువంటి స్థితిలో ఈ ఇబ్బందిని తొలగించడానికి భారత ప్రభుత్వం వారు భారతీయ ఆర్షేయ సిద్ధాంత వచనాలు ఏవిధంగా చెప్పబడుతున్నాయో, ఏది కరెక్ట్ పంచాంగమో తెలియచేయడానికి 1953లో ఓ పంచాంగ సంస్కరణల కమిటీని కలకత్తాలో ఏర్పాటు చేసి దేశవ్యాప్తంగా సిద్ధాంతులందరినీ ఆహ్వానించి అందులో ధర్మశాస్త్రగ్రంథాలను గూర్చి చర్చించారు.

అష్టాదశ భారతీయ సిద్ధాంతాలలో సూర్యసిద్ధాంతం అనే ఆదిగ్రంథం వరాహమిహిరునిచే రచించబడ్డ ప్రత్యక్ష ప్రమాణికమైనది. దీనిలోని స్పష్టాధికారంలో 14వ శ్లోకం ఈ విధంగా తెలియజేస్తుంది.

తత్తద్గతి వశాన్నిత్యం యథా దృక్తుల్యతాం గ్రహాః
ప్రయాన్తి తత్ప్రవక్ష్యామి స్ఫుటీకరణ మాదరాత్

ఎటువంటి గణితం చేయడం ద్వారా రవ్యాది గ్రహాలు దృక్తుల్యతను పొందుతాయో అటువంటి గణిత విధానాన్ని చెప్తున్న భావంగా సూర్యసిద్ధాంతం పేర్కొంది.

అలాగే కాలమాధవీయమనే గ్రంథంలో -

జ్యోతిశ్శాస్త్రం ప్రసిద్ధం మాధ్యమాన మాశ్రిత్య గణితం
నతు శ్రౌత స్మార్తయో స్ఫుటమాన మాశ్రిత్య ప్రవృత్తం

స్ఫుటమొనరించిన సూర్యచంద్రులను అనుసరించి సాధించిన తిథ్యాదులే శ్రౌతస్మార్తాది కర్మలన్నిటికి ఉపకరిస్తాయి. మాధ్యమాన తిథ్యాదులు కర్మకాండకు పనికిరావని కాలమాధవీయం ద్వారా స్పష్టమౌతుంది. పైన పేర్కొన్న దృక్తుల్య గ్రహమంటే వేధశాలలో కనుక్కొనబడ్డ సాయన స్పష్టగ్రహానికి అయనాంశ సంస్కారం (+) చేసిన నిరయణ స్పష్ట గ్రహానికి ఉపలంభాంతరం లేక ఉండడం అని భావం. ఇక్కడ పంచాంగ గణితం దృక్సిద్ధమై ఉండాలని స్పష్టమౌతుంది.

ఇటువంటి సందర్భంలో ఏ పంచాంగం దృక్సిద్ధం? ఏదికాదు? అనే విషయం తెలుసుకోవడానికి ఒక

మార్గాన్ని సూర్యసిద్ధాంత గ్రంథంలోని త్రిప్రశ్నాధికారంలో 11వ శ్లోకం స్పష్టంగా తెలుపుతుంది.

స్ఫుటం దృక్తుల్యతాం గచ్ఛేదయనే విషువద్వయే
ప్రాక్చక్ర చరితం హీనే ఛాయార్కా త్కరణాగతే
అంతరం లైరధావృత్య పశ్చాచ్ఛేషైస్తథాధికే

విషువత్తులైన సాయన మేషాది, సాయన కటకాది, సాయన తులాది, సాయన మకరాదిలో సూర్యుడు ఉన్నప్పుడు ఏతత్కాల నిరయన స్పష్ట సూర్యునిలో అయనాంశ సంస్కారం (+) చేస్తే ఆ సాయన సూర్యుడు సరిపడాలి. అట్లా కాకుంటే ఆ అయనాంశలో గాని, లేక ఆ నిరయణ స్పష్ట సూర్యునిలో లేదా ఉందని గ్రహించాలి.

అయితే పూర్వసిద్ధాంతం వారు కుజుని నుండి శని దాకా 6 గ్రహాలను దృక్సంస్కారం చేసినా వేధశాల సమయాలలో వారు ఏకీభవించడం లేదు. ఈవిధంగా పూర్వసిద్ధాంతం ఉండగా దృక్సిద్ధాంతం వారు 7 గ్రహాలకు సంస్కారం చేస్తే, వేధశాల సమయాలలో ఖచ్చితంగా ఏకీభవిస్తుంది. పూర్వపద్ధతివారు సూర్యచంద్రులకు అలాంటి సంస్కారం చేయకూడదని సూర్యసిద్ధాంతంలోని ఒక ప్రమాణ వాక్యాన్ని ప్రమాణంగా చూపిస్తున్నారు.

రవీందు మంద సంసిద్ధాత్త్రిభ్యాది భోగతః
స్వాతమ్ తత్కాల లీతోత్థా బాణ వృద్ధి రసక్షయః

ఈ శ్లోకంలో త్రిభ్యాది భోగతః అనే పదంలోని సరైన అర్థాన్ని గ్రహించక, సూర్యచంద్రులకు సంస్కారం చేయకూడదని పూర్వపద్ధతివారు చెపుతుంటే - సరైన అర్థాన్ని తెల్పుతూ సూర్యచంద్రులకు సంస్కారం చేసి ఖచ్చితమైన గ్రహప్రవేశాలే కాక సూర్యచంద్ర గ్రహణాలలో దృక్సిద్ధాంతం వారు ఏకీభవిస్తున్నారు.

ఇదే వీరి మధ్య తగాదా. కాబట్టి పూర్వపద్ధతిగాక దృక్సిద్ధాంతం ప్రకారమే పంచాంగం వ్రాయాలని. దృక్సిద్ధాంతమే శాస్త్ర సమ్మతమనీ, దృక్సిద్ధాంతమే ప్రమాణికమనీ, నిత్యనైమిత్తిక కర్మలకు, జాతక ముహూర్తాలకు దృక్సిద్ధాంతమే పాటించాలనీ 1953లో కలకత్తాలో పంచాంగ సంస్కరణ కమిటీ ఏర్పాటు చేసిన సిద్ధాంతుల సమావేశంలో తీర్మానించారు. అంతేగాక ప్రతి సంవత్సరం ఒక ప్రమాణిక పంచాంగాన్ని తయారు చేయడానికి ఒక సంస్థను నెలకొల్పారు.

దృక్సిద్ధాంత పంచాంగం సరికాదని, పూర్వపద్ధతి పంచాంగమే సరియైనదని ఎవరైన సరే శాస్త్రీయంగా వాదించి నెగ్గించిన వారికి కేంద్రప్రభుత్వం ఒక లక్ష రూపాయల బహుమానం ప్రకటించింది. తిరిగి 1976 ఏప్రిల్లో కలకత్తాలో అఖిలభారతజ్యోతిర్విజ్ఞానసమ్మేళనం జరిగింది. ఆ సమ్మేళనంలో పాల్గొన్న మహామహా పండితులందరూ దృక్సిద్ధాంతాన్నే అనుసరించాలని నిర్ణయించారు. ఇంతవరకు లక్షరూపాయలు ఎవరినీ వరించలేదు. కాబట్టి వాదించే పండితులెవరైనా ఉంటే కలకత్తాలో Positional Astronomy Centre - C546 - Block N, Calcutta - 700 053 నందు దృక్సిద్ధాంతం తప్పని శాస్త్రీయంగా వాదించి నెగ్గించి లక్షరూపాయల ప్రభుత్వ బహుమానం గ్రహించమని మనవి.

1953 తర్వాత ఆంధ్రరాష్ట్రప్రభుత్వం వారు మన రాష్ట్రంలో ఒక విచారణ సంఘాన్ని నియమించి 6 మాసాలు విచారణ జరిపించి, రెండు సమావేశాలు చేయించి భారతప్రభుత్వం చేసిన నిర్ణయం సర్వమూ శాస్త్రీయమైనదని ఏకగ్రీవామోదాన్ని భారత ప్రభుత్వానికి నివేదిక అందచేసింది. ఈ రీతిగా అన్ని రాష్ట్ర ప్రభుత్వాలు తమ ఆమోదాన్ని భారత ప్రభుత్వానికి అందచేశాయి. అప్పటినుండి భారతప్రభుత్వం ఉజ్జయినీ కేంద్రంగా యావద్భారత పంచాంగాన్ని గత 4 దశాబ్దాలుగా వివిధ ప్రాంతీయ భాషల్లోనూ, ఇంగ్లీషు, తెలుగు, హిందీ, ఉర్దూలలోనూ భారతదేశంలోని అన్ని రాష్ట్రాలకు

ఉపయోగపడేవిధంగా రాష్ట్రీయపంచాంగం అనే పేర ప్రామాణిక పంచాంగాలు ప్రచురిస్తుంది. ఈ రాష్ట్రీయ పంచాంగాలు తికమక పడే పాఠకుల యొక్క సందేహ నివృత్తికి ఎంతగానో తోడ్పడుతున్నాయి.

ఈ విధంగా ఆంధ్రరాష్ట్రంలో ప్రభుత్వంచే ముద్రిత మయ్యే రాష్ట్రీయ పంచాంగంలోని సమయాలు ఖచ్చితాలు. దేశవ్యాప్తంగా ఉన్న నక్షత్రశాలలోని సమయాలతో ఇవి ఏకీభవిస్తున్నాయి. ఇదే అసలు సిసలైన దృక్సిద్ధాంతం. అయితే వచ్చిన ఇబ్బంది ఏమిటంటే ఆంధ్ర రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖకు చెందిన రెండు ప్రధాన మైన దేవ స్థానాలలో పూర్వగణితాలతో పంచాంగాలు ముద్రితం కావటం ఆంధ్రదేశంలో వాటి వ్యాప్తి ఎక్కువగా ఉండడంతో పంచాంగ సమయాలలో భేదాలు రావటం. పాఠకులు తికమక పడటం. చివరకు హేతువాదుల లాంటివారి దృష్టిలో పడడం, జ్యోతిశ్శాస్త్రం భ్రష్టు పట్టిపోవడం ప్రస్తుతం జరుగుతున్న అంశాలు.

కావున ఆస్తిక మహాజనులు, పండితులు ముఖ్యంగా గమనించాల్సిన అంశం ఏమిటంటే - తిరుపతి దేవస్థాన పంచాంగంలో కంటికి కనపడని తిథులను వారి పూర్వుల సంప్రదాయ పద్ధతిలోను, కంటికి కనపడే ప్రత్యక్ష గ్రహణాలు దృక్సిద్ధాంతం ప్రకారం చేయబడినవి అని ఉంటుంది. దీనిలో విచిత్రమేమిటనేది అందరూ గమనించాల్సి ఉంది. వేధ చేయలేక గ్రహాల తాత్పర్యాలు. ప్రత్యక్ష ప్రామాణ్యాన్ని అంగీకరించని వైరుధ్యులు నాస్తికులే రప్పు ఆస్తికులుకాలేరని మనవి. ఆచార్య వరాహమిహిర, ఆర్యభట్ట, బ్రహ్మగుప్త, భాస్కరాదులు మొదలైనవారు యంత్రవేధ లేకుండగా గ్రహగణనం చేయడం అసాధ్యమని తెలిపారు.

గ్రహగతులు ఈ సూర్యచంద్రులు ఉన్నంతవరకు ఒకే విధంగా ఉండవనీ, యుగపరిణామం వల్ల కలిగే కాలభేదాన్ని గమనించి దృగ్గణిత పంచాంగం చేయవలసి ఉన్నదనీ సూర్యసిద్ధాంతం 9వ శ్లోకంలో యుగానాం పరివర్తేనా కాలభేదోఽత్ర కేవలః అని ఆ మయుడే ఆదేశించి యున్నాడు.

కావున యావన్మంది జ్యోతిష పండితులు దీనిని గుర్తెరిగి పూర్వగణిత పంచాంగాల కన్నా, దృగ్గణిత పంచాంగాలను ఉపయోగించుటకు సహకరించి జ్యోతిష శాస్త్రం యొక్క విలువలను కాపాడగలరని, లేకుంటే రాబోయే రోజుల్లో శాస్త్రం కాలగర్భంలో కలిసి పోయే అవకాశం ఉంటుందని తెలియజేస్తున్నాను.

# అన్నం - ప్రాణాహుతుల ప్రాధాన్యం

వి.వై.వి.వి. రామాంజనేయ శర్మ

కలియుగే అన్నయుగే ప్రాణాః అని ఆర్యోక్తి. అటువంటి అన్నం యొక్క ప్రాధాన్యం తెలుసుకుందాం.

**అహం వైశ్వానరోభూత్వా**
**ప్రాణినాం దేహమాశ్రితః**
**ప్రాణాపాన సమాయుక్తః**
**పచామ్యన్నం చతుర్విధం**

అన్నం తినేవారందరూ భుజించడానికి ముందు పై శ్లోకాన్ని చదవాలి. పై శ్లోకార్థమేమిటంటే -

అహం = పరమాత్మ, వైశ్వానరోభూత్వా = వైశ్వానరాగ్ని తేజోరూపంతో ఉన్నవాడినై, ప్రాణినాం = సర్వజీవరాశుల. దేహం = శరీరాలలో, ఆశ్రితః = ఆశ్రయించి ఉన్నాను. ఎట్లనగా, ప్రాణ = ప్రాణరూపమైన వాయ్వగ్నిగాను, అపానః = అపానరూప వాయ్వగ్నిగాను, సమాయుక్తః = రెంటినీ చేర్చి సమానమైన వాయ్వగ్ని రూపంతో. పచామ్యన్నం చతుర్విధం = భుజించిన అన్నాదికాలను, నాలుగు విధాలైన అన్నరూపాలుగా పరిపక్వ రూప ఫలయుక్తంగా చేస్తున్నాను అని భగవద్గీతలో కృష్ణుడు తెలిపినాడు.

సాధారణంగా అగ్నులు మూడు. ఇవి త్రివర్ణాలుగా త్రిలోకాలకు అంటే భూలోక, భువర్లోక, స్వర్లోకాలకు సమన్వయం. అవల పైలోకాల విషయం వేరు. ఇంత వరకు కృతక అంటే చేసిన పాపపుణ్యకర్మలను బట్టి నివసించు లోకాలవడం వల్ల అగ్నులకు ప్రధానత్వం ఉంది. అట్లే మానవుల సర్వదేహాలలోను త్రివిధాలుగా ఉదరం (బుధుడు) (సోముడు) హృదయం (చంద్రుడు) శిరస్సు(రవి)గ ఉన్నది. ఈ పిండదేహంలోను, బ్రహ్మాండం లోను మనమున్నది భూలోకం. దీనిపైన అంతరిక్షం. భువర్లోకమంటే మేఘమండలం నుండి యక్ష, రాక్షస, పిశాచాది లోకాలు. అవతల శింశుమార ప్రజాపతి లోకం. తారమయమైన ధ్రువమండలం వరకు సువర్లోకం ఈ మూడు లోకాలకు తేజస్సులు మూడు రూపాలుగా అగ్నులై ఉన్నాయి. ఈ మూడువిధాలు అగ్నులు ఆయా లోక సంబంధమైన కర్మల ననుసరించిన క్రియా విధానాలతో వ్యవహారాలున్నాయి.

మనమున్నది భూలోకం ఇది స్థూలం. మన శరీరం పృథ్వీసంబంధం కావడం వల్ల అగ్ని స్థూలం కర్మలు (చేసే పనులు) స్థూలం. సర్వ వ్యవహారాలు స్థూలమనే తెలియాలి. ఈ లోకంలో స్థూల కర్మలకు ప్రధానం. మన దేహంలో భుజించినవన్నీ ఈ స్థూల జఠరాగ్నితో పచనమై నాలుగువిధాలుగా పరిపక్వరూపాలుగా మార్పును చెందుతాయి. శిరస్సుకు చెందతగినవి సాత్త్వికాంశ గుణరూపంతోను. హృదయానికి చెంద తగినవి రజోగుణరూపంగాను, ఉదరానికి గల దేహానికి చెందదగినవి తామసగుణరూపాంశగాను. మిగతా భాగాలు సర్వవిధాలుగా ధాతువులకు (సమన్వయం) దేహ స్వరూప అంశాలతో మార్పు చెందుతాయి. ఇవే సప్తధాతువులకు సమన్వయం చతుర్విధ పక్వాలతోనే గుణ స్వరూప పరిపక్వ ఫలాంశ సప్తధాతురూపా లేర్పడతాయి.

ఆత్మ (సూర్యుడు) స్వరూపమే తేజోభూతరూప గుణమై. భూతాల మధ్యలో (పంచమహాభూతాలు - పృథ్వీ, అపః, తేజో, వాయురాకాశాలు) సర్వం తేజోవంత గుణరూప నామ ప్రధాన ప్రపంచమవుతాయి. అందువల్ల ఆత్మయే వైశ్వానరాగ్ని, తేజోవంత భూతాగ్నిగాను, ప్రాణాగ్ని గాను,

గార్హపత్యాగ్నిగాను, జఠరాగ్ని గాను, పచనాగ్నిగాను ఉండడం వల్ల దేహం చైతన్యరూప ప్రకాశవంత ప్రాణవంత మవుతుంది.

ఇటువంటి దేహాంతరంలో ఉన్న అగ్నిని సామాన్యంగా మనం చూడలేం. అగ్నికి ఉన్న ఉష్ణగుణం తెలియజేసే స్థితివల్ల ఊహించి గ్రహించగలిగే శక్తిమంతులమై ఉన్నాం. అట్లా కాకుంటే బాహ్యాగ్ని మాత్రమే చూడగల్గుతాం. రెండు వస్తువుల మథనంతో ఇతర సాధనాంతాలతో త్రికాలబాధ్యమైన (ఉదయ, మధ్యాహ్న, సాయంకాలాదుల) లేదా (భూత, వర్తమాన, భవిష్యత్తులు) నీ బాహ్యాగ్ని మన ప్రధానప్రయత్నమున్నంత కాలం ప్రకాశిస్తాయి కాని లేకుంటే నిలువలేవు. మనకు అంతర గుణాతిశయ అనుభవ యోగ్యత సంపాదన ప్రయత్నంతో గాని వైశ్వానరాన్ని లభించదు. మనం ఈశ్వర నిర్మిత చైతన్య ఆత్మస్వరూపం అవడం వల్ల మనకు సర్వశక్తి సంప ్రత్యమున్నది. ఆటువంటి వారమని తెలిసి మనం ఊర్ధ్వంలో మూలం చేరడమే ఉత్తమం.

తేజస్సు రూప ప్రకాశంతో ఉన్నదవుతుంది. ఆత్మ తేజస్సుకు, రూపానికి, ప్రకాశానికి – భౌతిక తేజస్సుకు చాలా తారతమ్యం ఉంది. ఇవి త్రికాలయుక్తం, త్రిగుణ యుక్తం. రూపాది విశేషాలతో బాధాకరాలై ప్రమాదాలకు కారణాగ్నిగా ఉంటుంది. ఆత్మతేజస్సు మహోతాంత అమృత అరూప ప్రకాశ అద్వితీయమై అనవిచ్ఛిన్నమై ఉంటుంది. అంతే ఆ తేజస్సు చూడగానే ఎంతో ప్రశాంతతో సాటిలేనిదై ఉంటుంది. (ఇది ఇంద్రియాతీత గోచరమై అంతర్ముఖ ధ్యాన దర్శనీయం) బాహ్యంలో ఉన్న స్థూల పృథివ్యాగ్ని కంటే వైద్యుతాగ్ని అధిక శక్తివంతం. ఈ వైద్యుతాగ్ని కంటే ఆదిత్యాగ్ని అధికం. ఈ ఆదిత్యాగ్నికంటె సంవర్తాగ్ని అత్యధికం. దీనికంటే ఆత్మతేజోగ్ని సర్వాధికం. ప్రతిదానికి ఈ అగ్ని మాత్రమే సృష్టి, స్థితి, లయ, రూప కారణంగా, అధికారిగా ఉంది.

**అన్నం బ్రహ్మారసో విష్ణుః భోక్తాదేవో మహేశ్వరః**
**ఏవం ధ్యాత్వా ద్విజో భుంక్తే అన్నదోషో న లిప్యతే**

అన్నం బ్రహ్మ అనీ, రసరూపం విష్ణువనీ, భోక్తాదేవుడు మహేశ్వరుడు అని చెప్పబడి ఉంది. అంటే అన్నం సృష్టి కారణ రసంతో బ్రహ్మంగా రసరూపస్థితితో విష్ణువుగా అరిగించుకొంటూ అంటే లయరూపంగా మహేశ్వరునిగా చెప్పబడి ఉంది. పై శ్లోకం చదువుకొని అన్నం భుజించడం వల్ల అన్నదోషం తొలగుతుంది.

అన్నం పంచసూన దోషయుక్తమైంది. ఈ దోష పరిహారానికి వైశ్వదేవం అనే హోమం విశేష క్రియాకర్మంగా సూచించబడింది. అటువంటిది నేడు జరగడం లేదు. ఆ దోషం పోవడానికి పై శ్లోకం మననం చేయాలని పెద్దలు చెప్పారు. వేదాన్ని చదవడం కంటే అందులో క్రియా విధానాచరణ తెలుసుకొని ఆచరించడమే ప్రధానం.

ఆలోచించితే సంవత్సరం కూడా నాలుగు భాగాలుగా ఉంది. 1. పృథివీ భూత భాగమాసాలు భాద్రపద, ఆశ్వీజ, కార్తీకాలు. 2. జలభూత భాగ మాసాలు మార్గశిర, పుష్య, మాఘమాసాలు 3. తేజోభూత భాగమాసాలు ఫాల్గుణ, చైత్ర, వైశాఖాలు 4. వాయుభూత గుణ రూపాలు జ్యేష్ఠ, ఆషాఢ, శ్రావణాలు.

మొదటి పృథివీ భాగ మాసాలలో సస్యరూప ఓషధులకు సృష్టి స్థితి ఉండడం వల్ల పృథివీ రూప గుణ మాసాలైంది. అందువల్ల ప్రారంభంగానూ 2. రెండవది వాటికి వృద్ధి లీలలతో. మంచుతో ప్రాధాన్యంగా పరిపూర్తి కావడంతో జలభూతగుణమాసం 3. అవల తేజస్సుతో ఆహారధాన్య ఫలరూపమే మూడవదైన తేజోభూతభాగ మాసాలు 4. వాటిని స్వాధీనం చేసుకోవడంతో సర్వవ్యాపిగా గల గుణం చేత ఏవీ లేకుండా అవడం చేత అంతమే వాయు భూత గుణమూడుమాసాలు.

వాయువే సర్వాధారం. సర్వకార్య కారణం.

మం॥ ఓం ప్రజాపతే నత్వదేతాన్యన్యో విశ్వా జాతాని పరితా బభూవ । యత్కామాస్తే జుహుమస్తన్నో అస్తు వయగ్గ్ స్యామ పతయోరయీణామ్॥

అధోముఖ శిఖనికి ప్రాణరూప వాయ్వగ్నిస్థానం. ఓం ప్రాణాయస్వాహా. ఓం అపానాయ స్వాహా. ఓం వ్యానాయ స్వాహా, ఓం ఉదానాయ స్వాహా, ఓం సమానాయ స్వాహా అనేవి ప్రాణాహుతులు అనబడతాయి. నైవేద్యం చేసే సందర్భంలో ఇవి చెప్పబడతాయి.

1. ఓం ప్రాణాయస్వాహా : ఇది మొదటి ఆహుతి. పంచభూతాలకు ఇది స్వరూపభూతంగా ఆకాశ స్థానమైన హృదయం. ఆకాశభూత స్థాన ప్రాణాగ్ని తృప్తితో కారణ శరీర శివ ప్రాప్తిలోక తృప్తిగాను. కారణశరీరం బలం కలిగింపై ఉంటుందని అర్థం. ఆదిత్య ప్రకాశంగా ఉన్న అంతరాత్మకు పీఠభద్రమై స్థూలదేహతీర్యా ఉండాలి. ఉభయ సమ్మేళన సంధి సూత్రస్థానం.

2. ఓం అపానాయస్వాహా : రెండవ ఆహుతి. దీనికి స్థానం గుదము ప్రజాపతి అయిన బ్రహ్మస్థానం. గ్రంథ గుద నిచ్ఛాస స్థానం. ఇది అంత్య ఆధార పృథివీభూత స్థానం. అంతంలో పృథ్విగాను. అదిత్ ఆకాశమువడం వల్ల ఈ రెండికిని సమీపసంబంధం చేత రెండవదిగా దీనినే చెప్పారు.

3. ఓం వ్యానాయస్వాహా : ఇది మూడవది. జల తత్వభూతం. శ్రీవిష్ణుస్థానం. పృథ్వికి ఉపరి సమీప అధిష్టాన భూతం. వరుణాధిదేవత. దీనికి స్థానం సర్వశరీరం. మనస్సుకు ప్రధానం వాయువు.

4. ఓం ఉదానాయ స్వాహా : ఇది నాలుగో భూతానికి సంబంధం. కంఠస్థానం. వాయుభూతం. జీవేశ్వరులకు మనస్సుకు ప్రధానస్థానం. ఊర్ధ్వదేహానికి, అధోదేహానికి సంధిస్థానం. బాహ్యవస్తు గ్రహణశక్తి. అంతరంలో గుణగ్రహణశక్తి ఈ ఆహుతితో వాయుభూత గుణాభివృద్ధిగా ఉండి మనస్సుకు దారుఢ్యం కలిగి సర్వ వ్యవహారాలకు కారణమై సూక్ష్మదేహానికి తేజోవంతమై ఆహుతి వాయురూప భూతంతో గ్రహించి వాయు అంశను వృద్ధిగాను చేస్తుంది. మరీ వీటితో ఉపవాయువులకు గూడ బలం కలుగజేసి ఉపవాయుస్థానాలను బలపరిచి అక్కడ ఉన్న గుణాతిశయాన్ని వృద్ధి చేస్తుంది

ఉపవాయువులు - ఉండేచోటు, ఫలం.

1. నాగవాయువు – నోటిలో

2. కృకరవాయువు - ముక్కు - తుమ్ములు

3. కూర్మవాయువు - నేత్రాలు - రెప్పపాటు

4 దేవదత్తవాయువు - ఆవులింతలు

5. ధనంజయవాయువు – ఇది దేహాన్ని ఆశ్రయించి సర్వదా ఉండేది. ఇది సర్వవ్యాపి మనకు ఈ ఉపవాయువులే నిలిచినా ప్రాణానికి కష్టమువడమే కాక వీటి అభావంతో మరణావస్థ అవుతుంది. దేవతలకు ఈ ఉపవాయువులు ఉండవు. ఈ స్థూల దేహం 25 తత్వాలతో కూడి ఉంటుంది.

5. ఓం సమానాయ స్వాహా : నాభిస్థానం. జఠరాగ్ని, గార్హపత్యాగ్ని, వైశ్వానరాగ్ని, అగ్ని తత్వభూతం. సమానం వహించి ఉంటుంది. అక్కడ లోక తృప్తి ఈ ఆహుతితో దేహమధ్యలో ఉండి పరిపక్వం చేసి ఉష్ణత్వాన్ని కలిగించి అగ్నిదీప్తితో రూపగుణం నేత్రానికి బలాన్నిచ్చి ఆహారాది సర్వ వ్యవహారాలను గ్రహించే శక్తినిస్తుంది ఆకలి దప్పులను కలిగిస్తుంది ఇది అన్ని భూతాలకు మధ్యభూతం. స్థూల శరీరానికి సూక్ష్మశరీరానికి సంధి భూతం. ఈ మధ్యభూతం ఏమాత్రం తగ్గినా అనారోగ్యం కల్గి చివరకు అంత్యదశకు కూడా చేరుతారు.

ఈ అగ్ని తేజోరూపంతో పిత్తస్వర్గా ఉపయుండ.

ఈ మంత్రోచ్చారణలో ఆయా భూత అధిష్ఠాన దేవతలకు ఆహారాలై దేహంలో సర్వదేవతలు ఆశ్రయించి ఉన్నారనే తత్త్వశాస్త్ర దృష్టి చేత, వేద ప్రమాణాల చేత. బ్రహ్మాండంలో లోకాదుల్లో దేవతాధిపతులున్న విధంలాగే దేహం బ్రహ్మాండ సంబంధ పిండమే కాబట్టి ఇక్కడ కూడా అన్ని దేవతల అంశ గుణధాతు రూపకంలో ఉన్నారనే ప్రమాణ రీత్యా తత్త్వ విమర్శనతో దేహం యొక్క స్వరూపం తెలుసుకుంటే అభిమానం ఏర్పడి దేవతా ఉపాసకు లవుతారు. బ్రహ్మాండానికి పరమాత్మ ఎట్లా సర్వాధారమో, అట్లాగే పిండాండానికి అన్నమే బ్రహ్మస్వరూపం. అందుకే అన్నాన్ని నిందించకూడదు.

అన్నం ననిందాత్ । తద్వ్రతమ్ ।

# విజ్ఞానం - ఖగోళ విజ్ఞానం

విశ్వకళ్యాణి

అనంతవిశ్వం అనంతుడైన పరమేశ్వరుని ప్రత్యక్ష విభూతి. 'విశ్వోదయస్థితి లయాన్నాయతి ప్రభాయకః' - భగవంతుడే ఈ భూగోళ, ఖగోళ సమన్వితమైన సమస్త విశ్వం యొక్క సృష్టి (Generation), స్థితి (Operation), లయ (Destruction) కారకుడు. అందుకే శ్రీమదాంధ్ర భాగవత కారుడైన బమ్మెరపోతన 'ఎవ్వనిచే జనించు జగమెవ్వని ....' అంటూ ఈశ్వరుని స్మరించి యున్నాడు.

ఈనాటి హేతువాదులు అనే ఒకరకం మేధావులలో చాలామందికి భగవంతుని ప్రసక్తి అసలు నచ్చదు. కారణం ఆ భగవంతుని గురించి ఏ ఒక్కరూ స్పష్టంగానూ, ఖచ్చితంగానూ చెప్పరు. చెప్పలేరు కూడాను. ఏవిషయం గురించి అయినా అసంపూర్ణంగానే తెలిసినప్పుడు, అసందిగ్ధంగా తెలియనప్పుడు దాన్ని ఎలా అంగీకరించాలి అనేది వారి వాదన. అందుకే భగవంతుడు అనే వ్యక్తిగానీ, వస్తువుగానీ కేవలం కల్పితం మాత్రమే! నిజంకాదు అనేది వారి సిద్ధాంతం, నమ్మకం. అందుకే అనంతుడైన భగవంతుని ఉనికిని లేదా అస్తిత్వాన్నే వాళ్ళు నిరసిస్తారు. తిరస్కరిస్తారు. ఇంకోవిధంగా చూస్తే భగవంతుని అంగీకరించే ఆస్తికులలో కూడా ఏకాభిప్రాయం లేదు. భగవద్విషయంలో అనేకమైన విభిన్న అభిప్రాయాలు, మతాలు, అనుభవాలు, వాదనలు ఉన్నాయి. అన్నింటినీ మించి భగవంతుని పేర అనేక అన్యాయాలు, అరాచకాలు కూడా జరుగుతున్నాయి కదా! ఈ పరస్పర వివిధత్వం లేదా వైరుధ్యం ఆ అనంతుడైన భగవంతుని గూర్చి స్థిరమైన జ్ఞానాన్ని లేదా స్పష్టమైన అభిప్రాయాన్ని కల్గించలేక పోతోంది. అదేవిధంగా అనంతమైన ఈ ఖగోళవిషయం లోనూ సిద్ధాంత భేదాలు, వైవిధ్యం, సందిగ్ధత కనపడుతున్నాయి. అంతమాత్రాన భగవత్త్వం అసత్యమూ కాదు, అనుమానించ తగినదీ కాదు. ఎందుకంటే కర్తయొక్క వైశిష్ట్యం అతని క్రియలోనూ గోచరించడం సహజమే కదా! 'ఈసకీ రచనా ఇతనా సుందర్, ఓ కితనా సుందర్ హోగా...' అన్నట్లు అనంతుడైన అప్రమేయుడైన ఆ పరమాత్ముని అనంతత్వం అతని రచన (సృష్టి) అయిన ఈ ఖగోళం లేదా విశ్వంలోను ప్రత్యక్ష గోచరంగా ఉంది.

ఎంతటి హేతువాది అయినా మనచుట్టూ ఉన్న ఈ ఖగోళం లేదా విశ్వం యొక్క విస్తృతి చూసి దాని వ్యాపకత చూసి ఆశ్చర్యపడవలసిందే కదా! వాస్తవంగా గమనిస్తే ఖగోళంలోని విధి విధానాలను గురించి, స్థితిగతులను గురించి తెలిసింది, తెలుసుకొన్నది చాలా కొంచెం. విశ్వం లేదా ఈ ఖగోళం విషయంలో ఇంకా తెలుసుకోవలసింది, తెలుసుకోదగినదీ అనంతం. మనం ఉంటున్న భూగోళం గురించే మనకు తెలిసింది చాలా కొంచెం అనే విషయం నిన్నమొన్నటి (December 2004) సునామీ భీభత్సం వల్ల మనకు అర్థం అయింది కదా! ఇక ఈ ఆధునిక భౌతికవిజ్ఞానం వల్ల కూడా మనకు అంతుబట్టని అనేక భూగోళ, ఖగోళ విషయాలు ఉన్నాయి అనడంలో సందేహం లేదు. సూర్య చంద్ర నక్షత్రాదులతో ఉన్న ఖగోళవిషయంలో అయితే నేటి విజ్ఞానానికి అందని విషయాలు బహుకోట్లు. వీటి గూర్చి ఏదో తెలుసుకొన్నాం అనడం కేవలం ఆత్మవంచనే. అంతమాత్రం చేత ఈ భూగోళం, ఖగోళం జ్ఞానాలు కేవలం కల్పితం అనికాని అవాస్తవం అని కాని అనకూడదు కదా!

అనాది కాలం నుండి ఆకాశం (ఖగోళం) అందరినీ ఆశ్చర్యపరిచింది. అందరి దృష్టిని ఆకర్షించేదిగానే ఉంది. అన్వేషణ పేరుతో ఆధునాతన వైజ్ఞానిక పరికరాల

ఆధారంగా ఖగోళవిజ్ఞానం నిరంతర పరిశోధనాత్మక దిశలో ప్రయాణిస్తోంది. ఆర్యభట్ట, భాస్కరాచార్య, జైమిని, వరాహమిహిరాది భారతీయ ఖగోళశాస్త్రజ్ఞుల కృషి ప్రతిభ అనన్యసామాన్యం. నేడు అనేక వ్యయప్రయాసలకోర్చి కనుగొన్న అనేక వైజ్ఞానిక విషయాలు కొన్ని వేల సంవత్సరాలకు పూర్వమే మన ఋషి మునులు తమ ఆధ్యాత్మికశక్తిలో సుస్పష్టంగా గ్రహించి పురాణేతిహాసాల ద్వారా, వైదిక సాహిత్యం ద్వారా అందజేసిన అక్షర సత్యాలు. కాంతి, ఖగోళ సంబంధిత ఆయా సిద్ధాంతాలనే తిరిగి తెలుసుకొంటున్నాం. ఉదాహరణకు, సుమారు 5000 సం॥ పూర్వగ్రంథమైన సంస్కృత భారతంలో సూర్యకిరణవేగాన్ని (కాంతివేగాన్ని) ఖచ్చితంగా వ్యాసుని ద్వారా తెలియజేయబడింది. వ్యాసవచనం ప్రకారం **'యోజనానాం చతుష్షష్టిం నిమేషేణ త్రింశతం తథా అష్టత్రింశతి నిశ్చయం'** అంటే 1 సెకనుకు కాంతి 1 లక్షా 86 వేల మైళ్ళ వేగంతో ప్రయాణిస్తున్నదని సిద్ధాంతీకరించబడింది. ఇదేవిషయం 19వ శతాబ్దపు ద్వితీయార్థంలో మన భౌతికశాస్త్రవేత్తలు ధ్రువీకరించారు.

NASA, ESA వంటి అనేక అంతర్జాతీయ పరిశోధనా సంస్థల ద్వారా అనేక అధునాతన వైజ్ఞానిక పరికరాలతో కూడిన వ్యోమనౌకలు అంతరిక్ష ప్రయోగశాలలు నిరంతరం ఈ ఖగోళవిజ్ఞానం అంటే విశ్వరచనా రహస్యాలను పరిశోధించడానికి ప్రయత్నిస్తున్నాయి. 1977లో సంధించబడిన వోయేజర్ అనే NASA వారి వ్యోమనౌక ఇటువంటి పరిశోధనల్లో ముఖ్యమైంది. సౌరకుటుంబంలోని అనేక గ్రహా ఉపగ్రహాలను అధిగమిస్తూ 1936లో యురేనస్, 1989లో నెప్ట్యూన్ గ్రహాలను దాటింది. క్రీ.శ. 2070 వరకు అంతర నక్షత్ర ఆకాశాన్ని ఇది పరిశోధించగలదు. Mariner 10 అనే నౌక మార్చి 29, 1974లో బుధగ్రహానికి చేరువలో వెళ్ళగలిగింది. USSR యొక్క Venera 7 అనే నౌక డిసెంబర్ 15, 1970లో శుక్రగ్రహాన్ని సమీపించి ఛాయాచిత్రాలద్వారా అనేక విషయాలలో సమాచారం సేకరించింది. అలాగే జపాన్, కెనడా దేశాల సంయుక్త కృషితో Nazomi (జపానుభాషలో ఆశ-Hope) అనే నౌకద్వారా క్రీ.శ. 2003లో కుజుని గురించిన కొంత సమాచారం లభించింది. NASA, ESA ల సమిష్టి ప్రయత్నమైన Pioneer, Cassini అనే నౌకలు గురు, శుక్ర గ్రహాలను సందర్శించి వచ్చాయి. ఈ విధంగా 1957 నుండి USSR వారి Vega నౌకలు జపానువారి Sakagake, Suisei వంటి శతాధికమైన అనేక పరిశోధనాత్మకమైన Space laboratories ప్రయోగించి ఖగోళ విషయాలను సేకరించే ప్రయత్నం ఇంకా ఇంకా సాగుతూనే ఉంది. వీటిద్వారా తెలుసుకొన్న విషయాల లోని సంపూర్ణత, స్పష్టత దాదాపు శూన్యమనే చెప్పాలి. ఈ ప్రయోగాల ద్వారా సరియైన ఖగోళ విజ్ఞాన అవగాహన పొందడం – గగన కుసుమసాధన మాత్రమే.

మనకంటికి లేదా ఆధునిక వైజ్ఞానిక పరికరాలకు గోచరించే ఆకాశం లేదా ఖగోళం అసలున్నదానిలో అత్యంత సూక్ష్మాంశం. అసలు లెక్కలోనికి రానంత అతి స్వల్పం. మనం చూసే కొన్ని నక్షత్రాల కాంతి కొన్ని వేల కోట్ల కాంతి సంవత్సరాల పూర్వం వెలువడ్డది. వీటి ఛాయాచిత్రాలను విశ్లేషించడం ద్వారా ఏదో తెలుసుకోగలం లేదా తెలుసుకొన్నాం అనడం కేవలం హాస్యాస్పదం. అది ఒక్క భ్రమ. ఈ మధ్య వినవస్తున్న వాదన ఏమిటంటే (in the circle of scientists) 'చంద్రునిమీద ఇంకా మనుష్యుడు కాలుమోపలేదు. మనకు చిత్రాలలో చూపించేదంతా ఆధునిక విజ్ఞాన జన్యమైన మాయాజాలం మాత్రమే." దీనికి కారణం కేవలం రాజకీయ లేదా వ్యాపారపరమైన ప్రయోజనాలను ఆశించి కొన్ని ప్రభుత్వాల సంస్థలు కూడా అనేక నీతిబాహ్యమైన పనులకు పూనుకొంటున్నవి. అంతేగాక చెప్పుకోదగిన సంఖ్యలోని నేటి శాస్త్ర పరిశోధకులలో

నేటి నిజాయితీ కొరవడి కృత్రిమత, కాల్పనికతలు బాగా పేరుకుపోయి ఉన్నాయి. అందుకే శాస్త్ర పరిశోధనల వల్ల ఆశించిన ఫలితం పొందలేక పోతున్నాం. ముఖ్యంగా భూగోళ శాస్త్ర విషయంలో.

కొమ్మరెమ్మలు కావాలంటే ఆ కాయలు ఆధారమైన చెట్టు కాండాన్ని ఆశ్రయించి అధిరోహించాలి కానీ దాని నీడను ఆశ్రయించి అనుసరించరాదు కదా! అందుకే అనంత భూగోళవిజ్ఞాన రహస్యాలను ఛేదించడానికి, భేదించడానికి భారతీయులు ఎంచుకొన్న బాట వేరు. విశ్వదర్శనానికి దానికి ఆధారమైన ఈశ్వర దర్శనానికి మనవారి దారి వేరు. నేటి ఆధునికుల వైజ్ఞానికుల బాటలో ఆకాశానికి నిచ్చెనలు వేయడం (వ్యోమనౌకలు ఇత్యాదులు) ద్వారా భూగోళ విజ్ఞాన ప్రాప్తి అవుతుందనే పాశ్చాత్య, ఆధునిక, హేతువాదానికి భిన్నమైనది. మన శాస్త్రాలో, దృష్టిగోచరమైన ఈ విశ్వాన్ని పాంచభౌతిక మన్నారు. వస్తుతః దృష్టిగోచరమైన సృష్టికూడ ఉన్నదనేది సత్యం. ఇకపోతే, కనబడే ప్రపంచంలో - పృథ్వి - ఘన పదార్థానికి, నీరు-ద్రవపదార్థానికి, వాయువు - వాయువులకు, అగ్ని - విద్యుదయస్కాంత తరంగాలకు ప్రతీకలుగా గుర్తించవచ్చు. శాస్త్రాలలో ఉల్లేఖించిన ఆకాశ తత్వానికి సమానమైన పదార్థాన్ని మన శాస్త్రజ్ఞులు ఇంకా కనుక్కోలేదు. తెలుసుకోలేదు. ఘన-ద్రవ-వాయు-అగ్ని - ఆకాశ తత్వాలు ఒకదానికంటే మరొకటి సూక్ష్మమైన తత్వాలు. ద్రవపదార్థలక్షణాలలో ఘనపదార్థ పరిజ్ఞానం పెరుగుతుంది. వాయుస్థితి పరిశీలన ద్వారా ఘనద్రవాల అవగాహన పెరుగుతున్నది. అట్లే Electromagnetic radiator మరియు Spectrum ల పరిశీలన ద్వారా ఘనద్రవవాయు స్థితుల గూర్చిన విజ్ఞానం తుష్టిని పుష్టిని సంతరించుకొంటున్నది. అయినా, ఆకాశ తత్వ ఉనికి, ధర్మాలను గూర్చిన జ్ఞానం మన శాస్త్రజ్ఞులకు లేకపోవడం వల్ల మన విజ్ఞానం అసంపూర్ణంగానే ఉన్నది. పంచ భూతాలలో ఒకదానికి సంబంధించి పూర్తి అజ్ఞానం మన విజ్ఞానాన్ని 80 శాతముకే పరిమితం చేస్తున్నది. అందునా సూక్ష్మతరమైన ఆకాశతత్వ పరిజ్ఞాన రాహిత్యం వల్ల మిగిలిన 4 తత్వాల జ్ఞానం కూడా 50 శాతమే అయి ఉన్నది. తేజోతత్వం లేదా విద్యుత్తత్వాన్ని గూర్చి 19వ శతాబ్దపు చివరలోనే మన శాస్త్రజ్ఞులకు తెలియ వచ్చింది. ఆ విషయంలోనూ తెలియవలసినదెంతో ఉంది. కాబట్టి నేటి మన విజ్ఞానం అనేది Half knowledge మాత్రమే! 'Half knowledge is dangerous' అని నానుడి ఉన్నది కదా! అందువల్లనే నేటి వైజ్ఞానిక ప్రగతి వల్ల భౌతిక అభ్యుదయం కొంత వరకు లభ్యమైనా సుఖ సంతోషాలకు ఆధారప్రాయమైన శాంతి ఆనందం వంటి మూలభూత ప్రయోజనాలు సిద్ధించడం లేదు. పైపెచ్చు ఈ అసంపూర్ణమైన మిడిమిడి జ్ఞానం వల్ల హింస, ఉత్పాతం, వినాశనం, వైసర్గి అసంతులనం మొదలైన విపరీత పరిణామాలు సంభవిస్తున్నాయి. ఉపసంహారం తెలియని బ్రహ్మాస్త్ర ప్రయోగం లాంటిదే నేటి ఆధునిక శాస్త్ర విజ్ఞానం

మన వేదశాస్త్రాల ప్రకారం మన చుట్టూ ఉన్న ఈ భూగోళం లేదా విశ్వం భువర్లోక, సువర్లోక, మహర్లోక, జనోలోక, తపోలోక, సత్యలోకాలనే 6 ఆవరణలు కల్గియున్నది. వీటన్నిటికీ పైన, వీటన్నిటికీ ఆధారమైన చైతన్యశక్తి ఉంది. అదే పరంజ్యోతి. పరమాత్మ **లోకంబులు, లోకేశులు, లోకస్థులు తెగిన తుది నలోకంబగు పెంజీకటి** కవ్వల ఎవ్వండేకాకృతి వెలుగు - భాగవతం, నతద్భాస **యతే సూర్యో నశశాంకో న పావకః - యద్గత్వా నివర్తంతే తద్ధామ పరమం మమ - భగవద్గీత**. సూర్యుడు చంద్రుడు నక్షత్రాలకు అతీతమైన స్థూల సూక్ష్మ లోకాల కన్నింటికీ ఆవల ఉండునదే శుద్ధచైతన్య స్రోతస్సు. అదియే సర్వ సృష్టికి, సర్వ జ్ఞానానికి మూలం, ఆధారం. అక్కడి నుండి జ్ఞాన ప్రసరణ నిరంతరం జరుగుతూ ఉంటుంది. ఆ జ్ఞాన ప్రకంపనలు సమస్త విశ్వంలో-భూగోళంలో నిరంతరం నిత్యం సన్నిహితమై ఉన్నాయి. వాటిని గ్రహించడం ద్వారానే సరియైన జ్ఞానం - విజ్ఞానం మనకు లభిస్తాయి.

అనంత విశ్వాకాశంలో సూర్యచంద్రాది గ్రహ మండలం, అసంఖ్యాకమైన నక్షత్ర మండలాలు ఏవిధంగా వాటివాటి స్థితులలో అమరి లేదా అమర్చబడి ఉన్నవో ఆధునిక వైజ్ఞానికులకు సంపూర్ణంగా తెలియదు. ఈ ఖగోళ విషయంలో నేటి వైజ్ఞానికులకున్న జ్ఞానం చాలా తక్కువ. తెలియని అజ్ఞానం చాలా ఎక్కువ. ఈ విజ్ఞాన రహస్యాలను తెలుసుకోవడానికి బాహ్య ప్రయత్నాలేవీ ఫలించవు. అందుకే మన ఋషులు అంతర్ముఖులై ధ్యానించారు. జ్ఞాన విజ్ఞాన దర్శనం చేశారు. అదే సరైన మార్గం. ఆధ్యాత్మికశక్తితో నభోమండలంలో నక్షత్ర మండలాల్లో స్వేచ్ఛగా విహరించారు. వస్తుస్థితియొక్క ప్రత్యక్ష దర్శనం చేసి మనకు అమూల్య గ్రంథాల ద్వారా తెలియచేశారు. మన భారతీయ శాస్త్రాల ప్రకారం పంచ భూతాలలో ప్రతిదానికీ ఒక ప్రధానలక్షణాన్ని సూచించారు. ఆకాశతత్వానికి శబ్దం ప్రధాన లక్షణం.

**పృథ్వీ సగంధా సరసాస్తథాపః స్పర్శీచ వాయుః**
**జ్వలనం చ తేజః నభః స శబ్దం మహతా సహైవ**
**- ప్రాతఃస్మరణ**

**రసోఽహమప్సు కౌంతేయ ప్రభాస్మి శశిసూర్యయోః**
**ప్రణవః సర్వవేదేషు శబ్దః ఖే పౌరుషం నృషు**
**- భగవద్గీత 7అ. 8శ్లో.**

మన శాస్త్రాల్లో ప్రస్తావించిన శబ్దం కేవలం యాంత్రిక తరంగాలతో (Mechanical Waves) కూడిన శ్రవణేంద్రియ ప్రేరకమైన సాధారణ శబ్దం కాదు. ఇది ఆకాశతత్వంలో ముడిపడి ఉన్న శబ్దం - ఖగోళశబ్దం. ఇది ఆలోచనా తరంగం. It is a thought wave. ఈ శబ్దం భావయుక్తం-శక్తియుక్తం అయిన చైతన్య ప్రకంపనం. గంభీర ధ్యానస్థితిలో తురీయావస్థలో మాత్రమే అనుభవైకవేద్యం. ఈ విధంగా వినబడ్డ - తెలియబడ్డ శబ్దజ్ఞానసముదాయమే శ్రుతులు - పంచ వేదాలు. వేదం అంటే జ్ఞానం. ఈ వేదాలు అపౌరుషేయాలు. సర్వవిజ్ఞానమయాలు. ఎల్లవేళలా ఆకాశంలో నిక్షిప్తాలు. సంక్షిప్తాలు. ఎవరి ప్రమేయం లేకుండా సహజంగానే ఆకాశతత్వ సంబంధితాలు. ఈ జ్ఞానభాండాగారమైన వేదమే తత్వప్రమాణంగా శబ్ద ప్రమాణంగా న్యాయశాస్త్రం (Indian logic) అంగీకరించింది. మంత్ర ద్రష్టలు - వైదిక జ్ఞానదాతలు అయిన ఋషులు విన్న వేదమంత్రాలు ఆకాశతత్వ సమాయుక్తాలే. ఖగోళ విజ్ఞానాలే.

ఏవిధంగానైతే మనచుట్టూ ఉన్న గాలిలో లేదా ఆకాశంలో టి.వి., రేడియో తరంగాలలో మాట, పాట, ఆట, బొమ్మ, భావం సన్నిహితంగా ఉన్నాయో ఆవిధంగానే ఈ ఆకాశతత్వ చైతన్య శబ్దతరంగాల ద్వారా సర్వ విజ్ఞానం మనకు అత్యంత దగ్గరలో అందుబాటులో ఉంది. ఈ ఖగోళ విశ్వవిజ్ఞాన సముపార్జనకు కావల్సిన టి.వి. లేదా రేడియో మన శరీరం. మనస్సు మాత్రమే. టి.వి. సాధనం స్విచ్ ఆన్ చేసి సరిగా ట్యూన్ చేయడం అంటే ఏకాగ్రతతో ధ్యానమగ్నులవడం. వ్యాల్యూమ్, బ్రైట్‌నెస్, కాంట్రాస్ట్ వంటి కంట్రోల్స్ సరిచేయడం అంటే ధారణ, ప్రత్యాహారాది సహాయంతో సమాధి స్థితిని సరైన పద్ధతిలో అందుకొని తురీయావస్థను (భావాతీతావస్థను) చేరుకోవడం. ఇంకోవిధంగా చెప్పాలంటే ఏవిధంగా అయితే ఎక్స్-రేస్ ను ఉత్పత్తి చేయడానికి అత్యల్ప పీడనం అధిక ఓల్టేజి అవసరమో, అదేవిధంగా యమనియమాది సాధనద్వారా సాత్విక ఆహార విహారాది నియమాల ద్వారా సాధన చేసి మనదేహం అనే ఉత్సర్గనాళంలోనుంచి ఖగోళ విజ్ఞాన తరంగాలను ప్రతిఫలింపచేయడం.

పై పరిశీలన ద్వారా తెలిసేదేమంటే సర్వ విజ్ఞానానికి మూలభూతమైంది - ఆధారం అయింది ఖగోళవిజ్ఞానం. ఈ జ్ఞానం నిరంతరం నిత్యమై సత్యమై ఆకాశతత్వంలో శబ్దరూపకమైన చైతన్య ప్రకంపనాశక్తిగా ఆలోచనా తరంగాలుగా మన చుట్టూ ఉంది. ఇదే అసలైన ఖగోళ విజ్ఞానం. ఈ విజ్ఞానాన్ని గ్రహించడానికి ముక్తమనస్సుతో

(Without any preconditioning or biasing) ప్రశాంతమనస్సుతో ధ్యానమగ్నులవడం ఒక్కటే మార్గం. అటువంటి ఆలోచనారహిత స్థితిలో ఈ శబ్దజ్ఞానం కల్గుతుంది. అంటే Knowledge flows in Nay! Knowledge rushes in. అంతశ్చేతనలోకి డైరెక్ట్‌గా జ్ఞానం - విజ్ఞానం ట్రాన్స్‌ఫర్ అవుతుంది. ఈ ప్రక్రియ జరగాలంటే శ్రద్ధ, ఏకాగ్రతలతో కూడిన నిరంతరమైన సాధన అవసరం. నియమబద్ధ శుద్ధ సాత్విక ఆహారం అత్యంతావశ్యకం. ఇది చర్చల ద్వారా కాక కేవలం అనుభవం ద్వారా మాత్రమే పొందగల్గిన విధి విధానం.

**ఓం శాంతిః శాంతిః శాంతిః**

# ధర్మో రక్షతి రక్షితః

**బి. సురేష్ లాలు**

ధర్మాన్ని రక్షించండి, అది మిమ్మల్ని రక్షిస్తుంది అనేది ఆర్షవాక్యం. ధర్మమంటే ఏమిటి? ధర్మం ఎలా ఆచరించాలి? ధర్మాచరణకు సరైన మార్గమేది? ధర్మానికి మూలమేది? ధర్మాన్ని రక్షించడమంటే ఎలా? సనాతన ధర్మమేది? మొదలైన ప్రశ్నలు ధర్మసందేహాలైనా వాటిని గూర్చి తెలుసుకోవడానికి ప్రయత్నించడం ధర్మమే.

ధర్మమంటే, **ధారణాత్ ధర్మమిత్యాహుః ధర్మో ధారయతే ప్రజాః** - వేదం ధర్మమూలం. **వేదోఖిలోహి స్మృతౌ** అన్నట్లు సకల ధర్మాలు వేదాలవల్లనే తెలిసాయి. ధర్మమెలా ఆచరించాలంటే, ధర్మంపైనే బుద్ధి లగ్నం చేయాలి. ఆ బుద్ధి లేనివాడు నిజంగా శోచనీయుడు. క్షేమేంద్రుడు వచించినట్లు,

**అంధస్య ఏవ శ్రుత వర్జితోయః**
**శఠస్య ఏవార్థ నిరర్థకోయః**
**మృతః స ఏవాస్తి యశో న యస్య**
**ధర్మే న ధీర్యస్య స ఏవ శోచ్యః**

– కన్నులు లేనివాడు అంధుడు కాడు. విద్యా విహీనుడే అంధుడు. రహస్యంగా అపకారం చేసేవాడు శఠుడు గాడు, అడిగినవానికి ఉపయోగించని వాడే శఠుడు. ప్రాణాలు పోయినవాడు మరణించిన వాడు కాడు, దానాదుల వలన కలిగిన మంచిపేరు లేనివాడే మృతుడు అలాగే, ధర్మబుద్ధి లేనివానిని గురించి మాత్రమే మనం అయ్యో! అని దుఃఖించాలి. అంటే, అధర్మబుద్ధి అవశ్యం శోచనీయుడు.

అంతేకాదు, ధర్మం కాని మార్గంలో పొందిన ధనంతో కప్పిపుచ్చిన లొసుగు దాగనే దాగదు.

**ధనే నా ధర్మ లబ్ధేన యచ్ఛిద్ర మపి ధీయతే**
**అ సంవృతం తద్భవతి తతోన్యదవ దీర్యతే**

అని విదురనీతి. దానవలన లొసుగదియు చెల్లాచెదురవుతుంది. అందుకేనేమో, చతుర్విధ పురుషార్థాలలో ధర్మానికి అగ్రతాంబూలం లభించింది.

**యతోభ్యుదయ నిశ్రేయస సిద్ధిః స ధర్మః.** అభ్యుదయ సిద్ధి కారిణియే ధర్మమన్నారు. నిశ్చలమైనది కూడా ధర్మమొక్కటే.

**చలా లక్ష్మీశ్చలాః ప్రాణాః చలం జీవిత యౌవనమ్**
**చలాచలే చ సంసారే ధర్మ ఏకోహి నిశ్చలః**
(భర్తృహరి, వైరాగ్యశతకమ్)

అందరూ అతిముఖ్యమైనదనుకొనే లక్ష్మి స్థిరమైనది కాదు, చంచలమైనది ప్రాణాలూ చంచలమైనవే. **జీవితమూ, ఆ జీవిత సౌభాగ్యాలు,** అనుభవించడానికి సాధనమైన యవ్వనమూ చంచలమైనవే. సంసారమే చలాచలమైనది. **అంటే,** స్థిరంగా కనిపిస్తుంది కాని నిజానికి అస్థిరమైనది. అస్థిరమైనదే కాని, చచ్చినా వదిలి పెట్టదు కనుక, అచలమైనది కూడాను. కనుక నిశ్చలమైనది ధర్మమొకటే. దానినే ఉపాసించ మంటున్నాడు భర్తృహరి.

ధర్మపరులు పైకి దుర్బలులుగా కనిపించవచ్చు, కానీ, వృద్ధి పొందేవారు ధర్మపరులే.

**ఏకైవా గౌ, స్త్రియస్సింహీ పంచవ్యాఘ్రాః ప్రసూతిభిః**
**అధర్మోనన్త సంతానో ధర్మః సంతాన వర్ధనః**

– గోవు సాధువు, ఎవరి జోలికీ పోదు అంతేకాదు అందరి ప్రాణాలూ నిలుపుతుంది. అట్టి ఆవు ఈనేది ఒక దూడనే. క్రూరజంతువులైన సింహాలు మూడేసి పిల్లలనూ పెడతాయి. కాని, గోజాతి వృద్ధి పొందుతున్నది.

(ప్రస్తుతం అల్సేషియన్ వంటి కుక్కలు ఈ జాతికూడా నశించు చుండడం గర్హనీయం.) క్రూరజాతి నశిస్తున్నది. కనుక, అధర్మపరుల సంతతి నశిస్తుంది. ధర్మపరుల సంతానం వృద్ధిపొందుతుంది. ధర్మాన్ని విడిచిపెట్టే సర్వభ్రష్టత్వం కలుగుతుందని విదురనీతి.

**ధర్మార్థౌ యః పరిత్యజ్య స్యాదింద్రియ వశానుగః**
**శ్రీప్రాణ ధనదారేభ్యః క్షిప్రం స పరిహీయతే**

-ధర్మాన్ని, అర్థాన్ని జారవిడుచుకొని యింద్రియాలు త్రిప్పినట్లు తిరిగేవాడు ఒక్కపెట్టున ఐశ్వర్యాన్ని, ప్రాణాన్ని, ధనాన్ని, భార్యను కూడా కోల్పోతాడు. నిజమే, సనాతన ధర్మమేది అంటే సత్యం వద ధర్మంచర - ఉపనిషద్వాణి ననుసరించి, ధర్మాచరణకు మొదటిమెట్టు సత్యం పలకడమేనని తెలుస్తోంది.

**సత్యం బ్రూయాత్ ప్రియం బ్రూయాత్**
**నబ్రూయాత్ సత్యమప్రియం**
**ప్రియంచ నానృతం బ్రూయాత్**
**ఏషధర్మ సనాతనః**

- సత్యమే మాటలాడాలి. ప్రియమైనదే పలకాలి. అప్రియమైన సత్యాన్నిమాటలాడరాదు. అలాగని, ప్రియమైన అసత్యాన్ని కూడా పలకరాదనుటయే సనాతన ధర్మం.

గీతాచార్యుడు ప్రవచించినట్లు

**శ్రేయాన్ స్వధర్మో విగుణః పరధర్మాత్ స్వనుష్ఠితాత్**
**స్వధర్మే నిధనం శ్రేయః పరధర్మో భయావహః**

- చక్కగా అనుష్ఠింపబడిన పరధర్మం కన్నా గుణరహితమైన స్వధర్మమే మేలు. ఆచరణకు అనుచితమైన పరధర్మంలో మనుట కన్నా స్వ (సు) ధర్మంలో చావే మిన్న. కావున.

ధర్మమార్గాలకెల్లా పరమోత్కృష్టమైనది ఆంధ్ర మహాభారతంలోని శాంతి పర్వంలో కవి బ్రహ్మ ఇలా అంటాడు.

**ఒకులేయవి యొనరించిన**
**నరవర యప్రియము తన మనంబునకగు దా**
**నొరులకు నవి సేయకునికి**
**పరాయణము పరమధర్మ పథముల కెల్లన్.**

- ధర్మాలు అనంతాలు. అన్నింటినీ చెప్పటం, ఆ అతిశేషునికైనా అశక్యమే. దిక్సూచకంగా చెప్పిన విషయాలను బట్టి మానవుడు ఊహాపోహ విచక్షణా జ్ఞానం పొందుతాడు. ఉత్తమ పురుషుడౌతాడు. పురుషోత్తముడు కావడానికది ఒక ప్రత్యేక అర్హత అయినే జయిత్రీ వరిస్తుంది.

**యతోధర్మః తతోజయః, ధర్మం శరణం గచ్ఛామి**

# వృక్షో రక్షతి రక్షితః

శ్రీనివాస శర్మ

వృక్షాన్ని రక్షించినట్లయితే అది మనలను రక్షిస్తుంది అని ఆర్యోక్తి. మనలో చాలామందికి సందేహం రావచ్చు. అది మనలను ఎలా రక్షిస్తుందని, దానికి ప్రాణమే లేదు కదా? కదలలేదు కదా! అని. ఇటువంటి విషయాలకు సమాధానంగా ఈ క్రింది విషయాలను పరిశీలించవచ్చు.

వృక్షానికి ప్రాణమున్నట్లు వైజ్ఞానికవేత్తయైన జగదీశ్ చంద్రబోస్ పేర్కొన్న విషయం అందరికీ తెలిసిందే. మానవుడు స్వార్థపరుడు. తనకు లాభం జరుగుతుందంటే ఏ పని చేయడానికైనా వెనుకాడడు. మనం నిత్యజీవితంలో ఎన్నో ఇలాంటి విషయాలను చూస్తున్నాం. కాని వృక్షం మాత్రం నిస్వార్థంగా మానవుని ప్రేమిస్తూనే ఉంది. ఈ విషయంలో ఈ శ్లోకాన్ని ప్రమాణంగా స్వీకరించవచ్చు.

**ఛేత్తురపి సంప్రాప్తం ఛాయాపుష్పఫలాదిభిః**

**పూజయన్త్యేవ తరవో మునివత్త్వేష వర్తినాః**

మునిలా, తనను నరికి వేస్తాడని తెలిసినప్పటికీ నీడతో ఫలపుష్పాలతో వృక్షం నరికేవాడిని పూజిస్తూనే వుంటుంది. ఇదే వృక్షం యొక్క గొప్పతనం. అందుకే భర్తృహరి పరోపకార పద్ధతిని చెపుతూ ప్రప్రథమంగా వృక్షాలనే ఉదహరించినాడు.

**పరోపకారాయ ఫలంతి వృక్షాః** (పరోపకారమునకే వృక్షములు ఫలించుచున్నవి)

ఈ ఉపకారాన్ని ఈ విధంగా గ్రహించవచ్చు. భారతీయ సాహిత్యంలో వనస్పతులకు, ఓషధులకు గొప్ప స్థానం కల్పించబడింది. వేదాదులందు వీనియొక్క వర్ణనం మనం చూడవచ్చు. ఈ వనస్పతులు, ఓషధులు (మానవ) (జన) ప్రాణి జీవనం కొరకు, వాతావరణ పరిరక్షణ కోసం, కాలుష్య నివారణకోసం, వృష్టికోసం, సస్య పరిరక్షణ కోసం, నిత్యజీవితంలో ఎంతగానో ఉపయోగపడుతున్నాయి. జన్మమొదలు జీవనపర్యంతం ఏదోవిధంగా సర్వప్రాణులకు వనస్పతులు, ఓషధులు ఉపయోగపడుతూనే ఉన్నాయి. ఆధునిక కాలంలో కూడా వీటియొక్క గొప్పతనం తెలుసుకొని వైజ్ఞానికులు వీటి సంరక్షణ కోసం ఎన్నో ప్రయత్నాలు చేస్తూనే ఉన్నారు.

పూర్వకాలంనుండి నేటివరకు ఈ వృక్ష వనస్పతి ఓషధులను పరిశీలించినట్లైతే వీటిలో చాలా నశించాయనే చెప్పవచ్చు. ఈ వనస్పతులు నశించడం వల్లనే మానవులకు తెలియని రోగాలు వస్తున్నాయని చెప్పడంలో ఇసుమంత సందేహం కూడా లేదు. మానవులకు రోగోపశమనాదులయందు గృహకార్యాలందే కాక ఈ ఓషధి - వనస్పతి - వృక్షాలన్నీ వ్యవసాయాది రంగాల్లో కూడా ఉపయోగించబడుతున్నాయి. పూర్వకాలంలో రైతులు పైవాటిని ఉపయోగించి సస్యాన్ని అభివృద్ధిని గావించి మంచి ధాన్యాన్ని పొందుతూ వ్యవసాయం చేసేవారు. దీనివల్ల వారు అనుకున్న ధాన్యమును పొందేవారు. దీనవల్ల భూమికూడ సారవంతంగా ఉండేదనే చెప్పవచ్చు. నేటికాలంలో రైతులు రసాయనిక పదార్థాలను వాడుతూ సస్యవర్ధనానికి ప్రయత్నిస్తున్నారు. దీనివల్ల ఎక్కువ లాభం పొందినప్పటికీ, భూమిలో సారం తగ్గి, రసాయనిక ధాన్యాలను తినడం వల్ల ప్రాణికోటి అస్వస్థతకు గురి అవుతూనే ఉంది. అందువల్ల ప్రతి ఒక్కరు వృక్షాదులను రక్షించి, సస్యాదులలో, నిత్యం ఉపయోగించే ఎరువుల్లో వాటిని వినియోగం చేసినట్లయితే ఆరోగ్యవంతులై సమాజసేవకు తోడ్పడగలుగుతారు. కేవలం ప్రాణికోటినే కాకుండా, నిత్యం

ఆరోగ్యం ప్రసాదించే సూర్యుని కూడా బాధనుండి ఈ వృక్షాలు రక్షిస్తున్నాయని ఈ క్రింది శ్లోకం వల్ల తెలుసుకోవచ్చు.

**యథాసుపుత్రః కులముద్ధరేత్**
**యథాబీజ్యాః స్వయము ప్రయత్నాత్**
**తథాత్ర వృక్షాః ఫలపుష్ప భారాః**
**థం స్వామినం నరకాదుద్ధరన్తి**

(మంచి సంతానం ప్రయత్నం చేసి, కులాన్ని ఉద్ధరిస్తాడో ఆ విధంగానే వృక్షాలు కూడా తమ ఫల పుష్పాలతో సూర్యుణ్ణి నరకం నుండి రక్షిస్తాయని భావం) అంటే ఓజోన్ పొరను రక్షిస్తున్నాయని చెప్పవచ్చు.

అందుకే మన పూర్వీకులు సప్తసంతానాల్లో వృక్షాలను నాటడం కూడా ఒక సంతానంగా పేర్కొన్నారు.

**అపుత్రస్య పుత్రత్వం పాదపా ఇహకుర్వతే**
**యత్నేనాపి చ రాజేంద్ర అశ్వత్థారోపణం కురు**

పూర్వకాలంలో ప్రతి ఒక్కరు కూడా, వృక్షాలను నాటి వాటిని తమ సంతానంవలె కాపాడేవారు. మనం ఇంతకాలం జీవిస్తున్నామంటే వారి పుత్ర ప్రేమనే. కేవలం ప్రజలే కాక రాజులు కూడా తమ రాజ్యాల్లో ఉద్యానవనాలను, మార్గానికి ఇరుప్రక్కల కూడా చెట్లను నాటించేవారు. ఇది భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొనే వారు చేసిన గొప్పపని. నేడు ఉన్న అడవులను, ఊర్లలో, నగరాలలో ఉన్న చెట్లనన్నీ నరికి మానవుడు తనకు తానే గోతి త్రవ్వుకొని మానసిక ఆందోళనకు గురియై నానా కష్టాలను అనుభవిస్తున్నాడు. వృక్షాలు కేవలం భూమికి ఉన్నవాళ్ళకే కాకుండా దేవతలకు పితరులకు కూడా ఎంతో మేలు చేస్తున్నాయి. ఈ విషయాన్నే ఈ విధంగా గ్రహించవచ్చు.

**పుష్పైః సురగణాః సర్వే ఫలైశ్చ పితరస్తథా**
**ఛాయయా మే మనుష్యాస్తు పశుపక్షి మృగాస్తథా**

కేవలం వృక్షాలే కాకుండా వాటి పత్రాలు, ఫలాలు, నీడ, మూలం, వల్కలం, కట్టె మొదలైన భాగాలు కూడా ఇతరులకు ఉపకరించేవే.

**పత్రపుష్ప ఫలచ్ఛాయా మూల వల్కల దారుభిః**
**పరేషా ముపకుర్వన్తి తారయన్తి పితామహాన్**

ధర్మశాస్త్రంలో చెప్పిన పంచమహాయజ్ఞాలు మానవుడు నిర్వర్తించడం లేదు కాని, వృక్షాలు పంచ యజ్ఞ (సంస్కారాన్ని)ములను నిర్వర్తిస్తున్నాయి.

**ఇంధనార్థం యథాశీతనుష్ణనోత్రం తదుచ్యతే**
**ఛాయా విశ్రామపథికైః పక్షిణాం నిలయేన చ**
**పత్రమూల త్వగాదీంశ్చ ఔషధార్థంచ దేహినామ్**
**ఉపకుర్వన్తి వృక్షస్య పంచయజ్ఞః స ఉచ్యతే**

పొయిలో కట్టెలకు, అగ్నిహోత్రానికి, బాటసారుల నీడకు, పక్షుల నిలయాలకు, పత్రమూల చర్మాలు ఔషధాలు ఉపయోగపడుతూ ప్రాణులకు ఎంతగానో ఉపకరిస్తున్నాయి. ప్రకృతి ప్రసాద వృక్షాలు పెంచడం వల్ల మానవునికి ఎన్నో ప్రయోజనాలు చేకూర్చుతున్నాయి వృక్షాలు సూర్యునికి ఎంతో మేలు చేస్తున్నాయి. సూర్యుని నుండి కూడా ప్రాణులను రక్షిస్తున్నాయి. వృక్షాలను పెంచడం వల్ల ఓజోన్ పొరను రక్షించుకోవచ్చు. ఓజోను పొరను రక్షించుకోవడం వల్ల ప్రాణులకు రోగాదులు రాకుండా, ప్రకృతి భీభత్సాలు జరుగకుండా కొంతవరకు అరికట్టవచ్చు. వృక్షాలు లేకపోవడం వల్ల ఎండ వేడిమి పెరుగుతుంది. ఎండతాకిడి ప్రాణికి దుష్ట ఆలోచనలను కలిగిస్తుంది. దాని ఫలితంగా ప్రాణి దుష్కార్యాలు చేస్తుంది. దానివల్ల సమాజంలో మంచి అనే దానికి స్థానం ఉండదు. నేడు సమాజంలో ప్రతివ్యక్తి కూడా ఇంచుమించు మానసిక ప్రశాంతత కోల్పోయి దుష్టాలోచనలు చేస్తూ, దుర్మార్గంగా ప్రవర్తిస్తూ, ఇతరులకు ఆటంకం కల్గిస్తూనే ఉన్నాడు. ఇటువంటి

వాతావరణాన్ని పోగొట్టుకోవడానికి కూడా వృక్షాలు అవశ్యకమౌతాయి.

విద్య విషయాన్ని ఆలోచించినట్లయితే పూర్వ కాలంలో, నైమిశాది అరణ్యాలే విద్యకు నిలయాలు. ప్రాచీన సాహిత్యాన్ని పరిశీలిస్తే సర్వ విద్యలకు నిలయాలు నైమిశాది అరణ్యాలే. ఇక్కడే విద్య చక్కగా అబ్బేది. అంటే ప్రకృతి ప్రశాంతత వల్ల మానవుడు ఎక్కువ విషయాలను తన మేధస్సులో ఉంచుకోగలుగుతాడు. పూర్వకాలంలో చతుర్దశ విద్యలను కూడా అభ్యసించేవారు. ఈ చతుర్దశ విద్యలను ఎక్కడ బోధించేవారు అని మనం ఒకసారి వెనుతిరిగి ఆలోచిస్తే ఆశ్రమాలు మొదలైనవి మనకు గోచరిస్తాయి. ఇప్పటికీ ఉత్తరభారతాన్ని చూస్తే ఆశ్రమాలన్నీ గురుకులాలే. ఇక్కడ మానసిక ప్రశాంతత ఉండడం వల్ల విద్యను చక్కగా గ్రహించడానికి వీలవుతుంది. వీటిని పూర్వకాలంలో తపోవనాలని కూడా పిలిచేవారు. నాగానందమనే నాటకంలో నాయకుడు చెప్పిన మాటలను మనం ఈ క్రింది విధంగా గ్రహించవచ్చు.

**మధురమివ వదంతి స్వాగతం భృంగశబ్దైః**
**నతి మివ ఫలనమ్రైః కుర్వతేమీ శిరోభిః**
**మమ దదత ఇవార్ఘ్యం పుష్పవృష్టీః కిరంతః**
**కథమతిథి సపర్యాం శిక్షితాః శాఖినోఽపి**

(నాగానంద 1-12)

అతిథులకు సపర్యలు ఏవిధంగా చేయాలో ఇక్కడ చెట్లకు కూడా తపస్వులు నేర్పినట్టున్నారే. ఎంత ఆశ్చర్యం? ఇవి తుమ్మెదల ఝంకారాలతో నాకు మధురంగా స్వాగతం పలుకుతున్నాయి. ఫలభారంతో వంగిన శీర్షాలు నమస్కరిస్తున్నట్టున్నాయి. పూలను జడివానలా కురిపిస్తూ నాకు అర్ఘ్యపాద్యాలు ఇస్తున్నట్టున్నాయి. ఇక అతిథి సపర్యను ఈ చెట్లకు ఎవరు నేర్పారో, ఎలా నేర్పారో అని నాయకుడు ఆశ్చర్యపోతున్నాడు.

అభిజ్ఞాన శాకుంతల శ్లోక చతుష్టయంలో ఒక శ్లోకాన్ని పరీక్షించినట్లయితే ఆశ్రమ వాసులకు చెట్లపై ఉండే ప్రేమ వెల్లడి అవుతుంది.

పాతుం న ప్రథమం జలం యుష్మాస్వపీతేషుయా
నాదత్తే ప్రియమండనాపి భవతాం స్నేహేన యా పల్లవమ్
ఆద్యేవః కుసుమ ప్రసూతి సమయే యస్యాః భవత్యుత్సవః
సేయం యాతి శకుంతలా పతిగృహం సర్వై రనుజ్ఞాయతామ్

శకుంతల మొదట వృక్షాలకు నీరు పోసిన తరువాతనే తాను నీళ్ళు తాగేది. వృక్ష పల్లవాలను అలంకారంగా ధరించవచ్చినప్పటికీ వాటిపై ఉండే ప్రేమ వల్ల ధరించేది కాదు. వృక్షం మొట్టమొదటగా పుష్పిస్తే సంతోషించే వ్యక్తి శకుంతలయే. అటువంటి శకుంతల ఇప్పుడు భర్తృగృహం వెళ్తుంది, మీరంతా అనుజ్ఞ ఇవ్వండని ఆ చెట్లతో కణ్వుడు చెప్తాడు. దీనిని బట్టి మహర్షులకు, ఆశ్రమవాసులకు చెట్లతో ఉండే సాన్నిహిత్యం అర్థం అవుతుంది.

నానావీర్యా ఓషధీర్యా బిభర్తి (12-1-2) మాతరం ఓషధీనామ్

నానావీర్యవంతాలైన ఓషధులను భూమి ధరిస్తుంది. భూమిపై మనుష్యులు నివసిస్తున్నారు. స్వధయా అన్నేన మర్త్యాః యో గంధః పృథివీ సంబభూవ యం బిభ్రత్యోషధయః (12.1.23 అ.వే) యస్యాం వృక్షావానస్పత్యాః ధ్రువా తిష్ఠంతి విశ్వః - ఈ భూమి ఓషధులను ధరిస్తున్నది. వనస్పతులను కూడా ధరిస్తున్నది. ఇక్కడ వనస్పతులు, ఓషధులు అని రెండు రకాలుగా చెప్పబడింది. వీటిలో ఓషధులు అంటే -

**ఓషధ్యః ఫలపాకాన్తా బహుపుష్ప ఫలోపగాః**

ఓషధులంటే ఫలంతో అంతమయ్యేవి. అంటే అవి ఫలాన్ని ఇచ్చిన తర్వాత అవి జీవించి ఉండవు. ఉదా: వరి, గోధుమ, ఆవ, జీలకర ఇత్యాదులు. మనం నిత్యజీవితంలో ఉపయోగించే ధాన్యరాశికి చెందినవన్నీ ఓషధులే. ఇవన్నీ ఔషధాలలో ఉపయోగింపబడేవే.

వనస్పతులంటే –

**అపుష్పాః ఫలవన్తోయే తే వనస్పతయః స్మృతాః**

(పూలు లేకుండా పండ్లనిచ్చే వృక్షాలన్నీ వనస్పతులు అని పేర్కొనబడినాయి) రావి, మేడి, మర్రి పనసాదులు. వీటిని ఔషధాలలో మరియు యజ్ఞాలలో సమిధలుగా ఉపయోగిస్తారు. మిగతా చెట్లన్నీ మానవునికి ఏదో ఒక రూపంలో ఉపయోగపడుతూనే ఉన్నాయి.

వృక్షాలంటే పూలు పూస్తూ కాయలు కాసేవన్నీ వృక్షాలుగా పేర్కొన్నారు. వీటి విభాగాలను చేసి మన పూర్వులు తమ వైదుష్యాన్ని ప్రకటించుకొన్నారు. ఓషధ – వనస్పతి – వృక్షాలే కాక గుచ్ఛ గుల్మ తృణ జాతులను, లతలను, వీరుధాలను కూడా పేర్కొన్నారు. ఇవన్నీ కూడా ప్రాణికోటికి ఎంతగానో ఉపయోగపడుతూనే ఉన్నాయి.

వృక్షాలు మామిడి, జంబూ, వేప మొదలైనవి. మల్లికాదులు గుచ్ఛాల జాతికి చెందినవి. ఇక్షు మొదలైనవి గుల్మాల జాతికి చెందినవి. కూష్మాండ, ఉర్వారుకాదులు ప్రతనములు. వృక్షాలను ఆశ్రయించి పాకేవి వల్లీ జాతికి చెందినవి. కాబట్టి మనవారు వృక్షాలకు సంబంధించిన విషయంలో సూక్ష్మ భేదాన్ని గ్రహించి వాటిని ప్రత్యేక తెగలుగా విభజించినారు. ఇవన్నీ విశ్వ జనీనతకు కారణాలని చెప్పవచ్చు.

ఇంత గొప్పతనం కల్గిన ఈ వృక్షాదులను రక్షించాల్సిన బాధ్యత అందరిపైనా ఉంది. కులవృద్ధిని కోరేవాడు చెట్లను నరక కూడదని శాస్త్రం చెపుతుంది. ఇక్కడ కులశబ్దానికి వంశం అనే అర్థం తగదు. కులం అంటే సమూహం లేదా సమాజం.

**తస్మాన్నచ్ఛేదయేత్ వృక్షాన్ సుపుష్ప ఫలితాన్ కదా**

**యదీచ్ఛేత్ కులవృద్ధిఞ్చ ధనవృద్ధిఞ్చ శాశ్వతీమ్**

ఇదివరలో చెప్పినట్లుగా చెట్లను నరకటం వల్ల వాతావరణ కాలుష్యం ఏర్పడి, దానివల్ల రోగాల పాలవుతారు. రోగాలవల్ల ధనం కూడా ఖర్చవుతుంది. ఇ ఈ రెండింటి వృద్ధిని కోరేవారు వృక్షాలను నరక కూడదని భావం.

అందువల్లనే మన పూర్వులు వృక్షాలను విష్ణు, రుద్ర, బ్రహ్మ స్వరూపులుగా భావించినారు.

**అశ్వత్థ రూపో భగవాన్ విష్ణు రేవ నసంశయః**

**రుద్రరూపో వటస్తద్వత్ పలాశా బ్రహ్మరూపధృక్**

రావిచెట్టు విష్ణురూపమని, మర్రి రుద్రరూపమని మోదుగ బ్రహ్మరూపమని చెప్పినారు. వీటి దర్శన స్పర్శనాదుల వల్ల రోగాలు నయమవుతాయని కూడా చెప్పినారు. ఈ విషయాన్ని ఈ క్రింది శ్లోకంలో గ్రహించవచ్చు.

**దర్శన స్పర్శన సేవాసు తేవై పాపహారాస్స్మృతాః**

**దుఃఖప్రద్వ్యాధి దుష్టానాం వినాశకారిణో ధ్రువమ్**

ఇక్కడ పాపశబ్దానికి వ్యాధి అనే అర్థాన్ని గ్రహించవచ్చు.

పైన చెప్పినవాటిని పరిరక్షించి, నూతనంగా వృక్షాదులను నాటితే అవి (మానవుని) నాటిన వారినే కాక తరతరాల వారిని. సమాజాన్ని కూడా రక్షిస్తాయి.

**అశ్వత్థమేకం పిచుమర్దమేకం**
**న్యగ్రోధమేకం దశపుష్పజాతీః**
**ద్వే-ద్వే తథా దాడిమ మాతులుంగే**
**పంచామ్రరోపీ నరకం న యాతి**

రావిచెట్టును, వేపచెట్టును, మేడిచెట్టును పది పూలజాతి మొక్కలను, రెండు రెండు దానిమ్మ మాతులుంగ వృక్షాలను పెంచినవారికి నరకం సంభవించదని పై శ్లోక భావం.

వృక్షాలగొప్పతనం :

ఛాయామన్యస్య కుర్వన్తి తిష్ఠంతి స్వయమాతపే
ఫలాన్యపి పరార్థాయ వృక్షాః సత్పురుషాః ఇవ

వృక్షాలు నీడను ఇతరులకు ఇస్తూ స్వయంగా ఎండను భరిస్తాయి. ఫలాలను ఇతరులకు ఇస్తూ తాము సత్పురుష సామ్యాన్ని చాటుకుంటున్నాయి. కొన్ని వృక్షాల వల్ల భూగర్భజలాలను కూడా తెలుసుకోవచ్చు. ఇంకా వాతావరణ కాలుష్యాన్ని, సత్సంతానాన్ని, ఆరోగ్యాన్ని, మనశ్శాంతిని కూడా పొందవచ్చు. ఒక్కమాటలో చెప్పాలంటే ప్రాణి పుట్టినప్పటినుండి గిట్టేవరకు కూడా పరోక్షంగా వృక్షజాతులు ఉపయోగపడుతూనే ఉన్నాయి.

దేవతలను, పితరులను కూడా వృక్షాల ద్వారానే సంతోష పెట్టుచున్నారు. (అంటే అగ్నిహోత్రాదుల ద్వారా) అంతను పూర్వకాలంలో వివిధ యాగాలలో ఆ యా సమిధలు వాడే కాలుష్య నివారణ, వర్షాదులను పొందేవారు. రఘువంశం పరిశీలించినట్లైతే –

దుదోహ గాం స యజ్ఞాయ సస్యాయ మఘవా దివమ్
సంపద్వినిమయేనోభౌ దధతుర్భువన ద్వయమ్

దిలీపుడు యజ్ఞాలు చేసి ఇంద్రుని సంతోష పెట్టగా ఇంద్రుడు వృష్ట్యాదుల నిచ్చి రాజ్యాన్ని సుభిక్షంగా ఉంచి దిలీపుని సంతోషపెట్టేవాడు. ఈ విధంగా అటు దేవతలు, ఇటు రాజులు కూడా పరస్పర సహకారాలతో అటు స్వర్గాన్ని, ఇటు భూలోకాన్ని కూడా రక్షగా కాపాడేవారు. ఈ విధంగా వృక్షాలపై పూర్వీకులకున్న భక్తివిశ్వాసాలు ఇప్పుడు మనకు ఉంటే ఈ దేశం సుభిక్షంగా ఉండి ఈ అలజడులు తగ్గి ప్రతి ఒక్కరూ మానసిక, శారీరక సంతోషాలతో ఉంటారు.

# వేదాలలో గణిత విజ్ఞానం

రేమెళ్ళ అవధానులు

వేదమంటే జ్ఞానమని అర్థం. తెలుసుకొందామనుకొనే జిజ్ఞాసువులకు కావలసిన ఏ రకమైన విషయజ్ఞానమైనా అంటే పారమార్థికమైనదైనా, లేక లౌకికమైనదైనా ఇక్కడ లభిస్తుందని భావం. భారతీయుల విశ్వాసం ప్రకారం వేదాలు శాశ్వతమైనవి, నిత్యసత్యమైనవి కూడా. ప్రాచీన కాలంలో మహర్షులు సమాధి స్థితిలో ఉండి తపస్సు చేసుకొంటూ ఉన్నప్పుడు వారు దర్శించినవే వేద మంత్రాలు. వేలాదిమంది మహర్షుల ద్వారా లోలాది మంత్రవాక్యాలు ఆవిర్భవితమైనాయి. వీటన్నింటినీ శ్రీ వేదవ్యాస మహర్షి ప్రధానంగా 4 వేదాలు విభజించారు. ఈ నాలుగు వేదాలకు మొత్తంమీద 1131 శాఖలు ఉండేవి. కాని ఈ రోజున మొత్తంమీద 13 శాఖలే లభిస్తున్నాయి. అందులే నేడు 7 శాఖలు మాత్రమే అధ్యయనంలో ఉన్నాయి. అంటే సుమారు 1శాతం మాత్రమే ఉన్నాయి. 99 శాతం పోగొట్టుకున్నాం. ఈ ఒక శాతం వేదవాఙ్మయంలోను ఉన్న విషయాన్ని అర్థం చేసుకోవడానికే చాలా శ్రమపడవలసి వస్తోంది. కారణం అందులో యజ్ఞాలు, మోక్షం మొదలైన పారలౌకిక విషయాలతో పాటు, గణితం, భౌతికశాస్త్రం, రసాయన శాస్త్రం, జీవశాస్త్రం, జ్యోతిషం, విమానశాస్త్రం మొదలైన అనేక విషయాల ప్రస్తావన అతిగహనంగా ఉంది. ఇవికాక, ఆరోగ్యానికి సంబంధించిన ఆయుర్వేదం, భవన నిర్మాణాలకు సంబంధించిన స్థాపత్య వేదం మొదలైన ఉపవేదాలు కూడా శాస్త్రీయ విషయాలను చాలా ఎక్కువగా వివరించాయి.

వేదాలలోని విషయాలను అర్థం చేసుకోవడానికి వేదాంగాల పరిశీలన ఎంతైనా ఆవశ్యకం. అవి చదివితేనే గాని, వేదంలో వాడే పారిభాషిక పదాలు, వాటి అర్థాలు అర్థం కావు. కాని ఈ వేదాంగాలు, వేదాలు కూడా గణితానికి చాలా ప్రాధాన్యమిచ్చాయి. వేదాలలో ఉన్న గణితాన్ని వివరిస్తూ, విపులీకరిస్తూ అనేక గ్రంథాలు పూర్వకాలంలోనే వ్రాయబడినాయి. ఈ గ్రంథాలను రచించిన వారిలో ముఖ్యులు బోధాయన మహర్షి, గర్గ మహర్షి, మేధాతిథి, పరాశరుడు, కశ్యపుడు, మయుడు, యాజ్ఞవల్క్యుడు, మానస్మృతి. తరువాత కాలంలోని ఆర్యభట్టు, వరాహ మిహిరుడు, భాస్కరుడు మొదలైన వారు ఈ కోవకు చెందినవారే. పరంపరగా వచ్చిన ఈ వేదగణితం ఈ దేశం నుండి అరేబియా దేశానికి వెళ్ళినట్లుగా అనేకమంది చరిత్రకారులు ఉద్ఘాటించారు. క్రీ.శ. 770 ప్రాంతంలో ఉజ్జయినీ వాసి అయిన కంకుడు అనే హిందూ పండితుడు ఖలీఫ్ అల్ మంసూర్ చేత బాగ్దాదు సభకు ఆహ్వానించబడి, అక్కడి అరబ్ విద్వాంసులకు మన గణితాన్ని, జ్యోతిషాన్ని బోధించినట్లు తెలుస్తోంది. ఇతని సహాయంతోనే బ్రహ్మగుప్తుని బ్రహ్మస్ఫుట సిద్ధాంతాన్ని అరేబియా భాషలోకి తర్జుమా చేశారు. అసలు సిరియాలో క్రీ.శ. 7వ శతాబ్ది నాటికే హిందూ అంకెలు వాడుకలో ఉన్నట్లు ఫ్రెంచి దేశపు శాస్త్రవేత్త M.F Nev అభిప్రాయ పడినట్లుగా Prof Jens Beg, తన "On new light on our numerals" అనే తన వ్యాసంలో వ్రాశాడు. ఈ విధంగా ప్రపంచం అంతటా ప్రచారం పొందిన భారతీయ వేదగణితంలోని కొన్ని ముఖ్యఘట్టాలు ఈ క్రింద వివరించడం జరుగుతుంది.

**1. అంకెలతో ప్రారంభమైన వేదగణితం :**

(ఏ) గణితానికి పునాదులు 1,2,3,4 మొదలైన అంకెలు. ఈ అంకెలకు సంబంధించిన మంత్రాలు చాలా చోట్ల కనిపిస్తాయి.

ఉదాహరణకు కృష్ణయజుర్వేదంలోని 7వ కాండలోని 2వ పన్నంలో ఉన్న మంత్రవాక్యం.

**ఏకస్మై స్వాహా ద్వాభ్యాగ్ం స్వాహా త్రిభ్యః స్వాహా చతుర్భ్యః స్వాహా పఞ్చభ్యస్స్వాహా షడ్భ్యః స్వాహా సప్తభ్యః స్వాహా అష్టాభ్యః స్వాహా నవభ్యః స్వాహా దశభ్యః స్వాహైకాదశభ్యః స్వాహా... (కృ.య.సం.7.2.11)**

వీ. హోమాలు చేసేటప్పుడు ఎన్నిసార్లు చేశారో తెలియడానికి (ఏకం, ద్వే, త్రీణి, చత్వారి....) అని లెక్కపెట్టడం ఈ వేళకు కూడా ఉంది.

**2. సరిసంఖ్యలు, బేసి సంఖ్యలు :**

అంకెలను ప్రధానంగా రెండు వర్గాలుగా విభజించవచ్చు. మొదటివర్గం సరిసంఖ్యలు, రెండవవర్గం బేసి సంఖ్యలు. దీనికి సంబంధించిన ఒక మంత్రం కూడా పై ప్రకరణంలోనే కనిపిస్తుంది.

**ఏకస్మై స్వాహా త్రిభ్యః స్వాహా పఞ్చభ్యః స్వాహా సప్తభ్యః స్వాహా నవభ్యః స్వాహా ... (కృ.య.సం.7-2-12).**

**ద్వాభ్యాగ్ం స్వాహా చతుర్భ్యః స్వాహా షడ్భ్యః స్వాహాఽష్టాభ్యః స్వాహా దశభ్యః స్వాహా ద్వాదశాభ్యః స్వాహా ... (కృ.య.సం.7-2-13)**

3. స్థానం-విలువ-సంఖ్యామానం దశాంశ విధానం

ఈ రోజు కూడా ప్రపంచం అంతటా ప్రచారంలో ఉన్న దశాంశ విధానం వేదాల్లో అనేకచోట్ల కనిపిస్తుంది. ఒకట్లు, పదులు, వందలు, వేలు, పదివేలు పద్ధతిలో 1 తర్వాత ఒక్కొక్క సున్న చేరిస్తే విలువ 10 రెట్లు పెరుగుతుంది అన్న విషయంపైన ఆధారపడిందే దశాంశ విధానం. ఈ విధానంలో కొన్ని కొన్ని స్థానాలకు మన తెలుగులోను, ఇంగ్లీషులోను వాడిన పేర్లనే కలుపుకుంటూ స్థానాల విలువను వ్యక్తం చేస్తారు. ఉదాహరణకు : పదివేలలో అంతకు అంతకు ముందు వచ్చిన పది, వేయి అనుపదాలు వాడుకొని క్రొత్తస్థానాన్ని వివరిస్తున్నాము. కాని వేదగణితంలో పదివేలు, పది లక్షలకు విడివిడిగా సూచించడానికి ప్రత్యేకపదాలు ఉన్నాయి.

ఋగ్వేదంలో, యజుర్వేదంలో మరియు అథర్వణ వేదంలో వందలాది మంత్రాలలో సంబంధం ఉన్న మేధాతిథి అనే మహర్షిని ఈ సందర్భంగా చెప్పకుండా ఉండలేం. ఆయన దర్శించిన వాటిల్లో దశాంశ విధానాన్ని ప్రాతిపదికగా పెట్టుకొని ఒకటి లగాయతు $10^{12}$ వరకు (లక్షకోట్లవరకు) చెప్పిన మంత్రం కనిపిస్తుంది.

**ఏకాచ దశ శతం చ సహస్రం చాయుతం చ నియుతంచ ప్రయుతంచ ...**

అట్లాగే వేరొకచోట ఒకటి లగాయతు $10^{19}$ వరకు (లక్షకోటి కోట్ల వరకు) చెప్పింది కూడా ఉన్నది.

**చిత్రభిన్నాలు**

భిన్నాలలో 1/19, 1/29, 1/39, 1/49 మొదలైన వాటి ఫలితాంశం (భాగఫలం) కొన్ని అంకెల తర్వాత మళ్ళీ మళ్ళీ ఆవృత్తి అవుతుంది. ఈ భాగఫలాన్ని కట్టడం కొంచెం విసుగుతో కూడిన పని. ఎందుకంటే అంకె తర్వాత సున్నాలు దించుకోవడం, అందులో హారం పోతుందో లేదో చూడడం, పోతే ఎన్నిసార్లు పోతుంది చూడడం. పోకపోతే ఇంకో సున్నా దించుకోవడం - ఇట్లా భిన్నాలను ఏమీ శ్రమలేకుండా **ఏకాధికేన పూర్వేణ** అనే సూత్రంతో **భాగాలను** పూరించే విధానంతో చాలా సులువుగా భాగఫలాన్ని సాధించవచ్చు. (వివరాలకు జగద్గురువుల వేదగణితాన్ని చూడగలరు). ఎందుకో తెలియదుగాని, ఈ అంకెలను ఇదే వరుసలో ఒక వేదమంత్రంలో పేర్కొనడం కనిపిస్తుంది.

**ఏకాన్నవింశత్యై స్వాహా నవవింశత్యై స్వాహైకాన్న చత్వారింశతే స్వాహా చత్వారింశతే స్వాహా ... (కృ.య.సం.7-2-14).**

దానిని బట్టి ఈ భిన్నాల విశిష్టతన్ని వారు పూర్వమే గ్రహించి ఉంటారని అనుకోవడానికి అవకాశం బాగా ఉంది.

## వేద గణిత మంత్రాల పరిధి

వేద గణితగ్రంథంలో వివరించబడిన సూత్రాలు ఒక్క బీజగణితానికి (Algebra) మాత్రమే కాకుండా, జ్యామితి (Geometry), త్రికోణమితి (Trigonometry) మొదలైన గణిత విభాగాలకు కూడా వర్తిస్తాయని ఆ గ్రంథకర్త అన్నారు.

## వేదాలలో జ్యోతిష గణనం

గణితశాస్త్ర గణితం కోసమే కాక, కాలనిర్ణయానికి కూడా వాడేవారు. అసలు యజ్ఞం ఎప్పుడు చేయాలి అనే కాలనిర్ణయానికి జ్యోతిషాన్ని (కొంతమంది జ్యోతిషం అంటారు) ప్రధానంగా పెట్టుకొని గ్రహగతులను అర్థం చేసుకొని వాటి స్థితులను నిర్ణయించి దానిని బట్టి యాగ కాలాలను నిర్ణయించేవారు. ఈ ప్రక్రియ అంతా గణితం పైనే ఆధారపడి ఉంది. కోట్లాది మైళ్ళదూరంలో ఉన్న నక్షత్ర మండలాలను, వాటిలోని అంతర్భాగాలను, వాటి లక్షణాలను తెలుసుకోవడానికి ఈ గణితాన్ని ఎట్లా వృద్ధి చేశారా అని ఆలోచిస్తే ఆశ్చర్యం వేస్తుంది. ఈ వేదాంగ గణితానికి బాగా ప్రాచుర్యం తెచ్చినవారు గర్గమహర్షి, నారదుడు, బృహస్పతి, పరాశరుడు, కశ్యపుడు, మయుడు, తర్వాతి కాలాలనాటి లగధుడు, వరాహమిహిరుడు మొదలైనవారు ఈ గణితంలో చాలా అత్యున్నత స్థాయిలో కృషి చేశారు.

## సాంఖ్యశాస్త్రము (Statistics)

నక్షత్రాలు, గ్రహాలు మొదలైన వాటి గమనాలు ... సమాజంపై వాటి ప్రభావాలు అనే విషయంపై కూడా వేదంలో ఆధారాలు లభిస్తున్నాయి.

ఉదాహరణకు, ప్రస్తుతం ఉన్న గ్రహగతులను బట్టి రాబోయే సంవత్సరంలో వర్షపాతం ఎట్లా ఉంటుంది? ధరవరలు ఎట్లా ఉండవచ్చు? తుఫానులు రావడానికి అవకాశాలు ఏమిటి మొదలైన అనేక విషయాలపై వివరణనిచ్చే సాంఖ్యశాస్త్రానికి ఆధారం వేదం మాత్రమే.

## వేదాలలో జ్యామితి (Geometry)

## శుల్బసూత్రాలు

వేదమంత్రాలకు ఎక్కువ వినియోగం యజ్ఞాలలోనే. వీటిలో యజ్ఞవేదికలు రకరకాల ఆకారాలతో వర్ణించబడినాయి. కొన్ని చతురస్రమైనవి, మరికొన్ని దీర్ఘ చతురస్రం, వృత్తం, అర్ధవృత్తం, సమబాహు త్రిభుజాలు మొదలైనవి. ఇవేకాక, యజ్ఞవేదికలలో వాడే ఇటుకల సంఖ్య (అంటే ఇటుకల సంఖ్య) వాటి పరిమాణాలూ కూడా గణితం ద్వారానే తెలిపారు. కొన్నిచోట్ల భిన్న భిన్న ఆకారాలు కలిగి, ఒకే వైశాల్యం ఉన్న యజ్ఞవేదికల నిర్మాణం కూడా వివరంగా కన్పిస్తాయి. ఇవన్నీ శుల్బసూత్రాలు అనే గ్రంథంలో లభిస్తాయి. ఆరు వేదాంగాలలో ఒకటైన కల్పసూత్రాలలో శ్రౌతం ఒక భాగం. ఈ శ్రౌతానికి అనుబంధంగా శుల్బసూత్రాలు ఉంటాయి. అతి ప్రాచీనకాలంలో ప్రతీవేదానికీ విడివిడిగా శుల్బసూత్ర గ్రంథాలు ఉండేవిట. కాని ప్రస్తుతానికి 7 గ్రంథాలు మాత్రమే లభిస్తున్నాయి. అవి బోధాయన, ఆపస్తంబ, కాత్యాయన, మానవ, మైత్రాయణ, వరాహ, వాధూల మహర్షుల పేర్లమీద ఉన్నాయి. వీటి అన్నింటిలో బోధాయన శుల్బసూత్రాలు అనే గ్రంథం మిగిలిన అన్నిటి కంటే పెద్దది, ప్రాచీనమైనదీను. ఇది కృష్ణయజుర్వేదానికి అనుబంధమైన గ్రంథం. ఆధునికుల [illegible] ప్రకారం ఈ మహర్షి క్రీ.పూ (300-500) సంవత్సరాల మధ్య కాలంలో ఉండి ఉండాలి. ఈ గ్రంథంలో 3 భాగాలు ఉన్నాయి. మొదటి భాగంలో 116 సూత్రాలు, రెండవ భాగంలో 83, మూడవ భాగంలో 323 సూత్రాలు ఉన్నాయి. ఈ సూత్రాలలో వృత్త వైశాల్యాలను వర్గీకరించడం, జ్యామితికి సంబంధించిన ఒక ఆకారాన్ని తీసికొని, అదే వైశాల్యం కల వేరొక ఆకారాన్ని తయారు చేయడం మొదలైన అనేక విషయాలు కన్పిస్తాయి

ఉదాహరణకు ఒక సూత్రం ఇలా వివరిస్తుంది.

ఒక దీర్ఘచతురస్రంలో కర్ణంమీద ఆధారపడి వచ్చిన వైశాల్యం మిగిలిన రెండు భుజాల మీద ఏర్పడే వైశాల్యం మొత్తానికి సమానం. ఇదే మనం ఈ రోజు పైథాగరస్ పేరుమీదుగా చెప్పుకుంటున్న సిద్ధాంతం. పైథాగరస్ కంటే అనేక శతాబ్దాల ముందే బోధాయనునికీ, అతని పూర్వీకులకూ కూడా ఈ సిద్ధాంతం తెలిసే ఉంటుంది అని అనడంలో అతిశయోక్తి ఏమీ లేదు.

**సమితి సిద్ధాంతం (Set theory)**

వేదవాక్యాలలో గణితానికి సంబంధించిన ప్రస్తావన కూడా ఉంది.

ఒకానొక ఇష్టిలో నాలుగు నాలుగు చొప్పున గురివింద గింజలతో సమానమైన హిరణ్యములను ఆహావ్య నందు ఉంచవలెను అనే చోట చత్వారి చత్వారి కృష్ణలాని అనే వచనం కనిపిస్తోంది.

**సంఖ్యావాచకాలకు అనేక సంఖ్యాత్వం**

వేదమంత్రాలలో కొన్ని కొన్ని సంఖ్యలు, బహువచనార్థకంలో కూడా వాడబడ్డాయి.

ఉదాహరణకు శతరుద్రీయం, సహస్రరశ్మిః మొదలైనవి. ఇక్కడ శతరుద్రీయం అంటే వందమంది రుద్రులకు అని కాక వందలాది మంది రుద్రులకు అంటే అనేకులకు సంబంధించింది అనే తాత్పర్యంలో శతం అనే పదాన్ని వాడటం జరిగింది. అదేవిధంగా సహస్ర రశ్మిః అంటే వేయి కిరణములు కలవాడు అని కాక, వేలాది కిరణాలు (అంటే చాలా కిరణాలు) కలవాడు అనే అర్థంలో ఈ సంఖ్యావాచకాలు వాడబడ్డాయి.

**అంకెలతో అలంకారాలు**

రెండు వేర్వేరు సంఘటనలకు అంకెలతో పోలిక ఉంటే ఆ రెండు సంఘటనలనూ అలంకారికంగా వర్ణించడం వేదంలో ఒక విశిష్టత.

ఉదాహరణకు అగ్నిచయము అనే ఒక ప్రక్రియలు 6 అంతర్భాగాలు ఉన్నాయి. ఈ ఆరు అంతర్భాగాలను అగ్నికి 6 ముఖాలుగా చెప్తారు. ఇక్కడ చెప్పబడినట్లుగా ఈ 6 అంతర్భాగాలనూ పూర్తి చేస్తే అగ్నియొక్క 6 ముఖాలనూ తృప్తి చెందించినట్లుగా భావన.

కాని ఈ ఆరు అనే సంఖ్య ఒక సంవత్సరంలోని ఋతువుల యొక్క సంఖ్య అని స్ఫురింపజేస్తుంది. అందువల్ల ఋతువులు అగ్నిముఖాలే అని చెప్పి రూపకాలంకారాన్ని ప్రదర్శిస్తారు. ఈ రకంగా అంకెలతో అలంకారాలను కూడా సాధించారు.

**ఛందస్సులలో గణితం**

వేదాలలోని చాలామంత్రాలు రకరకాలైన ఛందస్సులకు చెందినవి. ఉదాహరణకు, గాయత్రీ ఛందస్సు, జగతీ ఛందస్సు, త్రిష్టుప్ ఛందస్సు మొదలైనవి. ఒక్క కృష్ణయజుర్వేద సంహితలోనే 80 పైగా ఛందస్సులు వాడబడి ఉన్నాయి. ప్రతీ ఛందస్సుకీ కూడా అక్షరాల సంఖ్య, గురు, లఘు విభజన ప్రధానమని అందరికీ తెలిసిందే. ఆ రకంగా వేదాలలోని ఛందస్సులలో గణితం ప్రధానపాత్రను తీసుకుంది

**సమాసాలలో గణితం**

అన్ని భాషలకంటే విశిష్టంగా సంస్కృతభాషలో ఉన్నవి సమాసాలు. చాలారకాల సమాసాలు ఉండగా, గణితంతో సంబంధం ఉన్న సమాసాన్ని కూడా సంస్కృతాన్ని కూడా సంస్కృతంలో ప్రవేశపెట్టారు. (గణితాన్ని వదలలేక) అదే ద్విగుసమాసం.

ఉదాహరణకు అష్టాక్షరాగాయత్రీ, ఏకాదశకపాలం మొదలైన మంత్రవాక్యాల్లో ద్విగుసమాసం దర్శనమిస్తూ ఉంటుంది.

**ఆశీస్సులలో కూడా గణితమే**

చివరకు చిన్నవాళ్ళను ఆశీర్వదించేందుకు కూడా సంప్రదాయం ప్రకారం మనవాళ్ళు సంఖ్యలను

ఉపయోగిస్తూనే ఆశీర్వదిస్తారు. ఉదాహరణకు.

శతమానం భవతి శతాయుః పురుషః

ఈ విధంగా గణితం వేద వేదాంగాలలో చాలా విస్తృతంగా వ్యాపించి ఉంది. కాని వాటి ప్రయోగ విధానాలు, పారిభాషిక పదాలు, సాంకేతిక పదాలూ ఈనాటి సరళికంటే భిన్నంగా ఉంటాయి. దీనితో చాలా సులభమైన మార్గాలలో సమస్యలను పరిష్కరించేవారు. మన పిల్లలకు ఆధునికమైన కఠిన పద్ధతుల ద్వారా కాకుండా ప్రాచీనమైన సులభ పద్ధతుల ద్వారా లెక్కలను సాధించే విధానాలను పిల్లలకు ఆసక్తికరంగా బోధిస్తే ఎక్కువ శ్రమతో, ఎక్కువ ఫలితాలను అతి త్వరగా సాధించగలుగుతారు. అందువల్ల వేదాలలోని గణితాన్ని గూర్చి సాధ్యమైనంత ఎక్కువగా పరిశోధన చేయాలి, ప్రచారం చేయాలి.

# కాలచక్ర దశ - పరిశీలన

కొట్టుమాడ సత్యరాజేశ్వర రావు

జాతక చక్రాన్ని పరిశీలించిన తర్వాత జీవితంలో జరిగే సంఘటనలను గుర్తించేందుకు పరాశరాది మునులు అనేక దశలు చూపించారు. పరాశర పద్ధతిలో వింశోత్తరిని (120), కాలచక్రదశను, యోగిని దశను ప్రామాణికంగా జ్యోతిష శాస్త్రజ్ఞులు ఉపయోగించడం కద్దు. జైమిని విధానంలో చరదశ - త్రికోణదశ - స్థిర దశ - నిర్యాణశూల దశ మొదలైనవి ప్రాచుర్యంలో ఉన్నాయి. పరాశరీయంలో వింశోత్తరీ నడకరాశి చక్రంలో నక్షత్రాల నడకను అనుసరించి ఉండడంతో జీవితంలో జరిగే సంఘటనలకు అతిదగ్గరగా ఋజువుగా ఉండును. అలాగే జైమిని చరదశ కూడా చాలా ప్రామాణికంగా ఉంటుంది. కొన్ని క్లిష్టసమస్యలకు జైమిని విధానంనుండి పరిష్కరించవచ్చు. అలాగే కాలచక్రదశను ఉపయోగించి జీవిత సంఘటనలను - కాలచక్ర దశా నడకను అనుసరించి సులువుగా యోగకాలాన్ని, అరిష్ట కాలాన్ని నిర్ధారించవచ్చు. ఈ కాలచక్రదశ చాలా క్లిష్టమైంది. అంత సులువుగా పట్టుబడదు. కాని చదువరులకు పరిశీలకులకు సులువుగా గ్రహించే విధానం ఈ విధంగా ఉంటుంది.

పరాశర మహర్షి దశలను ఉపయోగించేముందు వాటిని స్వీకరించడానికి ముందు కొన్ని నియమాలు తెలిపి ఉన్నారు. వింశోత్తరీ దశను ఉపయోగించాలంటే కృష్ణ పక్షంలో రవిహోరలో జన్మించినా శుక్లపక్షంలో చంద్రహోరలో జన్మించినా ఈ దశను స్వీకరించాలి అని తెలిపినారు.

అలాగే శుక్లపక్షంలో లగ్నం రవిహోరలో గాని, కృష్ణపక్షంలో లగ్నం చంద్రహోరలో జన్మించినా షోడశోత్తరీ (116)ని స్వీకరించాలి అని చెప్పినాడు.

ఇక అష్టోత్తరిని ఉపయోగించాలంటే కృష్ణ పక్షంలో పగలు, శుక్లపక్షంలో రాత్రిసమయంలో జన్మిస్తే అష్టోత్తరీ గ్రాహ్యం. కాని పైన చెప్పిన వింశోత్తరీ దశ మరియు షోడశోత్తరీ దశలు మాత్రం అన్ని మానవజన్మ జననాలు 24 గంటలు ఉన్న రోజులో ఇవి పూరించును.

కాలచక్రదశను ఉపయోగించాలంటే శుక్రుడు షడ్బలాలలో బలం పొంది ఉండాలి లేదా చంద్రాధిష్ఠిత నవాంశానాథుడు బలవంతుడైనపుడు ఈ దశాఫలితాలు ఋజువుగా ఉంటాయని చెప్పారు. అలాగే చంద్రుడు తానున్న నక్షత్రాధిపతితో కలిసినపుడు లేక ఆతనిచేత చూడబడుతున్నా ఈ కాలచక్రదశ విశేష ఫలితాలను కలుగజేస్తుంది.

శుక్రుడు బలంగా ఉన్నప్పుడు కాలచక్రానుసారం ఆయుర్దాయం గ్రహించవచ్చు అని పండితుల అభిప్రాయం. మొత్తంమీద జైమిని చరదశను - పరాశరుని వింశోత్తరిని మరియు కాలచక్రదశను చేసుకొని దశలను అనుసంధానం చేసుకొంటూ ఫలితాలను రాబట్టవచ్చు.

కాలచక్ర దశ నిర్ణించేవిధానం :

సవ్య నక్షత్రాలు : ప్రథమవర్గం : అశ్విని, కృత్తిక, పునర్వసు, హస్త, స్వాతి, మూల, పూర్వాభాద్ర, ఉత్తరాషాఢ, ఆశ్లేష, రేవతి.

రెండవవర్గం : భరణి, పుష్యమి, చిత్ర, పూర్వాషాఢ, ఉత్తరాభాద్ర.

అపసవ్యనక్షత్రాలు : తృతీయవర్గం : రోహిణి, మఖ, విశాఖ, శ్రవణం.

నాలుగవవర్గం : మృగశిర ఆరుద్ర, పుబ్బ, ఉత్తర, అనూరాధ, జ్యేష్ఠ, ధనిష్ఠ, శతభిషం.

రాశులకు దశా సంవత్సరాలు : మేషం - 7, వృషభ - 16, మిథునం - 9, కర్కాటకం - 21, సింహం - 5, కన్య - 9, తుల - 16, వృశ్చికం - 7, ధనుస్సు - 10, మకరం - 4, కుంభం - 4, మీనం - 10.

కాలచక్రదశ రాశులకు ఆయుర్దాయ పరిమితి :

మేషం, సింహం, ధనస్సు 100, వృషభం, కన్య, మకరం 85, మిథునం, తుల, కుంభం 83, కర్కాటకం, వృశ్చికం, మీనం 86 సంవత్సరాలు.

నక్షత్ర నడక : అశ్విని నుండి మొదటి మూడు నక్షత్రాలు సవ్యంగాను, తరువాత మూడు అపసవ్యంగాను ఈ విధంగా వరుసగా సవ్య, అపసవ్యంగా మూడేసి చొప్పున విభజించారు. ఇలా చేస్తే 15 సవ్య నక్షత్రాలు, 12 అపసవ్య నక్షత్రాలుగా ఏర్పడును. సవ్యనక్షత్రాలలో మొదటి వర్గం 10, రెండవవర్గం 5, ఇక అపసవ్య నక్షత్రాలలో మూడవవర్గం 4 నక్షత్రాలు, నాల్గవ వర్గంగా ఎనిమిది నక్షత్రాలు ఏర్పడ్డాయి.

ప్రతి నక్షత్రానికి 4 పాదాలున్నాయి. ప్రతి పాదం లోనూ 9 రాశిదశలు నడుస్తాయి. ప్రతి రాశ్యధిపతికి కొన్ని దశాప్రమాణ సంవత్సరాలు నిర్దిష్టమై ఉంటాయి. 9 రాశిదశల ఆయుష ప్రమాణం మొత్తం ఆ నక్షత్రపాదం యొక్క పరమాయుషు అగును

ఈ దశలు చదివేటప్పుడు మేష కుజదశ, వృషభ శుక్రదశ అని చదవాలి. ఒక నక్షత్రానికి 4 పాదాలుంటాయి కాబట్టి ఒకరాశికి 9 పాదాల చొప్పున 36 రాశి దశలు ఒక నక్షత్రంలో వస్తాయి. అంటే మేషాది మీనరాశులు 3 ఆవృత్తులు అవుతాయి. ఆ నడక నాలుగు వర్గాలకు నాలుగు రకాలుగా ఉంటుంది.

దశానడక క్రమం : మేషాది మీనం పర్యంతం సవ్యంగా మూడునక్షత్రాలు, తరువాత మూడు వృశ్చికాది ధనుస్సు పర్యంతం ఒక నిర్ణీత చక్రీయ క్రమంలో సవ్యాపసవ్యాలుగా ఈ దశలు నడుస్తాయి. ఒక వర్గంలోని నక్షత్రాలు అన్నింటికీ అదే క్రమం పాటించవలసి ఉంటుంది.

దేహరాశి - జీవరాశి విచారం : సవ్య నక్షత్రాలలో మొదటిది దేహరాశి, చివరిదైన రాశి జీవరాశి అవుతుంది. ఇక అపసవ్య వర్గంలోని మొదటిది జీవరాశి, చివరిదైన రాశి దేహరాశి అవుతుంది.

సవ్యవర్గం : దేహరాశి - జీవరాశులు ఇలా వరుసగా ఏర్పడుతుంది. మేష ధనుస్సులు, మకర మిథునాలు, వృషభ మిథునాలు, కర్కాటక మీనాలు.

రెండవవర్గం : వృశ్చిక మీనాలు, కుంభ కన్యలు, తులా కన్యలు, కర్కాటక ధనుస్సులు.

అపసవ్యవర్గం : జీవం నుండి దేహం వరకు.

తృతీయవర్గం : ధనుస్సు కర్కాటకం, కన్య తులలు, కన్య కుంభాలు, మీన వృశ్చికాలు.

నాలుగవ వర్గం : మీన కర్కాటకాలు, మిథున వృషభాలు, మిథున మకరాలు, ధనుస్సు మేషాలు.

గుర్తించవలసింది : దశా నడకలో నక్షత్రపాదం మారగనే దేహజీవరాశులు కూడా మారుతాయి. ఉదా: రోహిణి 4వ పాదంలో జన్మ జరిగితే వృశ్చికరాశి (చివరి రాశి ఇది) లో భుక్తి ఉంటే వృశ్చికదశ పూర్తి అయిన - మరల మృగశిర 1వ పాదం ప్రారంభమౌతుంది. అపుడు రోహిణి 4లో ఉన్న జీవ - దేహాధిపతులు గురు-కుజులు కాకుండా మృగశిర 1కి జీవ దేహాధిపతులు కూడా నిర్దేశకులే అవుతారు.

కాలచక్రదశ నడక : కాలచక్రదశలో రాశులకు మూడు విధాలైన గతులుంటాయి. మండూక గతి - మర్కట గతి, సింహావలోకనం అని. రాశిని దాటి తర్వాత ఆ రాశికి వెళ్ళటం మండూక, రాశినుండి వెనుకరాశికి వెళ్ళటం మర్కటగతి, పంచమం నుండి నవమం వైపు వెళ్ళటం సింహావలోకనం.

కన్యనుండి కర్కాటకానికి, సింహంనుండి మిథునానికి

రావడం మండూకగతి. సింహం నుండి కర్కాటకానికి రావడం మర్కటగతి. వెనుకరాశికి వెళ్ళడం కాబట్టి మీనం నుండి వృశ్చికానికి ధనుస్సునుండి మేషానికి వెళ్ళడం సింహావలోకనం అనిపించుకొంటుంది. ఈ మూడు దశలు తెలుసుకొని ఫలితాలు చెప్పాలి. ఫలిత నిర్ధారణలో ఈ మూడు దశలు తెలుసుకొని ఫలితాలు చెప్పాలి ఫలిత నిర్ధారణలో ఈ మూడు గమనాలు దేహ, జీవరాశులకు వీటి అధిపతులకు అత్యంత ప్రాధాన్యముందని గుర్తించాలి.

అంశరాశిని గుర్తించడం : అశ్విని 1వ పాదం నుండి కృత్తిక 4వ పాదం వరకు 12 పాదాలు, మేషం నుండి మీనం వరకు అన్వర్తమవుతాయి సవ్యం. ఇక రోహిణి 1వ పాదం నుండి ఆరుద్ర 4వ పాదం వరకు మూడు నక్షత్రాలు 12 పాదాలు వృశ్చికం నుండి ధనుస్సు వరకు అపసవ్యంగా అన్వర్తమవుతాయి.

ఈ పట్టిక ద్వారా పై విషయం సులువుగా గుర్తించవచ్చు.

1. అశ్విని, భరణి, కృత్తిక = మేషం నుండి మీనం వరకు – సవ్యంగా.

2. రోహిణి, మృగశిర, ఆరుద్ర = వృశ్చికం నుండి ధనుస్సు వరకు – అపసవ్యం.

3 పునర్వసు, పుష్యమి, ఆశ్లేష = మేషం నుండి మీనం వరకు – సవ్యంగా.

4. మఖ, పుబ్బ, ఉత్తర = వృశ్చికం నుండి ధనుస్సు వరకు – అపసవ్యంగా.

5. హస్త, చిత్త, స్వాతి = మేషం నుండి మీనం వరకు – సవ్యంగా.

6. విశాఖ, అనూరాధ, జ్యేష్ఠ = వృశ్చికం నుండి ధనుస్సు వరకు – అపసవ్యంగా.

7. మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ = మేషం నుండి మీనం వరకు – సవ్యంగా.

8. శ్రవణం, ధనిష్ఠ, శతభిషం = వృశ్చికం నుండి ధనుస్సు వరకు – అపసవ్యంగా.

9. పూర్వాభాద్ర, ఉత్తరాభాద్ర, రేవతి = మేషం నుండి ధనుస్సు వరకు – సవ్యంగా.

ఉదా: అనూరాధ రెండవ పాదానికి నవాంశను గుర్తించాలి అంటే పై పట్టికలో ఆరవ వరుసలో విశాఖ, అనూరాధ, జ్యేష్ఠలు ఉన్నాయి. వీటిని అనూరాధ 2వ పాదం వరకు కలుపగా అంటే విశాఖ 4 పాదాలు + అనూరాధ 2 పాదాలు కలిపితే ఆరునవాంశలు అయినవి. ఇది అపసవ్య వర్గం కాబట్టి వృశ్చికం నుండి వెనుకకు ఆరు రాశులు లెక్కిస్తే మిథున నవాంశ అయింది.

మరో ఉదా: స్వాతి 3వ పాదానికి నవాంశ కావాలంటే పై పట్టికలో 5వ వరుసలో సవ్యవర్గంలో ఉంటుంది. అంటే హస్త 4 పాదాలు + చిత్త 4 పాదాలు + స్వాతి 3 పాదాలు మొత్తం 11 పాదాలు అయినవి ఇవి మేషం నుండి సవ్యంగా లెక్కించిన కుంభ నవాంశ అవుతుంది.

దశను గుర్తించడం : జన్మకాలంలో నక్షత్రం ఏ పాదంలో ఉంటుందో అది మొదలు 9 రాశులకు ఎన్ని సంవత్సరాలు అవుతుందో అది మనుష్యుని పరమాయువు. ఇందులో మతభేదం ఉంది. పాదం ప్రారంభంలో ఉన్న పూర్ణాయువు - మధ్యలో ఉంటే అర్ధాయువు - అంత్యంలో ఉంటే మరణతుల్యం అని చెప్పారు. చంద్రస్ఫుటాన్ని అనుసరించి ఆరంభదశను గుర్తించే విధానం ఈ విధంగా ఉంటుంది.

చంద్రుడు 243.05 డిగ్రీలు, మూలా నక్షత్రం 1వ పాదం అయితే 243 నుండి 240 డిగ్రీలను తీసివేస్తే 3.5 మిగులుతుంది 8 రాశుల తర్వాత 9వ రాశి ధనుస్సులో భుక్తి అవుతుంది. ఒక పాదానికి 3.20 డిగ్రీలు కాబట్టి మొదటి పాదంలో భుక్తి 3.20-3.05 = 0.15 శేషం అవుతుంది. మూల 1వ పాదానికి దశా నడకను

గుర్తిస్తే దేహరాశి మేష కుజరాశి, జీవరాశి ధనుస్సు గురురాశి. పరమాయువు 100 సం.లు. నవాంశ మేషం అవుతుంది.

దేహాధిపతి కుజుడు, జీవాధిపతి గురుడు, దశల నడక మేషం 7 సం॥ వృషభం 16 సం॥ మిథునం 9 సం॥ కర్కాటకం 21 సం॥ సింహం 5 సం॥ కన్య 9 సం॥ తుల 16 సం॥ వృశ్చికం 7 సం॥ ధనుస్సు 10 సం॥ మొత్తం 100 సం.ల ఆయువు. ఈ 100 సం.లలో నక్షత్ర పాద భుక్తిని అనుసరించి ఆయువులో భుక్తి సం.లు గుర్తించాలి.

పాదం 3.20 డిగ్రీలు. దీన్ని నిమిషాలలోకి మారిస్తే 200 నిమిషాలవుతుంది. భుక్తి 3.05. దీన్ని నిమిషాల్లోకి మారిస్తే 185 నిమిషాలు.

200 నిమిషాలకు 100 సం॥ల ఆయువైతే

185కు ఎంత? 96 సం॥ల 6 నెలలు భుక్తి అవుతుంది. శేషం = 100 – 96 సం. 6 నెలలు = 7 సం.ల 6 నెలలు. పై రాశుల నడక ప్రకారం మేషం నుండి వృశ్చికం వరకు 90 సంవత్సరాల ఆయువు పూర్తి అవుతుంది. ఇక మిగిలింది ధనుస్సు దశ. 10 సంవత్సరాలలో 2 సం.ల 6 నెలల భుక్తి తీసివేస్తే ధనుస్సులో శేషం 7 సం. 6 నెలలు మిగిలింది. ఇక్కడితో మూల 1వ పాదానికి 9 రాశి దశలు పూర్తి అవుతాయి. తరువాత మూల 2వ పాదం లోనికి రాశిదశల నడక మారుతుంది కాబట్టి మూల 2వ పాదానికి దేహరాశి మకరం, దేహాధిపతి శని. జీవాధిపతి బుధుడు జీవరాశి మిథునం అవుతుంది. ఇది మర్కట రాశి అయింది, అంశ వృషభం అయింది. రాశిదశలు ఈ విధంగా ఉంటాయి. మరల మకరం 4, కుంభం 4, మీనం 10. ఇక్కడితో అష్టమి పూర్తి అయింది. తరువాత వృశ్చికం = 7 సం.లు. ఇది సింహావలోకన రాశి. తరువాత తులారాశి 16 సం. కన్య 9. తరువాత (కర్కాటకం 21) ఇది మండూక దశ. తరువాత (సింహం 5) ఇది మర్కటరాశి దశ. తరువాత (మిథునం 9) మండూక రాశి దశలు జరుగుతాయి. ఈ రాశి దశల నడకను అనుసరించి లగ్నం నుండి భావానుగుణంగా ఫలితాలు గ్రహస్థితిని అనుసరించి నిర్దేశన చేయాలి. ఇది ప్రామాణికమైన విధానం.

ఫలవిధానం : గతి వశంగా సవ్యచక్రంలో మండూక గతి దశలో బంధువులకు కష్టం కలుగుతుంది. తల్లిదండ్రులకు అస్త్ర, అగ్ని, జ్వర, చోర, విషబాధ కలుగు తుంది. సింహం నుండి మిథునానికి వెళ్ళే మండూక దశలో తల్లికి గాని, తనకు గాని మరణం. లేదా రాజవల్ల ప్రభుత్వం వల్ల, సన్నిపాత రోగం వల్ల భయం కలుగు తుంది.

సవ్యచక్రంలో మర్కటగతిలో ఉన్న రాశిదశలో సర్వ సంపత్తి ధాన్యాది నాశనం – పశునాశనం – తండ్రి లేక తండ్రితో సమమైన పెద్దల మరణం అలన్యంగా జరుగుతుంది.

సవ్యచక్రంలో సింహావలోకన దశలో పశువులకు భయం, బంధుపీడ, మిత్రవిరోధం, నూతిలోపడడం కాని వాహనం నుండి పడడం కాని, అగ్ని విష శస్త్ర భయం, జ్వరప్రకోపం, స్నానం వల్ల బాధ కలుగుతాయి.

అపసవ్యచక్రంలో మండూకగతిలో ఉన్న రాశిదశలో భార్యాపుత్ర పీడ, ఘాతుక మృగం వల్ల భయం, స్థాన భ్రష్టత్వం, జ్వరం కలుగుతాయి. మర్కటగతిలో జలభయం, స్థానభ్రంశం, రాజకోపం, తండ్రిమరణం, అడవిలో సంచారం సంభవిస్తాయి. అపసవ్య సింహావ లోకన రాశి దశలో స్థానభ్రంశం, పితృమరణం కాని, పితృ సముని మరణం కాని కలుగుతాయి.

మీనం నుండి వృశ్చికానికి వెళ్ళిన దశలో జ్వరభయం, కన్య నుంచి కర్కాటకానికి వెళ్ళిన దశలో బంధునాశనం, సింహం నుండి మిథునానికి వెళ్ళిన దశలో భార్యకు వ్యాధిభయం, కర్కాటకం నుండి సింహానికి వెళ్ళిన

దశలో వధ జరుగుతాయి. ధనుస్సునుండి మేషానికి వెళ్ళిన దశలో పితృమృతి, బంధుమరణం. అందులో క్రూర గ్రహముంటే భయం. శుభగ్రహం ఉన్న శుభం కలుగుతాయి.

**అంశఫలితాలు** : కాలచక్రానుసారం మేషాంశ అయితే చోరుడు, శూరుడు. వృషభాంశ అయితే ధనవంతుడు, మిథునాంశ అయితే జ్ఞాని. కర్కాటక అంశ అయితే మహారాజు. సింహ నవాంశ అయితే రాజ్య పూజ్యుడు, కన్యాంశ అయితే పండితుడు, తులాంశ అయితే రాజమంత్రి, వృశ్చికాంశ అయితే దరిద్రుడు, ధనురాంశ అయితే జ్ఞాని, మకరాంశలో పాపకారి. కుంభాంశలో వ్యాపారం చేసేవాడు. మీనాంశలో ధనధాన్యవంతుడు అవుతాడు.

**దేహ జీవస్థిత గ్రహఫలం** : రవి, రాహు, కుజ, కేతు, శనులతో ఏ దేహరాశి కాని, జీవరాశి కాని ఉన్నా మరణం కలుగుతుంది. ఒక్కరున్నా మరణం కలుగు తుంది. ఎక్కువమంది ఉంటే ఫలితం నిశ్చయం అవుతుంది.

దేహస్థానంలో ఎక్కువమంది పాపగ్రహాలుంటే రోగం, జీవంలో ఉంటే అతిభయం, ఇద్దరు పాపగ్రహాలు ఉంటే మనోవ్యథ, రోగం, ముగ్గురుంటే అపమృత్యువు కలుగుతాయి. నల్గురు ఉంటే నిస్సందేహంగా మృత్యువు కలుగుతుంది. దేహం, జీవం రెండిటిలోనూ పాప గ్రహాలుంటే రోగపీడ, అధికారుల ద్వారా కష్టం. భయం, మరణం కలుగవచ్చు. దేహంలో కాని, జీవంలో కాని రవి ఉంటే అగ్నిభయం. క్షీణ చంద్రుడుంటే జలభయం, కుజుడుంటే అస్త్రపీడ, బుధుడుంటే వాతరోగం, శని ఉంటే గుల్మరోగం, రాహు కేతువులుంటే విషభయం కలుగు తుంది. బుధ, గురు, శుక్రులుంటే వివిధ సౌఖ్యాలు, సంపత్తి కల్గి కష్టాలన్నీ పోతాయి దేహ, జీవ రాశుల్లో శుభాశుభ సంయోగంలో శుభాశుభ ఫలాలు జరుగు తాయి. మిశ్రగ్రహాల వల్ల మిశ్రమ ఫలాలు కలుగుతాయి.

గర్గవచనం ప్రకారం మండూక గతి అధిక బాధలు లేక అనారోగ్యం, మర్కటగతి గొప్పభయం కలిగిస్తాయి. సింహావలోకన గతి మరణాన్ని ఇస్తుంది

సింహావలోకన సమయంలో మండూకగతి అంతర దశ ఉంటే ముందుగా మరణాన్ని సూచించవచ్చు.

కన్యనుండి కర్కాటకానికి గల గతిలో (మండూకగతి) కర్కాటకరాశి మొదటిభాగంలో చాలా మంచి ఫలితాలు కలుగుతాయి. రెండవభాగంలో యాత్రలు, ప్రయాణాలు కలుగుతాయి.

సింహం నుండి మిథునగతి (మండూకగతి)లో మిథున బుధరాశి దశలో మొదటిభాగంలో మంచి ఫలితాలు రావు. రెండవభాగంలో నైఋతిదిశ ప్రయాణం (దక్షిణ-పశ్చిమం) అనుకూలంగా ఉంటుంది.

మేష సింహ, కర్కాటక దశలో పశువు, ఆటంకాలు, పొడవటం జరుగుతాయి. మరియు దక్షిణ దిక్కుకు ప్రయాణం కలుగుతుంది. మిథున దశలో సంపద నష్టం కలుగుతుంది. మీనం తరువాత వచ్చే వృశ్చికదశలో సింహావలోకన గమనం దశలో ఉత్తరానికి వెళ్తారు. ఇంకా క్లేశాలు అనుభవిస్తారు.

మకర, ధనుస్సుదశలో మానసిక బాధలు కలుగును. ధనుస్సుదశలో మేషదశలో భయం కలుగుతుంది. ప్రయాణాలుంటాయి. బంధుదుఃఖం, మరణం కలుగు తాయి. వృశ్చికంలో. తులాదశలో వివాహం. మంచి అభివృద్ధి కలుగుతుంది. మేషదశలో శుభ్ర ఫలితాలు కలుగుతాయి. దక్షిణానికి ప్రయాణం కలుగుతుంది.

దేహ, జీవరాశుల్లో శని ఉంటే ముందుగానే మరణాన్ని సూచించవచ్చు. ఏ గ్రహం లేకుంటే ఈ దశలు సామాన్యంగా ఉంటాయి. ఈవిధంగా కాలచక్ర దశలను పరిశీలించి ఫలితాలను ఇచ్చే అవకాశం ఉంటుంది. విజ్ఞులు మరింత లోతుల్లోనికి పరిశోధనలు చేయుదురుగాక!



## మన భారతదేశమే ఒక ఋషిపీఠం.

ఋషులందించిన మహోన్నత సంస్కృతి మనది. నాగరికదేశాలన్నీ శిరస్సు వంచి నమస్కరించే సంస్కారాల వైభవం మన వారసత్వసంపద.

మనిషినో, భూమండలాన్నో మాత్రమే కాక, విశ్వాన్నంతటినీ ఏకచైతన్యంగా దర్శించే మహర్షులు విశ్వశ్రేయస్సు కోసం అందించిన విద్యలు అనంతం. అన్ని కాలాలకూ, అన్ని దేశాలకూ వర్తించే అలౌకిక శాశ్వత సత్యాలు, ఋషుల ద్వారా దర్శింపబడి, శాస్త్రాలుగా ఆవిష్కరింపబడ్డాయి. ఆ ఆర్ష మార్గాన్ని అనుసరించే ఈ దేశంలోని కవులు, వాగ్గేయకారులు, శాస్త్రవేత్తలు ఎన్నో విషయాలను వెల్లడించారు.

ఆ మహావిజ్ఞాన సంపదను, అందరికీ అర్థమయ్యే శైలిలో, స్ఫూర్తి కలిగించే రీతిలో అందజేసే ప్రయత్నంలో ఆవిష్కరించినదే ఈ ఋషిపీఠం-భారతీయ మాసపత్రిక. మనిషిలోని 'మనిషితనాన్ని' విస్పష్టంగా నిర్వచించి, విశ్వచైతన్యంతో అనుసంధానించే ఋషి వాక్కులే ఈ పత్రికలోని అంశాలు.

మన సంస్కృతిని ఉద్ధరించడానికి కంకణం కట్టుకున్నామని చెప్పడం లేదు. దానిని-సంస్కృతిని మనం ఉద్ధరించనవసరం లేదు. ఆచరించిన మహర్షుల్ని గౌరవించుకోగలిగితే చాలు. మన కళ్ళు మనం తెరుచుకోగలిగితే చాలు. సంస్కృతిని విస్మరించిన జాతికి మనుగడే ఉండదు. అలాగే ఆధునిక యుగ మార్పు సమకాలీన జీవన విధానాలలోని పెనుమార్పుల్ని చూసి ఆగిపోనవసరం లేదు.

స్పష్టమైన సంకల్పంతో, స్పష్టమైన అవగాహనతో సమకాలీన జీవనరీతుల పరిశీలనతో-చిన్నారుల మొదలుకొని, నవయువతరాన్ని ప్రాధాన్యం చేసుకొని వృద్ధుల వరకు.. అందరి కోసం ఈ ఋషిపీఠం మాసపత్రిక. గొప్ప గొప్ప విషయాలని సరళ సుబోధకంగా, సాధికారికంగా అందించాలి అనే ప్రాథమిక సత్యాన్ని ఈ పత్రిక ఎప్పటికీ మరువదు.

ఎన్నో రంగాలలో ప్రసిద్ధులైన మహాత్ముల రచనలతో, ప్రత్యేక శీర్షికలతో, పాఠకులు కూడా పాల్గొనే వేదికలతో ప్రతి సంచిక ప్రత్యేక సంచికగా మన కోసమే కాక భావి తరాల కోసం కూడా ఉపయోగపడే రీతిలో-ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో, అత్యంత ఆకర్షణీయంగా, సమగ్రంగా అద్భుత సంపదగా తీర్చిదిద్దాలని మా ఆశయం.

**శ్రీ సామవేదం షణ్ముఖశర్మ సంపాదకత్వంలో**

**ఇక నా భారతీయత అని సగర్వంగా చాటుకొనే పరిపాటి**

**ఈ ఋషిపీఠం భారతీయ మాసపత్రిక**

**ఋషిపీఠం**

# భారతీయ సంస్కృతి - సంస్కృతం

రామర్తి కమలా ఉమామహేశ్వర రావు

సమ్యక్ కృతమ్ సంస్కృతమ్ – చక్కగా సంస్కరింపబడిన భాష సంస్కృతమనీ, ప్రపంచంలోని అన్ని సంస్కృతులకూ సంస్కృతభాషే మూలమని మన ఆర్యుల అభిమతం. ఇది చదవగానే మనకు ఒక ప్రశ్న ఇక్కడ తలెత్తుతుంది. సంస్కృతి ముఖ్యంగా భారతీయ సంస్కృతికి సంస్కృతభాషకు ఏమిటి సంబంధం? అని ఏ జాతి సంస్కృతి ఐనా ఆ జాతి సాహిత్యంపైనే ఆధారపడి ఉంటుంది. ఇక ఇక్కడ మనం సంస్కృతభాష గురించి చదివేసేం, సాహిత్యం గురించి చదివేసేం, ఆ వాఙ్మయం గురించి చదివేసేం మొత్తం తెలుసుకోవాలనుకోవడం సముద్రాన్ని మథించడంలాంటిదేనేమో! కానీ . . . అందులో అణుమాత్రమైనా సంస్కృతభాష గురించి తెలుసుకుంటే చాలు మన భారతీయ సంస్కృతి గురించి మొత్తం తెలుసుకోవచ్చేమో! మరి మొత్తం సాహిత్యాన్ని తెలుసుకోవాలన్న జిజ్ఞాస కలిగి ఉంటే మన సంస్కృతే ప్రపంచ సంస్కృతిగా మారే అవకాశం ఉంటుంది గదా! ఇంతకంటే రెంటికీ గల గొప్ప సంబంధం ఇంకోటి ఉంటుందా! అందుకే దీనిని దేవభాషగా సురభాషగా మన ఆర్యులు కీర్తించారు.

ప్రాచీనభాషలుగా చెప్పుకునే ప్రపంచ భాషలన్నిటిలో కూడా సంస్కృతభాషలోనే మనకు ప్రాచీనతమమైన సాహిత్యం కన్పిస్తుంది.

అయితే ఇక్కడ సంస్కృతభాష గురించి ప్రజల్లో ఒక అపోహ ఉంది. శిష్టులకు మాత్రమే అందుబాటులో ఉండే భాష కాబట్టి అది సామాన్య ప్రజానీకానికి దూరమైందనీ.. అందువల్లనే దాని వ్యాప్తి తద్వారా వచ్చే సంస్కృతి అందుబాటులో లేదనీ...కానీ... అది సరైన అభిప్రాయం కాదు. ఎందుకంటే ఎక్కడైనా ఏ సాహిత్యం లోనైనా జనసామాన్యం మాట్లాడేభాషకు, సాహిత్యంలో ప్రయోగింపబడే భాషకూ కొంత వ్యత్యాసం ఉంటుంది. ఇక్కడ జరిగింది అదే. వ్యవహారంలో సంస్కృతభాషా ప్రాచుర్యం సామాన్యజనం వరకూ పోకపోవడమే ఇక్కడ జరిగిన చిన్నలోపం. అదే సంపూర్ణంగా జరిగినవాడు సంస్కృతభాషతో భారతీయ సంస్కృతికి ఉండే సంబంధం నీరువల్ల కలిగే కమ్మదనానికీ, అనేక ప్రయోజనాలకీ నీటికీ ఉండే సంబంధంలా కన్పిస్తుంది. మన హిందూ సమాజంలో ఉండే ఆచారాలు, సంప్రదాయాలు, నీతి నియమాలు, ధైర్య సాహసాలు, కుటుంబాల మధ్య ఉండే సంబంధ బాంధవ్యాలు ఇవన్నీ కూడా మనకు సంస్కృత భాషలో చెప్పబడిన వేదాలు, పురాణాలు, ఇతిహాసాల నుండి పుటికిపుచ్చుకున్నవే. అందుకే మన భారతీయ సంస్కృతి నుండి సంస్కృత భాషను విడదీయడమంటే పైన చెప్పినవిధంగా సాధ్యం కాని నీటినుండి దానినుండి వచ్చే ప్రయోజనాలను, గుణాలను విడదీసే ప్రయత్నం చేయడమే.

మరి మన ఈ సంస్కృతితో ఇంతగా ముడిపడి ఉన్న సంస్కృతభాషా వైశిష్ట్యం గురించి సంక్షిప్తంగానైనా తెలుసుకోవలసిన అవసరం ఎంతైనా ఉంది. సంస్కృత భాషలో అతి ప్రాచీనకాలంలోనే సాహిత్యానికి రూపకల్పన జరిగినట్లు మనకు ఎన్నో నిదర్శనాలు ఉన్నాయి. ఒక దేశం యొక్క సంస్కృతి, సౌభాగ్యాలు ఆ దేశ సాహిత్యంలో వెల్లివిరుస్తాయి. అలాగే మన సంస్కృతికి ఇంతటి వైశిష్ట్యం కలిగిందంటే అది సంస్కృత సాహిత్య ప్రభావమే అని చెప్పొచ్చు. భారతీయుల సంస్కృతీ సంప్రదాయాలకు సంస్కృత సాహిత్యం దర్పణం వంటిది. ఎందువలనంటే మన సంస్కృతిలో కనిపిస్తున్న వేదాలు, సంహితలు, సూక్తులు, ఉపనిషత్తులు, ఇతిహాసాలు, పురాణాలు ఏది

తీసుకున్నా కూడా అన్నీ సంస్కృత సాహిత్యం నుండి నేర్చుకున్నవే. అయితే ఇవన్నీ కూడా కేవలం ఆధ్యాత్మిక బోధనలు తెలియజెప్పడమే కాదు. ప్రతి సూక్తి వెనుక మనకు ఒక శాస్త్రీయ దృక్పథం గోచరిస్తుంది. మరి వేదాలతో మొదలైన మన సంస్కృత సాహితీ ప్రపంచి దర్శన, నీతి, రాజనీతి, అర్థ, జ్యోతిష, గణిత, ఆయుర్వేద, కావ్య, నాటక, కథా, నీతికథా మొదలైన అనేక రూపాల్లో నేటికీ మనకు దర్శనమిస్తూనే ఉంటాయి. ఏ జాతినైనా సరే సన్మార్గంలో నడపడానికీ, చక్కగా తీర్చిదిద్దడానికి సంస్కృత సాహిత్యం ప్రభావం చూపినంతగా మరే సాహిత్యం చూపలేదనడంలో అతిశయోక్తి లేదు.

మన సంస్కృతి ఇంతటి మహోన్నతమైన ప్రయోజనాలు కలిగి ఉన్నదంటే దానికి కారణం సంస్కృత సాహిత్యమే. ప్రజలకు నీతిని బోధించి తద్వారా సన్మార్గంలో నడపడమే మన వేద, పురాణ, కావ్య, నాటకాదుల ప్రయోజనం. తపస్సు, త్యాగం, ఉదారత, ఆశావాదం, శాస్త్రీయ దృక్పథం ఇవన్నీ కూడా భారతీయులకు తొలుత అందించింది సంస్కృత సాహిత్యమే. గ్రీకు సాహిత్యంలో వలె ఉన్నది ఉన్నట్లుగా చూపించడమో, లేదా ఆంగ్ల సాహిత్యంలో వలె కావ్యాలను దుఃఖాంతాలుగా పూర్తి చేసి అయోమయంలో పడేయడమో మన ఆదర్శము కాదు. ప్రజలకుకాని, సమాజానికి కాని ఆదర్శ జీవితాన్ని చూపించి, వారిలో ఆశావాదాన్ని రేకెత్తించి, మంచి చెడు విచక్షణ, న్యాయాన్యాయ వివేచన కలిగించి, కావ్యాలను సుఖాంతాలుగా ముగించి తద్వారా ఆశావహిని సన్మార్గులను చేసి సంస్కృతిని పరిరక్షించడమే మన సంస్కృత సాహిత్య పరమ ప్రయోజనం. అందుకే సంస్కృత సాహిత్యం నుండి మన సంస్కృతిని విడదీయడమనేది తీపి నుండి తియ్యదనాన్ని తీసే ప్రయత్నం చేయడమే.

ఇక మరి ఇంతటి గొప్ప సంస్కృతిని మనకందించిన సంస్కృతాన్ని అందరమూ కలిసి ఒక కాపు కాయవలసిన సమయం ఆసన్నమైంది. పాశ్చాత్య నాగరికతా ప్రభావంలో మన సమాజం ముఖ్యంగా యువత ఆ ప్రవాహంలో కొట్టుకుపోతుంది. ఛాందసులూ, మూర్ఖులూ మాత్రమే సంస్కృత అధ్యయనం చేస్తారన్న భావన వారిలో నాటుకుపోతుంది. వారు చేసే ప్రతి ఆలోచనా మంచీ, చెడూ రెండూ కూడా మన సాహిత్యంలో ఉన్నాయనీ, రెంటికీ వ్యత్యాసమెరిగి మెలగడమే మన సంస్కృతి బోధిస్తున్నదన్న విషయాన్ని మనం నిరూపించ గలగాలి. పరభాషా జ్ఞానార్జన తప్పుకాదనీ, ఆ ప్రవాహంలో కొట్టుకుపోయి మన సంస్కృతిని మర్చిపో కూడదని చెప్పగలగాలి. అందుకే

**పఠామి సంస్కృతమ్ నిత్యమ్**

**వదామి సంస్కృతమ్ సదా** అని మనం నమ్మి ఆచరించ గలిగిననాడే దాని వైశిష్ట్యాన్ని, గొప్పతనాన్ని చెప్పగలుగుతాము.

**సంస్కృతస్య ప్రసారాయ**

**నైజమ్ సర్వమ్ దదామ్యహమ్**

అని కొందరైనా నమ్మి చిత్తశుద్ధితో ఆచరించగలిగితేనే మనం మన సమాజాన్నీ, ప్రజలనూ, తద్వారా దేశాన్నీ కన్నతల్లి దగ్గరకు చేర్చే ప్రయత్నం చేయగలుగుతాం. అందుకోసమే అందరమూ నడుం బిగిద్దాం కలిసి శ్రమిద్దాం.

# జ్యోతిర్నాట్యం (కూచిపూడి ఆత్మయజ్ఞమవే గొల్లకలాపం)

భాగవతుల లక్ష్మీనరసింహం

కూచిపూడి నాట్యకళకు ప్రసిద్ధమైనది. ఈ కళాక్షేత్రంలో ఉన్న శ్రీ రామేశ్వరస్వామి అను రామలింగేశ్వర స్వామి వారు వెలసియున్నారు. ఈ గ్రామం లోని నర్తకులందరూ భరతుని నాట్యశాస్త్రాన్ని మూలంగా తీసుకొని భగవత్ కథలను నృత్యగానాల ద్వారా ఆరాధన చేస్తూ నాట్యప్రచారం నాట్యమేళాల రూపంలో ఒక ప్రత్యేక శైలిని సంతరింపజేశారు. ముఖ్యంగా ఈ నాట్యరీతి భారతీయ పురాణేతిహాస ఉపనిషత్సారం. కూచిపూడి పరిపుష్టమైన సాహిత్యం. సంపూర్ణసంగీతం. రసం, భావం పరవిన్యాసాలతో కూడుకొన్న సంప్రదాయం.

కూచిపూడి ప్రదర్శనల్లో పూర్వరంగం గోచరిస్తుంది. ఇందు వేదప్రవచనాలు, రంగపూజ, ఇంద్ర ధ్వజస్థాపన, గణపతి స్తోత్రం, నటరాజస్తుతి, గురుప్రార్థన సభావందనం, ఇష్టదేవతా ప్రార్థన మొదలైన ఆధ్యాత్మిక అంశాలెన్నో చోటు చేసుకుంటాయి.

నృత్యం సంపూర్ణకళ. సమాహారకళ. దీనివల్ల ధర్మార్థ కామమోక్షాలు, ఆనందం, ఆరోగ్యం మొదలైనవి సమకూరుతాయి. మానవజీవితమే ఒక కళ. సృష్టిలోని సౌందర్యోపాసనే ఒక కళ అన్నట్లుగా కూచిపూడి నృత్య శైలి తీర్చిదిద్దబడింది. కూచిపూడి కలాపాలు, యక్షగానాలు, వ్యవస్థాంశాలు, నృత్యరూపకాలు మొదలైన వెన్నో ప్రత్యేకంగా రూపుదాల్చాయి.

ఇక్కడ ముఖ్యంగా కలాపప్రక్రియ ప్రస్తుతాంశం. కలాపాల ముఖ్యసందేశాలు వేదాంతపరంగా, విజ్ఞాన పరంగా, బ్రహ్మజ్ఞానాల పరంగా తీర్చిదిద్దబడి ఉంటాయి. కూచిపూడి వాసులువేదాధ్యయనంతో పాటు నాట్యవేదాన్ని అనుష్ఠిస్తూ యోగమార్గంలో నృత్యశైలిని తీర్చిదిద్దారు.

**కూచిపూడి భామకలాపం - గొల్లకలాపం :**

భామాకలాపమనే ప్రదర్శన భావ, స్వర రాగ, లయ, రసోచితంగా రూపుదాల్చింది పరమగురువు సిద్ధేంద్రుల కృపవల్ల. కూచిపూడిని ఒక నాట్యకేంద్రంగా నెలకొల్పి అందులోని నర్తకుల శరీర శారీరాలు పారమార్థిక విపంచికకు తగినవిగా ఎంచి ప్రత్యేక తపస్సును క్షేత్రంలో గావించి నాట్యం యజ్ఞతుల్యం, బ్రహ్మోపదేశోద్భవం కావడం వల్ల వేదవిదులు యజ్ఞయాజులు, దానశీలురు పొందే ఉత్తమగతులను పొందుతారు కాబట్టి కూచిపూడి వాస్తవ్యులకు సిద్ధేంద్రులు నాట్యోపదేశం చేసి భారతావనికి కూచిపూడి ద్వారా వన్నె చేకూర్చారు.

జీవాత్మ-పరమాత్మల ఐక్యానుసంధానాన్ని భామా కలాప ప్రదర్శన ద్వారా ఒక విలువైన కళాప్రక్రియను అందించారు. నాయకుడు ప్రసిద్ధుడు శ్రీకృష్ణపరమాత్మ, సత్యభామ జీవాత్మ. ఇందులోక వ్యవహార విజ్ఞానం, అహంకార వర్తనాలు చూపి విశ్వసంకేతమైన సత్యభామ జడను ఇటు జ్యోతిశ్శాస్త్రజ్ఞులకు, యోగశాస్త్రకోవిదులకు, అటు నాట్యశాస్త్రకోవిదులకు సంతోషాన్ని చేకూర్చే రీతిగా సత్యభామా వేణీ వృత్తాంతాన్ని సంహితల్లో ఉన్న జ్యోతిశ్శాస్త్ర వాస్తుశాస్త్ర విషయాలెన్నింటినో కలాపం ద్వారా తెలిపారు.

విశ్వహింసాపరుడైన నరకాసురుని మర్దించి విశ్వ సంరక్షణ చేసిన సత్యభామ విశ్వాంతరాత్మునకు దేవేరి అవడం వల్ల ఆమె విశ్వమాత కవడం చేత (మోహినీ తత్త్వమై) విశ్వాంతరాత్ముడు ఆ జడను సత్యాదేవికి కానుకగా ఇచ్చాడు.

వేద స్వరూపాన్ని, వేదాంగాల పరిజ్ఞానాన్ని, వాటి లోని గుప్తమైన వైజ్ఞానికాంశాలనెన్నింటినో శ్రీ రామయ్య

గారు అశ్వయజ్ఞమనే గొల్లకలాప దృశ్యరచనలో తెలియపరిచారు. కథాంశంతో సమాంతరంగా ఈ విషయాలు విశదీకరించడం పండిత పామరులకు ముచ్చటగొలిపే రీతిలో ఉన్నాయి. వేదగతిని అర్థం చేసుకునేందుకు ఉపయోగపడే శిక్ష, వ్యాకరణం, ఛందస్సు, నిరుక్తం వంటి శాస్త్రాల్లో పాండిత్యం గడించిన వీరు పై వేదాంగాలతో పాటు మరొకటైన కల్పంలో చెప్పబడ్డవాటిల్లో ముఖ్యంగా యజ్ఞయాగాది కర్మలైన వేదవిహిత కర్మలను గృహ్య సూత్రాల ద్వారా గృహస్థులు తెలుసుకునే వైజ్ఞానిక రహస్యాలను సూటిగా తెల్పినారు. వేదవిషయాలకు సంబంధించిన శ్రౌతసూత్రాలను ఈ దృశ్యరచన ద్వారా సులువుగా అందించారు. వేదాంగాలలో ముఖ్యమైన జ్యోతిషం వేదపురుషునికి కన్నువంటిది. జీవన విధాన గమనానికి మార్గదర్శకాన్ని, వేదతత్వాన్ని జ్యోతిషమనే కంటితో సాక్షాత్కరింపచేసుకున్న వీరు వేదాలు యజ్ఞాలు చేయమన్నాయన్న విషయాన్ని ఈ ప్రదర్శనలో ధృవపరచి యజ్ఞపట్టులో యజ్ఞవైశిష్ట్యాన్ని తెలిపినారు.

వీరి జ్యోతిషవిద్యా పాటవాలకు తగినట్లు యజన యాజనాది షట్కర్మలను, పిండోత్పత్తికంటే పూర్వమే ప్రారంభమైన వైదిక సంస్కార పరంపరలైన గర్భాదానంతో ప్రారంభమై అంత్యేష్టితో కూడిన షోడశకర్మల వివరణలు ఈ ప్రదర్శనలో చోటుచేసుకున్నాయి.

జ్యోతిశ్శాస్త్రంలో చెప్పబడ్డ ద్వాదశ భావాలకు ఆధ్యాత్మిక విచారణతో దరువుల రూపంలో ఆడుకుంటూ పద్యాల రూపంలో పాడుకుంటూ నర్తకులు కలాపరీత్యా వేదాంతాన్వయాన్ని అందిస్తూ భచక్రంలోని ద్వాదశ భావాలను వివరించడంలో వారి విషయ ప్రతిపాదనా సామర్థ్యం కూచిపూడి నృత్యానికి మరింత బలం చేకూర్చి వేదాంత, విజ్ఞాన, బ్రహ్మజ్ఞాన నిరూపణలు చేసినారు.

పరగ నీటిలోని పద్మపత్రము రీతి
బురదనుండి ఎర్ర పుష్ప మాద్కి

వృథలను దగ్గరకు రానిచ్చేవారు కారు. హఠయోగ, రాజయోగ విశారదులై ఉపనిషత్తుల పరమార్థం తెలుసుకున్న పరమహంసలు. అటువంటి వారికి ఐహికాలైన ఈ వ్యథా విషయాలు మానసికాందోళన ప్రదాలు కాజాలవు కదా.

శ్రీరామయ్యగారు కూచిపూడిలో పుట్టి అస్పర్శ భాగవతులై, గజ్జకట్టి నర్తకులై, గరికపర్తి సుప్రసిద్ధ నాట్యాచార్యులై నాట్య నాటక సూత్రాన్ని ధరించిన సూత్రధారులై కోట్లకొలది కొనగోలు పల్కుతూ, జంత్రగాత్రులై, మధుర మార్దంగికులై, ఘంటం పట్టి సరసకవులై, నిత్య కర్మానుష్ఠానపరులై, యోగవిద్యా ప్రవీణులై, నటరాజార్చకులై కూచిపూడిలో అవతరించిన కారణజన్ములు. వీరు క్రీ.శ. 1893కి సరియైన విజయ నామ సంవత్సర మాఘ బహుళ త్రయోదశి మహాశివరాత్రి పుణ్యకాలంలో ధారణ యోగంతో హంసను మూలాధారం నుండి ఉద్గమింప చేసి బ్రహ్మరంధ్రాన్ని ఛేదించుకొని స్వచ్ఛంద నిర్యాణ మొందినారు. వారి మధురానుభూతులు మాత్రం గొల్ల కలాపంలో ప్రతిబింబిస్తున్నాయి

**అశ్వయజ్ఞమనే గొల్లకలాపం :**

జ్యోతిషంలో వివరించబడ్డ గ్రహకారకత్వాలు, ద్వాదశ భావకారకత్వాలకు సంబంధించిన విషయాల నెన్నింటినో గొల్లకలాపకర్త వారి జ్యోతిష విద్యాపాటవాలకు తగినట్లు అశ్వయజ్ఞ కలాపంలో దరువుల రూపంలో కందార్థ రూపంలో ఆడుకుంటూ పద్యాల రూపంలో పాడుకుంటూ నర్తకులు వేదాంతాన్వయాన్ని రసహృదయులకు అందిస్తారు.

అశ్వయజ్ఞమనే ఈ కలాప ప్రక్రియలో బ్రహ్మజ్ఞాన పరిపూర్ణులై అంతర్ముఖులై పిండోత్పత్తి, యజ్ఞపట్టు అనే రెండు మహత్తర విషయాలచే విలసితమైన అశ్వయజ్ఞ కలాపాన్ని బ్రహ్మీభూత భాగవతుల రామయ్యగారు రచించారు. వేదాంతాది శాస్త్రాల్లో అపార పాండిత్యం,

యోగవిద్యా ప్రావీణ్యం, నాట్యకళాప్రావీణ్యం, కలాపాల సూత్రధారిత్వంలో అభినయ విద్యా ధురంధరులై నాట్యాన్ని సమాహార కళగా ఈ కలాపం ద్వారా కూచిపూడి ప్రత్యేకతను చాటియున్నారు.

ఈ గొల్లకలాపంలో ప్రౌఢవనితకు విప్రవర్యునికి జరిగే నాట్యచర్చ వేదాంతాది విషయాలలో వస్తువు అంటే పరవస్తువు, పరబ్రహ్మ పదార్థాన్ని వేదాంతపరంగా తర్కంలో పిండోత్పత్తి, జననం వివరించబడ్డాయి. మానవ జీవిత పరమావధి సత్కర్మలు ఆచరిస్తూ బ్రహ్మజ్ఞానానికి మార్గం ప్రవచించబడింది. బ్రహ్మజ్ఞానసంపదకు సహకరించగల వేదాంతాది విషయాలు చర్చించబడినాయి. సర్వం స్వస్వరూపంగా బ్రహ్మమే అనే అనుభూతి గలవాడే బ్రాహ్మణుడు (బ్రహ్మజ్ఞాని) అని ప్రకటింపబడింది. ఇటువంటి క్లిష్టవేదాంత విషయాన్ని సూత్రీకరణ రూపంలో చెప్పడం కన్నా సాధారణ జనులకు అందడం కోసం రామయ్యగారు నాట్యరూపంలో చెప్పి రసవంతం చేసి ఆనందంతో పాటు ఆధ్యాత్మికతను నేర్పించడంలో సఫలమైనారు.

గొల్లభామ పాత్ర ఎంపికలో పాలు, పెరుగు, చల్ల అనేవి యజ్ఞ సంభారాలు. దధిరూపమైన హవిస్సు అనే పెరుగును గూర్చి వేదంలో వర్ణన ఉంటుంది. పాలు మర్త్యలోకమనీ, నెయ్యి స్వర్గలోకమనీ వేదం చెప్తోంది. అంటే దేవతలు స్వీకరించే హవిస్సుకు పూర్వరూపమే పెరుగు. అది తెచ్చిన వనిత దేవతలకు ప్రీతి చేస్తుందన్న పూజనీయ భావంతో ఈ పాత్రను ఎన్నుకోవడం జరిగింది.

గొల్లతె వేదమాతలాగా విప్రుణ్ణి బ్రాహ్మణునిగా తీర్చి దిద్దే ఉపనిషద్వాణి. గొల్లయొక్క గురూపదేశం నది వంటిది. విప్రుని బ్రహ్మానుభవమే సముద్రంలో లయం చేసే స్థానం. అదే లయ స్థానం. కర్మానుభవం నుండి బ్రహ్మభావనకు తరలించే అనుగ్రహ స్వరూపం తనను ఉపాసిస్తున్న విప్రుడు తన బిడ్డను బ్రాహ్మణునిగా అలంకరించే వేదమాత ప్రతి జీవుని బుద్ధి స్వరూపమైన సరస్వతి. విప్రుడు శబ్దం, గొల్లవనిత అర్థం. ఇద్దరి ఏకాత్మానందమే గొల్లకలాపం.

విప్రుని పాత్ర : ఇతడు వేదసారం. వేదాభ్యాసం చేసే విప్రునికి గమ్యం స్వర్గం. అందుకు అవసరమైన పంచమహాయజ్ఞాలు, షోడశకర్మలు మొదలైనవి చేసినవాడు ఈ విప్రుడు. కేవలం కర్మచేస్తేనే చాలు ఇంకేమి చేయనవసరం లేదు. కర్మవల్ల జ్ఞానం వస్తుందని నమ్మి ఈ శరీరమే నేను. జీవితానికి పరమార్థం స్వర్గం అనే భావాన్ని ఇంకా కలిగి ఉన్నారు.

నమోస్తు సర్వ దేవేభ్యో ద్విజాతిభ్య శుభం తదా
జీతం సోమేన వైరాజ్ఞా శివం గోబ్రాహ్మణాయచ

ఈ కలాపంలో ప్రదర్శనకు ముందు జరిపే పూర్వ రంగంలో ఈ నాలుగుసముద్రాల మధ్యలో గల భూమండలం లోని గోబ్రాహ్మణులకు శుభముగుగాక అనే సంకేతంలో – భూలోకవాసుల క్షేమం దైవాధీనమై ఉంది. దైవానుగ్రహం కోసం మంత్రాలతో హోమం చేయాలి. ఆహుతులతో తృప్తిపడిన దేవతలు అనుగ్రహిస్తారు. ఆ మంత్రాలు బ్రాహ్మణుల యందున్నాయి. హోమ ద్రవ్యాలు పాలు, పెరుగు, నెయ్యి గోవులయందున్నాయి. వీరిద్దరి చేత దేవతలు తృప్తి చెందినవారై తద్వారా సమస్త జీవకోటి సుఖంగా ఉండుగాక అని పూర్వరంగ ప్రార్థనలో భరతుడు నాట్యశాస్త్రంలో తెలిపిన విషయాన్ని గైకొని ఈ గొల్లకలాపాన్ని రూపొందించడంలో ఉదాత్తమైన విషయాన్నుంచినారు కవిగారు.

పుంభానుపుంభ విషయేక్షణ తత్పరోపి
బ్రహ్మావలోకన ధియుం నజహాతి యోగి
సంగీత తాళ లయ వాద్య వశంగతాపి
మౌళిస్థ కుంభ పరిరక్షణ ధీర్నటీవ
ప్రాపంచిక విషయాలకు సంబంధించిన అంశాల్లో

ఎప్పటికీ నిమగ్నమైనా యోగి తనబుద్ధిని అంటే చిత్త వృత్తిని బ్రహ్మానుభవంనుండి మరల్చడు. అదేవిధంగా నర్తకుడు సంగీత, రాగ, లయ వాద్య విన్యాసాలలో గతులు తప్పకుండా నర్తిస్తూ మౌలికమైన పూర్వకుంభాన్ని రక్షించు కుంటూ నాట్యయోగాన్ని ప్రదర్శిస్తూ ఉంటాడు ఈ భావాన్నే గొల్లకలాపం ద్వారా కవిగారు రూపొందించారు

ఇందులో కథ ఏమిటంటే – ఒక వేదవిప్రుడు, ఒక వ్రజ వనిత ఒకచోట తారసపడతారు. ఒకరికొకరు నీ వివరం చెప్పుమంటే నీ వివరం చెప్పుమని ప్రశ్నించు కుంటారు. పాలమ్మి మేము గొల్లవారము అంటుంది. దానితో విప్రుడు ఆమెను హాస్యంగా మాట్లాడతాడు. అప్పుడు ఆమె ఈ బ్రాహ్మణుడు తన జన్మకు, విద్వత్తుకు గర్వించి కేవలం దేహమే తానుగా ఉన్నాడని తెలుసుకొని తాను మనస్సులో కర్మ సోమయాజియా బ్రహ్మసోమ యాజియా అనే భావంతో సందేహం కల్గి ఉపనిషత్తు సారమైన బ్రహ్మవిద్యను బోధించే ఉద్దేశ్యంతో మీరు ఎవరని అడుగుతుంది అందుకు తాను పరంపరగా సదాచారం పాటిస్తున్న బ్రాహ్మణుడనని, పంచ మహాయజ్ఞాలను చేశానని, సత్కర్మ నిరతుడనని చెప్తాడు అప్పుడు పాలమ్మి బ్రాహ్మణత్వం జాతిత్వంలో రాదని, కర్మవల్ల ద్విజత్వం వస్తుందని, అయితే ద్విజత్వం వల్ల భగవత్ దర్శనం కాదని చెప్తుంది. అప్పుడు బ్రాహ్మణుడు కర్మవల్ల జ్ఞానం వస్తుందని చెప్తాడు పాలమ్మి కర్మఫలమనిత్యమనీ, జ్ఞానం నిత్యమనీ ఈ రెండింటిని సమానం చేయడం ప్రమాద మనీ అంటుంది. బ్రాహ్మణుడికి పిండోత్పత్తి ప్రకరణం, యజ్ఞపట్టు చెప్పి యజ్ఞాలవల్ల శాశ్వత సుఖం రాదనీ, ఆత్మనిష్ఠతో మానసిక యాగం చేయమని బోధచేసి ఆత్మయజ్ఞ కలాపం చెపుతుంది.

ప్రదర్శన ప్రారంభంనుండి రచన పాకం గట్టి పడుతుంది. తర్కం చోటు చేసుకుంటుంది. ఇది ఆఖ్యానంగా చెప్పేకంటే చిన్న సంభాషణలో చెప్తే వాదం యొక్క పురోగతి బాగా అర్థం అవుతుంది. సంభాషణా సూత్రం ఈ విధంగా ఉంటుంది. ఇందులో నాట్యవేదం ధర్మార్థమోక్షపరమైన రీతిగా బ్రహ్మ రచించి ప్రయోగార్థం భరతునికి ఇచ్చారు. లోకహితం కోరి జ్యోతిషశాస్త్రాన్ని బ్రహ్మ నిర్మించాడు వేదాలన్నీ యజ్ఞాల ప్రాముఖ్యాన్ని తెలుపుతున్నాయి ఈ రచనలో కూడా యజ్ఞాల ప్రాముఖ్యం చెప్పబడి ప్రత్యేకమైన కాలంలోనే యజ్ఞాలు చేయడ మనే జ్యోతిషం ద్వారా చెప్పిన అంశాలను సూచించడం జరిగింది. ఆత్మయజ్ఞమనే గొల్లకలాపం నృత్యపరమైన యజ్ఞం. యజ్ఞంలో పంచీకరణ జరుగుతుంది. ఈ ఆత్మ యజ్ఞమనే నాట్యయజ్ఞంలో పంచభూతాలు సంగీకరణ మవుతాయి. అది ఎలాగంటే అంగవిక్షేపం వల్ల వాయువు, నాదప్రసారం వల్ల అగ్ని, పరోక్షంగా జలం, పదతాడనం వల్ల భూమి, భావాభినయం వల్ల ఆకాశం. (మనస్సు - ఆకాశతత్త్వం)

ఉదాహరణకు పిండోత్పత్తి ప్రకరణాన్ని జ్యోతిష పరంగా తెలుసుకోవచ్చు

**సభాప్రాముఖ్యం :**

**సభాకల్పతరుర్భాతి వేదశాఖోపశోభితః**
**శాస్త్ర పుష్ప సమాకీర్ణో విద్వత్ భ్రమర శోభితః**

సహజంగా జ్యోతిష సదస్సులు, కూచిపూడి కళా సదస్సులు దేవర్షులు, మహర్షులు, దేవతలు, దైవజ్ఞులు మొదలైనవారితో వెలుగుతూ ఉంటాయి. అటువంటి సభలను ఉద్దేశించి ప్రదర్శనలు జరుగుతూ ఉంటాయి. **పూర్ణచంద్రుడీ సభ** : సిద్ధేంద్రుల వారు సభలో పండితుల ప్రాముఖ్యాన్ని భామాకలాపంలో వివరించారు. అలాగే గొల్లకలాపంలో కూడా- ఈ సభాసదులంతా కూడా పూర్ణచంద్రులవలెనున్నా, ఐరావతం వలెనున్నా, శరత్కాల మేఘములవలెనున్నా సభాసదులైన విద్వాంసు లందరినీ స్తుతించి యజ్ఞపూర్వోత్తర కథను చెప్పుటకు ఉద్యుక్తురాలగును. గొల్లకలాపములో సభలోని పెద్దలను

షోడశకళలతో కూడిన చంద్రునితోనూ, స్వచ్ఛతతో కూడుకున్న ఐరావతంతోనూ, శరత్కాల మేఘాలతోనూ విశేషాలను ప్రస్తుతిస్తూ సభాసదులను గౌరవించడం ముఖ్యం.

**కలాప సభలు :** సత్యాచార సభలుగాను, వేదాంత సభలుగాను, వేదాంత వేద్య సభలుగాను, గుణోజ్జ్వల సభలుగాను, వీణావాణివిశేషలక్షిత సభలుగాను (అంత్ర గ్రాలు) చెప్పబడినాయి. ఈ విశేషాలన్నీ కలాప సూత్ర ధారుని ప్రజ్ఞాప్రాభవాలను బట్టి తీర్చిదిద్దబడతాయి. అలాగే జ్యోతిష సభల్లో దైవజ్ఞుల విద్యా కౌశల్యంతో ఆ సభలు విశేషంగా నిర్వహించబడతాయి.

**కలాప ప్రారంభంలో ప్రమదవిత విప్రవర్యుల సంవాదఘట్టం :** ఓ తరుణీమణీ! నీ ముఖారవింద సుందర వక్షోవిలాసంబులు, వయ్యారంబులు చూడగా, నా డెందమ్మునకు ఆనందంబయ్యె. నీ పేరేమో సభకు తెలుపుమమ్మా!

పరిచయ వాక్యాలలో ముఖారవిందం లగ్నభావం (బ్రహ్మతేజస్సు) అనిర్వచనీయమైన జ్ఞానవిలాసాలు దర్శించి ఆనందించడం. ఒకరితో ఒకరు ఉత్కృష్టమైన తత్త్వ విశేషాలు సంభాషించుకొనే సత్సంగానికి సమయం సూచితం. పాలోయమ్మ పాలు! అంటూ త్రోవలో అయ్యవారిని చూచి ముఖతేజస్సుకు ముగ్ధురాలై ఆగుతుంది గొల్లెత. ఇక్కడ వ్యక్తిత్వం దశమ భావం. ఆ విప్రునికి గొల్లభామలో జ్ఞానానందం దర్శించి తానుకూడా ఆమెతో సంభాషించాలనుకుంటాడు. వీరిరువురి సంభాషణలో ఐక్యయజ్ఞం అనే ఆధ్యాత్మిక పరాకాష్ఠ సందేశానికి పూర్వరంగం సిద్ధమౌతుంది. విప్రుడు మీరెవరు అని అడుగగా గొల్లభామ మేము గొల్లవారమయ్యా స్వామీ! అంటుంది. బ్రాహ్మణుడు ఏమి వారము., ఆదివారము, సోమవారము మున్నగు వారాలని వింటిని కానీ గొల్లవారమని వినలేదమ్మా అని హాస్యం చేస్తాడు. కవిగారు వారాలకు సంబంధించిన విషయాలు చెప్పదలచి పంచప్రాణాలైన ప్రాణ, అపాన, వ్యాన, ఉదాన, సమాన వాయువుల వివరణ అందించదలచి ప్రాణ, అపాన వాయువుల మధ్యలో ఉన్న సమాన వాయువులో ఉండే సప్తధాతులలో సప్తవారాలుగా జ్ఞానేంద్రియాలను అనుప్రకాశింపజేసి సప్తధాతులలో నేత్రాలు, చెవులు, నాసికారంధ్రాలు, నోరు మొత్తం సప్తసంఖ్యలలో గోచరిస్తూ శరీరంలో సమాన వాయువు వల్ల కాలగమనాన్ని చూపదలచుకొని హాస్యరసం ద్వారా కవిగారు అందించిన జ్యోతిషాంశం ఇది.

భామ : ఓ స్వామీ! మీ వాక్చాతుర్య ప్రౌఢిమలు తేజోవిశేషంబులు చూడగా నా మనంబున నాశ్చర్యము కల్గినది. దానిని మనవి చేసెదను, సమాధానము నొసంగుడీ మహాత్మా! సదుత్తరంబొసగుడి! అడుగుమా కుందరదనా! (వాక్చాతుర్య ప్రౌఢిమలు ద్వితీయ భావ విశేషాలు. తేజో విశేషాలు. జ్ఞానానందాన్ని దర్శించడం తనుభావ విశేషాలను ప్రస్తుతించడం. సదుత్తరం లోగొనటలో ఇక్కడ బుద్ధిబలం, వేదవేదాంతాలు ఆచారాలు నిండిన బృహస్పతి రూపంలో కనిపిస్తుంది.

ఎవ్వరొక్క మీర లెరిగింపుడిందరు
వినగ మీ కులంబు వివరణంబు
చెయ్యులెప్పుడేమి చేయుదురో వాని
నెల్ల దెల్పుమయ్య నేర్పుటకయు!

అంటూ వివరాలను కోరిన నేపథ్యంలో ఇక్కడ దేవ పిత్రు మానుష యజ్ఞాల ప్రస్తావనలు కనిపిస్తాయి. అయినా బ్రాహ్మణుడు షట్కర్మల ద్వారా ఎట్లా అవుతాడనే గొల్లభామ వాదిస్తుంది.

వదలి మేము చేయబడెడ చెయ్యులవెల్ల
వెల్ల మాకు తెలియబడంగమాట!

నీకు తెలిసినని నిక్కముగా చెప్పదవే! - అనడంలో యజనయాజనాది షట్కర్మలు. ఇంకా షోడశ కర్మలను వివరిస్తుంది.

జాతకర్మాది సంస్కారాలతో బీజ సంబంధమైన గర్భ సంబంధమైన దోషాలు నశించి దేహం పునీతమౌతుంది. షోడశ సంస్కార విధానం దేవాత్మ పూర్ణత్వాన్ని పొందడానికి మంచిమార్గమని చెప్పబడింది. మొదటి 15 సంస్కారాలు శరీరాన్ని సంస్కరించేవిగనుక పంచదశసంస్కారాలని వ్యవహారం.

గర్భాధానం, పుంసవనం, సీమంతోన్నయనం, జాతకర్మ, నామకరణం, అన్నప్రాశనం, చౌలం, ఉపనయనం, ప్రాజాపత్యం, సౌమ్యం, ఆగ్నేయం, వైశ్వదేవం, గోదానం, స్నాతకం, వివాహం - అపరిక్రియ అయిన పితృకర్మతో కలిపి షోడశ కర్మలు. వివిధ కర్మల వివరాలు బ్రాహ్మణుడు, గొల్లభామల మధ్య చర్చకు వస్తాయి.

భామ జన్మనా జాయతే శూద్రః అనే శ్రుతి ప్రమాణంతో ఈ లోకంలో జన్మించిన దేహధారులందరూ శూద్రులే కాని బ్రాహ్మణులు కారయ్యా స్వామీ అని నివేదన చేస్తుంది. బ్రాహ్మణులవడానికి బ్రహ్మమే వీరు సర్వం బ్రహ్మంగా దర్శించాలి. మరి జన్మమాత్రం చేత బ్రాహ్మణులు ఎట్లా అయ్యారు? పంచ మహాయజ్ఞాలు చేసి బ్రాహ్మణులు ఎట్లా అయ్యారు? అంటూ ప్రారంభమైన చర్చ కర్మ సిద్ధాంత ప్రతిపాదకంగా గత జన్మల పుణ్యపాపాలు ఈ జన్మలోని కర్మలకు హేతువు లవుతాయనే భావ ప్రతిపాదనకు దారితీస్తుంది. గతంలో తాను చేసిన పుణ్యపాపాలను అనుసరించి స్వర్గ నరకాదులు అనుభవించి తిరిగి జన్మం వచ్చేటప్పుడు జరిగే కర్మ ప్రభావం చర్చకు వస్తుంది.

భామ : మునుకొని జీవుండు మొనసి నక్షత్రమై ఆకాశమున గొన్ని యహములుండి అరిత్య కరణ ... దిగి కొన్ని దివములు హిమకణంబై యంత నిలకువాలి ఓషధీరూపమై యునర గొన్నాళ్ళుండి అటుపి ... చతుర్విధాన్నమగుచు పురుషున కాహారభూతమై కొంత కాలము వసించి ఋతువేళ కాంత గర్భమందు శోణితమున గూడి అంత గర్భపడుచూ ఒక ముద్దయై పాతపాతపాయువాది సర్వేంద్రియములు ఉద్భవము లగుచూ .... అనే వివరణలో సంతానం కలిగే విధాన వర్ణన చేయడం కనిపిస్తుంది. సప్తమం దారాసంబంధం, నవమం పూర్వకర్మ సంబంధం, వ్యయం కర్మ పరిపక్వం. ఈ మూడింటి సంబంధానికి ద్వితీయానికి సంబంధం ఉంటుంది.

దేవతలు మానసిక యజ్ఞంలో విరాడ్రూపునే హవిస్సుగా భావించి యజ్ఞం చేశారు. ఈ యజ్ఞం కాల యజ్ఞం. దీనిలో వసంత ఋతువు-ఆజ్యం, గ్రీష్మం - చిరుగు పుల్లలు, శరత్తు-హవిస్సు. వసంతో అస్యాసీదాజ్యమ్, గ్రీష్మ ఇధ్మ శ్శరద్ధవిః అనే పురుష సూక్త వాక్యాలు ఇక్కడ దృష్టిలో పెట్టుకోవలసినవి. ఇక్కడ ఋతువులు కారకులు. వసంతానికి శుక్రుడు, గ్రీష్మానికి రవి,కుజులు, శరత్తుకు బుధుడు, హేమంతానికి గురుడు, శిశిరానికి శని, వర్షానికి చంద్రుడు కారకులు అనే పరిజ్ఞానం ఈ సందర్భంగా తెలియచేస్తున్నారు. ఒకవైపు కాలయజ్ఞం, ప్రకృతి యజ్ఞం వివరాలను మరోవైపు జన్మకారణాలను, జన్మించే విధానాలను తెలియజేస్తూ సృష్టియజ్ఞానికి, ఆత్మయజ్ఞానికి, శరీరోత్పత్తి జరిగే అంశాలకు మధ్యలో సామ్యాన్ని చూపించడం, దాన్ని నాట్యరూపంలో, భావ రూపంలో, సంభాషణరూపంలో తెలిపి విజ్ఞానవంతులను చేసే ప్రయత్నం చేయడం ఈ అంశంలో ప్రత్యేకంగా మనకు కనిపిస్తుంది.

గొల్ల - కాంతతో పురుషుండు గలసిన యారాత్రి (శుక్రుడు కారకుడు) చింతపండు పెరుగు చేరు భంగి పంచరాత్రులలో బరగ బుద్బుదమౌను. గర్భధారణకు పిమ్మట ప్రథమ మాసమందు శుక్రుడు పిండంబు పక్వాన పేర్మి రాల్చు, మాసంబులోపల మరి శిరంబేర్పడు, ఇరు మాసముల బాహుంలిరవుదాల్చు. మూడోమాసాన

ముదముమదరంబు హారాది సంపద ఘటిల్లు, నాల్గవ నెలయందు నవరంధ్రములు కలిగి మాతృగర్భమందు మసలుచుండు, మాస పంచకాన మాంసరక్తాదు లంటూ... తెలియజేసే అంశాలు వైజ్ఞానికంగా సృష్టి యజ్ఞాన్ని తెలియజేసేవిగా ఉంటాయి. పిండాండంలో ఏమి ఉంటుందో బ్రహ్మాండంలో అదే ఉంటుంది. **అణోరణీయాన్ మహతో మహీయాన్** అనే అంశం ఇక్కడ ప్రత్యేకంగా వర్ణించబడుతుంది. అదేవిధంగా ఆత్మ యజ్ఞాన్ని అర్థం చేసుకుంటే ఈ సృష్టి యజ్ఞం కూడా అదే విధంగా జరుగుతుందనే విషయ వివరణకు మూలం చెప్పినట్లుగా ఉంటుంది. ఈ జ్యోతి పరంజ్యోతి. ఈ మూలమైన జ్యోతి వ్యక్తుల మధ్యలో విస్తరిస్తూ వేరు వేరు రూపాలలో వ్యక్తమౌతూ కనిపించే విధానం జ్యోతిష రూపంలో కనిపిస్తుంది. దానికి సంబంధించిన అంశాల పరోక్ష ప్రస్తావననే ఇక్కడ వివరించడం జరిగింది.

ఆన్న ప్రస్తావనలో శరీరానికి కులవర్ణాలు కాక మౌలిక భావాలను తెలియజేస్తూ ఉత్తముడుగా మానవుడు తీర్చి దిద్దడానికి గుణప్రాధాన్యాన్ని తెలియజేసే అంశం ఈ నాట్యంలో ప్రధానంగా కనిపిస్తుంది. దానికి జ్యోతిష్యాలు అందించే సందేశాలను, కర్మ ప్రకారం పుట్టుక ఎక్కడ ఎలా ఉన్నా వ్యక్తి ఉన్నతుడు అయ్యే విధానం తెలుసుకోవాలనే భావం ఇందులో అంతర్గతంగా చెప్పబడుతుంది.

చర్మ బ్రాహ్మణుడు, గొల్లలల మధ్యలో అతి దీర్ఘంగా చూపించిన శ్రీరామయ్యగారు తాత్విక రహస్యాలను మామూలు సంభాషణలో భాగంగా తెలియజేయ డానికి, నాట్యరూపంలో తెలియజేస్తూ సామాన్య మానవునికి మాన్యమైన సృష్టియజ్ఞాది అంశాలను అందించే ప్రయత్నంలో సఫలీ కృతులైనారు. దీని ఆవశ్యకత ఈ విధంగా గోచరిస్తుంది.

చిత్త బుద్ధి అహంకారాలను మూడింటిని యుత్పాలుగా గాను, ఉత్తమాక్షరమైన ఓంకారమును యూపస్తంభం గాను, జ్ఞానేంద్రియ కర్మేంద్రియ పంచప్రాణాలను పశువులుగాను, అనాహతమందు దశవిధ ప్రణవ రవములను మంత్రములుగాను, జ్ఞానమును సోమ రసము గాను, త్రికూట భ్రూమధ్యస్థానమును యజ్ఞశాల గాను, వివేకమును అధ్వర్యునిగాను, మనస్సును అరణిగాను, గురువాక్యమును చిత్రకోలగాను, ఆగామి సంచిత ప్రారబ్ధములను హోమద్రవ్యములుగాను, నిశ్చల భక్తిని కత్తిగాను, శమ దమములను స్రుక్కు స్రువములు గాను, సమచిత్త సత్య శౌచాదులను శ్రోతలుగాను, గంగా యమునా సరస్వతుల సంగమ స్థానమునందు అవభృథ స్నానము, శ్రద్ధ అతని పత్నిగా చేసుకొని ఆ క్షేత్రజ్ఞుని పైన చెప్పబడిన యజ్ఞ సంభారములలో అంతర్యాగము ఆత్మయజ్ఞము చేసి, సాయుజ్యమును పురోడాశమును భుజించినట్లు భావించవలెను. పరమార్థకుండును, సూక్ష్మాత్ముడై శ్రద్ధాపత్నీసమేతుండై త్రివేణీ సంగమ స్థానమున స్నానమాచరించి శాంతి అమానిత్వాది వస్త్ర గంధమాల్యాది అలంకారాలను ధరించి బ్రహ్మ సోమయాజియై వెలుగొందును.

ఈ అంశాలన్నింటిలోనూ అంతర్గతంగా రచయిత చెప్పదలచుకున్న అంశం ఒక్కటే. ప్రకృతిలో, శరీరంలో, మనస్సులో, సృష్టిలో, జీవి ఆవిర్భావంలో సర్వేసర్వత్రా జరిగే అంశం ఒకటే. అన్నింటికీ యజ్ఞమనే పేరు. ఆ యజ్ఞంయొక్క స్వరూప స్వభావాలు అన్నింటిలోనూ ఒకే విధంగా ఉంటాయి. ఆ రూపాన్ని తెలియజేసేవే హోమాదులు. కాలయజ్ఞం, సృష్టియజ్ఞం అంశాలను తెలియజేసేదే ఆత్మయజ్ఞం. గొల్ల, బ్రాహ్మణుల మధ్య జరిగే చర్చారూపంలో ఈ యజ్ఞ భావన తెలియజేస్తుంది. శ్రుతులలోని పురుషసూక్తం అర్థం చేసుకుంటే సృష్టిని అర్థం చేసుకున్నట్లే. జ్యోతిస్స్వరూపాలను అర్థం చేసుకుంటే ఈ ఆత్మయజ్ఞ మౌలికభావాన్ని తెలుసుకున్నట్లే.

# వేద విజ్ఞానమ్

ఆచార్య నరేంద్ర శాస్త్రి

విద్ జ్ఞానే ధాతోః నిష్పన్నః వేద శబ్దః సకలస్య జ్ఞానస్య సూచకః, యస్మిన్ సైద్ధాంతికం జ్ఞానం ప్రయోగాత్మకం విజ్ఞానం చ నిగూఢం విద్యతే. జ్ఞానస్య తత్త్వాత్మకస్య ప్రకాశకాః చత్వారః ఉపాయాః శాస్త్రే ప్రతిపాదితాః సన్తి. 1. అంశాని 2. రహస్యమ్ 3 సారః 4. సంగ్రహః చ ఏతైః ఉపాయైః మథితాత్ క్షీరాదపి లక్షణః, దధ్నః నవనీత ఇవ విజ్ఞానం అవశ్యం ప్రాప్స్యతి.

అస్మత్పూర్వజాః ఏతేషాం ఉపాయానాం ఉపయోగేన ఏవ, వేదాత్ నిత్య శుద్ధ ఆత్మానందం, భౌతికం చ విజ్ఞానవిష్టం లౌకికం సుఖం ప్రాప్తవంతః. అవిద్యయా మృత్యుం తీర్త్వా విద్యయామృతమశ్నుతే ఇతి శ్రుతి వాక్యం పురస్కృత్య తేషాం జీవనమపి, తేన సుపథా మనితం తేత్ నిశ్చయేన వయమపి తైరివ ఐహికం పారలౌకికం చ సంపూర్ణ సుఖం అనుభవామః.

అగాధసముద్ర ఇవ వేదే జ్ఞానవిజ్ఞాన రత్నాని తత్ర తత్ర సన్తి కుత్రచిత్ పదార్థవిజ్ఞానం, కుత్రచిద్ రసాయన విజ్ఞానం, ఏకత్ర గణితం అన్యత్ర ఆత్మజ్ఞానం. ఏవం పరమాణువిజ్ఞానం, ఆకాశవిజ్ఞానం, రత్నజ్ఞానం, కృషి విజ్ఞానం, వ్యాపారజ్ఞానం, ధర్మః, నీతిః, సంగీతం, శిల్ప శాస్త్రం, వాస్తునిర్మాణమ్, విమాన నిర్మాణం, కలాః ఏవం జ్ఞాతాజ్ఞాతాః అసంఖ్యాంశాః ఏతేతి తత్ తత్ శాస్త్రజ్ఞాః పరమాదరేణ ఉద్ఘోషయన్తి.

ఏవమేవ షడంగేభ్యః ఇతిహాసాదిభ్యశ్చ వేదోప బృంహణం మనీషిణః కుర్వన్తి. కింత ఇదానీం ప్రాయః శిక్షాశాస్త్ర ప్రాచీనస్య భవ్యస్య వైదిక విజ్ఞాన జ్ఞాన భాండారస్య మహతీ ఉపేక్షా భవతి ఖేదకరం శ్రద్ధావతాం సామాన్యానాం జ్ఞానవతాం మనీషిణాం మత్పవతాం విజ్ఞాననిష్ఠానాం ఇతి కృత్వా అస్మిన్ ప్రసంగే అత్యల్పం లిఖామి కథయామి చ.

**ఋతో భూయిష్ఠాం ఇత్యేకో అబ్రవీదగ్నిర్భూయిష్ఠ ఇత్యన్యో అబ్రవీత్। వధర్యన్తీం బహుభ్య ప్రైకో అబ్రవీదృతా వదంతశ్చమసాం అపింశత॥**

అస్మిన్మన్త్రే, విజ్ఞానే కథమృషీణాం ప్రీతిః స్వస్య ఆశయః చ ఆసీత్ అయం అంశః స్పష్టతయా దృశ్యతే. చత్వారః ఋషయః యజ్ఞకర్మాణి చమస పూరణసమయే చర్చాం కుర్వన్తిః ఏవం వదన్తి. ఆపః శ్రేష్ఠాః అన్యేభ్యః ఏవం ఏకే వదన్తి. అగ్నిః శ్రేష్ఠః ఇతి మన్యే వదన్తి. అన్యేమన్యన్తే, మేఘాః వా భూమిః ఉభాభ్యాం శ్రేష్ఠాః ఇతి. ఏతేషు అభిప్రాయేషు అతి సూక్ష్మః గర్భితః అర్థః భవతి. ఏతే సర్వేఽపి అపాదీనాం గుణాః ధర్మాః కార్యాణి ప్రభావాః చ జ్ఞాతవన్తః ప్రభోగాః విస్తరం శ్రేష్ఠయా ధారణయా సూక్ష్మదర్శన సామర్థ్యనీనః అనుభవః ఇతి ఉపాయైః ఏవ తేషాం జ్ఞానం అభూత్.

విజ్ఞానే యా అతిమహతీ ప్రభావశాలినీ చ కాఽపి విశిష్ట శక్తి విద్యతే తస్యాః ఉపయోగః ప్రయోగః ప్రదర్శనం కార్యరూపేణ వ్యక్తీకరణం ఏతత్ సర్వం మానవానాం పశూనాం వృక్షాదీనాం ఖేచరాణాం జలేచరాదీనాం వారాపర. [illegible] చ రక్షణాయ పోషణార్థం ప్రయోషణ ముక్త సుఖ జీవనార్థం [illegible] ప్రయోక్తవ్యం బోధనీయం ప్రచార ణీయం చ ఇయం తేషాం సిద్ధాన్తః.

అద్యతన విజ్ఞానం క్షణికసుఖార్థం ఆవిష్కారేషు సమ్పూర్ణం నిమగ్నం కిం చ శస్త్ర ప్రక్షేపణ్యాః చ కిం భవిష్యతీతి నైవ చిన్త్యతే. కింత సనాతన విశ్వజీవనస్య ప్రచోదకాః ఋషయః తథా న మన్యన్తే. తే తు చిరన్తన విశ్వజీవనం వాంఛాని అత ఏవ ఘోషయన్తి, యత్ సువిజ్ఞానం చికిత్సే ఆనాయ సహ్యాసమ్పదతే పశ్యాధాతే. తయోర్మధ్యత్వం యుతదర్శయస్మదిత్యైమోపతి హన్యాసత్ ఇతి. మయువారా ఋతాయతే. ఆది ప్రార్థనాభిః శన్నో మిత్రః, శం వరుణః ఆది కామనాభిః భగవన్తం విజ్ఞాన పుష్పం ప్రార్థయే. కామయే చ విజ్ఞాన నిష్ఠాః అధునికాః ప్రాచీనానాం ఋషీణాం అనుస్మరణేనవిధం నిరామయం శాన్తినిష్ఠం చ కుర్వన్తు.

## BETTER FUTURE FOR YOU

జన్మకాల గ్రహస్థితిగతులను పరిశీలించి, మంచి భవిష్యత్తు మరియు అభివృద్ధి కొరకు సహేతుకమైన సూచనలు ఇస్తున్న కన్సల్టేషన్ సంస్థ **Better future for you.**

మనుషులు ఒకరివలన ఒకరు ప్రభావితమవటం అనుభవంలో అందరూ అంగీకరించగలిగే వాస్తవం. అలాగే చదివే పుస్తకాలు, చూసే దృశ్యాలు, వినే మాటలు, పరిసరాలు మనుషుల మీద ప్రభావం చూపటం కూడా తెలిసిన విషయమే. అయితే ప్రభావితం చేస్తున్న అంశం ఆయా భావ పరంపర గ్రహాకారకత్వమే!

అంటే ఒక వ్యక్తి తన కారకరీత్యా సంక్రమించిన 'ఒకానొక' భావాన్ని కలిగి ఉండాల్సింది, దీనికి అతీతంగా మరొక భావ ప్రేరణకు లోనయి తాత్కాలికంగానైనా కొత్త వ్యక్తిగా రూపాంతరం చెందుతున్నారని అర్థం.

ఈ తాత్కాలిక అనుభూతిని, తన సహజ ప్రవృత్తిని– ఈ రెండింటినీ గల వ్యత్యాసం వ్యక్తి గుర్తించగలిగినట్లయితే, యోగదశ ప్రారంభమైనట్లే తనను తాత్కాలికంగానైనా ప్రభావితం చేసిన భావనాతరంగాలు శాంతి సౌఖ్యాలతో కూడిన అభివృద్ధినిస్తున్నట్లయితే వాటిని ప్రయత్నపూర్వకంగా తలపులలో నింపి, నిరంతర సాధనతో సదరు వ్యక్తి కొత్తదనం సంతరించుకుంటారు.

సుదీర్ఘమైన ఈ జీవితంలో సాధనద్వారా, సజ్జనుల సాంగత్యంద్వారా అనేక మార్పులకు అవకాశం ఉండగా, భవిష్యత్తు ముందుగానే రాసిపెట్టి ఉందని భావించటం సరికాదు.

నుదుటి రాత మార్పులేమనే ఒక శాశ్వత స్థిర అభిప్రాయంతో మనస్సును బందీ చేయటం వలన, నిరాశ, నిస్పృహలు అభివృద్ధి చెంది జీవితం కల్లోలమవుతుంది. ఎప్పుడైనా, ఎక్కడైనా సర్వకాల సర్వ అవస్థలయందు తన భవిష్యత్తు తానే నిర్ణయించుకొనే అవకాశం ప్రతి మనిషికీ ఉంది.

సామరస్యంతో కూడిన వైవాహిక జీవితం, అభివృద్ధితో కూడిన వృత్తి జీవితం – ఈ రెండింటినీ ప్రవృత్తి నిర్ణయిస్తుంది. ప్రవృత్తిని బుద్ధి నడిపిస్తుంది. బుద్ధి ప్రారబ్ధకర్మకు లోబడి పనిచేస్తుంది. గతంలోని అనుచిత ప్రవర్తన ప్రారబ్ధకర్మగా వర్తమాన జీవితంలో ఏ విధంగా ప్రతిబంధక మవుతుందో గమనించి, ఆ వ్యక్తిని తగురీతిగా ప్రేరేపించి, సౌఖ్యవంతమైన మంచి భవిష్యత్తుకు మార్గం చూపించి అభివృద్ధి చేయటమే **Better future for you.**

వివిధ వ్యాపారసంస్థలలో ఉన్నత ఉద్యోగ బాధ్యతలు నిర్వర్తించిన అనుభవం మరియు పరిశీలనా దృక్పథంతో రెండు దశాబ్దాలు జ్యోతిషం అధ్యయనం చేసిన అనుభవం–ఈ రెండింటిని మేళవించి, కర్మసిద్ధాంతం లోని నిరంతర కృషియొక్క ప్రాధాన్యతను అర్థం చేసుకుని విశ్వమానవ శ్రేయస్సు కొరకు **Better future for you** స్థాపించటం జరిగింది.

ప్రస్తుతం మేము అందించగల ముఖ్యమైన సేవలు

నాణ్యమైన వివాహ పొంతనలు.

వృత్తి, వ్యాపారాలలో అభివృద్ధికి సూచనలు.

మంచి భవిష్యత్తుకోసం శిక్షణ.

జ్యోతిష బోధన (ప్రాథమిక అంశాలు)

ఇంకా ఏమైనా సమాచారం
కావలసిన యెడల సంప్రదించండి.
సెల్. 9849733708

# సింహావలోకనం

అంబాల పార్థసారథి

ప్రస్తుత కాలంలో విడుదలవుతున్న వివిధ పంచాంగాలను జాగ్రత్తగా గమనించండి. పంచాంగముల లోని పలు అంశాలు ఉదాహరణకు తిథులు, నక్షత్ర ప్రమాణాలు, నవాంశలు, పుష్కరాంశలు, ముహూర్త నిర్ణయాలు ఏ రెండు పంచాంగములలో సరిచూసినా కలవడం లేదు. చివరకు పౌర్ణమి, అమావాస్య తిథులలో కూడా తేడాలు కనిపిస్తున్నాయి. అంటే ముహూర్త సమయాలు ఎంత లోపభూయిష్టంగా ఉన్నవో గమనించ ప్రార్థన. ఇది ఇలా ఎందుకు జరుగుతున్నది? శాస్త్రీయ పద్ధతిలో నిర్దుష్టంగా పంచాంగాలను తయారు చేయడం లేదా? ఎక్కడ లోపం ఉన్నది? దీనిని బట్టి చూస్తే మన జ్యోతిశ్శాస్త్రం తన పూర్వవైభవాన్ని పోగొట్టుకుని పేదవారి చిలకజోస్య స్థాయికి దిగజారే ప్రమాదం కనుచూపు మేరలో ఉన్నట్లు అనిపిస్తున్నది. దానివలన నాస్తిక వాదులకు, కొందరు శాస్త్రజ్ఞులకు మనలను విమర్శించి హేళన చేసే అవకాశాన్ని మనమే కల్పిస్తున్నాము. ప్రస్తుతం మనం నాలుగు రోడ్ల కూడలిలో గమ్యం తెలియక ఎటో వెతుకులాడుతున్నాము. ఎటు వెళ్ళేదీ నిశ్చయించుకోవాలి. మనం రాచబాటలో పయనించాలి.

ఈ విషయంలో పంచాంగంలో తెలిపిన తిథులు సాయన, నిరయన పద్ధతులలో ఏదైనప్పటికీ గ్రీన్‌విచ్ మిడ్‌నైట్ ఎఫిమెరిస్‌తో సరిపోయి తీరాలి. ఆ విధంగా పంచాంగం తయారు చేస్తే అన్ని పంచాంగములలో తిథుల ప్రమాణం (అద్యంతాలు) ఒకేరకంగా ఉంటాయి. అలాగే ఎన్.సి. లహరి (చిత్రపక్ష) అయనాంశను తీసుకొని గణించినా మంచిదే. ఈ విషయంలో రాష్ట్రీయ పంచాంగం (భారత సర్కారువారి ప్రచురణ)లో ఉన్న తిథి, నక్షత్ర లగ్నాలను కూడ సరిపోల్చాలి. ఏతావాతా, ముఖ్యంగా చెప్పదలచుకున్నది ఈ జ్యోతిశ్శాస్త్ర విజ్ఞాన ప్రామాణికతను తెలియజేయవలసిన ఆవశ్యకత ఎంతైనా అవసరం.

ఈ సందర్భంగా కొన్ని ముఖ్యాంశాలను మీముందు ఉంచడానికి ప్రయత్నిస్తాం.

1. మన ప్రాచీన గ్రంథాలలో ఎన్నో యోగాలను చెప్పారు. ఉదాహరణకు అందరికీ సుపరిచితమైన పంచ మహాపురుష యోగాలను తీసుకుందాం. ఎ) భద్రయోగం : ఫలదీపికలో మంత్రేశ్వరుడు బుధుడు తన స్వస్థానాలు మిథునం లేదా కన్యలో (ఉచ్చలో) కేంద్రస్థితిలో ఉన్నయెడల ఈ యోగం ఏర్పడుతుందని చెప్పారు. దీర్ఘాయుష్షు, బుద్ధి కుశలత, విద్వాంసుల చే పొగడ్తలు, ఐశ్వర్యవంతుడు, వాక్పటిమ మున్నగు సత్ఫలితాలు పొందగలడని వచించాడు. అయితే ఇక్కడ ఒక సందేహం కలుగుతున్నది. బుధునకు కేంద్రాధిపత్య దోషం, సప్తమంలో బుధుడు ద్విస్వభావ రాశిలో ఇచ్చే బహుభార్యత్వం వంటి దోషాలు ఉండవా? ఈ విషయాన్ని ఏ గ్రంథకర్తలూ నిర్దుష్టంగా వివరించలేదు. భావార్థ రామాయణం (శ్రీమత్ రామానుజా చార్యుల వారి రచన) ప్రథమాధ్యాయం లగ్నతరంగంలో మకరలగ్నానికి సంబంధించిన 3వ శ్లోకాన్ని గమనించండి.

మకరే జాయమానస్య పంచమస్థో భృగుస్సుతః
రాజ్యస్థశ్చేత్ భృగుర్యోగం న దదాతి కదాచన ॥

దీనికి బి.వి. రామన్‌గారు ఇచ్చిన వ్యాఖ్యను పరిశీలించండి. "For a person born in Capricorn, Venus in 5th house is good. If, However, he is in the 10th, he may not give rise to

ary yoga" అంటే శుక్రునకు కేంద్రాధిపత్యం దోషం ఉన్నట్లు శ్రీమణ్యరామానుజులే సూచించారు. అలాగే శశయోగం తీసుకుంటే కర్కాటక లగ్నం వారికి అష్టమాధిపతి అయిన శని సప్తమంలో మేలు చేస్తాడా? మేషలగ్న జాతకులకు సప్తమంలో ఉచ్ఛలోని శని పాపి కాదా?

రుచక యోగంలో కుజుడు కర్కలగ్న జాతకులకు సప్తమంలో ఉచ్ఛలో కీడు చేయడా? ఇటువంటి పరస్పర విరుద్ధమైన పరిస్థితులను మన ప్రాచీన గ్రంథాలలో విపులంగా విశదీకరించలేదు. దానివలన అనేక సందేహాలు ఉత్పన్నమై నివృత్తి కావడం లేదు. ఇలాంటి విషయాలను జ్యోతిశ్శాస్త్రవేత్తలు పూర్వాపరాలను పరిశీలించి నిష్కర్షగా తేల్చవలసిన ఆగత్యం ఎంతయినా ఉన్నది.

2. జైమిని పద్ధతిలో ఫలితాలను చెప్పే శాస్త్రజ్ఞులు చాలా తక్కువమంది కనిపిస్తున్నారు. ఇలాగే సాగితే ఆ శాస్త్రజ్ఞానం కాలగర్భంలో కలిసిపోయే ప్రమాదం ఉన్నది. ఈ పద్ధతిలో అనుభవజ్ఞులైన శ్రీ ఇరుగంటి రంగాచార్యులవారి నుండి మన జ్యోతిర్వాస్తు విజ్ఞాన సంస్థ కొందరికైనా తగు శిక్షణ ఇప్పించి ఆ శాస్త్ర విజ్ఞానాన్ని ముందుతరాలకు అందించాలి. జైమినీ సూత్ర వివరణ అందరికీ అందుబాటులో ఉండేలా కాపాడాలి.

3. మనం మామూలు వింశోత్తర దశాపద్ధతిని ఉపయోగిస్తున్నాము. కొందరు కాలచక్ర దశాపద్ధతిని, కొందరు (జైమిని) చర దశాపద్ధతిని ఉత్తర భారతదేశంలో యోగినీ దశాపద్ధతిని ఉపయోగిస్తున్నారు. పై పద్ధతులను ఉపయోగించే పండితులనుండి వారి అనుభవసారాన్ని సేకరించి ప్రయోగ ఫలితాలను అందరికీ అందుబాటు లోనికి తీసుకు రావడానికి ప్రయత్నిద్దాం. కనీసం ఏ రెండు దశా పద్ధతులలోనైనా సరిచూసి ఫలితాలను నిర్ధారిస్తే తప్పు ఐచ్చే అవకాశం ఉండదని మా అభిప్రాయం.

4. తాజికశాస్త్రం పాశ్చాత్య పద్ధతిలోని ప్రోగ్రెషన్‌కు చాలా దగ్గర సంబంధం ఉంది. పాశ్చాత్యులు ప్రోగ్రెషన్స్. Solar Arc (Forward & Reverse), Transits (గోచారం) వీటన్నిటినీ క్షుణ్ణంగా విచారించి ఫలితాలను నిర్దుష్టంగా చెబుతున్నారు. అదే మన ప్రాచీన గ్రంథాలలో గోచారాన్ని చంద్రలగ్నం నుంచి గణనలోనికి తీసుకోవాలనే చెప్పారు. అలాగే మంత్రేశ్వరుడు ఫలదీపిక 26వ అధ్యాయంలో జన్మనక్షత్రం నుంచి వివిధ గ్రహాలు గోచారం వివిధ నక్షత్రాలలో ఇచ్చే ఫలితాలను విశదీకరించాడు. ఈ మధ్య కొందరు శాస్త్రజ్ఞులు గోచారాన్ని లగ్నం ఆధారంగా చెప్పాలని అంటున్నారు. ఏది ఏమైనా ఫలితాలు సక్రమంగా రావడానికి ఏ పద్ధతిని ఉపయోగించాలో కొంత పరిశోధన చేయవలసిన అవసరం ఉన్నది.

5. ఏ పురాతన గ్రంథాలలోను చెప్పబడని కాలసర్ప యోగాన్ని గురించి ఈ మధ్య కొందరు భయోత్పాతాన్ని కలుగజేయడమే కాక దానికి సంబంధించిన హోమాలు. జపాలు చేయాలని, అందుకు ఎంతో ధనం ఖర్చవుతుం దనీ ప్రజలను మభ్యపెడుతున్నారు. ఈ కాలసర్ప యోగానికి సంబంధించిన వివరాలు ప్రామాణికత సహితంగా లభించిన యెడల సరిఅయిన పంథాలో విశ్లేషణ చేయగలమని శాస్త్రజ్ఞులకు మనవి చేసుకుంటు న్నాము.

6. జాతక పారిజాతం 8వ అధ్యాయం 55వ శ్లోకంలో వర్గకుండలిలో కూడా దృష్టులను చూడాలని ఉన్నది. కొందరు అది తప్పు అని చెబుతున్నారు.

7. ఆయుర్దాయం విషయంలో చాలాసూత్రా లున్నవి గానీ అన్నీ తలొక ఫలితాలను ఇస్తుంది.

8. పరాశర మహర్షి జైమిని చాలా దశా పద్ధతులను చెప్పారు. అవి ఏ సందర్భంలో వాడాలో కొంత స్పష్టంగా లేదు.

9. ఉపగ్రహాలైన యమ ఘంటక, అర్ధ ప్రహార, కాల, మృత్యులను గురించిన సమాచారం దొరకడంలేదు. గణన పద్ధతిని ఇచ్చారు. ఫలనిర్ణయం అలభ్యం. అలాగే గుళిక, మాందికి రెండు గణన పద్ధతులనిచ్చారు. కొందరు రెండూ ఒకటేననీ, కొందరు అవి వేరు అనీ చెప్పారు. కొంత కన్ఫ్యూజన్ ఉన్నది. దేనిని ఎలా ఉపయోగించాలో ఇతమిత్థంగా తేల్చలేదు. ఈ విషయాలలో జ్యోతిశ్శాస్త్ర వేత్తలు మాకు సూచనలనీయ ప్రార్థింతుము.

10. మెడికల్ ఆస్ట్రాలజీని పరాశర మహర్షి శయనాది అవస్థలు మున్నగుచోట్ల చెప్పాడు. గ్రహదోషాలకు చేయవలసిన హోమాలను గురించి చెప్పాడు హోరారత్నంలో కూడా అభుక్తమూలా విషయంలో రెండవ అధ్యాయంలో బలభద్రుడు విపులీకరించాడు. ఈ రోజులలో హోమాలు చాలా ఖర్చుతో కూడిన పని. సాధారణవ్యక్తి మందుల ఖర్చులకీ, ఆస్పత్రుల ఖర్చులకీ తట్టుకోలేని స్థితిలో ఉండి హోమాలకు ఖర్చు ఎలా చేయగలడు? తక్కువ ఖర్చుతో గ్రహదోషాలను నివారించగలిగే ఉపాయాలను కనిపెట్టి ప్రచురించాలి. అప్పుడే జ్యోతిశ్శాస్త్రం ప్రయోజనకారిగా ఉంటుంది. జ్యోతిశ్శాస్త్రం డబ్బులు దండుకునే సాధనం కాకూడదు. అపకీర్తి పాలు కారాదు.

11. ఈ మధ్య తార్కికవాదులు ముఖ్యమంత్రిని కలుసుకుని విజ్ఞాపన చేసి కొందరు వాస్తు పేరు చెప్పి సంఘానికి ద్రోహం చేస్తున్నారనీ, కట్టడాలను కూల ద్రోయించి ప్రజలనుంచి డబ్బులు దండుకుంటున్నారనీ విన్నవించారని టి.వి.లో వార్తను ప్రసారం చేశారు. ఉదాహరణకు పూర్వకాలంలో నైఋతిదిశలో పశువుల కొట్టం. ఇంటిచుట్టూ విశాలంగా స్థలాలు ఉన్న రోజులలో ఆగ్నేయంలో వంటగది పెట్టాలనే సూత్రం ఏర్పాటు చేసి ఉండవచ్చు. నైఋతి నుంచి వీచేగాలి ఆగ్నేయంలో ఉన్న వంటగదిలో నుండి నిప్పురవ్వలు పూరిళ్లు, గొడ్లపాకల మీద పడి అగ్నిప్రమాదాలు ఏర్పడి హాని జరుగకుండా ఈ సూత్రాలను ఏర్పరచి ఉంటారు. ప్రస్తుతం లభ్యమవుతున్న గ్రంథాలలో పరస్పర విరుద్ధమైన సూత్రాలు ఉంటున్నాయి. అపార్టుమెంట్లలో, బహు అంతస్థుల భవనాలలో, ఇంటిచుట్టూ గాలి కూడా పూర్తిగా దొరకకుండా సింగిల్‌రూమ్, టూరూం అపార్ట్‌మెంట్‌లో నివసించే వారికి ఈ వాస్తు శాస్త్రసూత్రాలు అమలు అవుతాయా? ఒకే బిల్డింగ్‌లో తక్కువ కొలతలు గల భూముల్లో మున్సిపల్ రూల్స్ ప్రకారం ముఖద్వారాలు వివిధ దిక్కులలో ఉండేటట్లు కడుతున్న ఇళ్ళకు లోన్లు, లైఫ్‌టైం ఎర్నింగ్స్ ఖర్చుపెట్టి అందులో నివసించే బ్రతుకులు అధోగతి పాలు కావలసిందేనా? వీధిశూలలు, స్థలంలో దిక్కోణాలు కల స్థలాలలో ఉండేవారికి నివారణోపాయం లేదా? వారి ఇళ్ళను కూలగొట్టవలసినదేనా? పేదలు కట్టుకున్న ఇళ్ళకు దోషాలు తప్పవా? దేవుడు దయాహీనుడా? శాస్త్రం వారి జీవితాలకు ఏవిధమైన వెలుగునూ చూపలేదా? సామాజిక స్పృహ (దృక్పథం) లేని శాస్త్రాల వలన సగటు మనిషికి ప్రయోజనం ఏమిటి? మన మహర్షులు, మహాత్ములు ఈ శాస్త్రాలను మహారాజులకు, చక్రవర్తులకు మాత్రమే అనుగ్రహించారా? సప్తర్షినాడి, భృగునాడి వంటి గ్రంథాలలో సాధారణ వ్యక్తుల జాతకాలను గురించిన చర్చయే కనిపిస్తున్నది గానీ అవి చక్రవర్తుల జాతకాలు కావు. కనుక ఈనాటి శాస్త్రజ్ఞులు కూడా ఈనాటి మధ్య మనుష్యులకు అనువయ్యే సూత్రాలను శాస్త్రబద్ధంగా అందజేయడం వారి సామాజిక బాధ్యత.

శ్రీమద్భగవద్గీతలోని పురుషోత్తమయోగంలోని ఈ క్రింది శ్లోకాలను గమనించండి.

**ఊర్ధ్వమూల మధశ్శాఖ మశ్వత్థం ప్రాహురవ్యయమ్**
**ఛందాంసి యస్యపర్ణాని యస్తం వేద స వేదవిత్ ॥**

అధశ్చోర్ధ్వం ప్రసృతాస్తస్య శాఖా గుణ ప్రవృద్ధా విషయ ప్రవాళాః

అధశ్చమూలా న్యను సంతతాని కర్మానుబంధీని మనుష్యలోకే ॥

నిర్మానమోహాజిత సంగదోషా అధ్యాత్మ నిత్యా వినివృత్త కామాః

ద్వంద్వైర్విముక్తా స్సుఖదుఃఖ సంజ్ఞైర్గచ్ఛంత్యమూఢాః పదమవ్యయంతత్॥

శ్రీ తాళ్ళపాక అన్నమాచార్యుల కొమారుడు పెద తిరుమలయ్యగారు తెలుగు చేసి వ్రాయించిన వ్యాఖ్య ఆత్మ పరటి శరీరమందు ప్రవేశించే అప్పుడున్నూ ఆ శరీరం విడిచే అప్పుడున్నూ తన ఇంద్రియాలకు తానే యేలికె గనుక ఆ యింద్రియాలున్నూ పంచ తన్మాత్రలున్నూ వెంటనే కొంచుబోవును. అటువలె ఆత్మ యింతవట్టున్ను కొంచుబోవును. (శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయ ప్రాచ్య పరిశోధనాలయం ప్రచురణ) శ్రీ లక్ష్మీ ఎసి భక్తి వేదాంత స్వామి ప్రభుపాదులు (ఇస్కాన్) మిథ్యాహంకారము, భ్రాంతి, దుస్సాంగత్యము నుండి శాశ్వతత్వమును అవగతమును చేసికొనిన వారును, కామవర్జితులును, సుఖ దుఃఖములనెడి ద్వంద్వములనుండి బయటపడిన వారును అగు మనుష్యులు అట్టి అవ్యయ పదమును పొందగలరు (భగవద్గీత 777వ పుట)

మాస్టర్ ఎక్కిరాలవారు శంఖారావం 496 పేజీలో ..తనయందు తనకు ప్రత్యేకమైన ఆసక్తి యుండదు. ఇది సాధించుటకే అసంగము అను శబ్దమును కృష్ణుడను గ్రహించెను. దానిని వినియోగించుట తెలిసినవానికి దానిద్వారా జగత్కర్మను జరుగనిచ్చుటయే గానీ తన ఆసక్తి యుండదు. ఆ జరుగుచున్నది నటకు గాదని తెలియును గనుక తాను పొరలాటు పడుటకవకాశముండదు. ఫలితముగా జరుగుచున్న కర్మల సత్ఫలితములు దుష్ఫలితముల వాసన తనయందు నిలువయుండదు. సెలయేటి నీటివలె తాను జగత్కర్మననుసరించి పోవుచుండుట . . .". జ్యోతిశ్శాస్త్రం కర్మను విశ్లేషించి ఫలితాలను సూచించు శాస్త్రం. అట్టి శాస్త్రజ్ఞులు స్వయంగా కర్మచక్రంలో కూరుకునిపోయే కర్మలనుండి రక్షించు కోవాలి.

లిండా గుడ్‌మాన్ అనే అమెరికా దేశపు జ్యోతిష్కురాలు 1995లో పరమపదించు నాటికి ఆమె ఆంగ్ల ప్రచురణలు 100 మిలియన్ల (10 కోట్లు) ప్రతులు అమ్ముడైనాయి. అంతేకాక ఆమె గ్రంథాలను చాలా భాషలలోనికి అనువదించబడి ప్రపంచంలోని అన్నిదేశాలలోను విస్తృతంగా వ్యాప్తిలో ఉన్నాయి. ఆమె మరణానంతరం ఆమె వ్రాసిన Relationship signs అనే పుస్తకాన్ని Crystal అనే ఆయన ప్రచురించారు. ఆ పుస్తకాల Popularity కి కారణం ఆమె జ్యోతిశ్శాస్త్రాన్ని అతి సాధారణ వ్యక్తి కూడా తన జాతకచక్రాన్ని స్వయంగా తానే తయారు చేసుకుని కంప్యూటరు మీద కాదు, స్వయంగా పుస్తకంలో ఇచ్చిన పట్టికల ఆధారంగా ఫలితాలు చూసుకోవచ్చు. ఆ విధంగానే Lyn birk beck అనే ఇంగ్లాండుదేశపు జ్యోతిశ్శాస్త్రజ్ఞుడు కూడా Do it yourself Astrology అనే పుస్తకంలో కూడ ప్రతివారూ స్వయంగా జన్మ పత్రికలు స్వయంగా తయారుచేసి ఫలితాలను చూసుకునే విధానాన్ని ఇచ్చాను. దానివలన ద్వారా How to improve one's Self ద్వారా మంచి ఫలితాలను పొందవచ్చును. Derek and Julia parker "Compleat astrology అనే పుస్తకం 1985 నాటికి అమెరికాలో 10,000, Fulltime, లక్షా పదిహేను వేలమంది Part time Astrologers, 1300 AFA Members ఉన్నట్లు వ్రాశారు. (ఈ సంవత్సరాలలో వారి సంఖ్య ఇంకా పెరిగి ఉండాలి)

ఈ సాంకేతికయుగంలో మనం మన పద్ధతులను సింహావలోకనం చేసుకుని పునస్సమీక్ష చేసుకోకుండా "మాతాతలు నేతులు త్రాగారు మా మూతులు వాసన చూడండి. అనే పంథాలో పోతే ఈ శాస్త్రానికి, దానితో బాటు మనకు అధోగతి పట్టి కాలప్రవాహంలో కొట్టుకు పోవలసి వస్తుంది.

ఈ మధ్య వచ్చిన సునామీ మనకు వరాహ మిహిరుని బృహత్సంహిత వైపు దృష్టి మళ్ళించడానికి కారణమై. ఈ శాస్త్రం ముఖ్య ఉద్దేశ్యం ప్రజలకు ముందు ముందు సూచనలిచ్చి ప్రజాశ్రేయస్సుకు ధ్యేయం కావాలి.

# Eclipse of Luminary impact - Earth-quakes (Tsunami) A Case study

V.V.Ravi M.A., Astrology

I would like to share my views regarding the above subject matter with all my learned Astrologers. Hope, all will enjoy.

According to Dr. H.J. Stetson, a scientist seismologist when the orbit of the moon is a particularly close relation to the epicentre of earth quake. Sources the strain on the earth at that point is at its maximum and therefore the crest of the earth is likely to break producing an earth-quake

The earth quakes occur mainly on full moon days. Hence, Moon has significant relation with eclipses and earth-quakes. Dr.Anderson-Seismologist from Institute of Technology, California, has explained in his "Analysis" he explained that during 1877-1914 the Richter scale recorded reading of more than 8 magnitude, the tidal waves of sea have rised to a highest of 30m. Due to the impact of this, the length of the day has changed, that means earth's rotation had slowed down, the mean temperature of the world has increased by 1° let us first anlyse Lunar eclipse which occured on 04-05-2004

**<u>Date of eclipse: 04-05-2005, Sign of the eclipse: Libra. Star of the eclipse: Swathi-Vishaka, Time of eclipse: 12 hr 18mts.</u>**

**Planetary Positions**

| Name of the planet | Zonal Placement (Mandalam) |
|---|---|
| 1. Sun | Agni |
| 2. Moon | Vaayu |
| 3. Mars | Vaayu |
| 4. Mercury | Varuna |
| 5. Jupiter | Agni |
| 6. Venus | Vaayu |
| 7. Saturn | Varuna |
| 8. Rahu | Agni |
| 9. Ketu | Vaayu |
| 10. Uranus | Indra |
| 11. Neptune | Varuna |




**<u>Aspects:-</u>** (i) Sat-Jup (ii) Sun-Moon (iii) Rahu-Ketu (iv) Jup-Uranus (v) Mars-Nept (vi) Sat-Merc (vii) Jup-Rahu (viii) Jup-Sun

**<u>Conjunction:</u>** (i) Sun-Rahu (ii) Moon-Ketu

**<u>Observations</u>**

(i) Luminaries are situated in Agni Raasi and Vaayu Raasi respectively is very important

(ii) Rahu-Ketu axis also falls in Agni and Vaayu Raasis. This is also very vital point (iii) Hot of energydistribution was there. The above planets were situated in movable signs gave a clue that the energy change was speadover

(iv) 4 planets were in Vaayu madalam. 5 planets

were in Vaayu Rasis. another important point to note.

Let us now analyse the chart on 26-12-2004. Tsunami day. The chart made on the day of Tsunami is below:

**Planetary Positions**

| Name of the Planet | Placement in the Zone of |
|---|---|
| 1. Sun | Varuna Mandalam |
| 2. Moon | Vaayu Mandalam |
| 3. Mars | Indra Mandalam |
| 4. Mercury | Varuna Mandalam |
| 5. Jupiter | Vaayu Mandalam |
| 6. Venus | Indra Mandalam |
| 7. Saturn(R) | Vaayu Mandalam |
| 8. Rahu | Vaayu Mandalam |
| 9. Ketu | Vaayu Mandalam |
| 10. Uranus | Varuna Mandalam |
| 11. Neptune | Indra Mandalam |




(i) **Aspects:** (i) Sun-Moon (ii) Sat-Jup (iii) Sat-Nept (iv) Sat-Rahu (v) Jup-Nept (vi) Mars-Uranus (vii) Mars - Moon

(ii) **Conjunctions:** (i) Venus-Mercury

(iii) **Significations:**

(i) Jup-Sat in Moon star (Vaayu-Indra Mandala stars)

(ii) Sun-Moon in the star of Ketu and Mars respectively (Varuna-Vaayu Mandala stars)

(iii) Sun-Rahu on the star of Ketu(Vaayu-Varuna Mandalam)

(iv) Merc-Ven on the star of Ketu(Vaayu-Varuna Mandalam)

**Comparison of placement of planets on Eclipe day and Tsunami Time**

| Planets | At the time of Eclipse (Mandala Placement) | At the time of Tsunami (Mandala Placement) |
|---|---|---|
| 1 Sun-Moon | Feiry - Airy | Varuna - Vaayu |
| 2 Rahu - Ketu | Feiry - Airy | Vaayu - Vaayu |
| 3. Jup-Sat | Feiry - Watery(Varuna) | Vaayu - Vaayu |
| 4 Mon-Sat-Nept | Airy-Airy-Watery(Varuna) | Vaayu - Indra - Indra |
| 5 Mars-Uranus | Vaayu - Indra | Indra - Varuna |
| 6. Mercury | Varuna | Indra |

**Research Analysis and Salient features:**

1 The planets who are Karakas

(1) Moon (2) Sun (3) Rahu (4) Ketu (5) Mars (6)Jup (7) Sat(R) (8)Uranus (9) Neptune

2 On the day of Kumar eclipse chart - Sun, Rahu are placed in Feiry sign Aries in Agni mandala Star Again Moon,Ketu posited in Airy sign. Airy Mandala star is a key point and vital point in the analysis

3 One day of Tsunami chart made sun is again placed in Feiry Sign Saggitarius, in Varuna Mandala star.

4 Moon who is main culprit in both the cases, i.e., on the day of Lunar eclipse and on the day of Tsunami placed in Airy sign, in Vaayu mandala star

5 Rahu-Ketu axis fell in Feiry-Airy signs, i.e., Aries and Libra Also they were placed in Vaayu mandala star

6 Rahu-Ketu & Sun-Moon were conjoined together and placed in opposition on Lunar eclipse day.

7 But on the day of Tsunami Rahu-Ketu and Sun Moon were in opposition but not in conjunction (Agni) Feiry and Airy(Vaayu) Rasis.

9 Mars aspecting Uranus is another important point for Tsunami

9 A very important point is that Jupiter is placed in Earthy sign

10 Because of Moon-Sat(R) relation (30° apart) This disaster occured on Poornima day. Both are connected Vaayu Mandala Hence, this calamity occured on Vaayu mandala star day.

11. Mars and Uranus are for sudden explosions, disasters etc. Mars in 12 house and aspecting uranus stationed in Aquarius giving a relation between air and water.

13. Saturn and Neptune also have connections between air and water.

14. Saturn(R) opposing Neptune is primary reason for rise of sea waves with the help of Jupiter this phenomenan spreadover.

**Varahamihira's concept**

According to Varahamihir moon starlord on 26.12.2004 fell in Vaayu Mandala group is the vital and key point in this analysis Vaayu karaka is Saturn is posited in Vaayu mandala star in retrogression. This saturn aspecting Jupiter who is having direct effect on earth-quake. Another important and interesting point is that Jupiter also placed in Vaayu mandala group. Varahamihira very accurately mentioned that the earth-quakes caused due to Vaayu mandala group will spread energy to distance of 200 Yojanas and shakes the earth. i.e., 2400 km (approx) He also mentioned that if the earth-quake falls in wind group, it is mainly due to wind Wind means pressure comes into picture Hence Saturn(R) plays a very predominent role In the chart of 26.12.2004, if we carefully observe saturn aspecting watery, earthy, feiry signs is another interesting point. Jupiter who is karaka for expansion has spread the water or insurated water with the help of Mars Finally, I would like to conclude my article by saying this is only my view and not anything else. Hope, all astrologers will appreciate with a broad mind. I once again convey my thanks to the editor and my friends who have encouraged me. If we conduct workshop periodically without fail, I feel we can predict any calamity in advance Lot of research has to be done in this regard Lastly I would like to share my opinion with you all that after Lunar eclipse 2-3 cyclones formed and were not intensified This may also has relation to this disaster

# Hindu Philosophical approach to Astrology

Bhawaan BRV Tatavarthy M.A., Astrology

Hinduism evolved aroung 3102 B.C assimilating various philosphies which were in vogue and spintual, relegious and intellectual needs of the human beings of diverse social and cultural back grounds. In Hinduism, we will found today, atheists, polytheists, and fanatics.

Hinduism mainly consists of Vedic, Sankhyans and Tantric philosophies

According to Vedas, there is one supreme energy which creates all types of living beings in the universe. that supreme energy is eternal It is called Prahman, which is infinite. It can never be recognised by senses but it can be experienced.

"Aham Brahmo Asmi" means "Iam god" which means that God is with us According to Upanishades Brahmam is a "Bindu" (a point) with zero dimensions. It is also called as Nirguna without any insticts _The Brahman is creates and dissolves the universe alternatively

The individual soul breaks away from the Brahman and is called 'Jeeva'. The Jeeva gets attached to the nature and acquires physical form. Its characterised by sense organs (Janendriyas) The Jeeva experiances pleasure or pain through organs of action (Karmendriyas) So it gets entangled in the world by the illusion of "Maya" The Jeeva's consciousness of individuality or separateness is Avidya or ignorance of its true nature.

The experiences of Jeeva in one life time are carried over to the next life. These experiences brought forward from one life to the next are called VASANAS

The vasanas delived from the previous birth determine the tendencies of Jeeva in the next inconvention The inclination of Jeeva is referred as SAMASKARA, which influences the entire life of Jeeva

The concept of Karma is an integral part of Hinduism and it is based on law of cuse and effect The acts performed by Jeeva in its life span produces karma This karma is to be experienced without fail sooner or later Good karma leads to happiness and bad karma leads to suffering The karmas accumalated during different Janamas fell into one of the groups namely Prarabhadha karma, Sanchita karma and Agami karma When a person dies his soul enters in a subtle body known as sukshama sarira leaning the gross body The soul carries with its karmas good or bad in a seed form (Prija rupa) The soul enters to deserving body in the next life Thus Jeeva undergoes cycles of birth and death, until it gets rid of all its karma, purified jeeva merges in universal soul, that is Brahman This stage is also known as Moksha or libration of soul

According to the Astrological . nt of view the past karma is indicated by the favourable and unfavourable placements of the planets The horscope gives us a clue to the future which is a reflection of the karma in the privious birth The planetary positions determine the pattern of behaviour in present life

Vedantha helps us to use over discrimination (Viveka) between the eternal and transient (passage) and it advocates detachment from worldly pleasures in all phases of life

## SANKYAN

Sankyan is a dualistic theory which profounds 'PURUSHA' and 'PRAKRUTHI', which are responsible for the creaton. Purusha represents conciousness which has no form and one attributes Nirguna

Purusha is changeless and eternal Prakruthi is nature which is active and everchanging. Both purusha and Prakruthi are complementary to each other and independent. They have to function together. In astrological nomenclature purusha is represented by the Sun and prakruthi represented by the Moon

Nature is of three gunas of Satwa, Rajas and Thamas

Satwa guna is represent Chastity, purity and goodness

Rajas represents action and energy.

Tamas represnets inertia, ignorance and obstinancy

Every being in the world has these qualities in varying proportions.

Nature consists of five basic tools called elements.

They are earth(Pruthvi) water (Jala) fire(Agni) air(Varuna) and space(Akasa). These elements are essential for life.

At the begining of the creation these gunas were in equilibrium, but later kama(desire) began to dominate. It was the cause of all creations of kama. Kama is identified with 'Buddhi'. The next stage of this kama is 'Ahamkar' ego of mihd(Manas) As evolution progress the ego diversifies and dominates to the indriyas(sense organs).

These three gunas and five elements have been incorporated in Hindu Astrology. The configuration of the signs of the zodiac as well as planets any positions are associated with the above characteristics of the above.

## TANTRIK

The Tantrik ideology is an extension of the sankyan philosphy which explens the relation between the external universe and characteristics of the individual. It is belived by tantrik philosophers that whatever happens in the present is determined by the past events, on destine is represented by the positions of stars and planets in the horscope. The theory of Karma alone explens this matter

The influence of inert planets moring millions of miles away from the earth, in our lives seems both far-fetched and irrelevant. Considering the dynamic forces inleashed by the huge planets arround us in space at enoromus speed. It is quite possible that they produce subtle forces which influences every one of us

In view of the above reasons, astrology is not absund. Even if, we think that human fortunes, good or bad, are attributed as the result of karma.

It is here astrology attempts to play its role. Nothing can be happen in a hap-hazard way in this orderly universe. It is a result of the regular movements of the colestial bodies like stars and planets

## Lagna Lord, Dwadasamsa Lord and Navamsa Lord

Lagna basically indicates the correspondance between the terreshal and celestial forces. The universal force i.e., the cosmic force, also known as Paramatara, enters

the body (soul) in the form of Jeevathma Hence, there is no differance between Paramathara and Jeevathara. This is the essence of Aowitha Siddhantham Every human body, will have soul divinity in him (Devathwam) in a lesser amount and will have mor of human nature (Manushyatwam) This principle holds good amongest divine bodies also They have more of Devatwam and less of Manavatwam This is the reason, why gods also have a desire for sex, drinks etc

Coming to the subject. Lagna indicates, the point of begining of life - right from the time, when, for the first time, the prana sakthi (life force) enters the foetus i.e., at the end of six month and at the begining of 7th month From now onwards, the foetus starts moving in the mother's woumb Hence, the Nisheka lagna, (Adhara Lagna) and the planets at the time, the life force enters the foetus and planets at the time of birth of the body, will be the same (the relating planets, for all the three occassions)

The horoscope, is nothing but the portrayal of an individual - coming into existance, with either blessins (i e, to lead a luxurious life and enjoy) or with brden(i e., to experience misery after misery) The blessings can be in any form i e., power, wealth, reputation and social recognition etc. The burden, could be sickness, suffering through wife, calamity to children, loss of money etc. The exact nature will be indicated by the point of Lagna and the disposition of various planets.

Now, there are only 7 planets, and with the addition of Rahu & ketu, comes to nine and there are only 12 rasis or Bhavs and 27 constellations. The whole thing forms the eessence of Astrology.

For all readings, we reckon Lagna Let us say Mesha Lagna For Mesha Lagna, mars is the lord. Dependin upon the position of Mars in the chart, we can make out the life of an individual Is it so?

Mesha Lagna extends from 0° to 30° and the duration is for 2 hrs approximately will the lagna lord Mass give the same results to a native of Mesha lagna, immaterial The native is brorn at the beginning of the Lagna, middle or at the end of the Lagna Obviously, the answer is not 'yes' The answer is 'No' why?

Since the lagna extends to 30 degrees totally. find out who is the Dwadasamsa lord of the Lagna point, and the life of the native depends upon two planets, one is the lord of the Lagna in general, and the position of the Dwadasamsa lord. For specific predictions, we have to take the Dwadasamsa lord only (This is the most important aspect in birth time correction)

Taking an example, a native is born with 14° 25' Mesha Lagna, then the lagna lord is Mars. and the Dwadasamsa lord is Mercury Suppose, Mars is exalted or even, vargothamamsha, even then, if mercry is Neecha, or in vrischika rasi, the life of the native cannot be that high Here, the exarted Mars or vargothama Mars ... hardly rise the persons level, where as mercury will definitely lower the level of the individual life

